


మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక





ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 142 ఆదివారం 11 జనవరి 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు 25 :- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్



# రాజధానిపై ఇంకా వైసీపీ విషం

## జగన్‌కు నాగరికత తెలిస్తే నదుల గురించి మాట్లాడరు



**ప్రపంచం మెచ్చేలా అమరావతి నిర్మాణం**

**దీనిని ఎవరూ ఆపలేరు: చంద్రబాబు ధీమా**

### నదీ తీరాల్లోనే నాగరికత వెల్లి విరిసింది

### సింధూ నాగరికత గురించి జగన్ చదివితే మంచిది

### గొడవలు పడితే నష్టపోయేది తెలుగువారే

**రెండు తెలుగు రాష్ట్రాలు నీటి కోసం గొడవ పడొద్దన్న చంద్రబాబు**

**పట్టిసీమతోనే రాయలసీమలో ఉద్యాన రంగం అభివృద్ధి**

**గత ప్రభుత్వం రూ.900 కోట్ల బిల్లులు చేసుకుందని ఆరోపణ**

మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు నాగరికత గురించి తెలిస్తే నదుల గురించి ఇలా దుష్ప్రచారం చేయరని, అసలు సింధు నాగరికత ఎలా ఏర్పడిందో తెలుసుకుంటే మంచిదని ముఖ్యమంత్రి చంద్రబాబు హితవు పలికారు. ప్రపంచ ప్రఖ్యాత నగరాలైన దేశ రాజధాని దిల్లీ, లండన్ వంటివన్నీ నదీ తీరాల వెంబడే అభివృద్ధి చెందాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.

**అమరావతి :** నీటి విషయంలో గొడవలు పడితే నష్టపోయేది తెలుగు ప్రజలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. రెండు తెలుగురాష్ట్రాలు బాగుండేలా చూడటం తప్పెలా అవుతుందని ప్రశ్నించారు. మిగులు జలాలను సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సీఎం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాయలసీమకు నీరందించామనటానికి పట్టిసీమ

మిగతా 2 లో

# స్వాభిమాన్ పర్వ్

## సోమనాథ్ దేవాలయంలో మోడీ ప్రత్యేక పూజలు

**ఆలయంపై మొదటి దాడి జరిగిన వెయ్యేళ్లు**

**స్వాభిమాన్ పర్వ్ కార్యక్రమంలో భాగంగా ఓంకార్ మంత్ర, మెగా డ్రోన్ షో**

**నేడు ప్రత్యేక ప్రార్థనలు**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుజరాత్‌లో మూడు రోజుల పర్యటనలో భాగంగా రాజ్‌కోట్‌లోని హీరసర్ విమానాశ్రయానికి శనివారంనాడు చేరుకున్నారు. రాష్ట్ర మంత్రి కుంవర్జీ బావలియా, రాజ్‌కోట్ మేయర్ తదితరులు ప్రధాని సాదర స్వాగతం పలికారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో సోమనాథ్‌కు ప్రధాని బయలుదేరారు.



3

# ఆత్మ విశ్వాసమే విజయానికి సోపానం

## చరిత్ర పాఠాల నుంచి ప్రేరణ పొందాలి

**మన స్వాతంత్ర్య యోధుల ధీరత్వం పుణికి పుచ్చుకోవాలి**

**వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్‌లో అజిత్ ధోవల్**



3

మన దేశ చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకోవాలని యువతకు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దబోల్ సూచించారు. ప్రతీకారం మంచిది కాదని.. దానిని ప్రేరణ శక్తిగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు.

# హెచ్-1 వీసా ప్రాసెసింగ్ ఫీజులు పెంపు

**అమెరికా విదేశాంగ శాఖ కీలక నిర్ణయం**




వివరాలు 3లో

# ఇరాన్‌లో ముదురుతున్న అల్లర్లు

**కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన ప్రభుత్వం**




వివరాలు 3లో

# యూపిలో దారుణ ఘటన

**దళిత మహిళ హత్య.. కూతరు కిడ్నాప్**

**రంగంలోకి దిగిన పోలీస్ బృందాలు**




వివరాలు 3లో

# బంగ్లాలో ఆగని దాడులు

**దుండగుల దాడిలో మరో హిందువు హత్య**

వివరాలు 3లో

# వైద్యులు బిజీగా ఉన్నా... పేదలను విస్మరించరాదు

## ఒక్కరోజైనా గ్రామాలకు తరలి సేవలు అందించాలి

## రంగరాయ మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థులతో పవన్

కాకినాడ : వైద్యులు ఎంత బిజీగా ఉన్నప్పటికీ, కనీసం నెలలో ఒక్క రోజైనా గ్రామీణ, గిరిజన ప్రాంతాలకు వెళ్లి నిరుపేదలకు సేవ అందించాలని వైద్య విద్యార్థులనుద్దేశించి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కోరారు. వైద్య వృత్తి కేవలం ఒక ఉద్యోగం కాదని, అది మానవత్వంతో కూడిన దైవ కార్యమని పవన్ అన్నారు. పవన్ కల్యాణ్ శనివారం కాకినాడలో రంగరాయ మెడికల్ కాలేజ్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొని పలు కీలక వ్యాఖ్యలు చేశారు. పూర్వ విద్యార్థులు రూ. 10.11కోట్లతో నూతన భవనాన్ని నిర్మించడానికి ముందుకు రావడం ఎంతో అభినందించాల్సిన విషయం అన్నారు. ప్రతి

మిగతా 2 లో





# అదుపులోకి వచ్చిన బ్లో ఔట్

## పూర్తిగా ఆగిపోయిన మంటలు

**స్వదేశీ పరిజ్ఞానంతోనే అదుపుచేసిన ఓఎన్జీసీ**

**ఊపిరి పీల్చుకున్న చుట్టుపక్క గ్రామాల ప్రజలు**

**కోనసీమ :** డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇరుసుమండ వద్ద బ్లోఔట్ మంటలు అదుపులోకి వచ్చాయి. దీంతో అధికారులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఓఎన్జీసీ విపత్తు నిర్వహణా బృందం శకలాలను పూర్తిగా

మిగతా 2 లో

# నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం

**ఏపీలోని పలు జిల్లాల్లో వాతావరణంలో మార్పులు**

**రెండ్రోజులు పాటు వర్షాలు కురిసే అవకాశం**



2

# తిరుమల దర్శనాలను కమర్షియల్ చేసిన ఘనత జగన్‌దే

**దేవుడంటే భయం భక్తి లేని వారంతా ఛైర్మన్లు అయ్యారు**

**జగన్ పాలనపై మండిపడ్డ మంత్రి వాసంశెట్టి సుభాష్**



**అమరావతి :** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని వైసీపీ పాలనలో భక్తి కేంద్రం నుంచి వ్యాపార కేంద్రంగా మార్చిన ఘనత ఆ పార్టీకే దక్కుతుందని

మిగతా 2 లో




# పోలవరం -నల్లమల సాగర్ ప్రాజెక్టుకు ఆర్థికసాయం

**విశాఖపట్నం ఆర్థిక ప్రాంతీయ అభివృద్ధి కేంద్రానికి రూ.5 వేల కోట్లు**

**ప్రీ బడ్జెట్ భేటీలో ఆర్థికమంత్రిని కోరిన ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల**



**న్యూఢిల్లీ :** రాజధాని అమరావతి నిర్మాణం, నదుల అనుసంధానం, రాయలసీమ ప్రాంతీయ సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కోరారు. కేంద్ర ప్రీ బ్జడెట్ భేటీలో ఈ మేరకు పలు ప్రతిపాదనలను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు

మిగతా 2 లో

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# రాజధానిపై ఇంకా వైసీపీ విషం

మొదటి పేజీ తరువాయి

ప్రత్యక్ష ఉదాహరణ అని గుర్తుచేశారు. ఆ ప్రాజెక్టు ఫలితంగానే ఉద్యానరంగం అభివృద్ధి చెందిందన్నారు. పూర్తిచేయకుండా 2020లోనే నిలిపివేసిన రాయలసీమ లిఫ్ట్‌తో స్వార్థరాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కేవలం మట్టిపనులు చేసి రూ.900కోట్లు బిల్లులు చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యమని, నీటి విషయంలో రాజీపడేది లేదని మరోసారి స్పష్టం చేశారు. జగన్‌కు నాగరికత తెలిస్తే నదుల గురించి దుష్ప్రచారం చేయరని చంద్రబాబు అన్నారు. సింధు నాగరకత ఎలా వచ్చిందో అతను తెలుసుకుంటే మంచిదని హితవు పలికారు. దేశ రాజధాని దిల్లీ సహా ప్రధాన నగరాలు ఎక్కువగా నదీ తీరాల వెంబడి ఉండబట్టే అభివృద్ధి చెందాయని తెలిపారు. నదులు ఎక్కడ పుడతాయో, నాగరికత ఎక్కడ మొదలైందో జగన్ కి తెలియదని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. జగన్ కు కనీసం సింధూ నాగరికత గురించి కూడా అవగాహన లేదని మండిపడ్డారు. నదీగర్భానికి, నదీ పరివాహక ప్రాంతానికి తేడా తెలియకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. దేశ రాజధాని ఢిల్లీ సహా ప్రధాన నగరాలు నదీతీరాల వెంబడి ఉన్నందునే అభివృద్ధి చెందాయని అన్నారు. అంతేకాదు లండన్ సహా ప్రపంచంలోని ప్రముఖ నగరాలు నదీ పరివాహక ప్రాంతంలోనే ఉన్నట్లు చెప్పుకొచ్చారు. ప్రజలు బుద్ధి చెప్పినా.. రాజధానిపై ఇప్పటికీ విషం చిమ్ముతూనే ఉన్నారని జగన్ పై నిప్పులు చెరిగారు చంద్రబాబు. లండన్ సహా ప్రపంచంలోని ప్రముఖ నగరాలూ నదీతీర ప్రాంతాల్లోనే ఉన్నాయని వివరించారు. నదీ గర్భానికి.. నదీ పరివాహక ప్రాంతానికి తేడా తెలియకుండా వైకాపా నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రజలు బుద్ధి చెప్పినా రాజధానిపై విషం చిమ్మటం మానట్లేదని



ఆగ్రహం వ్యక్తం చేసారు. వచ్చే రెండేళ్లలో రాష్ట్రంలో నీటి కొరత లేకుండా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. నీటిని సద్వినియోగ చేసుకుంటున్నాం కాబట్టే రాయలసీమలో హార్టికల్చర్ అభివృద్ధి చెందిందన్నారు. దేశంలోనే ఉద్యాన రంగంలో మొదటి స్థానంలో ఉన్నాం.. రానున్న పదేళ్లలో ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానానికి వెళ్తామని పేర్కొన్నారు.ఏపీలో రానున్న రెండేళ్లలో నీటి కొరత లేకుండా ప్రణాళికలు రూపొందించాం. దేశంలోనే ఉద్యానవన రంగంలో అగ్రస్థానంలో ఉన్నాం. రానున్న పదేళ్లలో ప్రపంచంలోనే నెంబర్-1గా నిలుస్తాం. దేశంలో ప్రతి రాష్ట్రం మనల్ని చూసి నేర్చుకునేలా ముందుకు సాగుతాం. నీటి విషయంలో గొడవలకు పోతే నష్టపోయేది తెలుగు ప్రజలే. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు బాగుండాలనుకోవడం తప్పా?. మిగులు జలాలను సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్న విషయం ఆయనకి అర్థం కావడం లేదు. రాయలసీమకు నీరు అందించామన దానికి పట్టిసీమే ప్రత్యక్ష ఉదాహరణ. పట్టిసీమ ద్వారా రాయలసీమపై మాకున్న చిత్తశుద్ధిని చాటుకున్నాం. అందుకే ప్రజలు మా పాలన కోరుకున్నారు. పట్టిసీమ వల్లే రాయలసీమలో ఉద్యానరంగం అభివృద్ధి పూర్తి చేయకుండా 2020లోనే నిలిపివేశారు. రాయలసీమ లిఫ్ట్ పేరుతో స్వార్థ రాజకీయాలు చేస్తున్నారు. కేవలం మట్టి పనులు చేసి రూ.900 కోట్లు బిల్లులు క్లయిమ్ చేసుకున్నారంటే ఆ ప్రభుత్వంలో దోపిడి ఏ విధంగా జరిగిందన్న విషయం ప్రజలు గమనించారు. రాయలసీమను రత్నాల సీమగా మార్చే సత్తా మాకుంది. తెలంగాణతో మాకు ఉన్న సమస్యలు పరిష్కరించుకుంటాం. రాజకీయాల కోసం సెంటిమెంట్లు రెచ్చగొట్టం' అని సీఎం చంద్రబాబు చెపా-ఁరు.

## ప్రపంచం మెచ్చేలా అమరావతి నిర్మాణం

**దీనిని ఎవరూ ఆపలేరు: చంద్రబాబు ధీమా**

**విజయవాడ :** అమరావతి రాజధాని అభివృద్ధిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి ధీమా వ్యక్తం చేశారు. 'ప్రపంచం మెచ్చే అమరావతిని మళ్లీ నిర్మాణం చేస్తాం.. ఎవరూ ఆపలేరు' అని స్పష్టం చేశారు. అమరావతిని 'ప్రజా రాజధాని'గా పేర్కొంటూ, నదీ పరివాహక ప్రాంతంలోనే నగరాలు అభివృద్ధి చెందుతాయని.. విజయవాడ, రాజమహేంద్రవరం, విశాఖపట్నం, చెన్నై, ఢిల్లీ, లండన్ వంటి నగరాలు నదుల ఒడ్డునే ఉన్నాయని చంద్రబాబు చెప్పారు. కొంతమందికి ఇది అర్థం కాదన్న సీఎం చంద్రబాబు.. అసూయలకు, విమర్శలకు హద్దులు ఉండవని వైసీపీ అధ్యక్షుడు జగన్ మీద పరోక్ష విమర్శలు చేశారు. 'మొన్న ఆపారు.. ఏమయ్యారో మీరే చూశారు' అంటూ గత వైసీపీ ప్రభుత్వంలో అమరావతిని ఆపిన ప్రయత్నాలను ఒక కుట్రగా చంద్రబాబు పేర్కొన్నారు. చరిత్ర తెలియని వారు రాజకీయాల్లో ఉండటం దురదృష్టమని వ్యాఖ్యానించారు. అమరావతిని దేవతల రాజధాని నుంచి ప్రజా రాజధానిగా మార్చామని, శంకుస్థాపన నాటి నుంచి ఆలయాలు, మసీదులు, చర్చిల నుంచి పవిత్ర మట్టి, జలాలు తెచ్చి పునీతం చేశామని గుర్తుచేశారు. మరో రెండేళ్లలో అమరావతికి రూపు రావడం, విజయవాడ- గుంటూరు-మంగళగిరి-అమరావతి కలిపి దేశంలోనే గ్లోబల్ సిటీగా మార్చడం లక్ష్యంగా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్ కోసం పని చేస్తుంటే, తన సంకల్పం స్వర్ణాంధ్రప్రదేశ్- 2047 నాటికి ప్రపంచంలో మొదటి స్థానంలో ఏపీ ఉంటుందని ఆయన ధీమా చాటారు. 'ఇది అన్‌స్టాపబుల్.. ఎవరూ అడ్డుకోలేరు' అని చంద్రబాబు ఉద్ఘాటించారు. విజయవాడలో జరుగుతున్న సిద్దార్థ అకాడమీ విద్యాసంస్థల స్వర్ణోత్సవాల్లో పాల్గొన్న చంద్రబాబు .. అమరావతి, రాష్ట్రాభివృద్ధి గురించి విద్యార్థులకు వివరించారు.

## తిరుమల దర్శనాలను కమర్షియల్ చేసిన ఘనత జగన్‌దే

మొదటి పేజీ తరువాయి

మంత్రి వాసంశెట్టి సుభాశ్ విమర్శలు గుప్పించారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. దేవుడంటే భయం- భక్తి లేని వ్యక్తులను టీటీడీ ఛైర్మన్, సభ్యులుగా నియమించి దర్శనాలను కమర్షియల్‌గా మార్చిన దుస్థితి జగన్ హయాంలోనే జరిగిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో వీఐపీ దర్శనాలను గణనీయంగా తగ్గించి సామాన్య భక్తులకు ప్రాధాన్యం ఇచ్చిందని తెలిపారు. ముక్కోటి ఏకాదశి రోజున లక్షలాది మంది భక్తులు వచ్చినా ఎక్కడా అపశృతి జరగకుండా ప్రశాంతంగా ఉత్తర ద్వార దర్శనం నిర్వహించడం కూటమి ప్రభుత్వ పరిపాలనకు నిదర్శమని మంత్రి వాసంశెట్టి వెల్లడించారు. కల్తీ నెయ్యి వ్యవహారానికి సంబంధించి సిట్ విచారణలో బంగారం, నగదు సీజ్ కావడం వైసీపీ పాలనలో జరిగిన అవినీతికి సాక్ష్యమని అన్నారు. తిరమలలో ఖాళీ బాటిళ్లు పెట్టించి, సాక్షి విలేకరుల ద్వారా అల్లకల్లోలం సృష్టించేందుకు వైసీపీ కుట్ర పన్నిందని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ద్రాక్షారామం, కపిలేశ్వర ఆలయ ఘటనల్లోనూ శాస్త్రయుక్తంగా జరిగిన పునఃప్రతిష్టలను రాజకీయంగా వాడుకునే ప్రయత్నం వైసీపీ చేసిందని మంత్రి మండిపడ్డారు. తలనీలాల స్కామ్, పరాకామణి దోపిడి వంటి కోట్ల రూపాయల అవినీతి పనులు జగన్ రెడ్డి హయాంలోనే జరిగాయని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆలయాల్లో ఫీడ్ బ్యాక్ వ్యవస్థ, సీసీ కెమెరాలు, జియో ట్యాగింగ్ వంటి చర్యలతో భక్తుల భద్రత, ఆలయ పవిత్రతను కాపాడుతున్నామని మంత్రి వాసంశెట్టి సుభాశ్ పేర్కొన్నారు.

## అమరావతిపై సజ్జల వ్యాఖ్యలు దుర్మార్గం

**రాజధాని లేకుండా చేసి.. ఇప్పుడు మాట్లాడుతారా**

**మండిపడ్డ మంత్రి నారాయణ**

**అమరావతి :** అమరావతిపై వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలకు మంత్రి నారాయణ కౌంటర్ ఇచ్చారు. శనివారం నాడు ఉండవల్లిలోని సీఎం క్యాంప్ ఆఫీసు వద్ద మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. వైసీపీ దృష్టిలో రాష్ట్ర రాజధాని ఎక్కడో చెప్పాలన్నారు. అమరావతి రాజధాని అని తమకు పూర్తి క్లారిటీ ఉందని.. వైసీపీ కూడా రాజధానిపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రివర్ బెడ్‌కు రివర్ బేసిన్‌కు తేడా తెలియకుండా మాట్లాడారని వ్యాఖ్యలు చేశారు. చాలా నగరాలు రివర్ బేసిన్‌లోనే మహా నగరాలుగా అభివృద్ధి చెందాయని మంత్రి తెలిపారు. ల్గ÷తులతో మాట్లాడటానికి ఇష్టపడని నాయకులు ఇప్పుడు లేనిపోని ప్రేమ చూపిస్తారని మంత్రి నారాయణ మండిపడ్డారు. గత ప్రభుత్వ నిర్వాకంతోనే అమరావతి పనులు ఆలస్యంగా ప్రారంభమయ్యాయని విమర్శలు గుప్పించారు. అమరావతి నిర్మాణ పనులకు పారదర్శకంగా టెండర్లు పిలిచామని స్పష్టం చేశారు. రాజధానిపై బురద జల్లే ఉద్దేశంతో అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ సెక్రటేరియట్‌లో కేవలం మంత్రులు, వారి శాఖలు, అధికారులు మాత్రమే ఉండేలా నిర్మించారన్నారు. కానీ అమరావతిలో నిర్మించే సెక్రటేరియట్‌లో మంత్రులు, సిబ్బంది, హెచ్‌వోడీలు, ఇతర కార్పొరేషన్లు అన్నీ ఒకేచోట ఉండేలా నిర్మిస్తున్నామని వివరించారు. ప్రజలకు పాలన దగ్గరగా ఉండే విధంగా అన్ని నిర్మాణాలు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. రాజధానిపై మాట్లాడే ముందు జగన్ స్టడీ చేసి మాట్లాడాలని మంత్రి నారాయణ హితవుపలికారు.

## పోలవరం -నల్లమల సాగర్ ప్రాజెక్టుకు ఆర్థికసాయం

మొదటి పేజీ తరువాయి



అందజేశారు. విశాఖపట్నం ఆర్థిక ప్రాంతీయ అభివృద్ధి కేంద్రానికి కేంద్ర బడ్జెట్‌లో రూ.5 వేల కోట్లు కేటాయించాలి. నదుల అనుసంధానానికి చేయూత ఇవ్వడంతో పాటు, పోలవరం -నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టుకు ఆర్థికసాయం చేయండని కోరారు. పోలవరం - నల్లమల సాగర్ ప్రాజెక్టుకు వచ్చే బడ్జెట్‌లోనే నిధులు కేటాయించాలి. రాజస్థాన్‌లో 11 నదులను అనుసంధానం చేసే రూ.40 వేల కోట్ల ప్రాజెక్టును కేంద్రం చేపట్టింది. అదే తరహాలో.. కరవు పీడిత ప్రాంతాలకు తాగునీరు, పారిశ్రామిక అవసరాలను తీర్చేందుకు రూ.58,700 కోట్ల ప్రాథమిక అంచనాలతో చేపట్టే... పోలవరం -నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు కేంద్రం తోడ్పాటు అందించాలని పయ్యావుల కేశవ్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.రాష్ట్రానికి అత్యధిక స్థాయిలో రెవెన్యూ గ్రాంటులు మంజూరు చేయాలి. సాస్కి, పూర్వోదయ పథకాల కింద నిధులు కేటాయించాలని అన్నారు. ఏప్రిల్ 1 నుంచి 16వ ఆర్థిక సంఘం సిఫార్సులు అమల్లోకి వస్తున్నందున అత్యధిక రెవెన్యూ గ్రాంట్లతో పాటు, భారీ మొత్తంలో పన్నుల పంపిణీ చేయాలి. సాస్కి పథకం కింద రాష్ట్రాల్లో మూల ధన పెట్టుబడులకు ప్రత్యేక సాయం చేయాలన్న కేంద్రం నిర్ణయం శుభ పరిణామం. ఈ పథకం కింద వచ్చే ఏడాది కూడా అధిక కేటాయింపులు కొనసాగించాలి. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, జీవనోపాధి కల్పించే ప్రాజెక్టులకు అనుగుణంగా పూర్వోదయ మార్గదర్శక సూత్రాలను అమలు చేయాలి. వెనుకబడిన ప్రాంతాల ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీని అమలు చేయాలని రాష్ట్ర విభజన చట్టంలో సూచించారు. దీనిలో భాగంగా.. రాయలసీమ హర్టికల్చర్ అభివృద్ధి ప్రణాళికలు అమలు చేయాలి. వచ్చే మూడేళ్లలో రూ.41 వేల కోట్లతో రాయలసీమ ప్రాంతంలో సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు అమలు చేయడం వల్ల అది అంతర్జాతీయ హర్టి కల్చర్ కేంద్రంగా మారుతుందన్నారు. గతేడాది కేంద్రం అందించిన రూ.15 వేల కోట్లతో అమరావతి నిర్మాణం తిరిగి ప్రారంభమైంది. కేంద్ర నిధులకు తోడు.. హడ్కో, నాఫెడ్ ఎజెన్సీల నుంచి లభించే నిధులు రెండో దశలో కూడా అందేందుకు తొడ్పాటు అందించాలి.

## వైద్యులు బిజీగా ఉన్నా... పేదలను విస్మరించరాదు



మొదటి పేజీ తరువాయి

కళాశాల పూర్వ విద్యార్థులు ఇలా ఆలోచిస్తే ఏ కళాశాలా ప్రైవేటు పరం కాదని, యువతలో విశాల దృక్పథం రావాలని ఆకాంక్షించారు డిప్యూటీ సీఎం పవన్. విద్యావంతులు కులమతాలకు అతీతంగా సమాజం గురించి ఆలోచించాలని, ఇరుకు మనస్తత్వాలు అభివృద్ధికి ఆకటంగా మారుతాయని పవన్ కల్యాణ్ అన్నారు. అరకు ప్రాంతంలో సికిల్ సెల్ అనీమియా బాధితుల కోసం దాతల సహకారంతో బ్లడ్ బ్యాంక్ నిర్మిస్తున్నామని వెల్లడించారు.ఇదే సందర్భంగా రాంకోసలో ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వైద్యులతో పవన్ ముఖాముఖి నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించాలని కోరారు. వైద్య నిపుణులు తమ సేవలు విస్తరించాలని సూచించారు. విద్యావంతులు కులమతాలకు అతీతంగా ఆలోచించాలని డిప్యూటీ సీఎం కోరారు. కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ఎంతో కృషి చేస్తున్నారంటూ పవన్ ప్రశంసించారు. వైద్యులు మానవతాదృక్పథంతో ప్రజా సేవ చేయాలని సూచించారు. డాక్టర్లు.. ఎంత బిజీగా ఉన్నా నెలలో ఒకసారైనా గిరిజన ప్రాంతాలకు వెళ్లాలన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని గొల్లప్రోలు హౌసింగ్ కాలనీ వద్ద నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని శనివారం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరిశీలించారు. సుద్దగడ్డ కాలువపై నిర్మించిన వంతెన పనుల నాణ్యతను పరిశీలించి.. అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. సుద్దగడ్డ కాలువపై పవన్ ఆదేశాలతో రూ.3.05 కోట్ల అంచనా వ్యయంతో రోడ్లు భవనాల శాఖ ఈ వంతెన నిర్మించింది. 2024 సెప్టెంబర్‌లో ఉప ముఖ్యమంత్రి పిఠాపురం పర్యటనలో భాగంగా హౌసింగ్ కాలనీ సందర్శనకు వచ్చిన సందర్భంలో వరద ముంపులో ఉంది. పడవపై వెళ్లి కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలువకు వరద వచ్చిన ప్రతిసారి ముంపునకు గురవుతోందని, రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని హౌసింగ్ కాలనీ వాసులు చెప్పారు. ఆ సందర్భంలో కాలువపై బ్రిడ్జి నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఆ మేరకు కార్యాచరణ రూపొందించి హామీ నెరవేర్చారు.

## అదుపులోకి వచ్చిన బ్లో ఔట్



మొదటి పేజీ తరువాయి

తొలగించిందని.. పూర్తి దేశీయ పరిజ్ఞానంతోనే ఓఎన్జీసీ సిబ్బంది మంటలార్పిందని తెలిపారు. అతి తక్కువ సమయంలోనే ప్రమాదాన్ని నియంత్రించి, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని తెలిపారు. కష్ట సమయంలో సమర్థవంతంగా పనిచేసిన అధికారుల కృషి అభినందనీయమని కొనియాడారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని తెలిపారు. ఈనెల 5న ఓఎన్జీసీ యాజమాన్యంలోని మోరి-5 బావిలో గ్యాస్ లీక్ కారణంగా పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. దాదాపు 20 మీటర్ల ఎత్తున భారీ అగ్నికీలలు ఎగిసిపడటంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. మంటల నేపథ్యంలో ఇరుసుమండ, లక్కవరం, గుబ్బలపాలెం గ్రామాలకు చెందిన సుమారు 500- 600 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా పరిస్థితిని సమీక్షించారు. జిల్లా అధికారులు, ఓఎన్జీసీని సమన్వయం చేసి మంటలను అదుపు చేయాలని ఆదేశించారు. ఈ మేరకు మంటలను అధికారులు అదుపులోకి తెచ్చారు. నీటి గొడుగు, కూలెంట్ ద్రవాలు, డెబ్రిస్ తొలగింపు వంటి చర్యలతో మంటల తీవ్రత తగ్గించారు. చివరకు ఈరోజు (జనవరి 10) ఉదయానికి మంటలు పూర్తిగా తగ్గుముఖం పట్టాయి. బ్లోఔట్ పూర్తిగా అదుపులోకి వచ్చింది. బ్లోఔట్ అదుపులోకి రావటంతో ఓఎన్జీసీ నిపుణులు సంబరాలు చేసుకున్నారు. బ్లోఔట్ ప్రాంతంలో స్వీట్స్ తినిపించుకుని సంతోషం వ్యక్తం చేశారు. అలాగే బ్లోఔట్ అదుపులోకి రావటంతో ఇరుసుమండ, లక్కవరం, గుబ్బలపాలెం గ్రామ ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారు. ఇకపై ఓఎన్జీసీ కార్యకలాపాలు పూర్తిగా నిలిపివేయాలని స్థానిక గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఓఎన్జీసీ విపత్తు నిర్వహణా బృందం, ఢిల్లీ, ముంబై నుంచి వచ్చిన నిపుణులు, స్థానిక అగ్నిమాపక దళాలు కలిసి మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు ఎంతో కృషి చేశారు. నీటి గొడుగు, కూలెంట్ ద్రవాలు, డెబ్రిస్ తొలగింపు వంటి చర్యలతో మంటల తీవ్రత తగ్గించారు. చివరకు శనివారం ఉదయానికి మంటలు పూర్తిగా తగ్గుముఖం పట్టాయి. బ్లోఔట్ పూర్తిగా అదుపులోకి వచ్చింది.

## బ్లో ఔట్ ప్రాంతాన్ని పరిశీలించిన మంత్రి అచ్చన్న

**మంటలు అదుపులోకి రావడంతో అధికారుకలు అభినందన**

**కోనసీమ :** డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఇరుసుమండ వద్ద బ్లోఔట్ మంటలు అదుపులోకి రావటంపై మంత్రి అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఓఎన్జీసీ వేల్‌కు బీఓపీ ఫిక్స్ చేసిన ఓఎన్జీసీ అధికారులను మంత్రి అభినందించారు. ఓఎన్జీసీ విపత్తు నిర్వహణా బృందం శకలాలను పూర్తిగా తొలగించిందని.. పూర్తి దేశీయ పరిజ్ఞానంతోనే ఓఎన్జీసీ సిబ్బంది మంటలార్పిందని తెలిపారు. అతి తక్కువ సమయంలోనే ప్రమాదాన్ని నియంత్రించి, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని ఆయన తెలిపారు. కష్ట సమయంలో సమర్థవంతంగా పనిచేసిన అధికారుల కృషి అభినందనీయమని కొనియాడారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని తెలిపారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. మలికిపురం మండలం ఇరుసుమండ సమీపంలో ఈనెల 5న ఓఎన్జీసీ యాజమాన్యంలోని మోరి-5 బావిలో గ్యాస్ లీక్ కారణంగా పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. దాదాపు 20 మీటర్ల ఎత్తున భారీ అగ్నికీలలు ఎగిసిపడటంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. మంటల నేపథ్యంలో ఇరుసుమండ, లక్కవరం, గుబ్బలపాలెం గ్రామాలకు చెందిన సుమారు 500- 600 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు అధికారులు. కాగా, ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా పరిస్థితిని సమీక్షించారు. జిల్లా అధికారులు, ఓఎన్జీసీని సమన్వయం చేసి మంటలను అదుపు చేయాలని ఆదేశించారు. ఈ మేరకు మంటలను అధికారులు అదుపులోకి తెచ్చారు. మరోవైపు మంత్రి అచ్చెన్నాయుడు ఘటనా స్థలాన్ని సందర్శించి, బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రకటించారు.

# హెచ్-1 వీసా ప్రాసెసింగ్ ఫీజులు పెంపు

**అమెరికా విదేశాంగ శాఖ కీలక నిర్ణయం**




**వాషింగ్టన్ :** అమెరికా ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. వీసాల ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజులు పెంచినట్టు పౌరసత్వ, వలస సేవల శాఖ తాజాగా వెల్లడించింది. కొత్త రేట్స్ మార్చ్ 1 నుంచి అమల్లోకి వస్తాయని తెలిపింది. హెచ్-1బీ, ఎల్-1 సహా పలు రకాల వీసా దరఖాస్తుల ప్రాసెసింగ్‌ను వేగవంతం చేసేందుకు అమెరికా ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజును చార్జ్ చేస్తుంటుంది. హెచ్-1బీ లాంటి వీసాల విషయంలో గతంలో 2,805 డాలర్లుగా ఉన్న ప్రీమియం ఫీజు ప్రస్తుతం 2,965కి పెరిగింది. విదేశీ ఉద్యోగుల వీసా దరఖాస్తు పరిశీలనను వేగవంతం చేసేందుకు అమెరికా సంస్థలు ఈ ఫీజును చెల్లిస్తుంటాయి. ఇక ఎఫ్-1, జే-1వంటి వీసాల ప్రీమియం ఫీజు కూడా 1,965 డాలర్ల నుంచి 2,075 డాలర్లకు పెరిగింది. 2023 జూన్ నుంచి 2025 జూన్ మధ్య కాలంలో పెరిగిన ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుని ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజును పెంచినట్టు పౌరసత్వ, వలస సేవల శాఖ పేర్కొంది. జాబ్స్ మారే వారు, వీసాలను రెన్యూవల్ చేసుకునే విదేశస్తులపై ఈ పెంపు భారం పడనుంది. ఫీజు పెంపుతో వచ్చే అదనపు నిధులతో తమ కార్యకలాపాలను మరింత సరళతరం చేసేందుకు వినియోగి-స్తామని ప్రభుత్వం తెలిపింది. వీసా దరఖాస్తుల బ్యాక్‌లాగ్స్ తగ్గడంతో పాటు వీసా దరఖాస్తుల పరిశీలన ఇతర సేవలు మరింత వేగవంతం అవుతాయని చెప్పింది. వీసా సేవలకు పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా ధరలు సరిదిద్దడమే తమ లక్ష్యమని కూడా వెల్లడించింది. వలసల కట్టడికి ఇప్పటికే అమెరికా ప్రభుత్వం వివిధ మార్గాలను అనుసరిస్తున్న నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది. వీసా నిబంధనలు ఉల్లంఘిస్తే చిక్కులు తప్పవని ఇటీవల భారతీయ ఎంబసీ ఎక్స్ వేదికగా హెచ్చరించిన విషయం తెలిసిందే.

# ఇరాన్‌లో ముదురుతున్న అల్లర్లు

**కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన ప్రభుత్వం**

**టెహ్రాన్ :** ఇరాన్‌లో దాదాపు రెండు వారాలుగా కొనసాగుతున్న నిరసనలు తీవ్రరూపం దాలుస్తున్నాయి. వీటిపై ఉక్కుపాదం మోపుతోన్న అక్కడి ప్రభుత్వం.. ఆందోళనలు విరమించకుంటే తీవ్ర చర్యలు తప్పవని మరోసారి హెచ్చరికలు చేసింది. వీటిల్లో పాల్గొనేవారిని శత్రువుగా పరిగణిస్తామని, మరణశిక్ష అభియోగాలు తప్పవని ప్రభుత్వం హెచ్చరించినట్లు అక్కడి అధికారిక మీడియా వెల్లడించింది. దేశంలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇంటర్నెట్, టెలిఫోన్ సేవలను ఇరాన్ ప్రభుత్వం ఇటీవల నిలిపివేసింది. దీంతో అక్కడ ఏం జరుగుతుందనే విషయం బాహ్య ప్రపంచానికి తెలియడం కష్టమైంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనల్లో ఇప్పటికే 72 మంది ప్రాణాలు కోల్పోగా, 2300 మందిని భద్రత సిబ్బంది కస్టడీలోకి తీసుకున్నట్లు అమెరికా కేంద్రంగా నడిచే మానవ హక్కుల సంఘాలు పేర్కొన్నాయి. అయితే, వాస్తవంగా మృతుల సంఖ్య 200లకు పైగా ఉండవచ్చని పలు అంతర్జాతీయ సంస్థలు అంచనా వేస్తున్నాయి. ఇరాన్ పౌరులకు అండగా ఉంటామని చెబుతోన్న అమెరికా.. నిరసనకారులపై హింసకు పాల్పడితే తీవ్ర పరిణామాలు తప్పవని సుప్రీం లీడర్‌ను హెచ్చరిస్తోంది. అధ్యక్షుడు ట్రంప్‌తో ఆటలాడొద్దని ఈ మేరకు అమెరికా విదేశాంగశాఖ మంత్రి పేర్కొనడం గమనార్హం. మరోవైపు, ఇరాన్ సుప్రీం లీడర్ మాత్రం ఆందోళనకారులపై అణచివేత కొనసాగుతుందన్నారు. దేశద్రోహానికి పాల్పడేవారు, అభద్రతను సృష్టించేవారు, విదేశీ ఆధిపత్యాన్ని కోరుకునేవారిపై అభియోగాలు నమోదు చేస్తామని ఇరాన్ అటార్నీ జనరల్ స్పష్టం చేశారు. వారికి కఠిన శిక్ష తప్పదన్నారు. ఈ విషయంలో ఎటువంటి దయ చూపించే ప్రసక్తే లేదన్నారు.

# యూపిలో దారుణ ఘటన

**దళిత మహిళ హత్య.. కూతరు కిడ్నాప్.. రంగంలోకి దిగిన పోలీస్ బృందాలు**

**లక్నో:** ఒక యువకుడు దళిత మహిళను హత్య చేశాడు. ఆమె కుమార్తెను కిడ్నాప్ చేశాడు. ఈ సంఘటన ఉద్రిక్తతకు దారి తీసింది. దీంతో యువతిని కాపాడి నిందితుడ్ని అరెస్ట్ చేసేందుకు పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జనవరి 8న కప్సద్ గ్రామానికి చెందిన దళిత మహిళ, 20 ఏళ్ల కుమార్తె కలిసి నడుస్తూ తమ పొలానికి వెళ్తున్నారు. స్థానిక వైద్యుడి వద్ద కాంపౌండర్‌గా పనిచేసే 22 ఏళ్ల పారస్ కాలువ గట్టు వద్ద ఆ మహిళలను అడ్డుకున్నారు. యువతి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. ప్రతిఘటించిన ఆమె తల్లిపై కొడవలితో దాడి చేశాడు. యువతిని కిడ్నాప్ చేసి పారిపోయాడు. కాగా, గాయపడిన దళిత మహిళ అరుపులు విన్న స్థానికులు అక్కడకు చేరుకున్నారు. ఆమెను ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించింది. దీంతో ఆ గ్రామంలోని దళిత కుటుంబాలు ఆగ్రహంతో రగిలిపోయాయి. భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఆమె కుమార్తెను రక్షించాలని డిమాండ్ చేశారు. పోలీసులు, అధికారులు, రాజకీయ నేతల హామీతో నిరసన విరమించారు. దళిత మహిళ మృతదేహానికి శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు. మరోవైపు నిందితుడు పారస్‌కు మరికొందరు వ్యక్తులు సహకరించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కిడ్నాపైన యువతిని కాపాడేందుకు పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు. అయితే సీఎం ఆదిత్య నాథ్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలైన బీఎస్పీ, ఎస్పీ, కాంగ్రెస్ మండిపడ్డాయి. నిందితులను కాపాడేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆరోపించాయి.

# బంగ్లాలో ఆగని దాడులు

**దుండగుల దాడిలో మరో హిందువు హత్య**

**ఢాకా :** కొంత కాలంగా బంగ్లాదేశ్ లో మైనారిటీలపై జరుగుతున్న దాడుల్లో భాగంగా మరో హిందువు కన్నుమూశాడు. సునమ్‌గంజ్ జిల్లాలో ఓ అల్లరి మూక చేతుల్లో జై మహాపాత్రో అనే హిందువు ప్రాణాలు కోల్పోయాడు. ఈ హత్యోదంతం తీవ్ర కలకలం రేపుతోంది. మీడియా కథనాల ప్రకారం.. సునమ్‌గంజ్ జిల్లాలో జరిగిన భంగాడోహోర్ గ్రామంలో ఆర్థిక లావాదేవీల అంశాన్ని ఆధారంగా చేసుకొని గురువారం 19 ఏళ్ల జై మహాపాత్రపై అమీరుల్ ఇస్లాం అనే వ్యక్తితోపాటు మరికొంత మంది దాడి చేశారు. ఈ దాడిలో మహాపాత్రో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతన్ని ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సమాచారం. హత్య వార్త తెలియగానే స్థానిక హిందూ సమాజం, మానవ హక్కుల సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశాయి. ఢాకాలోని పలు ప్రాంతాల్లో శనివారం నిరసన ప్రదర్శనలు జరిగాయి. 'జై మహాపాత్రోకు న్యాయం ' కావాలంటూ ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేశారు. బంగ్లాదేశ్ విద్యార్థి నాయకుడు ఉస్మాన్ హాదీ హత్య అనంతరం దేశంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. 35 రోజుల్లో 11 మంది హిందువుల చనిపోయినట్లు సమాచారం.

# అక్రమంగా ప్రవేశించేందుకు యత్నం

**సరిహద్దుల్లో చైనా మహిళ అరెస్ట్**

**న్యూఢిల్లీ :** భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించేందుకు యత్నించిన ఓ చైనా మహిళ అరెస్ట్ అయ్యారు. ఆమెను ఉత్తర్‌ప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్ జిల్లా ఇండో-నేపాల్ సరిహద్దు ప్రాంతంలో సశస్త్ర సీమా బల్ బలగాలు అదుపులోకి తీసుకున్నాయని ఓ సీనియర్ అధికారి వెల్లడించారు. సదరు మహిళల వద్ద ఉన్న డాక్యుమెంట్ల ఆధారంగా ఆమె పేరు హువాజియా జీ అని, ఆమెను చైనా దేశీయురాలిగా గుర్తించినట్టు నౌతన్వా స్టేషన్ హౌస్ ఆఫీసర్ తెలిపారు. సరైన వీసా, పాస్‌పోర్టులు లేకుండానే హువాజియా ఇండియాలోకి చొరబడేందుకు ప్రయత్నించిందనీ. అందుకే ఆమెను అదుపులోకి తీసుకున్నామని వెల్లడించారు. అయితే.. హువాజియా స్వస్థలం వివరాలు సహా ఆమె భారత పర్యటనకు గల ఉద్దేశమేంటో తెలుసుకునే దిశగా దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఆయన చెప్పారు.

# స్వాభిమాన్ పర్వ్

**సోమనాథ్ దేవాలయంలో మోడీ ప్రత్యేక పూజలు**

**ఆలయంపై మొదటి దాడి జరిగిన వెయ్యేళ్లు**

**స్వాభిమాన్ పర్వ్ కార్యక్రమంలో భాగంగా ఓంకార్ మంత్ర, మెగా డ్రోన్ షో**

**నేడు ప్రత్యేక ప్రార్థనలు**



**అహ్మదాబాద్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుజరాత్‌లో మూడు రోజుల పర్యటనలో భాగంగా రాజ్‌కోట్‌లోని హీరసర్ విమానాశ్రయానికి శనివారంనాడు చేరుకున్నారు. రాష్ట్ర మంత్రి కుంవర్జీ బావలియా, రాజ్‌కోట్ మేయర్ తదితరులు ప్రధాని సాదర స్వాగతం పలికారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో సోమనాథ్‌కు ప్రధాని బయలుదేరారు. ప్రధాని తన పర్యటనలో ప్రఖ్యాత సోమనాథ్ ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొనున్నారు. అనంతరం 'సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్' సెలబ్రేషన్స్‌లో పాల్గొంటారు.

సోమనాథ్ ఆలయంపై 1026లో గజనీ మహ్మద్ దాడి చేసి విధ్వంసం చేశాడు. పలువురు విదేశీ పాలకులు కూడా ఆలయంపై దాడి చేసి దోచుకున్నారు. అప్పట్నించి ఆలయ పునరుద్ధరణ పనులతో సోమనాథ్ ఆలయం తన వైభవాన్ని చాటుకుంటూనే ఉంది. అయితే మొదటిసారి జరిగిన దురాగతానికి వెయ్యేళ్లు పూర్తి అవుతున్న సందర్భాన్ని పురస్కరించి సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ పేరుతో ఏడాదంతా వివిధ కార్యక్రమాలను తలపెట్టారు. ఈనెల 8 నుంచి 11 వరకూ వివిధ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా వేలాది మంది సాధువులు ఈ ఉత్సవాల్లో పాల్గొని ఆలయ ఆవరణలో జరిగే 72 గంటల ఓంకార (క్షప) ఉచ్ఛరణ కార్యక్రమంలో పాల్గొనున్నారు. సాయంత్రం ఉత్సవాల్లో భాగంగా డ్రోన్ షో, మంత్ర పఠనం ప్రత్యేక ఆకర్షణలు కానున్నారు. సర్దార్ పటేల్ సారథ్యంలో 1951లో ఆలయ పునర్నిర్మాణం జరిగి భక్తుల సందర్శన కోసం తలుపులు తెరుచుకున్నారు. 2026లో 75వ వసంతానికి చేరుకోవడంతో సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. 'భారతీయ నాగరికత అజేయ సంకల్పం, బలానికి గొప్ప నిదర్శనం సోమనాథ్ ఆలయం పునర్నిర్మాణం. మన ఆధ్యాత్మిక సంప్రదాయానికి శక్తివంతమైన చిహ్నం. సంపూర్ణ విశ్వాసం, ఉత్సుకత, భక్తితో యావద్దేశం స్వాభిమాన్ పర్వ్ ఉత్సవాలను జరుపుకొంటోంది' అని మోదీ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. సోమనాథ్ ఉత్సవాల్లో భాగంగా జనవరి 11వ తేదీ ఉదయం 9.45 గంటలకు జరిగే శౌర్యయాత్రలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొనున్నారు. సోమనాథ్ ఆలయాన్ని శతాబ్దాలుగా కాపాడుకుంటున్న యోధుల సంస్మరణగా ఈ శౌర్యయాత్ర నిర్వహిస్తున్నారు. ధైర్యం, త్యాగం, శౌర్యానికి ప్రతీకలుగా 108 అశ్వాలు ఈ యాత్రలో పాల్గొంటాయి. సాయంత్రం జరిగే ఓంకార మంత్రోచ్ఛరణ కార్యక్రమంలోనూ ప్రధాని పాల్గొంటారు. ఆలయ చరిత్ర, భారతదేశ సమున్నత ఆధ్యాత్మిక విలువలపై జరిగే పబ్లిక్ ప్రోగ్రాంలో ఆయన ప్రసంగిస్తారు.

# నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం

**ఏపీలోని పలు జిల్లాల్లో వాతావరణంలో మార్పులు**

**రెండ్రోజులు పాటు వర్షాలు కురిసే అవకాశం**



**అమరావతి :** నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రస్తుతం బలపడుతూ కేంద్రీకృతమై ఉంది. ఈ వాయుగుండం ప్రభావం వల్ల ఏపీలోని పలు జిల్లాల్లో వాతావరణంలో గణనీయమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయని చెప్పుకొచ్చారు. వాతావరణ పరిస్థితుల్లో ఏర్పడిన మార్పులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు వెల్లడించారు. వాయుగుండం వల్ల ఏపీలో రెండ్రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర వాయుగుండం ప్రస్తుతం దక్షిణ భారత తీరం వైపు పయనిస్తోందని తెలిపారు. వాయుగుండం ప్రభావం వల్ల ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, శ్రీలంక తీర ప్రాంతాల్లో వాతావరణం వేగంగా మారుతోందని పేర్కొన్నారు. ఈ వాయుగుండం ప్రభావంతో శని, ఆదివారాల్లో పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. వాయుగుండం ప్రభావం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లోని తీర ప్రాంతాలు, రాయలసీమ జిల్లాల్లో మేఘావృత వాతావరణం నెలకొంది. ముఖ్యంగా తూర్పు దిశ నుంచి వీస్తున్న గాలుల కారణంగా వర్షపాతం పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపిన వివరాల ప్రకారం నెల్లూరు, చిత్తూరు, తిరుపతితో పాటు మరికొన్ని జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. తీవ్ర వాయుగుండం ప్రభావం ఏపీపై పూర్తిగా లేకపోయినా, దాని అనుబంధ ప్రభావంతో కొన్ని జిల్లాల్లో వర్షాలు పడనున్నాయి. ముఖ్యంగా బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లా, రాయలసీమ ప్రాంతంలోని కొన్ని జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. రైతులు, ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం.. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన ఈ తీవ్ర వాయుగుండం ఉత్తర శ్రీలంకలోని ట్రింకోమలీ జాఫ్నా మధ్య ప్రాంతంలో తీరం దాటే అవకాశం ఉంది. తీరం దాటిన తర్వాత ఇది క్రమంగా బలహీనపడే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. గంటకు సుమారు 13 నుంచి 15 కిలోమీటర్ల వేగంతో వాయుగుండం వాయువ్య దిశగా కదులుతోందని తెలిపారు. ఈ వాయుగుండం శ్రీలంక తీరాన్ని దాటే సమయంలో ఆకాశం మేఘావృతంగా ఉండడంతో పాటూ బలమైన గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. సముద్రతీర ప్రాంతాల్లో గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని.. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని సూచించారు. నైరుతి బంగాళాఖాతంలో సముద్రం అలజడిగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. ఈ క్రమంలో ఏపీ తీర ప్రాంతాల మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు సూచించారు. ముఖ్యంగా నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, కృష్ణా తీర ప్రాంతాల్లో సముద్రం ప్రమాదకరంగా ఉండే అవకాశం ఉందని వెల్లడించారు. వర్ష సూచన ఉన్న జిల్లాల్లోని రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. కోత దశలో ఉన్న పంటలను రక్షించుకోవాలని పేర్కొన్నారు. నీటి నిల్వలు ఏర్పడకుండా చూడాలని తెలిపారు. పంట పొలాల్లో కాలువలు శుభ్రంగా ఉంచాలని సూచించారు. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నష్టాన్ని కలిగించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. నెల్లూరు, తిరుపతి వంటి పట్టణాల్లో లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచే అవకాశం ఉందని తెలిపారు. ఈ క్రమంలో విద్యుత్ సరఫరాలో స్వల్ప అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించారు. పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని స్థానిక యంత్రాంగం అప్రమత్తంగా ఉందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ప్రజలు అవసరం లేకుండా బయటకు వెళ్లవద్దని సూచించారు. వర్షాల కారణంగా ప్రస్తుతం ఉన్న చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వెల్లడించారు. ముఖ్యంగా ఉత్తర కోస్తాలో పొగమంచు ప్రభావం ఎక్కువగా ఉంటుందని వివరించారు. చలి ప్రభావం దృష్ట్యా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అన్ని జిల్లాల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించింది. ఈ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని తెలిపారు. అవసరమైతే సహాయక చర్యలు చేపట్టేందుకు రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు అధికారులు పేర్కొన్నారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం రాబోయే 24 నుంచి 48 గంటల్లో వర్ష తీవ్రత క్రమంగా తగ్గే అవకాశం ఉందని తెలిపారు. శ్రీలంక తీరం దాటిన తర్వాత వాయుగుండం బలహీనపడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. అయితే స్థానిక వాతావరణ పరిస్థితులను బట్టి కొన్ని ప్రాంతాల్లో వర్షాలు అనూహ్యంగా కురిసే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఆత్మ విశ్వాసమే విజయానికి సోపానం

**చరిత్ర పాఠాల నుంచి ప్రేరణ పొందాలి**

**మన స్వాతంత్ర్య యోధుల ధీరత్వం పుణికి పుచ్చుకోవాలి**

**వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్‌లో అజిత్ ధోవల్**



**న్యూఢిల్లీ :** మన దేశ చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకోవాలని యువతకు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దబోల్ సూచించారు. ప్రతీకారం మంచిది కాదని.. దానిని ప్రేరణ శక్తిగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. కేవలం మన సరిహద్దుల వద్దే కాకుండా.. దేశంపై గతంలో జరిగిన అణచివేతకు ప్రతీకారం తీర్చుకోవాలని అన్నారు. ఇందుకోసం దేశ సైనిక, ఆర్థిక, సామాజిక భద్రతను బలోపేతం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ వంటి స్వాతంత్ర్య సమరయోధుల ధీరత్వాన్ని పుణికి పుచ్చుకోవాలన్నారు. చరిత్రలో ఇతర దేశాలు మనపై దాడులు చేసి ఆలయాలు, గ్రామాలను ధ్వంసం చేసినప్పటికీ మన పూర్వీకులు మాత్రం ఏ దేశ ప్రజలకూ ఎటువంటి హాని చేయలేదని అజిత్ డోభాల్ పేర్కొన్నారు. వారి నుంచి పాఠాలు నేర్చుకొని మనం కూడా ఇతరులను ఇబ్బందిపెట్టకుండా ప్రగతిశీల సమాజం వైపు అడుగులు వేయాలని సూచించారు. ఏ దేశమైనా అభివృద్ధి బాటలో నడవాలంటే సరైన నాయకత్వం అవసరమని పేర్కొన్నారు. ఢిల్లీలో శనివారంనాడు జరిగిన 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్' కార్యక్రమంలో యువతను ఉద్దేశించి అజిత్ డోభాల్ మాట్లాడారు. నాయకత్వం గొప్పదనాన్ని తెలుపుతూ.. 'ఒక గొర్రె నేతృత్వంలోని వెయ్యి సింహాలకు భయపడను.. కానీ సింహం నేతృత్వంలోని వెయ్యి గొర్రెలకు భయపడతాను' అని ఫ్రాన్స్ చక్రవర్తి నెపోలియన్ అన్న మాటలను గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. కేవలం పదేళ్లలో ఎన్డీఏ ప్రభుత్వం అన్ని రంగాల్లో దేశాన్ని ముందుకు నడిపిందన్నారు. మరికొన్నేళ్లలో భారత్ అభివృద్ధి చెందిన దేశాల వరుసలో నిలుస్తుందని విశ్వాసం వ్యక్తంచేశారు. దేశాభివృద్ధి, ప్రజల సంక్షేమం వంటి విషయాల్లో ప్రధాని మోదీ నిబద్ధత, కృషి, నాయకత్వ భావాలు, అంకితభావం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. మీరు అదృష్టవంతులు, ఇండిపెండెంట్ ఇండియాలో మీరు పుట్టారు. భారతదేశం వలసవాదుల గుప్పిట్లో ఉన్నప్పుడు నేను పుట్టాను' అని 81 ఏళ్ల డోభాల్ అన్నారు. దేశవ్యాప్తంగా 3,000 మంది యువ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భగత్‌సింగ్‌ను ఉరి తీశారని, సుభాష్ చంద్రబోస్ తన జీవితాంతం కష్టపడ్డారని, స్వాతంత్ర్య సముపార్జన కోసం మహాత్మాగాంధీ సత్యాగ్రహం చేశారని డోభాల్ అన్నారు. ప్రపంచంలో జరిగిన దాడులు, యుద్ధాలకు కొన్ని దేశాలు తమ ఇష్టారీతిగా బలప్రయోగానికి దిగడమే కారణమని అన్నారు. 'మీరు శక్తిమంతులైతేనే స్వేచ్ఛగా మనగలుగుతారు. ఆత్మవిశ్వాసం లేకుండా ఎంత శక్తి ఉన్నా, ఆయుధ సంపత్తి ఉన్నా వృథా. అలాంటి గొప్ప నాయకులు మనకు ఉండటం మనం చేసుకున్న అదృష్టం' అని డోభాల్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేరును నేరుగా ప్రస్తావించకుండా.. ఆయన పట్టుదల, అంకితభావం, క్రమశిక్షణ మన అందరికీ స్ఫూర్తి అని డోభాల్ అన్నారు. నాయకత్వం గొప్పతనాన్ని వివరిస్తూ నెపోలియన్ అన్న మాటలను ఆయన గుర్తుచేశారు. ఒక గొర్రె నేతృత్వంలోని వెయ్యి సింహాలకు కూడా తాను భయపడనని, కానీ ఒక సింహం నాయకత్వంలోని వెయ్యి గొర్రెలకు భయపడతానని నెపోలియన్ చెప్పేవారని అన్నారు. మనది ప్రగతిశీల సమాజమని, మనం ఇతరుల నాగరికత, ఆలయాలపై దాడులు చేయమని అన్నారు. భారతదేశంపై గతంలో జరిగిన దాడులను

ప్రస్తావిస్తూ, ఈ దాడుల్లో లెక్కకుమించి ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, వేలాది ఆలయాలు ధ్వంసమయ్యాయని, గ్రామాలను దోచుకున్నారనీ, మన నాగరికతను అణిచివేశారని అన్నారు. చరిత్ర మనకు సవాళ్లు విసురుతోందన్నారు. అయితే ఇందుకు తగిన ÷ర్ ఇవాళ్టి యువతలో ఉందన్నారు. ప్రతీకారం అనేది మంచి పదం కానప్పటికీ, అది శక్తిమంతమైనదని అన్నారు. దేశం కోసం మనం ప్రతీకారం తీర్చుకోవాలి, అందుకోసం విలువలతో కూడిన సమున్నత భారతదేశాన్ని పునర్నిర్మించుకోవాలని దిశానిర్దేశం చేశారు.



సంపాదకీయం

# పాశర్లపూడి నుంచి నేటిదాకా..!

గోదావరి పరవళ్లు, పచ్చటి ప్రకృతి అందాలతో అలరారే కోనసీమలో చమురు, సహజవాయు నిక్షేపాల అన్వేషణకు కొన్ని దశాబ్దాల క్రితం ఓఎన్‌జిసి అడుగుపెట్టింది. అప్పటి నుంచి ఆ ప్రాంత ప్రజలు నిప్పుల కొలిమిని గుండెలపై మోస్తున్నారు. పొలాల్లో, ఇళ్లమధ్య, కాళ్ల కింద ఆయిల్, గ్యాస్ పైపులైన్లతో భయం భయంగా బతుకీడుస్తున్నారు. ముప్పై ఏళ్ల క్రితం 1995 జనవరిలో ఎగసిన పాసర్లపూడి బ్లోఅవుట్‌ను అదుపు చేయడానికి 65 రోజులు పట్టింది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద రెండవ బ్లోఅవుట్. ఆరు వేల కుటుంబాలు సహాయ శిబిరాలలో తలదాచుకోవాల్సి వచ్చింది. పంట నష్టం, పర్యావరణ నష్టం అపారం. అంతకుముందు 1993లో కొమరాడలో 28 రోజులు, 1997లో దేవరపల్లిలో రెండు రోజులు, 2020లో ఉప్పూడిలో మూడు రోజులు బ్లోఅవుట్‌లు కొనసాగాయి. ఉప్పూడి విస్ఫోటనానికి కోల్‌కతాకు చెందిన పిఎఫ్‌హెచ్ అనే ప్రైవేటు సంస్థ డ్రిల్లింగ్ కారణమని తేల్చారు. 2014 జూన్ 27న మామిడికుదురు మండలం నగరంలో గెయిల్‌కు చెందిన మెయిన్ పైప్‌లైన్ నుంచి గ్యాస్ లీకై 22 మంది చనిపోయారు. కాలం చెల్లిన పైప్‌లైన్లు, పరికరాలు, నిర్వహణాలోపం, ప్రైవేటు దోపిడీ వలన తరచు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు హడావిడి పడటం కాకుండా శాశ్వత భద్రతా చర్యలు చేపట్టడం ఉత్తమం. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం, ఓఎన్‌జిసి, ఇత్యాది వ్యవస్థలు ఆ పని చేసి ప్రజలకు ప్రమాదాల భయాల నుంచి విముక్తి కల్పించాలి. 1995లో చెలరేగిన పాశర్లపూడి బ్లో అవుట్ మరిచిపోలేని చేదు జ్ఞాపకంగా నిలిచి పోయింది. దాని గురించి ఇప్పుడు ప్రస్తావనకు వచ్చినా కోనసీమ వాసులు ఉలిక్కిపడుతుంటారు. ఈ ఘటన జరిగి 26ఏళ్లు పూర్తయ్యాయి. ఈ తరానికి ఆనాటి ఘటన తెలియకపోవచ్చు. సాంకేతికత పెద్దగా అందుబాటులో లేని ఆ సమయంలో దానిని ఆర్పేందుకు నానా యాతన పడ్డారు. ఇప్పుడు మరో మ్లో ఔట్ కడా ఆర్పడానికి వారమైనా చల్లారలేదు. అది1995 సంవత్సరం.. జనవరి నెల.. 8 తారీఖు. ఆకుపచ్చటి దుప్పటి పరుచుకున్నట్లు కనిపించే తూర్పుగోదావరి జిల్లా కోనసీమలోని మామిడికుదురు మండలం పాశర్లపూడి గ్రామం అది. ప్రజలంతా ఉదయాన్నే నిద్రలేచి ఎవరి పనుల్లో వారు నిమగ్నమై ఉన్నారు. అంతే ఒక్కసారిగా సంభవించిన భారీ శబ్దంతో అందరూ ఉలిక్కిపడ్డారు. ఆ శబ్దం ఏంటా అనే తేరుకునేలోగానే ఆకాశాన్ని తాకుతున్నట్లుగా ఓ మంట పైకెగసింది. వెంటనే సైరన్ మోగడంతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు భయంతో వణికిపోయారు. చమురు అన్వేషణలో భాగంగా పాశర్లపూడి 19సెక్టార్ వద్ద ఓఎన్‌జీసీ సంస్థ జరుపుతున్న డ్రిల్లింగ్ పనుల్లో జరిగిన పొరపాటు వల్ల గ్యాస్ బయటికి లీకై మంటలు అంటుకున్నాయి. అంత మంట తాకిడికి సమీపంలోని కొబ్బరిచెట్లన్నీ క్షణాల్లోనే మాడి మసైపోయాయి. అప్పటివరకు చిన్న గ్యాస్ లీకులే చూసిన కోనసీమ ప్రజలు ఈ భయానక దృశ్యాన్ని చూసి అల్లాడిపోయారు. బ్లో అవుట్ నుంచి వచ్చే వేడి వల్ల చుట్టుపక్కల ప్రాంతాల్లోని చెట్లన్నీ క్రమంగా చనిపోయి మోడులుగా మిగిలాయి. రాత్రివేళ్లలో కొన్ని కిలోమీటర్ల వరకు పరిధి వరకు ఈ మంట కనిపించేది. ఈ బ్లో అవుట్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బ్లో అవుట్‌గా రికార్డులకెక్కింది. ఆనాడు దేశంలోనే ఎందరో నిపుణులు బ్లో అవుట్‌ను ఆర్పేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. ఎన్నో ప్రయత్నాల తర్వాత విదేశాలకు చెందిన కొందరు నిపుణులు సహకారంతో 65 రోజుల తర్వాత బ్లో అవుట్‌ను ఆర్పగలిగారు. జనవరి 8న సంభవించిన ఈ బ్లో అవుట్ మార్చి 15న అదుపులోకి రావడంతో ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ దృశ్యాన్ని చూసేందుకు గోదావరి జిల్లా వాసులతో పాటు ఇతర జిల్లాలు, వేరే రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు తండోపతండాలు తరలివచ్చేశారు. దీంతో రెండు నెలల పాటు పాశర్లపూడి పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతూనే ఉంది.

తాజాగా కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇసుమండలో ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ బావిలో సోమవారం సంభవించిన బ్లోఅవుట్ కోనసీమ వాసులతోపాటు యావత్ రాష్ట్రాన్ని కలవరపాటుకు గురి చేసింది. ప్రాణనష్టం లేకపోవడం పెద్ద ఊరట అయినా ఆర్పడం మా÷-తరం సవాల్‌గా మారింది. బ్లోఅవుట్ ఉధృతి తగ్గినప్పటికీ మూడు రోజులైనా కొనసాగుతుండటం ఆందోళన కలిగిస్తుంది. మంటలను అరికట్టేందుకు చర్యలు చేపట్టిన ఓఎన్‌జిసి అధికారులు, పూర్తిగా అదుపుకావడానికి మరికొన్ని రోజులు పడుతుందని చెబుతున్నారు. సాంకేతికత అందుబాటులోకి వచ్చినా ఇది మాత్రం అందకుండా పోతోంది. గ్యాస్, క్రూడ్ ఆయిల్ 30 మీటర్ల ఎత్తుకు ఉబికొచ్చి భారీ పేలుడు సంభవించి మంటలు వ్యాపించాయి. ప్రస్తుతం 10-15 మీటర్ల ఎత్తు వరకు మంటలు ఎగసిపడుతున్నాయి. అందువల్ల పూర్తిగా పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు కోనసీమ వాసుల కంటిపై నిద్ర ఉండదు. బ్లోఅవుట్ భయానికి మూడు గ్రామాల ప్రజలు బతుకుజీవుడా అని సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీశారు. విస్ఫోటనం ధాటికి వందలాది కొబ్బరి చెట్లు, వరి నారుమళ్లు, ఇతర పంటలకు భారీ నష్టం వాటిల్లింది. బాధితులకు సముచిత స్థాయిలో నష్ట పరిహారం చెల్లించాలి. ఓఎన్‌జిసి 2,600 మీటర్ల లోతు వరకు ఆయిల్, గ్యాస్ నిక్షేపాలను వెలికి తీస్తుంది. తాజాగా ప్రమాదం జరిగిన మోరీ బావి-5ను ఓఎన్‌జిసి 1993లో డ్రిల్లింగ్ చేసింది. ఈ బావిలో పీడనం అధికంగా ఉండటం వలన మరింత లోతుకు తవ్వకాలు ప్రమాదకరమని భావించి నిలిపేసింది. తిరిగి 2024లో ప్రెజర్ తక్కువుందని చెప్పి గుజరాత్‌కు చెందిన డీప్ అనే ప్రైవేటు సంస్థకు డ్రిల్లింగ్ నిమిత్తం ఓఎన్‌జిసి కాంట్రాక్టుకు ఇచ్చింది. విస్ఫోటనం జరిగిన రోజున 2,600 మీటర్ల లోతులో ఒక లేయర్‌లో ఎక్స్‌ప్లరేషన్‌కు ప్రయత్నించారు. ప్రజల మాన ప్రాణాలు కాపాడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ సైతం ప్రమాదానికి అసలు కారణాలపై ఇప్పటి వరకు తెలుసుకోలేక పోయారు. ప్రమాదంపై సమగ్ర విచారణ జరిగితేనే నిజాలు బయట పడతాయి. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా నివారించడానికి ఆస్కారం ఉంటుంది.



కంచర్ల అచ్యుత్ రావు
ఎడిటర్

# అట్టహాసంగా ముగిసిన 'అమరావతి ఆవకాయ' వేడుకలు

**ముగింపు వేడుకల్లో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్, పలువురు శాసనసభ్యులు**

**ఈ ఏడాది డిసెంబర్ 17,18,19 తేదీల్లో అమరావతి ఆవకాయ ఫెస్టివల్ నిర్వహిస్తామని మంత్రి దుర్గేష్ అధికారిక ప్రకటన**

**త్వరలోనే నంది నాటకోత్సవాలు, నంది అవార్డుల ప్రదానం**

**మూడు రోజుల వేడుకల్లో భాగంగా 45 వేల మందికి పైగా సందర్శన**



**విజయవాడ:** తెలుగు వారి సంస్కృతికి, రుచులకు మరియు కళలకు ప్రతిబింబంగా నిలిచిన 'అమరావతి ఆవకాయ్ణ ఉత్సవాలు ఆదివారం సాయంత్రం అత్యంత వైభవంగా ముగిశాయి. నగరంలోని పున్నమి ఘాట్, భవానీ ఐలాండ్ వేదికలుగా మూడు రోజుల పాటు జరిగిన ఈ వేడుకలకు ప్రజల నుండి అపూర్వ స్పందన లభించింది. ముగింపు వేడుకల్లో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ, అమరావతి ఆవకాయ్ ఫెస్టివల్‌ను ఒక బ్రాండ్‌గా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి ఏటా ఈ ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తామన్నారు. ఇందులో భాగంగా వచ్చే ఏడాది 2026 డిసెంబర్ 17, 18, 19 తేదీల్లో అమరావతి ఆవకాయ్ ఉత్సవాలు నిర్వహిస్తామని ఆయన అధికారికంగా ప్రకటించారు. గత ప్రభుత్వ హయాంలో కళలు, సంస్కృతి పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయని మంత్రి దుర్గేష్ విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కళాకారులకు ప్రాధాన్యతనిస్తూ కందుకూరి, ఉగాది పురస్కారాలను అందజేశామని గుర్తుచేశారు. త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో నంది నాటకోత్సవాలు నిర్వహించి, ప్రతిభావంతులకు నంది అవార్డులు అందజేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా టీమ్ వర్క్స్ ఆర్ట్స్ సంస్థ నాటకం, సినిమా, సాహిత్యం మరియు విభిన్న ప్రదర్శనలను ఒకే వేదికపైకి తీసుకురావడాన్ని మంత్రి దుర్గేష్ అభినందించారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ ఎన్టీఆర్ జీవిత ప్రస్థానంపై జరిగిన చర్చా కార్యక్రమం, సినీ దర్శకులు కోదండరామిరెడ్డి, రచయిత యండమూరి వీరేంద్రనాథ్ పాల్గొన్న 'సాహిత్యం-సినిమా' చర్చలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయన్నారు. నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ ప్రదర్శించిన కురుక్షేత్ర పద్యాల ఆలాపన, ఏకపాత్రాభినయం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వెంట్రిలాక్విజం ప్రదర్శనలు యువతను, పిల్లలను అలరించాయన్నారు. మనలో నిగూఢంగా దాగి ఉన్న ప్రతిభను, కళలను ప్రపంచానికి తెలపాలన్న ఉద్దేశంతో సీఎం చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న నిర్ణయాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని మంత్రి దుర్గేష్ అన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన ప్రోత్సాహంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆయా ప్రాంతాల ప్రత్యేకతలను దృష్టిలో ఉంచుకొని అధికారికంగా పండుగలు నిర్వహిస్తున్నామన్నారు. ఇటీవల కోనసీమలోని జగ్గన్నతోటలో జరిగే ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించడం హర్షణీయమని ఈ సందర్భంగా ఉదహరించారు. రాష్ట్రంలో లబ్ద ప్రతిష్టులైన స్వాతంత్ర్య సమరయోధులు, కవులు తదితరుల జయంతులు, వర్ధంతులు జరుపుకుంటూ ఘన నివాళులు అర్పిస్తున్నామని గుర్తుచేశారు. మూడు రోజుల్లో భవానీ ఐలాండ్‌కు 15 వేల మంది, పున్నమి ఘాట్‌కు 30 వేల మంది.. మొత్తంగా 45 వేల మందికి పైగా సందర్శకులు ఈ వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. అమరావతిని ప్రజారాజధానిగా, ఆవకాయను ఆంధ్రుల ప్రత్యేక రుచిగా అభివర్ణిస్తూ.. జీవితంలోని నవరసాల కలయికే ఈ ఫెస్టివల్ అని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పర్యాటక శాఖ అధికారులకు, టీమ్ వర్క్స్ ఆర్ట్స్ ప్రతినిధులకు, ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తెలుగు సంప్రదాయాన్ని భావితరాలకు అందించడంలో ఇలాంటి ఉత్సవాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా, పర్యాటక శాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, ఎండీ ఆమ్రపాలి కాట, టీమ్ వర్క్స్ ఆర్ట్స్ ప్రతినిధులు శ్యామ్స్, సంజయ్ రాయ్ తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా ఖాదీ మహోత్సవం

**రూ. 1.50 కోట్ల మైలురాయిని దాటిన విక్రయాలు**

**ముగింపు దశకు చేరుకున్న ప్రదర్శన.. మరో మూడు రోజులు అందుబాటుల..**

**ఆకట్టుకున్న మహిళల ఖాదీ ర్యాంప్ వాక్**





**విజయవాడ:** నగరంలోని మేరిస్ స్టెల్లా కళాశాల ఇండోర్ స్టేడియంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న 'ఖాదీ మహోత్సవం' ప్రదర్శన నగర ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటోందని ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ రాష్ట్ర సంచాలకులు డా. ఎస్. గ్రీప్, సహాయ సంచాలకులు ఆర్.ఎల్.ఎన్. మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూౌ అదిరిపోయిన ఖాదీ ర్యాంప్ వాక్ ఖాదీ వస్త్రాలతో మహిళలు హొయలొలికిస్తూ ప్రదర్శించిన ర్యాంప్ వాక్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. సంప్రదాయం--ఆధునికతకు సమన్వయ వేదికగా నిలిచిన ఈ ప్రదర్శనలో విక్రయాలు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. ఈ నెల 3వ తేదీ నుంచి ప్రారంభమైన ఖాదీ మహోత్సవంలో శనివారం నాటికి దాదాపు రూ. 1.50 కోట్ల (ఒక కోటి 50 లక్షల రూపాయల) విలువైన అమ్మకాలు జరగడం విశేషమన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి తీసుకువచ్చిన ఖాదీ, చేనేత వస్త్రాలు, హస్తకళా ఉత్పత్తులు, గ్రామీణ పరిశ్రమల వస్తువులు, సహజసిద్ధమైన ఆహార పదార్థాలు ఈ ప్రదర్శనలో కొలువుదీరాయని తెలిపారు. నగర ప్రజల నుంచి లభిస్తున్న అద్భుత స్పందనతో స్టాల్ నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. నాణ్యమైన ఖాదీ వస్త్రాలు తయారీ ధరలకే లభిస్తుండటంతో కొనుగోలుదారులు పెద్ద ఎత్తున క్యూ కడుతున్నారని పేర్కొన్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టాళ్లు సందర్శకులకు సరికొత్త అనుభూతిని అందిస్తున్నాయన్నారు. ఖాదీ, గ్రామీణ పరిశ్రమలను ప్రోత్సహించడమే ఈ మహోత్సవం ప్రధాన లక్ష్యమని, ఇప్పటికే కోటిన్నర రూపాయల విక్రయాలు జరగడం తమకు మరింత ఉత్సాహాన్నిస్తోందన్నారు. వినియోగదారులు కేవలం వస్త్రాలకే కాకుండా పర్యావరణహిత ఉత్పత్తుల పట్ల కూడా ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. నగర ప్రజలు ఖాదీ ఉత్పత్తులకు ఎంతో ఆదరణ చూపిస్తున్నారని, మిగిలిన మూడు రోజులు కూడా మరింతగా ఆదరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఖాదీ, గ్రామీణ పరిశ్రమలు, అలాగే ప్రధానమంత్రి ఉపాధి హామీ ఉత్పత్తి పథకం కింద తయారైన ఉత్పత్తులకు ఈ ఎగ్జిబిషన్‌లో మంచి స్పందన లభిస్తోందన్నారు. ఈ ఖాదీ మహోత్సవం ఇంకా మూడు రోజులు మాత్రమే నగర ప్రజలకు అందుబాటులో ఉంటుందని, అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని చేనేత కార్మికులకు అండగా నిలవాలని వారు కోరారు.

# విద్యుత్ విజిలెన్స్ అధికారుల తనిఖీలు.. రూ.6.44 లక్షల జరిమానాలు

**చల్లపల్లి:** విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు శనివారం మండల పరిధిలోని గ్రామాల్లో గృహాలు, వాణిజ్య సముదాయాల విద్యుత్ కనెక్షన్లను విస్తృతంగా తనిఖీలు చేశారు. జిల్లా విద్యుత్ శాఖ విజిలెన్స్ ఈఈ సిహెచ్. వాసు, ఉయ్యూరు ఈఈ బివి. సుధాకర్ ఆధ్వర్యంలో అధికారులు 27 బృందాలుగా ఏర్పడి 1971 నివాస గృహాలు, 186 వాణిజ్య సముదాయాల్లో విద్యుత్ సర్వీసులను తనిఖీచేశారు. అదనపు లోడు వాడుతున్న 225 సర్వీసులకు రూ. 6.44లక్షలు జరిమానాలు విధించారు. విద్యుత్ చౌర్యం చేసేవారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఏడీఈ ఎన్. సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఉయ్యూరు ఏడీఈ జి. హేమకుమార్, చల్లపల్లి ఏఈ జి. బసవశాస్త్రులు, డివిజన్ పరిధిలోని ఏఈలు, జేఈలు, సిబ్బంది పాల్గొన్నారు.



మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
ఆదివారం 11 జనవరి 2026


### 1 కోటి 40 లక్షలతో నిర్మాణం కానున్న అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా హాస్పిటల్ లో

# మూడు భవనాలు ప్లానింగ్ పై సమీక్ష

**- అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆదికారులకు సూచన**



**అనకాపల్లి, జనవరి 10 (మనసు లో మాట):** అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా అసుపత్రి లో నూతనంగా ఆర్ హెచ్ ఐ మిగ్నేసిత ఇండియా లిమిటెడ్ వారి సహకారంతో 1 కోటి 40 లక్షల రూపాయలతో డి అడిక్షన్ సెంటర్, మదర్ ఫీడింగ్ అండ్ వెయిటింగ్ హాల్, మోడరన్ మార్చురీ రూమ్ ఈ మూడు భవనాల మంజూరైన సందర్భంగా శనివారం హాస్పటల్ అధికారులు, అసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఈ నూతనంగా నిర్మించే భవనాలకు సంబందించిన ప్లానింగ్ వివరాలు అధికారులను అడిగి తెలుసుకుని తగు సూచనలు చేశారు. అనంతరం హాస్పిటల్ కి సంబంధించి, వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పేషెంట్ల కు ప్రైవేట్ హాస్పిటల్ దీటుగా సక్రమంగా, మెరుగైన వైద్యం అందివ్వాలని, వైద్యానికి సరిపడే మందులు అందించాలన్నారు. అలాగే ఔషధాలు లోటు లేకుండా భర్తీ చేస్తూ ఉండాలని, హాస్పిటల్ పరిసరాల, రూములు, టాయిలెట్స్, పరిశుభ్రంగా ఉంచాలని, ముఖ్యంగా పరిశుభ్రత విషయంలో ఉపేక్షించేది లేదని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి డిఎంహెచ్ ఓ డాక్టర్ హైమావతి, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాసరావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణారావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ఆళ్ల రామచంద్రరావు, తాడి శాంతి కుమారి రామకృష్ణ, గొర్లి శేఖర్, డాక్టర్ డి.డి నాయుడు, ఉల్లింగల రమేష్ పాల్గొన్నారు.

### ఘనంగా అనకాపల్లి వర్తక సంఘం

# ఏనబై వంసతాల వేడుకలు

- ముఖ్య అతిధిగా హాజరైన మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ
- నాల్గు వేల మంది పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణి కార్యక్రమం
- ఎనిమిది దశాబ్దాల పైగా విద్యా సంస్థలు, ప్రసూతి ఆసుపత్రి, రైతు, ప్రజా ప్రయోజన కార్యక్రమాలు చేపడుతున్న వర్తక సంఘం సేవలకు పలువురు ప్రశంస





**అనకాపల్లి, జనవరి 10 (మనసులో మాట):** అనకాపల్లి రింగ్ రోడ్డు లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో శనివారం అనకాపల్లి వర్తక సంఘ ఏనబై వసంతాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వర్తక సంఘం అధ్వర్యంలో ఏనిమిది దశాబ్దాల నుంచి ప్రతిష్టాత్మకంగా నామమాత్రపు ఫీజులతో నడుపుతున్న ప్రసూతి ఆసుపత్రి, కాలేజీ లు, స్కూల్స్ తదితర సంస్థ ల తోపాటు వివిధ ప్రజా ప్రయోజన సేవా కార్యక్రమాలకు పలువురు ప్రశంసలు అందుతున్నాయి. అనకాపల్లి వర్తక సంఘం ఆధ్వర్యంలో నడపబడుతున్న శ్రీ ఆదినారాయణ హైస్కూల్ స్థాపించి 75 సంవత్సరాలు, కాగా శ్రీ కొణతాల వెంకటస్వామి నాయుడు ప్రసూతి హాస్పిటల్ (గోసాసుపత్రి) స్థాపించి 80 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ అనకాపల్లి కి ప్రత్యేకత ఉందని, ఆ పేరు చెప్తే వెంటనే గుర్తొచ్చేది అనకాపల్లి వర్తక సంఘం. అనకాపల్లి కి ఈ వర్తక సంఘానికి విడదీయరాని అనుబంధం ఎంతో ఉందన్నారు. మహాత్మా గాంధీ స్ఫూర్తితో స్థాపించబడ్డ ఈసంఘం, ఎవరిమీద ఆధారపడకుండా స్వయం శక్తి తో , స్వయం ప్రతిపత్తి కలిగి ఉండాలన్నా పిలుపునందుకొని పెద్దలందరూ కలిపి 1942 లో ఈ వర్తక సంఘాన్ని స్థాపించడం జరిగిందన్నారు. దీని ద్వారా రైతు, ప్రజా, వర్తక, కార్మిక, గ్రామ ప్రయోజనాలు వంటివి ఎన్నో ఉన్నాయన్నారు. అనాడు ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ సదుపాయాలు లేని ఈ ప్రాంతంలో మనమే అభివృద్ధి పరుచుకోవాలన్నా ఉద్దేశ్యం తో ఈ సంస్థను స్వతంత్ర్యం రాకముందు స్థాపించారు. ఈ సంస్థ ద్వారా ప్రసూతి హాస్పిటల్, కాలేజీలు స్కూల్లో నిర్మించడం జరిగిందన్నారు. ఈ సంస్థ చేసే ధర్మం ద్వారా ఎన్ని ఆటుపోట్లు వచ్చిన సుదీర్ఘంగా 83 సంవత్సరాల నిలబడిందంటే పెద్దలందరూ కలిసి త్రికరణ శుద్ధిగా పనిచేయడమేనని అన్నారు. అత్యుత్తమ ప్రతిభ కలిగిన గైనకాలజిస్ట్ చే ఉచితంగా వైద్య సేవలు అందించిన ఏకైక వైద్యాలయం మన వర్తక సంఘ వారి సేవా దృక్పథానికి నిదర్శమని, అనకాపల్లి వర్తక సంఘం వెంకటస్వామినాయుడు 100 పడకల ప్రసూతి ఆసుపత్రి లో నామమాత్రపు ఫీజులతో అత్యుత్తమ ఉత్తమ సేవలందిస్తున్న ప్రసూతిని నిలయమని అన్నారు. అలాగే పిల్లలు చదువు కోవడానికి ఆర్థిక స్తోమత లేని వారు ఉన్నారని భావించి గవర్నమెంట్ ఫీజుల తరహా ఈ వర్తక సంఘం కాలేజీ నడపబడుతుందన్నారు. ఇలాంటి సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఇలాంటి సంస్థ ను మనం కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సంస్థపై ఆధారపడ్డ కార్మికులను కాపాడుకోవాలని, దాని కోసం ఈ బెల్లం మార్కెట్లో ఒక రైతు బజారు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. తద్వారా వారికి ఉపాధి దొరుకుతుందన్నారు. అలాగే పండగ పురస్కరించుకొని ప్రతి ఏటావలె ఈ ఏడాది సుమారు 4000 మంది పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనదాయకమన్నారు. ముందుగా అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘ అధ్యక్షులు కొణతాల లక్ష్మీనారాయణ (పెదబాబు), కార్యదర్శి తమ్మన రఘబాబు, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పచ్చికూర రాము, అనకాపల్లి నూకాంబిక దేవస్థాన ఛైర్మెన్ పీలా నాగశ్రీను, వర్తక సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



### డీకేపర్తి గ్రామంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు

# శ్రీకారం

**- ఇంటింటి కొళాయిలు ప్రారంభం**

**విజయనగరం (మనసులోమాట) జనవరి 10 :** రాష్ట్ర సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమలు, ఎన్ ఆర్ ఐ సాధికార శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శనివారం గంట్యాడ మండలం డీకేపర్తి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జలజీవన్ మిషన్ కార్యక్రమం ద్వారా రూ. 11 లక్షల 20 వేల వ్యయంతో చేపట్టిన త్రాగునీటి పథకం, ఇంటింటి కొళాయిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల అధికారులు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న మంత్రివర్యులు, ప్రజల సంక్షేమం దిశగా పలు కార్యక్రమాలను చేపట్టారు. ఇందులో భాగంగా మంత్రిగారి సొంత నిధులతో 600 దుప్పట్లు, సౌత్ ఏషియా ఎల్పీజీ సంస్థ సిఎస్ఆర్ నిధులతో 800 సోలార్ లాంతరులను పంపిణీ చేశారు. అదేవిధంగా డిఆర్డిఏ వెలుగు గ్రామ సంఘం ద్వారా 46 మంది స్వయం సహాయక మహిళలకు రూ. 23 లక్షల విలువైన వడ్డీ లేని ఉన్నతి రుణాల చెక్కులను పంపిణీ చేశారు. ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు సీమంతాలు నిర్వహించారు. పర్యటన లో భాగంగా డి కే పర్తి బ్రిడ్జ్ ని పరిశీలించిన మంత్రి బ్రిడ్జ్ కు అనుసంధానమైన రహదారిని వెంటనే పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కోటారుబిల్లి లో అంగన్‌వాడీలకు 5+ ఫోన్ల పంపిణీఅంగన్‌వాడీ వ్యవస్థను డిజిటలైజ్ చేసే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక అడుగు వేసిందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రలు, ఎన్ ఆర్ ఐ సాధికారత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గర్భిణీ స్త్రీలు, శిశువుల ఆరోగ్యం పట్ల అంగన్‌వాడీ కార్యకర్తలు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. తన దృష్టిలో ఐసీడీఎస్ అత్యంత కీలకమైన శాఖ అని, క్షేత్రస్థాయిలో అంగన్‌వాడీల పనితీరు సమాజంపై నేరుగా ప్రభావం చూపుతుందని ఆయన వివరించారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు 5+ స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు. 5+ ఫోన్ల ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల పనితీరులో పారదర్శకత పెరుగుతుందని, రికార్డుల నిర్వహణ సులభతరం అవుతుందని మంత్రి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందించడంలో అంగన్‌వాడీల పాత్ర కీలకమని కొనియాడారు. అంగన్‌వాడీ వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, ఆధునిక సాంకేతికతను వారికి అందుబాటులోకి తీసుకురావడం అందులో భాగమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాలలో డి ఆర్ డి ఎ పిడి శ్రీనివాస్ పాణి, ఐసిడిఎస్ పిడి విమాలారాణి, ఎంపిడిఒ, తహసీల్దార్, స్థానిక ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### బుచ్చింపేట జెడ్పీ హైస్కూల్‌కు ప్లేగ్రౌండ్ ఏర్పాటుకు

# తక్షణ చర్యలు

**- మంత్రివర్యులు నారా లోకేష్**

**రోలుగుంట (మనసులో మాట) జనవరి 10.** అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం బుచ్చింపేట గ్రామానికి చెందిన వార్డు కార్యదర్శి అనిమిరెడ్డి రమణ, గ్రామస్థుడు సబ్బవరపు లక్ష్మీ నారాయణ (పోలిష్) వారు స్వచ్ఛందంగా సుమారు రూ. 2 లక్షల సొంత నిధులతో బుచ్చింపేట జెడ్పీ హైస్కూలులో కళా వేదిక నిర్మించారు. ఈ నిర్మాణం గురించిన వివరాలు, అలాగే పాఠశాలలో ఆట స్థలం లేక విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఇటీవల విశాఖపట్నం పర్యటనలో ఉన్న ఐటీ, విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ తెలియజేశారు. ఈ సందర్భంలో మంత్రివర్యులు నారా లోకేష్ గ్రామ ప్రజల ఉపకార భావనను అభినందిస్తూ, “కళావేదిక నిర్మాణం మంచి ఆదర్శమని, విద్యా అభివృద్ధికి సమాజం ఇలాంటి సహకారం అందించడం ప్రసంశనీయం” అన్నారు. అలాగే బుచ్చింపేట జెడ్పీ హైస్కూల్‌కి ప్లేగ్రౌండ్ ఏర్పాటుకు తక్షణ చర్యలు తీసుకునే విధంగా సంబంధిత అధికారులకు సూచనలు చేస్తానని సానుకూలంగా స్పందించారు. గ్రామస్తులు ఈ సందర్భంగా రమణ మరియు లక్ష్మీ నారాయణకు అభినందనలు తెలుపుతూ, తమ పిల్లలకు మంచి సౌకర్యాలు అందించేందుకు ప్రభుత్వం సహకరించనుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

### కష్టపడిన వారికే తెలుగుదేశం పార్టీ లో

# ఎల్లపుడు గుర్తింపు

- మై టీడీపీ యాప్ ద్వారా పార్టీ, కూటమి ప్రభుత్వం చేస్తున్నవి ప్రజలకు టిడిపి శ్రేణులు చేరావేయాలి
- అనకాపల్లి నియోజకవర్గం లో టీడీపీ కార్యక్రమాలలో విశేష కృషి చేసిన 31 మంది యూనిట్, బూత్ ఇంచార్జిలకు ఉత్తమ కార్యకర్త అవార్డులు ప్రధానం
- ముఖ్య అతిధిలుగా హజరైన రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు



**అనకాపల్లి, జనవరి 10 (మనసు లో మాట):** అనకాపల్లి పట్టణం టీడీపీ కార్యాలయం లో శనివారం తెలుగుదేశం పార్టీ ఉత్తమ కార్యకర్తల అవార్డు ల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలు గా రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్, నియోజకవర్గ టిడిపి ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మెన్, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు, రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మెన్ మళ్ళ సురేంద్ర హజరయ్యారు. ఇటీవల రాష్ట్ర తెలుగుదేశం పార్టీ చేపట్టిన సువరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో విశేష కృషి చేసిన వారికీ ఉత్తమ కార్యకర్తల అవార్డులను వారు అందజేశారు. అనకాపల్లి నియోజకవర్గం లో టీడీపీ కార్యక్రమాలలో విశేష కృషి చేసిన 31 మంది యూనిట్, బూత్ ఇంచార్జిలకు ఉత్తమ కార్యకర్త అవార్డులు అందాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మై టీడీపీ యాప్ పై అవగాహన కల్పించారు. కాగా వైకాపా నాయకులు, జగన్ రెడ్డి లు కూటమి ప్రభుత్వం పై చేస్తున్న విషప్రచారాన్ని సోషల్ మీడియా వేదికగా తిప్పికొట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, క్లస్టర్ యూనిట్, బూత్ ఇంచార్జ్లు, పార్టీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ వరుదు కళ్యాణికి ఘన స్వాగతం

**అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఆధ్వర్యంలో సన్మానం**



**పాడేరు రూరల్, జనవరి 10 (మనసులో మాట)..** అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు నియోజకవర్గంలో నిర్వహించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లాస్థాయి విస్తృత సమావేశంలో పాల్గొనేందుకు జిల్లాకు విచ్చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు శ్రీమతి వరుదు కళ్యాణికి ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా జిల్లా ప్రజా ప్రతినిధులతో కలిసి అరకు శాసనసభ్యులు రేగం మత్స్యలింగం గారు ఎమ్మెల్సీ వరుదు కళ్యాణిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, దుస్సాలతో సన్మానించారు. అనంతరం పాడేరు మండలంలోని శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారి ప్రాంగణంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షుడు, పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు, అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, అరకు నియోజకవర్గ పార్టీ పరిశీలకులు ఏటివాక సత్యారావు తదితర జిల్లా ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్సీ వరుదు కళ్యాణికి అమ్మవారి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షులు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మాట్లాడుతూ, “వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గిరిజన, పేద, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే పార్టీ. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయి. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రజావ్యతిరేక నిర్ణయాలతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోంది. పార్టీ శ్రేణులు ఐక్యంగా ఉండి ప్రజల పక్షాన పోరాటాలు కొనసాగించాలి. ముఖ్యంగా మహిళలు, యువత పార్టీ బలోపేతంలో కీలక పాత్ర పోషించాలి” అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన స్పీకర్ అయ్యన్న



**నర్సీపట్నం, జనవరి 10 (మనసులో మాట)..** ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తోందని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. శనివారం నర్సీపట్నంలో నియోజకవర్గానికి చెందిన 24 మంది లబ్ధిదారులకు రూ. 13,30,218 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవయే పరమావధిగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, ఆపద సమయంలో నిరుపేదలకు అండగా నిలవడమే తమ బాధ్యతని స్పష్టం చేశారు. అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యే నిరుపేదలకు ఈ నిధి ఒక వరంలా మారిందన్నారు. నేడు చెక్కులు అందుకున్న వారిలో నాతవరం మండలానికి చెందిన 9 మంది, నర్సీపట్నం టౌన్కు చెందిన 5 మంది, మాకవరపాలెం మండలానికి చెందిన 5 మంది, నర్సీపట్నం మండలానికి చెందిన ముగ్గురు, అలాగే గొలుగొండ మండలానికి చెందిన ఇద్దరు బాధితులు ఉన్నారని ఆయన వివరించారు. నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడుతూ, గత 19 నెలల కాలంలో నర్సీపట్నం నియోజకవర్గంలో ఇప్పటివరకు 136 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సుమారు రూ. కోటి 24 లక్షల 60 వేల భారీ ఆర్థిక సహాయాన్ని అందించినట్లు తెలిపారు. కేవలం నర్సీపట్నమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 175 నియోజకవర్గాల్లోనూ ముఖ్యమంత్రి గారు అత్యంత పారదర్శకంగా ఈ సాయాన్ని అందిస్తున్నారని, ఇందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని స్పీకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాండప ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, జడ్పీటీసి రమణమ్మ, మాకవరపాలెం టీడీపీ మండల అధ్యక్షులు ఆర్ వై. పాత్రుడు, నర్సీపట్నం మండల టీడీపీ అధ్యక్షులు సుకల అప్పలనాయుడు, పలువురు నాయకులు పాల్గొన్నారు.



## విబిజి రామ్ జి పథక ప్రచార కమిటీ
# కో కన్వీనర్ గా మారిశెట్టి నియామకం

**అనకాపల్లి రూరల్, జనవరి 10 (మనసులో మాట):** బి బి జి రామ్ జి పథక ప్రచార కమిటీ జిల్లా కోక్ కన్వీనర్ గా మారిశెట్టి భాస్కరరావు నియమితులయ్యారు. శనివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ మోడీజీ సాధ్యంలో కేంద్ర ప్రభుత్వం వి బి జి రామ్ జి (భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ ఏవం అజీవక మిషన్ గ్రామీణ చట్టం) పథకం నేటి దేశ అవసరాలను దృష్టిలో పెట్టుకొని నూతన చట్టాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. నూతన విధానంలో 100 రోజులు నుంచి 125 రోజులు పని దినాలకు పెంచడం, ఏడు రోజులకే బ్యాంకులో డబ్బులు వేయడంతో అన్నదాతలు, కార్మికులు, గ్రామీణ పేద ప్రజలు ఈ పథకంపై ఆధారపడ్డ అన్ని వర్గాల పేదలకు ఈ పథకం ద్వారా మరింత లబ్ధి చేకూరుతుందన్నారు. వికషిత్ భారత్ 2047 విజన్ లో భాగంగా రూపుదిద్దారని, దీంతో అవినీతికి తావు లేకుండా, సామాన్య గ్రామీణులకు మేలు జరుగుతుందన్నారు. గ్రామీణ ఉపాధి మరియు జీవికా హామీ పథకం ముఖ్య ఉద్దేశం గ్రామీణ ప్రాంతాలలో వస్తువులు మరియు సేవల కోసం మరింత ఉద్యోగ హామీని మరింత విస్తరించడం. పనులను ట్రాక్ చేయడానికి బయోమెట్రిక్, జియో టాకింగ్, మొబైల్ ఆధారిత వ్యవస్థలు, అధునాతన డిజిటల్ పద్ధతులు అవలంబించడంతో పూర్తి పారదర్శకతకు పెద్దపేట వేయడం జరిగిందన్నారు. గ్రామ పంచాయతీలకే ప్రణాళికలు వేసుకోవడం, గ్రామీణ వనరుల అభివృద్ధి నీటి భద్రత, పర్యావరణ పరిరక్షణ, సౌకర్యాలు కల్పించడం ప్రధానమన్నారు. ప్రచార కమిటీలు ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో అనేక కార్యక్రమాలు చేపడతామన్నారు. ముఖ్యంగా రైతులు, కార్మికులు, కూలీలతో అవగాహన సదస్సులు, ట్రాక్టర్లు, ఎడ్లబండ్లు ర్యాలీలు, కరపత్రాలు పంపిణీ, సోషల్ మీడియా వేదికగా విస్తృత ప్రచారం చేసి సంబంధిత వర్గాల సందేహాలను నివృత్తి చేస్తామన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ నేతృత్వంలో ఎంపీ సీఎం రమేష్, జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు లకు బాధ్యతలు అప్పగించినందుకు భాస్కరరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కోడిపందాలు, పేకాట నిర్వహిస్తే
# కఠిన చర్యలు తప్పవు
### - మాకవరపాలెం ఎస్ఐ దామోదర్ నాయుడు



**మాకవరపాలెం, జనవరి 10 (మనసులో మాట):** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మాకవరపాలెం మండల పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని మాకవరపాలెం ఎస్ఐ దామోదర్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గౌరవ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కోడిపందాలు, పేకాట, జూదం పూర్తిగా నిషేధించబడినవని స్పష్టం చేశారు. ఎక్కడైనా కోడిపందాలు లేదా జూదం నిర్వహించినా, ఆడినా, నిర్వహణకు సహకరించినా సంబంధిత వ్యక్తులపై జంతు క్రూరత్వ నివారణ చట్టం మరియు ఏపీ గేమింగ్ యాక్ట్ ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పండుగల సమయంలో గ్రామాల్లో అటెన్షన్ డైవర్షన్ గ్యాంగులు సంచరించే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ప్రజలు తమ నగదు, బంగారు ఆభరణాలు తదితర విలువైన వస్తువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. భోగి పండుగ రోజున మంటలు వేస్తున్న సమయంలో వృద్ధులు, పిల్లలు, మహిళలు మంటలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవలి కాలంలో చలి కుంపట్ల వద్ద అజాగ్రత్త కారణంగా కాలిన ప్రమాదాలు జరుగుతున్నాయని, తగిన జాగ్రత్తలు పాటించి ప్రమాదాలను నివారించుకోవాలని తెలిపారు. పండుగ సందర్భంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, మద్యం సేవించి గొడవలకు పాల్పడడం, ఇతరులకు అసౌకర్యం కలిగించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మద్యం మత్తులో వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్ చేయడం, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం నిషేధమని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలంతా పోలీస్ శాఖకు సహకరించి, శాంతియుత వాతావరణంలో సంక్రాంతి పండుగను జరుపుకోవాలని ఎస్ఐ కోరారు. మండల ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి తమ తమ గ్రామాల్లో సురక్షితంగా, ఆనందంగా, ఆహ్లాదకరంగా సంక్రాంతి పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజల భద్రత, శ్రేయస్సే పోలీస్ శాఖ ప్రథమ కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు.

## శనివారం వారపు సంత
# సంక్రాంతి శోభతో కళకళలాడింది
### జనాలతో కిక్కిరించిన వారపు సంత - పొంగలి చేసేందుకు మట్టి కుండలు విక్రయాలు



**హుకుంపేట జనవరి 10 (మనసులో మాట)..** హుకుంపేట మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన వారపు సంత సంక్రాంతి శోభతో కళకళలాడింది. పండగ సంత కావడంతో మండలంతో పాటు చుట్టుపక్కల గ్రామాలు, ఏజెన్సీ ప్రాంతాల నలుమూలల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. దీంతో సంత ప్రాంగణం జనాలతో కిక్కిరిసిపోయింది. ప్రత్యేకంగా సంక్రాంతి పండగను పురస్కరించుకుని ప్రజలు సంప్రదాయ వస్త్రధారణలో దర్శనమిచ్చారు. సంక్రాంతికి సంబంధించిన కొనుగోలు వస్తువులతో సంత రద్దీగా మారింది. పొంగలి చేసేందుకు అవసరమైన మట్టి కుండలు, పళ్లాలు, పీటలు, కర్రపరికరాలు విస్తృతంగా విక్రయమయ్యాయి. మహిళలు కొత్త చీరలు, గాజులు, పండగ సామగ్రిని కొనుగోలు చేయగా, పురుషులు ధోతీలు, షర్టులు తదితర వస్త్రాలను కొనుగోలు చేశారు. చిన్నారులు బొమ్మలు, తీపి పదార్థాల వైపు ఆకర్షితులయ్యారు. ఏజెన్సీ ప్రాంత సంప్రదాయానికి ప్రతీకగా ప్రతి పల్లెలో నిర్వహించే దింస నృత్యాలకు సంబంధించిన తుడుములు, డప్పులు, అలంకరణ సామగ్రి విక్రయాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పంట సంత కావడంతో గిరిజనులు పండించిన ధాన్యాలు, కూరగాయలు, అటవీ ఉత్పత్తులను అమ్ముతూ సంప్రదాయ నమ్మకాలను ఆచరించారు. అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయంతో నూతన వస్త్రాలు కొనుగోలు చేసి సంక్రాంతి పండగను ఆనందంగా జరుపుకునేందుకు సిద్ధమయ్యారు. మొత్తం మీద హుకుంపేట వారపు సంత సంక్రాంతి సందడితో పండగ వాతావరణాన్ని తలపించింది

# పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ వేగంగా పూర్తి చేయాలి
### -జాయింట్ కలెక్టర్ ఎస్. సేధు మాధవన్



**విజయనగరరం (మనసులోమాట) జనవరి 10 :** జిల్లాలో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ ప్రక్రియను యుద్ధప్రతిపాదికన పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. సేధు మాధవన్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన బాడంగి, రామభద్రపురం మండలాల్లో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను, ప్రభుత్వ సేవల అమలును పరిశీలించారు. ముందుగా బాడంగి మండలంలోని ముగడ, కోడూరు గ్రామాలను సందర్శించిన జేసీ, అక్కడ రైతులకు నేరుగా పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమి హక్కు పత్రాల పంపిణీలో జాప్యం జరగకూడదని, అర్హులైన ప్రతి రైతుకు సకాలంలో పాసుపుస్తకాలు అందేలా చూడాలని రెవెన్యూ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. స్థానిక రైస్ మిల్లును తనిఖీ చేశారు. ట్రక్ షీట్లు, స్టాకును, ఇతర రికార్డులను పరిశీలించారు. రైతులు ఇబ్బంది పడకుండా వెంటవెంటనే ట్రక్ షీట్లు జారీ చేయాలని, మిల్లింగ్ వేగంగా నిర్వహించి, బియ్యాన్ని తరలించాలని ఆదేశించారు. అనంతరం రామభద్రపురంలోని రేణు గ్యాస్ ఏజెన్సీని జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్యాస్ ఏజెన్సీలోని స్టాక్ రిజిస్టర్లను, వినియోగదారుల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. గ్యాస్ పంపిణీలో అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. వినియోగదారుల నుంచి ఏవైనా ఫిర్యాదులు అందితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ పర్యటనలో రామభద్రపురం తహసీల్దార్ రఫీ జాన్, బాడంగి తహసీల్దార్ వరప్రసాద్‌లతో పాటు సంబంధిత మండలాల డిటిలు, ఇతర రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గుడి సింహ ద్వారం ప్రారంభించిన శాసనసభ్యులు బండారు



**కె కోటపాడు, జనవరి 9 (మనసులో మాట) :** తల్లిదండ్రుల పేరుతో సొంత నిధులు ఆధ్యాత్మిక సేవ చేయడం ఎంతో శుభ పరిణామం అని మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. సోమవారం మేజర్ పంచాయితీ చౌడువాడ గ్రామంలో చౌడువాడ గ్రామానికి చెందిన మొల్లి అప్పలనాయుడు, అప్పల నరసమ్మ, కుమారుడు మొల్లి గోవింద సుమారు ఐదు లక్షలు రూపాయలు వ్యయంతో గ్రామంలో నిర్మించిన దండు ముత్యాలమ్మ ఆలయ ముఖ సింహద్వారం నిర్మాణం నిర్మాణం చేశారు. శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, మాజీ శాసనసభ్యులకు రామానాయుడు, వెలమ కార్పొరేషన్ చైర్మన్ పివీజీ.కుమార్, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జూరెడ్డి రాము సర్పంచ్ దాడి ఎరికు నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు రొంగలి మహేష్ లు ఆలయ సింహద్వారాన్ని ప్రారంభించారు. తన తల్లిదండ్రులు ఆశీస్సులతో భక్తియే పరమావధిగా భావించి ఈ ఆలయాన్ని అభివృద్ధి పరచాలని సదుద్దేశంతో ఈ సింహద్వారాన్ని తన సొంత నిధులతో నిర్మాణం చేపట్టడం జరిగిందని గోవింద అన్నారు. ఈ కార్యక్రమంలో పాతరపల్లి కోటి, మాలి బాబు, నాగు, గొలగాని సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి సోషల్ సర్వీస్ గ్రూప్ సేవలు భేష్
### - సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు పలువురి ప్రశంస



**అనకాపల్లి, జనవరి 10 (మనసులో మాట):** అనకాపల్లి సోషల్ సర్వీస్ గ్రూప్ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు పలువురి ప్రశంసలు అందుతున్నాయి. శనివారం అనకాపల్లి మండలం వెంకుపాలెం లోని వృద్దాశ్రమం, యలమంచిలి మండలం కొక్కిరాపల్లి లోని ప్రేమ సమాజం లలో నిత్యవసర సరుకులు సోషల్ సర్వీస్ గ్రూప్ ప్రతినిధులు కె. వి గౌరీపతి మాష్టారు, రిటైర్డ్ హెచ్ పిసిఎల్ మేనేజర్ ఎ.ఎన్ వి అప్పారావు, రిటైర్డ్ తహశీల్దార్ పగడాల వీరభద్రరావు, రిటైర్డ్ ఒఎన్ జిసి మేనేజర్ శరగడం శంకరరావు తదితరులు అందజేశారు. వెంకుపాలెం లోని వృద్దాశ్రమం లో వృద్దులకు 25 కేజీల బియ్యం బస్తా, ఎండుమిర్చి, , గోధుమపిండి, పెసరపప్పు, గోధుమనూక, మసాలా దినుసులు, పంచదార, బట్టల సబ్బులు, టీ పొడి పసుపు వంటి నిత్యావసర వస్తువులు ఇవ్వడం జరిగింది. అలాగే కొక్కిరాపల్లి లోని ప్రేమసమాజం లో వృద్దులు, పేద విద్యార్థులకు 25 కేజీల బియ్యం బస్తా, ఎండుమిర్చి, , గోధుమపిండి, పెసరపప్పు, గోధుమనూక, మసాలా దినుసులు, పంచదార, బట్టల సబ్బులు, టీ పొడి, పసుపు వంటి నిత్యావసర వస్తువులు వారు అందజేశారు. ఈ కార్యక్రమం లో సోషల్ సర్వీస్ గ్రూప్ సభ్యులు కొడుకుల సూర్యనారాయణ వారి కుమారుల సహకారం తో సదరు సెంటర్ లలో ఉంటున్న 12 మంది వృద్ధ మహిళలకు కొత్త చీరలు పంపిణీ చేశారు. అలాగే ప్రేమసమాజం లో ఉంటున్న బాలబాలికలకు, వృద్దులకు బిస్కెట్ ప్యాకెట్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ సర్వీస్ గ్రూప్ ప్రతినిధులు కె. వి గౌరీపతి మాస్టారు, రిటైర్డ్ హెచ్ పిసిఎల్ మేనేజర్ ఎ.ఎన్. వి అప్పారావు, రిటైర్డ్ తహశీల్దార్ పగడాల వీరభద్రరావు, రిటైర్డ్ ఒఎన్ జిసి మేనేజర్ శరగడం శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం
### మండలంలోని పాఠశాలల్లో జరుగుతున్న వివిధ సంఘటనల పై పూర్తి స్థాయి ఏటిడబ్ల్యూ నియామకం చేయాలి




**గూడెం/ సీలేరు జనవరి 10 ( మనసు లో మాట).** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలో ఉన్న ప్రభుత్వ బాలికలు, బాలుర పాఠశాలల్లో నెలకొన్న మౌలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ మండల పాలకవర్గ సభ్యులు సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ తీర్మానాన్ని జిల్లా కలెక్టర్‌కు సమర్పించాలని నిర్ణయించారు. మండలంలోని పాఠశాలల్లో జరుగుతున్న వివిధ సంఘటనలను నిరంతరం పర్యవేక్షించేందుకు పూర్తి స్థాయి ఏటిడబ్ల్యూ నియామకం చేయాలని తీర్మానంలో పేర్కొన్నారు. అలాగే పిల్లలకు భోజనం వండేందుకు ప్రతి 30 మంది విద్యార్థులకు ఒక వంటకుక్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. ప్రతి పాఠశాలలో హెల్త్ అసిస్టెంట్ నియమించి, విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యా, నివాస అవసరాల దృష్ట్యా అదనపు పాఠశాల భవనాల నిర్మాణం చేపట్టాలని, ఉపాధ్యాయులకు క్వార్టర్స్ ఏర్పాటు చేయాలని తీర్మానంలో స్పష్టం చేశారు. అదేవిధంగా విద్యార్థులకు అవసరమైన ఇతర మౌలిక సదుపాయాలను కల్పించి ప్రభుత్వ పాఠశాలల స్థాయిని మెరుగుపరచాలని కోరుతూ జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని మండల పాలకవర్గ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ తీర్మానానికి మొదటిగా గాలికొండ ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు ప్రతిపాదించగా మిగతా ఎంపీటీసీ సభ్యులు, అధికారులు ఆమోదించారు.



# స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర
### - ట్రాక్టర్ ను ప్రారంభించిన శాసనసభ్యులు..

**కె.కోటపాడు,జనవరి 10( మనసులో మాట) :** గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు ప్రత్యేక నిధులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నాయని మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. సోమవారం మండలంలో ఎ.కోడూరు గ్రామంలో చెత్తను సేకరించి సంపద తయారీ కేంద్రానికి తరలించేందుకు పంచాయతీ నిధులతో ఏర్పాటు చేసిన "స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర " నూతన ట్రాక్టర్ ను మాడుగుల ఎమ్మెల్యే, రాష్ట్ర మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి శనివారం ప్రారంభించారు. రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్ తో కలిసి ప్రారంభించిన ఈ కార్యక్రమంలో మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నిత్యావసర సరుకులను గ్రీన్ అంబాసిడర్లకు ఎమ్మెల్యే బండారు, చైర్మన్ పీవీజీ చేతుల మీదుగా నిత్యావసర సరకులు అందచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ రొంగలి మహేష్, సర్పంచ్ బొడ్డు అక్కునాయుడు, మాజీ సర్పంచ్ లెక్కల మల్లేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రాము జూరెడ్డి, పిఎసిఎస్. చైర్మన్ చీపురుపల్లి రామారావు, నాయకులు సబ్బవరపు రామానాయుడు, లెక్కల అవతారమూర్తి, దాడి ఎరుకునాయుడు, డోకల నరసింహమూర్తి, బండారు నరసింహనాయుడు, లెక్కల అచ్చిబాబు, పైలా గోపి, మండల బీజేపీ మాజీ అధ్యక్షులు కొట్టాన ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శెట్టిపాలెం గ్రామంలో రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ



మాకవరపాలెం జనవరి 10 (మనసులో మాట)మాకవరపాలెం మండలం శెట్టిపాలెం గ్రామంలో రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నర్సీపట్నం ఆర్డీఓ వివి రమణ పాల్గొని రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ వివి రమణ మాట్లాడుతూ, పట్టాదార్ పాస్ పుస్తకాలు రైతులకు భూమిపై పూర్తి హక్కులు కల్పించడమే కాకుండా ప్రభుత్వ పథకాల లబ్ధి పొందేందుకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. రైతులు తమ భూమి వివరాలను పాస్ పుస్తకాల ద్వారా సరిచూసుకుని ఎలాంటి తప్పులు ఉంటే వెంటనే రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామ సర్పంచ్ అల్లు రామనాయుడు మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి అర్హత కలిగిన రైతుకు పట్టాదార్ పాస్ పుస్తకాలు అందేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, గ్రామ పెద్దలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలు పోలీసులకు సహకరించి శాంతియుతంగా
# పండుగలు జరుపుకోవాలి
### చట్ట విరుద్ధ కార్యక్రమాల్లో పాల్గొంటే చర్యలు తప్పవు
### - నర్సీపట్నం డిఎస్పి పి.శ్రీనివాసరావు




**నర్సీపట్నం రూరల్, జనవరి 10, ( మనసులో మాట) :** జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు, నర్సీపట్నం సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ పి. శ్రీనివాసరావు, నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ , సిబ్బందితో కలిసి నర్సీపట్నం సమీపం లోని డౌనూరు చెక్ పోస్ట్, రూరల్ సర్కిల్ పరిధిలోని ఏటి గైరంపేట, రావణాపల్లి, గబ్బాడ, పాకలపాడు గ్రామాల్లో డ్రోన్ సహాయంతో విస్తృత సర్వే నిర్వహించారు. వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఈ సర్వే యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఆయా గ్రామాల్లో ఎటువంటి అక్రమ కార్యకలాపాలు జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం, అలాగే రానున్న పండుగలు నేపథ్యంలో పేకాట, కోడిపందాలు, గంజాయి రవాణా, నిల్వ విక్రయాలు, వంటి నిషేధిత కార్యక్రమాలు జరగకుండా అరికట్టడంలో భాగమేనని అన్నారు. చట్ట విరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజలు పోలీసులకు సహకరించి శాంతియుతంగా పండుగలను జరుపుకోవాలని ఆయన కోరారు.

## సంక్రాంతి సందర్భంగా కోడిపందేలపై కఠిన హెచ్చరిక కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు



కొయ్యూరు జనవరి 10 (మనసులో మాట): రాబోయే సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందేలు, జూదం నిర్వహించడం పూర్తిగా చట్టవిరుద్ధమని కొయ్యూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు స్పష్టం చేశారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈ ఏడాది కొయ్యూరు మండల పరిధిలో కోడిపందేలు జరగకుండా ప్రత్యేక నిఘా, గస్తీ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కోడిపందేలు నిర్వహించినా, నిర్వహించేందుకు ప్రయత్నించినా, పాల్గొన్నా, ప్రోత్సహించినా లేదా ఆర్థిక సహకారం అందించినా సంబంధిత వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిర్వాహకులు, పాల్గొనేవారు, స్థలాలు కల్పించిన భూస్వాములు, బెట్టింగ్ నిర్వహించే వారిపై కేసులు నమోదు చేసి అరెస్టులు చేయడం జరుగుతుందని చెప్పారు. అలాగే వాహనాలు, నగదు, కోళ్లను స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. సాంప్రదాయాలు, సంస్కృతి పేరుతో చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సంక్రాంతి పండుగను శాంతియుతంగా, సుఖశాంతులతో జరుపుకోవాలని, పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని సీఐ శ్రీనివాసరావు తేల్చి చెప్పారు.



## సంక్రాంతి సందర్భంగా కోడిపందాలు, జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు

నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ నర్సీపట్నం రూరల్ , జనవరి 10 (మనసులో మాట): మకర సంక్రాంతి పండుగ సందర్భంగా నర్సీపట్నం రూరల్ పోలీస్ సర్కిల్ పరిధిలో కోడిపందాలు, జూదం, నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ రేవతమ్మ హెచ్చరించారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ, ప్రజలు పండుగను శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. పండుగ సందర్భంగా తాళాలు వేసి ఉన్న ఇళ్లల్లో దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సెలవులకు గ్రామాంతరం వెళ్లేవారు సంబంధిత పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని కోరారు. గ్రామాలలో అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. పండుగ సందడిలో గ్రామాల్లో, తీర్థ మహోత్సవాల్లో దొంగలు సంచరించే అవకాశం ఉంటుందని, ప్రజలు తమ నగదు, బంగారు ఆభరణాలు తదితర విలువైన వస్తువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పండుగ సందర్భంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, గొడవలకు పాల్పడడం, ఇతరులకు అసౌకర్యం కలిగించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మద్యం మత్తులో వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్ చేయడం, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం నిషేధమని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆమె సూచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలంతా పోలీస్ శాఖకు సహకరించి, శాంతియుత వాతావరణంలో సంక్రాంతి పండుగను జరుపుకోవాలని రూరల్ సీఐ కోరారు.

## కొడవటిపూడిలో డిఫెన్స్ కార్యాలయం

**కోటవురట్ల (మనసులో మాట) జనవరి10:** కోటవురట్ల మండలం కొడవటిపూడిలో డిఫెన్స్ కార్యాలయం ఏర్పాటు



కానుంది. ఇందుకోసం గ్రామ పరిధిలో వెయ్యి ఎకరాల భూమిని సేకరించనున్నారు. డీ.ఆర్.డీ.ఓ. అధికారులు ఆ ప్రాంతాన్ని తాహశీల్దార్ తిరుమలబాబుతో కలిసి పరిశీలించారు. గ్రామం నుంచి లింగాపురం జంక్షన్ వరకు 40 అడుగుల రోడ్డు నిర్మాణానికి అవసరమైన స్థలం కూడా కావాలని వారు కోరినట్లు తహశీల్దారు తెలిపారు. లింగాపురం తిమ్మాపురం వెంకటాపురం గ్రామాల్లో బైపాస్ నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ మూడు గ్రామాల మధ్య రహదారి ఉన్న కారణంగా బైపాస్ రోడ్డు కావాలని డీఆర్డీఓ అధికారులు కోరినట్లు పేర్కొన్నారు. భూసేకరణకు ఐదు నెలల సమయం పడుతుందన్నారు. ఇందుకోసం రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి గ్రామసభ నిర్వహించడం జరుగుతుందన్నారు. నిబంధనల ప్రకారం భూ సేకరణ జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న 12 అడుగుల రహదారిని 40 అడుగులు విస్తరించడం జరుగుతుందన్నారు.

## వైఎస్సార్సీపి యూత్ వింగ్ అధ్యక్షుడు గా సింహాద్రి నియమాకం



**ఎస్. రాయవరం, జనవరి 10,(మనసులో మాట):** ఎస్. రాయవరం మండల వైఎస్సార్సీపి యూత్ వింగ్ అధ్యక్షుడు గా కోనవానిపాలెం గ్రామానికి చెందిన వియ్యపు సింహాద్రి ని నియమిస్తూ ఆపార్టీ కేంద్రకమిటీ ఆదేశాలు జారీచేసింది. పార్టీ అభివృద్ధికోసం పనిచేస్తున్న సింహాద్రి సేవలను గుర్తించి ఈ మేరకు పార్టీకేంద్రకమిటీ ఆదేశాలుజారీచేసారు. కాగా తనను మండల యూత్ వింగ్ అధ్యక్షుడు గా నియమించిన వైఎస్సార్సీపి పాయకరావు నియోజకవర్గ ఇన్ చార్జి, మాజీఎమ్మెల్యే కంబాల జోగులుకు,సింహాద్రి కృతజ్ఞతలు తెలిపారు. సింహాద్రి నియమాకంపట్ల పలువురుపార్టీ నేతలు హర్షం వ్యక్తం చేసారు.

# దొంగలు వస్తున్నారు ప్రజల అప్రమత్తంగా ఉండాలి

### -సీఐ రేవతమ్మ



**గొలుగొండ జనవరి10, (మనసులో మాట):** రైతు ధాన్యం అమ్మగా వచ్చిన 50 వేల రూపాయలు బ్యాంకు నుంచి తీస్తుండగా గమనించిన తాడేపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలు సంచిలో ఉన్న నగదు ను దొంగిలించారు.ఈ దొంగతనం కేసులో ఇద్దరు మహిళా నిందితులు అరెస్ట్ చేశారు.గొలుగొండ మండలం కృష్ణదేవిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇండియన్ బ్యాంక్లో ఈ నెల 5వ తేదీన అటెన్షన్ డైవర్షన్ ద్వారా ఒక వ్యక్తి నుంచి రూ.50 వేల నగదు కాజేసిన ఇద్దరు మహిళా నిందితులను పోలీసులు అరెస్ట్ చేసినట్లునర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ, ఎస్ఐ రిషికేశ్వరరావు విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగాఆమెమాట్లాడుతూ తాడేపల్లి గూడెం నకు చెందిన కుంభం నాగమణి, ఎరసాని దేవి అనే పాత నేరస్తులు ఈ దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించామనివెల్లడించారు. నిందితుల నుంచి దొంగిలించిన సొత్తును రికవరీ చేసినట్లు తెలిపారు. ప్రజలు ఇటువంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

# నర్సీపట్నం లయన్స్ క్లబ్ ( నవ్య) ఆధ్వర్యంలో పేదలకు ఆహారం అందజేత




**నర్సీపట్నం రూరల్, జనవరి 10, ( మనసులో మాట) :** లయన్స్ క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షుడు ఏపీ సింగ్ ఆదేశాలకు అనుగుణంగా నర్సీపట్నం లయన్స్ క్లబ్ నవ్య జనవరి 3 తేదీ నుంచి 11వ తేదీ వరకు "హంగర్ వీక్" (ఆహారం అవసర వారోత్సవాలు ) అనే కార్యక్రమం చేపట్టిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా స్థానిక కనకదుర్గ ఆలయంలో సుమారు 500 మంది భక్తులకు ప్రసాదాన్ని అందించి, 50 మంది నిరుపేదలకు అల్పాహారంగా పులిహోర, చక్కెర పొంగలి, కేసరి అందజేశారు. సుమారు 550 మంది భక్తులకు, నిరుపేదలకు అల్పాహారం అందించిన క్లబ్ అధ్యక్షుడు లయన్ కర్రి రాంగోపాల్, లయన్ గొలుసు శ్రీనివాస్, లయన్ ప్రియాంక లను లైన్స్ క్లబ్ నవ్య కార్యవర్గ సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా నర్సీపట్నం లైన్స్ క్లబ్ నవ్య అధ్యక్షుడు కర్రి రాంగోపాల్ మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ నవ్య పాతిక సంవత్సరాలుగా నర్సీపట్నంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నర్సీపట్నం ప్రజలకు విద్య, వైద్య పరంగా క్లబ్ సభ్యుల సహకారంతో అనేక సేవలందించి 25 సంవత్సరాల జూబ్లీ సెలబ్రేషన్స్ జరుపుకుంటున్న ఈ సంవత్సరంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

# 108, 104 సేవలుపై దుష్ప్రచారం మానండి

### జనసేన పార్టీ ఆదికారప్రతినిధి దూలం గోపి, ఎన్టీఆర్ హాస్పెటల్ కమిటీ సభ్యులు ఆళ్ల రామచంద్రరావు



**అనకాపల్లి, జనవరి 10 (మనసు లో మాట):** అనకాపల్లి రింగ్ రోడ్డు లోని జనసేన పార్టీ కార్యాలయం లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ జనసేన పార్టీ అధికార ప్రతినిధి దూలం గోపి, ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రి డైరెక్టర్స్ ఆళ్ల రామచంద్రరావు, గొర్లి శేఖర్, ఉల్లింగల రమేష్, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ విల్లూరి హరికృష్ణ, జనసేన పార్టీ నాయకులు తాడి రామకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆళ్ల రామచంద్రరావు మాట్లాడుతూ 108 సేవలు పై కొంతమంది ఉద్దేశపూర్వకం గానే దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. శ్రీకాకుళం, నంద్యాల, లో అంబులెన్సు సేవలు ఆలస్యం వల్లే క్షతగాత్రుల ప్రాణాలు పోయాయని, అంబులెన్సులు అన్నీ షెడ్డులో ఉన్నాయని అనడం సరికాదన్నారు. దూలం గోపి మాట్లాడుతూ జిల్లాలో 108, 104 సేవలు సకాలంలో అందుతున్నా యన్నారు. అనకాపల్లి జిల్లా లో ఉన్న 23 అంబులెన్సులు సక్రమంగా పనిచేస్తున్న యన్నారు. సిబ్బంది కి జీతాలు, మైంటైనన్స్ కూడా సకాలంలో ఇవ్వడం వల్ల పేద ప్రజలకు సేవలు అందించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి లు నిరంతరం వీటి పై సమీక్షలు నిర్వాహిస్తూనే ఉంటారన్నారు. 108 సర్వీస్ కు సంబందించి ట్రాకింగ్ విధానం కూడా అమలు చేస్తున్నారు. గడిచిన 6 నెలలు లోనే కేవలం అనకాపల్లి జిల్లా లోనే 14000 మంది కి సేవలు అందించడమే కాకుండా అత్యవసర వైద్యం కోసం ఇతర ఆసుపత్రిలకి తరలించాల్సి వచ్చిన కేసులు 6 నెలల వ్యవది లో 6600 పైగా సేవలు అందించడం జరిగిందని వివరించారు. 104 సేవలకు సంబందించి ఇప్పటికే 5 లక్షల పైగా స్క్రినింగ్ టెస్టులు నిర్వహిస్తూ సేవలు అందిస్తున్నారన్నారు. ఇంత చక్కగా నిర్వహిస్తున్న సేవలు పై కూడా దుష్ప్రచారం చేయడం మంచిది కాదని గోపి హితవు పలికారు. ఏదేమైనా సక్రమంగా అందుతున్న 104, 108 సేవలు పై వైకాపా దుష్ప్రచారాలు చేయడం సరికాదని వారు అన్నారు.

# సొంత నిధులతో పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు పంపిణీ

### చేస్తున్న సర్పంచ్ బిశెట్టి గంగ అప్పలనాయుడు



**మునగపాక, జనవరి 10, మనసులో మాట..** మండలంలోని మూల పేట గ్రామపంచాయతీ పరిధిలో మూల పేట మరియు గంగాదేవి పేట గ్రామాలలో పని చేసే పారిశుద్ధ్య కార్మికులకు సర్పంచ్ బిశెట్టి గంగ అప్పలనాయుడు కొన్ని సంవత్సరాల నుండి పనిచేసే కార్మికులకు సొంత నిధులతో బట్టలు మరియు దుప్పట్లు పంపిణీ చేయడం జరుగుతుంది. అందులో భాగంగా శనివారం పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు బట్టలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు ఆడారి సత్యనారాయణ, కాండ్రేగుల వరలక్ష్మి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు కాండ్రేగుల ఈశ్వర అప్పారావు, కాండ్రేగుల జగన్నాథరావు, గొంప నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో విద్యుత్ విప్లవం

### దేశంలోనే తొలిసారి ఛార్జీల తగ్గింపు - రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



**పాడేరు రూరల్, జనవరి 10 (మనసులో మాట)..** విద్యుత్ ఛార్జీల భారం ప్రజలపై పడకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటోందని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు.పాడేరు కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిర్వీర్యమైన విద్యుత్ వ్యవస్థను గాడిన పెట్టి ప్రజలకు ఊరటనిచ్చే విధంగా సంస్కరణలు అమలు చేస్తోందన్నారు. గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెరిగి సుమారు రూ.32 వేల కోట్ల భారం ప్రజలపై పడిందని విమర్శించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వేల కోట్ల రూపాయల ట్రూఅప్ భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ ప్రజలపై ఒక్క రూపాయి భారం కూడా పడనీయకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ట్రూడౌన్ అమలుతో యూనిట్కు 13 పైసలు విద్యుత్ ధర తగ్గిందని వెల్లడించారు. అలాగే ఆక్వా రైతులకు యూనిట్ ధరను రూ.1.50కి తగ్గించి భారీ ఊరట కల్పించిందన్నారు. తక్కువ ధరకు విద్యుత్ కొనుగోలు చేయడం ద్వారా ఖర్చులు తగ్గిస్తున్నామని, సోలార్, పవన విద్యుత్కు ప్రాధాన్యతనిస్తూ పునరుత్పాదక శక్తి విస్తరణే ప్రభుత్వ లక్ష్యమని కిడారి శ్రావణ్ కుమార్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల మాజీ అధ్యక్షులు బుజ్జి బాబు, బాకూరు సర్పంచ్ వెంకట రమణ రాజు, దారేలా సర్పంచ్ పాండు రంగ స్వామి, మాజీ క్లస్టర్ ఇన్చార్జి త్రినాధ్, బూత్ ఇన్చార్జి రవీంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ ఆహో బిల వరహా లక్ష్మీనరసింహస్వామి పల్లకి ఊరేగింపు



**మునగపాక, జనవరి 10, మనసులో మాట..** మండలంలో గల పాటి పల్లి శ్రీ అహోబిల వరహా నరసింహస్వామి వారి పల్లకి ఊరేంపు పాటి పల్లి, మంగళవారపు పేట, మండల కేంద్రం మునగపాక గ్రామాల్లో ప్రధాన వీధుల్లో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పల్లకిపై ఊరేగింపు నిర్వహించారు. సంవత్సరానికి ఒకసారి జరిగే ఈ పల్లకి ఊరేంపులో భక్తులు స్వామివారిని ప్రత్యేకంగా దర్శించుకుని తమ భక్తి ప్రవత్తులను చాటుకున్నారు. డప్పు వాయిద్యాలతో సుమారు మూడు కిలోమీటర్ల మేర స్వామి వారిని ఊరేగింపు నిర్వహించుకుంటూ భక్తులకు కనివిందు కలిగించారు.



## తమరణ అప్పలనాయుడు జన్మదినం సందర్భంగా వజ్రగడలో ఉచిత ఆరోగ్య శిబిరం

**మాకవరపాలెం జనవరి 10 (మనసులో మాట)..** మాకవరపాలెం మండలం వజ్రగడ గ్రామంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు తమరణ అప్పలనాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీ శివాని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని వజ్రగడ టీడీపీ పార్టీ అధ్యక్షులు శ్రీ వి. మధు మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమరాన అప్పలనాయుడు పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఆరోగ్య శిబిరంలో గ్రామ ప్రజలకు వైద్యులు ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ నిర్వాహకులను అభినందించారు

## అక్షర భారత్ కేంద్రాలకు లెర్నర్ కిట్ల సరఫరాకు టెండర్ల ఆహ్వానం

### - జిల్లా వయోజన విద్య ఉప సంచాలకులు

విజయనగరం,(మనసులోమాట )::జనవరి, 09: విజయనగరం జిల్లాలోని వివిధ గ్రామాలలో నిర్వహిస్తున్న అక్షర ఆంధ్ర అక్షరాస్యత కేంద్రాలకు లెర్నర్ కిట్లను సరఫరా చేసేందుకు ఆసక్తి గల సంస్థల నుండి షార్ట్ టెండర్ నోటీసు కోరడమైనదని జిల్లా వయోజన విద్యా శాఖ ఉప సంచాలకులు ఒక ప్రకటనలో తెలిపారు. టెండర్ షెడ్యూల్ లభ్యత తేదీ 12.01.2026 నుండి 20.01.2026 వరకు కార్యాలయ పని వేళల్లో పొందవచ్చునని తెలిపారు. టెండర్ ఫారమ్ కోసం రూ. 1000/- డిమాండ్ డ్రాఫ్ట్ (ఇఇ) రూపంలో చెల్లించాల్సి ఉంటుందన్నారు. చైర్మన్, జిల్లా సాక్షరతా సమితి, విజయనగరం వారి పేరున స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో తీసిన ఇఇ మాత్రమే ఆమోదించబడుతుందని తెలిపారు. .టెండర్ల సమర్పణకు పూర్తి చేసిన సీలు చేసిన టెండర్లను తేదీ 20.01.2026 మధ్యాహ్నం 3.00 గంటల వరకు విజయనగరం వయోజన విద్యా శాఖ కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. టెండర్ల ప్రారంభం: అదే రోజు (20.01.2026) సాయంత్రం 5.00 గంటలకు సంయుక్త కలెక్టర్ మరియు చైర్మన్, జిల్లా కొనుగోలు కమిటీ సమక్షంలో టెండర్లు తెరవబడతాయని తెలిపారు. సరఫరా చేయాల్సిన వస్తువులు: జిల్లాలోని 27 మండలాలు మరియు 4 మున్సిపల్ కార్యాలయాలకు సరఫరా చేయాల్సి న వస్తువులు: పెన్సిల్: 1,10,915 (స్టాండర్డ్ బ్రాండెడ్) ఎరేజర్: 1,10,915 (స్టాండర్డ్ బ్రాండెడ్) షార్పనర్: 1,10,915 (స్టాండర్డ్ బ్రాండెడ్) గమనిక: ఒక్కో లెర్నర్ కిట్ విలువ రూ. 5.00 గా నిర్ణయించబడింది. పూర్తి వివరాల కోసం కలెక్టరేట్ కాంప్లెక్స్లోని రూమ్ నెం. 46, వయోజన విద్యా శాఖ కార్యాలయంలో సంప్రదించవచ్చునని వయోజన శాఖ ఉప సంచాలకులు తెలిపారు.

## విశాఖపట్నంలో గౌరవ ఉప లోకాయుక్త క్యాంప్ సిట్టింగ్

### - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపలోకాయుక్త రిజిస్ట్రార్

**విజయనగరం, (మనసులోమాట )డిసెంబర్ 10:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపలోకాయుక్త పి. రజని ఈ నెల 29, 30 తేదీల్లో విశాఖపట్నం జిల్లా పరిషత్ లో క్యాంప్ సిట్టింగ్ నిర్వహించనున్నట్లు లోకాయుక్త & ఉపలోకాయుక్త సంస్థ రిజిస్ట్రార్ తెలిపారు.ఈ క్యాంప్ సిట్టింగ్ ద్వారా శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం మరియు అనకాపల్లి జిల్లాలకు చెందిన ప్రజలకు ప్రాంతీయ స్థాయిలో లోకాయుక్త సంస్థను సులభంగా సంప్రదించే అవకాశం కల్పించబడుతుందని తెలిపారు. క్యాంప్ సిట్టింగ్ సమయంలో పెండింగ్లో ఉన్న ఫిర్యాదుల విచారణ, కొనసాగుతున్న కేసులపై హియరింగ్ నిర్వహించడంతో పాటు, ప్రజాసేవకులపై పరిపాలనా లోపాలు, అవినీతి, అధికార దుర్వినియోగం, విధుల నిర్వర్తనలో నిర్లక్ష్యం తదితర అంశాలపై ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త & ఉపలోకాయుక్త చట్టం ప్రకారం కొత్త ఫిర్యాదుల నమోదు కూడా చేయబడుతుందని పేర్కొన్నారు.ప్రాంతీయ స్థాయిలో న్యాయం అందు బాటులోకి విస్తరించడం, ఫిర్యాదుల సకాలంలో పరిష్కారం, పారదర్శకతతో కూడిన బాధ్యతాయుత పాలనను బలోపేతం చేయడం ఈ క్యాంప్ సిట్టింగ్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పై జిల్లాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఊషూ జాతీయ పోటీలకు ఏఎంఏఎల్ కళాశాల విద్యార్థులు ఎంపిక



**అనకాపల్లి రూరల్, జనవరి 10 (మనసులో మాట):** అస్సాం రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి ఊషు పోటీలకు ఏ ఎం ఏ ఎల్ కళాశాల విద్యార్థులు ఎన్ తులసీరామ్, ఏ వరప్రసాద్, ఈ లక్ష్మిత్ ఎంపికైనట్టు కళాశాల ప్రెసిడెంట్ శ్రీధరాల కృష్ణ పేర్రాజు, కరస్పాండెంట్ పెంటకోట వెంకట రామారావు తెలిపారు. శనివారం కళాశాల ప్రాంగణంలో క్రీడాకారులను అభినందించే కార్యక్రమం ప్రిన్సిపాల్ జి జయ బాబు, పిడి కెవిఎస్ నాయుడు ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కృష్ణ పేర్రాజు, వెంకట రామారావు మాట్లాడుతూ క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, ఆరోగ్యంతో పాటు మంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. ఎంతో ఘన చరిత్ర కలిగిన కళాశాల కు దశాబ్దాలుగా క్రీడారంగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు రావడం గొప్ప విషయమన్నారు. ముందుగా ఎంపికైన క్రీడాకారులను పూలమాలలు వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వాసిరెడ్డి బాలకృష్ణ, కె రవీంద్ర, ఉదయగిరి, కృష్ణ కిషోర్, సూపరింటెండెంట్ పెంటకోట అనురాధ, వైస్ ప్రిన్సిపాల్ టీ నిరంజన్ కుమార్, పిడి శత్రుఘ్ను, స్పోర్ట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అస్సాం రాష్ట్రంలోని మణిపూర్ లో జరిగే జాతీయస్థాయి ఊషూ పోటీలకు ఏ ఎం ఏ ఎల్ కళాశాల నుండి ఎన్. తులసీరామ్, ఏ.వరప్రసాద్, ఈ. లక్షిత్ పాల్గొంటున్నారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. జయబాబు తెలియజేశారు. పై విద్యార్థులను కళాశాల ప్రెసిడెంట్ శ్రీధరాల కృష్ణ పేర్రాజు, కరస్పాండెంట్ పెంటకోట వెంకట రామారావు(శ్రీను),వైస్ ప్రిన్సిపల్ టి. నిరంజన్ కుమార్, జీబీ మెంబర్ వాసిరెడ్డి బాలకృష్ణ, కే. రవీంద్ర , ఉద్దగిరి కృష్ణ కిషోర్, సూపరింటెండెంట్ పి.అనురాధ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ కె.వి.ఎస్. నాయుడు, అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ శత్రుఘ్న మరియు స్పోర్ట్స్ కమిటీ సభ్యులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నేడు నాగులపల్లి లో హిందూ సమ్మేళనం

**మునగపాక జనవరి 10, మనసులో మాట..** మండలంలో నాగులపల్లి గ్రామంలో శ్రీ అన్నపూర్ణమ్మ ఆలయ ప్రాంగణం వద్ద హిందూ సమ్మేళనం ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు అనకాపల్లి బైపాస్ జంక్షన్ నుంచి హనుమాన్ శోభాయాత్రగా బయలుదేరి వచ్చి సభా వేదిక వద్ద హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ తెలిపారు. పరమహంస పరివాజకులు పూజ శ్రీ స్వామి శ్రీనివాసనంద సరస్వతి స్వామి ప్రసంగిస్తారని, శుభమస్తు షాపింగ్ మాల్ అధినేత భయ్యా వాసు పాల్గొంటారని తెలిపారు, కులాలు, ప్రాంతాలు, పార్టీలు. వేరైనా మనమంతా హిందువులు అనే భావనతో జీవించినప్పుడే మన దేశాన్ని ధర్మాన్ని ఆలయాలను , కాపాడుకోగలుగుతామనే నీ అన్నారు. నిర్వహకులు జగదీష్, వాసు, సర్వేశ్వరరావు, కన్న అప్పారావు, మల్ల ఉమా మహేష్, కర్రి వాసు, మల్ల కాళేశ్వరరావు, బొడ్డేడ భాస్కరరావు, దొడ్డి రాము, కొణతాల వెంకట్రావు, దాము నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు



### 16 పంచాయతీలలో ప్రతి గ్రామానికి
# వీధిలైట్లు ఏర్పాటు చెయ్యాలి
### గూడెం కొత్తవీధి మండల పేసా ఫోరమ్ ఉపాధ్యక్షులు భూపతి డిమాండ్

**గూడెం/ సీలేరు జనవరి 10 ( మనసు లో మాట)..** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలో ఉన్న 16 గ్రామపంచాయతీల పరిధిలో ప్రతి గ్రామంలో సంక్రాంతి పండగ నాటికి పూర్తిస్థాయిలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని మండల పేసా ఫోరమ్ ఉపాధ్యక్షులు భూపతి ఒక ప్రకటనలో అధికారులను కోరారు. ప్రస్తుతం మండలంలోని వివిధ గ్రామపంచాయతీల్లో తూతూ మంత్రంగా మాత్రమే వీధిలైట్లను ఏర్పాటు చేస్తున్నారని, దీనివల్ల గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల భద్రత దృష్ట్యా అన్ని గ్రామాల్లో అవసరమైనన్ని వీధిలైట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై మండల ఎంపీడీవో స్పందించి, అన్ని గ్రామపంచాయతీల సెక్రటరీలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి, వీధిలైట్ల ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని భూపతి కోరారు.

# సంక్రాంతి సంబరాలకు ఏర్పాట్లు
### - యంగ్ డైనమిక్ నాయకుడు స్వామి..



**డుంబ్రిగుడ, జనవరి 10, (మనసులో మాట):** మండల కేంద్రంలో ఏజెన్సీ సంప్రదియమైన పండుగ సంక్రాంతి పండుగ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని యంగ్ డైనమిక్ గ్రామ పెద్దరాయుడు ఎం. స్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రతి ఏడాది అంగరంగ వైభవంగా నిర్వహించే గొప్ప పండుగ సంక్రాంతి పండుగ అని చెప్పారు. సంక్రాంతి పండుగ పూర్వీకుల జ్ఞాపకాలను గుర్తు చేస్తుందని చెప్పారు. మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా సంక్రాంతి పండుగ నిర్వహించేందుకు మండల యూత్ తో పాటు ప్రతి ఒక్కరు కూడా సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అల్లూరి యూత్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### పాటిపల్లి శివాలయం నుండి మూలపేట జంక్షన్ వరకు
# వీధిలైట్లు వీధిలైట్లు
### - ఏర్పాట్లను పరిశీలిస్తున్న సర్పంచ్ ఆడారి కృష్ణవేణి త్రిమూర్తులు



**మునగపాక, జనవరి 10, మనసులో మాట..** మండలంలోని పాటి పల్లి గ్రామపంచాయతీలో చాలా కాలంగా విద్యుత్ లైట్లు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ ఆడారి కృష్ణవేణి త్రిమూర్తులు ఏపీ డి సి ఎల్ శాఖ దృష్టికి తీసుకెళ్లడంతో తక్షణమే స్పందించిన అధికారులు పాటిపల్లి శివాలయం నుండి మూలపేట జంక్షన్ వరకు వీధిలైట్లు ఏర్పాటు చేశారు. ఈ వీధి లైట్లు ఏర్పాటు చేయడం వల్ల గ్రామస్తులు తో పాటు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగంగా ఉంటుందని, దీనిలో భాగంగా సర్పంచ్ ఆడారి కృష్ణవేణి త్రిమూర్తుల పర్యవేక్షణలో పనులు పూర్తి చేశారు. వీధిలైట్లు ఏర్పాటు చేయించినందుకు సర్పంచ్కు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

# ఆపదలో పేదలకు కొండంత అండ 'సీఎంఆర్ఎఫ్'..
### లబ్ధిదారులకు రూ. 13.30 లక్షల చెక్కులు పంపిణీ చేసిన స్పీకర్ అయ్యన్న



**నాతవరం జనవరి11( మనసులో మాట)..** ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. శనివారం నర్సీపట్నంలోని తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన 24 మంది లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా రూ. 13,30,218 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాసేవయే పరమావధిగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, ఆపద సమయంలో నిరుపేదలకు అండగా నిలవడమే తమ బాధ్యతని స్పష్టం చేశారు. అనారోగ్యం మరియు ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యే నిరుపేదలకు ఈ నిధి ఒక వరంలా మారిందని ఆయన కొనియాడారు. నేడు చెక్కులు అందుకున్న వారిలో నాతవరం మండలానికి చెందిన 9 మంది, నర్సీపట్నం టౌన్ కు చెందిన 5 మంది, మాకవరపాలెం మండలానికి చెందిన 5 మంది, నర్సీపట్నం మండలానికి చెందిన ముగ్గురు, అలాగే గొలుగొండ మండలానికి చెందిన ఇద్దరు బాధితులు ఉన్నారని ఆయన వివరించారు. నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడుతూ, గత 19 నెలల కాలంలో నర్సీపట్నం నియోజకవర్గంలో ఇప్పటివరకు 136 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సుమారు రూ. 1 కోటి 24 లక్షల 60 వేల భారీ ఆర్థిక సహాయాన్ని అందించినట్లు స్పీకర్ వెల్లడించారు. కేవలం నర్సీపట్నమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 175 నియోజకవర్గాల్లోనూ ముఖ్యమంత్రి అత్యంత పారదర్శకంగా ఈ సాయాన్ని అందిస్తున్నారని, ఇందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని స్పీకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, టీడీపీ మండల అధ్యక్షులు ఆర్.వై. పాత్రుడు, అడిగర్ల నాని బాబు, పలువురు మండల నాయకులు మరియు కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

### కూటమి ప్రభుత్వం అందించే పాస్ పుస్తకాలతో
# రైతుల కళ్ళల్లో ఆనందం
### పాస్ పుస్తకాలు అందజేస్తున్న మూలపేట జనసేన అధ్యక్షుడు కాంద్రేగుల గాంధీ



**మునగపాక, జనవరి 10, మనసులో మాట..** రెవెన్యూ పరంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి, వైసిపి పాలనలో జరిగిన ఒక తవకులను సరి చేయడానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని, గ్రామాల్లో రీ సర్వే చేసి రాజముద్ర తో కూడిన పాసుపుస్తకాలు రైతులకు అందించడం రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని మూలపేట జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాంద్రేగుల గాంధీ అన్నారు. మూలపేట గ్రామంలో రైతులకు పట్టాదారి పాస్ పుస్తకాలు కూటమినేతల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ వైసిపి పాలనలో చేసిన తప్పులతో రెవిన్యూ పరమైన లక్షలాది సమస్యలు వెలుగులోకి రావడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం నేతృత్వంలో రైతులకు ప్రయోజనం చేకూర్చే విధంగా వ్యవహరిస్తుందని అన్నారు. ప్రజల సమస్యలు అయితే చాలా సంక్లిష్టంగా మారాయని అన్నారు. సర్వేల పేరుతో అనేక అవక తవకులకు పాల్పడి రైతులకు తీరని అన్యాయం చేశారని ఆయన ఆరోపించారు. అనకాపల్లి ఆవకాలవ సంఘం ఆడారి ఆనంద సన్యాసినాయుడు మాట్లాడుతూ తాత ముత్తాతల నుంచి వస్తున్న ఆస్తులపై హక్కును కాలదన్నేలా, రాజముద్రలతో ఇవ్వాల్సిన పట్టాదారు పాస్ పుస్తకాలను ప్రజల కష్టార్జితాన్ని తన సొంత ఫోటోలతో తన పార్టీ రంగులద్ది తప్పు తడకలతో ఏదో జగన్ తన సొంత నిర్ణయంతో ప్రజలకు ఇచ్చి అవమానించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు ఆడారి జనార్దన్ రావు, ఆర్డీవో ఆయేషా, తహసిల్దార్ సత్యనారాయణ పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఎం,గదబురులో మేలుకొలుపు





**వి మాడుగుల జనవరి 10 (మనసులో మాట)..** నెల గంట మొదలు ప్రతిరోజు మేలుకొలుపు కార్యక్రమం క్రమము తప్పకుండా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మేల్కొల్పు కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారు, మన గ్రామం నుండి 100మంది పిల్లలు పెద్దలు గదబురు గ్రామంకి వెళ్లి ఆ గ్రామంలో 50మంది భక్తులు కలిసి గదబురు గ్రామ పుర వీధుల గుండా మేలుకొలుపు కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమం కి ఆటో ప్రయాణం ఖర్చులు శ్రీ కోట్యాడ వెంకటరావు వారి కుమారుడు మల్లికార్జునరావు మాస్టర్ దంపతులు సహాయంతో చేయడం జరిగింది. మేలుకొలుపు కార్యక్రమం కి భక్తులందరికి శ్రీ శిరపల్లి సూర్యనారాయణ మాస్టర్ దంపతులు సహాయంతో అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం కి సహాయం చేసిన దాతలకి మేలుకొలుపు బృందం ధన్యవాదములు తెలియు చేస్తున్నాం భక్తులు ఇంకా భారీ సంఖ్యలో పాల్గొనాలని కోరుచున్నాం భక్తి బృందం

# జనసేన ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు



**నర్సీపట్నం ,జనవరి 10 (మనసులో మాట)**సంక్రాంతి క్రీడా సంబరాలను పురస్కరించుకొని జనసేన పార్టీ సీనియర్ నాయకులు అప్పన్న ఎన్ఎసీ.దొరబాబు ఆధ్వర్యంలో నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ఉత్సాహభరితమైన వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు జిల్లా నలుమూలల నుంచి భారీ ఎత్తున కబడ్డీ క్రీడాకారులు పాల్గన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిజెపి ఓబిసి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కిల్లాడ సత్యనారాయణ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ మూడు రోజుల పాటు ఈ పోటీలు జరుగుతాయన్నారు. విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తే విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. జిల్లావ్యాప్తంగా 26 టీములు పాల్గంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, నాయకులు మారిశెట్టి రాజా తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు - స్థానిక సమాజానికి రోడ్డు భద్రత పై అవగాహన



**సబ్బవరం, జనవరి 10, మనసులో మాట:** 37వ జాతీయ రోడ్డు భద్రతా మాసం – 2026లో భాగంగా, 9వ రోజు మర్రిపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది, దీని లక్ష్యం విద్యార్థులు మరియు స్థానిక సమాజానికి రోడ్డు భద్రత యొక్క ప్రాముఖ్యత మరియు రోడ్లపై బాధ్యతాయుతమైన ప్రవర్తన గురించి అవగాహన కల్పించడం.కార్యక్రమంలో, పాల్గొనేవారికి వివిధ రోడ్డు భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు, రోడ్లను ఉపయోగిస్తున్నప్పుడు క్రమశిక్షణ మరియు జాగ్రత్త అవసరాన్ని నొక్కి చెప్పారు. ముఖ్యాంశాలు హైలైట్ చేయబడ్డాయి: సురక్షితంగా డ్రైవ్ చేయండి:రహదారి వినియోగదారులు ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాలని, నిర్దేశించిన వేగ పరిమితులను పాటించాలని, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు పరధ్యానాన్ని నివారించాలని మరియు ప్రమాదాలను నివారించడానికి ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.మద్యం సేవించి డ్రైవ్ చేయవద్దు: మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వల్ల కలిగే ప్రమాదాలను వివరించడం జరిగింది, ఇది డ్రైవర్‌కు మాత్రమే కాకుండా ప్రయాణీకులకు మరియు ఇతర రోడ్డు వినియోగదారులకు కూడా ప్రమాదం కలిగిస్తుందని నొక్కి చెప్పారు.రహదారులను జాగ్రత్తగా దాటండి: పాదచారులు దాటే ముందు రెండు వైపులా చూడాలని, అందుబాటులో ఉన్న చోట నియమించబడిన క్రాసింగ్ పాయింట్లను ఉపయోగించాలని మరియు హైవేల ఆకస్మిక క్రాసింగ్‌ను నివారించాలని సూచించారు.హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వాడకం: ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని ప్రోత్సహించారు మరియు ప్రమాదాలు జరిగినప్పుడు గాయాల తీవ్రతను తగ్గించడానికి కారులో ప్రయాణించేవారు ఎల్లప్పుడూ సీట్ బెల్ట్‌లను ఉపయోగించాలని సూచించారు.రోడ్లపై సురక్షిత ప్రవర్తన: సురక్షితమైన నడక పద్ధతులు, రోడ్డు సంకేతాలను పాటించడం మరియు హైవేలపై ఓవర్‌టేక్ చేయకుండా ఉండటంపై సాధారణ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెడ్ మాస్టర్ ఎన్.వి. పద్మాకర్, మర్రిపాలెం టోల్ మేనేజర్ హెచ్ ఐ టి,బి. పైడిరాజు; హెచ్ఆర్ మేనేజర్ నాగరాజు; టోల్ ఏజెన్సీ మేనేజర్ సత్యనారాయణ; గంగాధర్, సురేష్, రాహుల్, రోషన్, కుమార్ మరియు టోల్ ప్లాజా ఉద్యోగులు మరియు పాఠశాల సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు, వారు విద్యార్థులతో సంభాషించి భద్రతా భావనలను సరళంగా మరియు ప్రభావవంతంగా వివరించారు.



# అనకాపల్లి జిల్లా ఎస్ సి మోర్చా కోశాధికారి గా బాదం ప్రవీణ్ కుమార్

**మునగపాక, జనవరి 10, మనసులో మాట..** అనకాపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బీజేపీ ఎస్ సి మోర్చా అనకాపల్లి జిల్లా అధ్యక్షులు గొటివాడ సామ్రాట్ కుమార్ అధ్యక్షతన నూతన ఎస్ సి మోర్చా నూతన పదాధికారుల నియామక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంకి ముఖ్య అతిధిగా భారతీయ జనతా పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర పాల్గొని ఆయన చేతుల మీదుగా మునగపాక మండలం తిమ్మరాజు పేటకి చెందిన బాదం ప్రవీణ్ కుమార్ బీజేపీ ఎస్ సి మోర్చా కోశాధికారి గా బాధ్యత స్వీకరించారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించినందుకు జిల్లా పార్టీ కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

# రాజముద్రలతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు రైతులకు పంపిణీ



**మునగపాక , జనవరి 10, మనసులో మాట** మూలపేట పంచాయతీ రైతు సోదరాలుకు కూటమి ప్రభుత్వం తీపి కబురు రాజముద్ర తో రైతు ఫొటోస్ తో పట్టాదారు పాసుబుక్ లు, శాసన సభ్యులు, డైనమిక్ లీడర్, సుందరపు విజయ్ కుమార్ గారు,,ఆదేశాలుతో, ముఖ్య అతిధిగా అనకాపల్లి ఆర్డీవో, మండల తహసీల్దార్ సత్యనారాయణ, అలాగే కూటమి నాయకులు ఆడారి ఆనంద సన్యాసి నాయుడు, జెకెబ్రదర్స్.( అనకాపల్లి అవకాలువ చైర్మన్ )కూటమి నాయకులు ఆడారి జనార్ధన్ రావు, (మండల టీడీపీ నాయకులు.) కాంద్రేగుల గాంధీ.జనసేన నాయకులు. తోటడా వీఆర్వో కన్నా రావు చేతులు మీదగా పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు. ఆడారి కాసిరావు, సర్పంచ్ గంగప్పాలినాయుడు కూటమి నాయకులు పెంటకోట మహేష్, ఆడారి రామకోటి అప్పారావు, ఆడారి చిన కాశీ, కాంద్రేగుల అది నారాయణ శరగడం నాగేశ్వరావు, కాంద్రేగుల ఈశ్వరా అప్పారావు,ఆడారి నూకరాజు, గొంప రామ క్రీస్నా, కాంద్రేగుల రాము కాంద్రేగుల అప్పల నాయుడు, ఆడారి మహేష్, మహిళ రైతులు శరగడం చంద్ర కల, గొంప వరలక్ష్మి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి పలు అభివృద్ధి పనులు



**వి మాడుగుల జనవరి 10 (మనసులో మాట)** మాడుగుల మండలంలోని, జాలంపల్లి లో ఉన్న పెద్దేరు రిజర్వాయర్కు ఆర్ఎంసి కాలువకు 69 కోట్లతో పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గంలో శాసనసభ్యులు శ్రీ బండారు సత్యనారాయణమూర్తి మూర్తి గారు పాల్గొని పనులను ప్రారంభించడం జరిగింది. అలాగే జాలంపల్లి పంచాయతీ, రాచ గొప్పూరు,మరియు గొప్పులపాలెం మరియు జాలంపల్లి పంచాయతీలో రోడ్లకు, అవురువాడ పంచాయతీలో అవురవాడ, తిరువాడ, అనుకురూ, కింతలి వల్లపురం పంచాయతీ, శరబన్నపాలెం గ్రామంలో, ఒమ్మలి గ్రామంలో, ఎం కృష్ణపురం గ్రామంలో, గాదిరాయి గ్రామంలో, గొటివాడ అగ్రహారం గ్రామంలో సూమారు 4 కోట్ల 34 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మాడుగుల నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ బండారు సత్యనారాయణమూర్తి గారు కొన్ని కార్యక్రమాలకు శంకుస్థాపన, కొన్ని కార్యక్రమాలు ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజారాం, మండల అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, పెద్దరు జలాశయం చైర్మన్ అద్దిపిల్లి జగ్గారావు, టిడిపి మండల అధ్యక్షులు నందరపు సన్యాసిరావు, కింతలి పిఏసిఎస్ అధ్యక్షులు మరియు పార్లమెంటు ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉండు దేముడు, గాదిరాయ్ సర్పంచ్ జగన్నాథరావు,మండల ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొనడం జరిగింది

# హెడ్ క్వార్టర్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



**వి మాడుగుల జనవరి 10 (మనసులో మాట)..** మాడుగుల మండలంలోని అన్ని పాఠశాలలో సంక్రాంతి సంబరాలు అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు రాముడు కృష్ణుడు భరతమాత అంటే పురాణ పురుషుల వేషాలను ధరించి గ్రామ పురవీధులలో తిరుగుతూ అందరిని అలరిస్తున్నారు ఈ కార్యక్రమాలలో విద్యార్థులతోపాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొంటున్నారు. అలాగే మండల పరిషత్ మోడల్ ప్రైమరీ స్కూల్ (గెడ్డ బడి) పాఠశాల తో పాటు సెంటెన్స్, శివయ్య, పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు చేశారు.

# రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ




చీడికాడ జనవరి 10, (మనసులో మాట) మండలంలో జైత వరం సచివాలయంలో రైతులకు పాస్ పుస్తకాలను వీఆర్వో ఎస్ కొండలరావు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన పుస్తకాలను వెనక్కి తీసుకొని రాజుముద్రలతో ముద్రించిన కొత్త పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందన్నారు రైతులు పుస్తకాలను సచివాలయం పచ్చి తీసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## ఒకే కాన్పులో రెండు ఆవు పేయ్యిలు జననం

**అచ్యుతాపురం, జనవరి 10 మనసులో మాట:** మండలంలో రామన్నపాలెం గ్రామానికిచెందిన రైతు రాజాన ప్రసాద్ ఆవుకు ఒకేఈతలో రెండు పెయ్యిలు ( ఒక ఆడపెయ్యఒకమగపెయ్య) శనివారం జన్మించాయి. రెండు పెయ్యిలు తల్లి ఆరోగ్యంగా ఉందనిరైతు ఆనందం వ్యక్తం చేశారు. పశువైద్యాధికారి జగదీష్ వద్ద ప్రస్తావించగా కృత్రిమగర్భాదారణ సమయంలో ఒక అండసాయానికి ఒక వీర్యం కలవడం ఈ పెయ్యిలు జన్మనించడం సాధారణంగా జరుగుతుందని ఒకేసారి రెండు అండాశయాలు విడుదలరెండు వీర్యాలతో కలవడం ద్వారా రెండు పెయ్యిలు పుట్టే అవకాశం ఉందన్నారు. ఇలాఒకే కాన్పులో రెండుపెయ్యిలు జన్మించడం ఐదునుండి ఏడుశాతం అరుదుగాజరుగుతాయన్నారు.

## ఘనంగా సుంకరమెట్ట శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానంలో ఉంజల్ సేవ ప్రారంభం



అనకాపల్లి, జనవరి 10 (మనసులో మాట):అనకాపల్లి సుంకరమెట్ట శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థాన ప్రాంగణంలో శనివారం ఉంజల్ సేవ ఘనంగా నిర్వహించారు. ముందుగా ముఖ్య అతిధి రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రాక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్,మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ స్వామి వారిని దర్శించుకొని పూజలు జరిపారు. అంతకుముందు సుంకరమెట్ట శ్రీ సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో నూతనంగా చేపట్టిన స్వామి వారి ఉంజల్ సేవ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులతో కలిసి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ప్రారంభించారు. ముందుగా ఆలయ చైర్మన్ బొడ్డేడ మురళి, పాలకవర్గం డైరెక్టర్లు, ఆలయ అధికారులు రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మెన్ పీలా గోవింద సత్యనారాయణ ను స్వాగతం పలికి, సత్కరించారు. ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు, ఆధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కొండపైన నాటు సారా తయారీ చేస్తున్న స్థావరంపై దాడి 800 లీటర్లు పులుపు ధ్వంసం



**రావికమతం జనవరి 10 (మనసులో మాట) :** మండలంలో గిరిజన గ్రామం చలి సింగం లో నాటు సారా తయారీ స్థావరంపై మాడుగుల సబ్ డివిజన్ ఎక్సైజ్ సీఐ ఉపేంద్ర తో పాటు సిబ్బంది శనివారం దాడి చేశారు. దీనిలో నాటు సారా తయారికీ ఉపయోగించే ఎనిమిది వందల లీటర్ల బెల్లం పులుపు, 60 లీటర్లు అమ్మకానికి సిద్ధంగా ఉన్న నాటు సారా కనుగొన్నమని ఉపేంద్ర తెలిపారు ఈ స్థావరం లో నాటు సారా తయారు చేస్తున్న వ్యక్తులు లేనందున పులుపు,నాటు సారా ధ్వంసం చేసామని చెప్పారు రావికమతం మండలం చీమలపాడు పంచాయతీ కొండపైన ఉన్న చలిసింగం గ్రామంలో గుట్టు చప్పుడు కాకుండా నాటు సారా తయారు చేస్తున్నారని సమాచారం అందిందని తెలిపారు. ఈ మేరకు తన సిబ్బందితో సరైన రహదారి లేని చలసింగం గ్రామానికి కాలినడకన చేరుకున్నామని సిఐ వివరించారు. నాటు సారా తయారు చేయడం విక్రయించడం నేరమన్నారు. అడవిలో అయిన నాటు సారా తయారు చేస్తున్నారని సమాచారం అందితే ఎంత కష్టమైనా అక్కడికి చేరుకొని స్థావరంలను ధ్వంసం చేస్తామన్నారు. తయారుదారులు దొరికిన యెడల కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దీనిలో పట్టుబడిన వారికి కఠినమైన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు.

# వైసీపీకి నిబద్ధతతో పని చేయాలి

### కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత - వైసీపీ జిల్లాస్థాయి విస్తృత సమావేశంలో అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం



**పాడేరు రూరల్, జనవరి 10(మనసులో మాట)..** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలంటే ప్రతి కార్యకర్త, నాయకుడు నిబద్ధతతో పనిచేయాల్సిన అవసరం ఉందని అరకు శాసనసభ్యులు రేగం మత్స్యలింగం పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.పాడేరు నియోజకవర్గంలోని లోచలిపుట్టులో గల వైసీపీ ఏఎస్ఆర్ జిల్లా అధ్యక్షుడు, పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు క్యాంప్ కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన వైసీపీ జిల్లాస్థాయి విస్తృత సమావేశంలో అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం పాల్గొని మాట్లాడారు.ఈ సమావేశానికి అతిథులుగా అరకు పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి గుమ్మ తనుజరాణి, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్, అరకు నియోజకవర్గ పార్టీ పరిశీలకులు ఏటివాక సత్యారావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ, అరకు నియోజకవర్గంలో గ్రామ కమిటీలు ఇప్పటికే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మైదాన ప్రాంతాలతో పోలిస్తే ఏజెన్సీ ప్రాంతాల్లో ఎస్సీ, బీసీ జనాభా తక్కువగా ఉండటంతో కొన్ని చోట్ల పూర్తిస్థాయిలో కమిటీల ఏర్పాటు సాధ్యం కాలేదన్నారు. అయితే మహిళ, రైతు, విద్యార్థి, యువజన తదితర విభాగాలకు సంబంధించిన కమిటీల నియామకాలు పూర్తి చేశామని వెల్లడించారు.కొంతమంది పేర్లు సూచించడం వరకు మాత్రమే పరిమితమై, పార్టీ కోసం కష్టపడి పనిచేయాలనే ఉద్దేశం చూపడం లేదని సభాముఖంగా అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేయని వారు పార్టీ పేరు చెప్పుకుని పదవులు అనుభవించడం సరికాదని అన్నారు.కమిటీల ద్వారా కూటమి ప్రభుత్వం చేస్తున్న అక్రమాలు, అరాచకాలను ప్రజలకు వివరించాలని, గ్రౌండ్ లెవెల్‌లో పనిచేసే నిక్కర్చైన కార్యకర్తలు, నాయకులను తయారు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు కొట్ట గుల్లి భాగ్యలక్ష్మి, చెట్టి ఫాల్గుణ, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేగం చాణక్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, యువజన విభాగం నాయకులు, జడ్పీటీసీలు, మండల అధ్యక్షులు, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోలుగుంట మండలం బలిజిపాలెం గ్రామంలో హిందూ సంప్రదాయ మేలుకొలుపులు



రోలుగుంట మనసులో మాట, జనవరి 10. అనకాపల్లి జిల్లా, రోలుగుంట మండలం, గుండుబాడు పంచాయతీ పరిధిలోని బలిజిపాలెం గ్రామంలో హిందూ సంప్రదాయాల ప్రకారం మేలుకొలుపుల కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది. శనివారం ఉదయాన్నే గ్రామ వీధుల్లో భజన బృందాల గళాలు మారుమ్రోగి, భక్తి స్ఫూర్తిని నింపాయి. గ్రామంలోని పెద్దలు, యువకులు, బాలబాలికలు అందరూ తారసపడి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. హిందూ యువసేనకు చెందిన యువకులు మామిడి రమణ నాయకత్వంలో, జె. నాయుడు పాలెం ప్రజల సహకారంతో మేలుకొలుపులు సాంప్రదాయరీతిలో మొదలయ్యాయి. భజన బృందాలు దేవాలయాల వద్ద శ్రీనామ స్మరణాలతో గ్రామమంతా మేలుకొలిపి భక్తిబావాన్ని వ్యాపింపజేశాయి. ఈ సందర్భంగా గ్రామస్తులు దీపాలు వెలిగించి, పూలతో అలంకరించిన పల్లకీలతో దేవతామూర్తులను ఊరేగించారు.గ్రామీణ ఐక్యతకు చక్కని నిదర్శనంగా ఈ కార్యక్రమం నిలిచింది. పెద్దలు-పిల్లలతో పాటు మహిళలు కూడా భక్తి గీతాలు ఆలపిస్తూ ఉత్సవ వాతావరణాన్ని సృష్టించారు. హిందూ సంస్కృతి, సాంప్రదాయాలను గుర్తు చేస్తూ ఇలాంటి మేలుకొలుపులు గ్రామీణ స్ఫూర్తిని బలపరుస్తాయని పాల్గొన్న గ్రామ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మామిడి రమణతో పాటు జె నాయుడు పాలెం గ్రామస్తులు, స్థానిక నాయకులు, భజన బృంద సభ్యులు, చిన్నారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామాభివృద్ధి, సాంస్కృతిక విలువలకు ఇలాంటి ఉత్సవాలు ప్రేరణగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు.

## ఉల్లాసంగా.. ఉత్సాహంగా.. సంక్రాంతి సంబరాలు



**ఎస్. రాయవరం, జనవరి10, (మనసులో మాట):** ఎస్ రాయవరం మండలం పెద్దగుమ్మొలూరు ప్రాథమిక పాఠశాలలో పి ఆర్ టి యు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. పి ఆర్ టి యుఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంక్రాంతి సంబరాలకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదే శ్రీనివాసలు నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈవేడుకలో భాగంగా పిల్లలు కోలాటం, తప్పెటగుళ్ళు, నృత్యప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈకార్యక్రమంలో పాల్గొనేందుకు పెద్ద సంఖ్యలో తరలిరావటంతో గ్రామంలోసంక్రాంతి సందండి నెలకొంది. ఈ సంబరాల్లోభాగంగా విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కోలాటంలో పాల్గొన్నారు. పిఆర్టీయు అధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో జిల్లా ఉపవిద్యాశాఖాధికారి పి. అప్పారావు, పిఆర్టీయు జిల్లాఅధ్యక్షుడు గోపినాధ్, స్థానిక ఆదర్శ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ ఎన్ సీతారామరాజు, ఉమ్మడివిశాఖ జిల్లా పిఆర్టీయు సంఘ ప్రతినిధులు,ఎస్. రాయవరం మండల పిఆర్టీయు నేతలు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## హోరాహోరీగా జరుగుతున్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

### నేడు ముఖ్యఅతిథిగా పాయకరావుపేట నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ గెడ్డం బుజ్జి



**నర్సీపట్నం రూరల్, జనవరి 10, ( మనసులో మాట) :** నర్సీపట్నం జనసేన పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల లో భాగంగా నిర్వహిస్తున్న జిల్లాస్థాయి కబడ్డీ పోటీలలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన జట్లు హోరాహోరీగా తలపడుతున్నాయి. లీక్ దశలో ఉన్న ఈ పోటీలలో మొదటి రోజైన శుక్రవారం జరిగిన 4 మ్యాచ్ లలో 8 జట్లు పాల్గొనగా, శనివారం నాలుగు మ్యాచ్ లలో మరో 8 జట్లు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమానికి శనివారం పోటీలకు ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ పాయకరావుపేట నియోజకవర్గం ఇంచార్జ్ గెడ్డం బుజ్జి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనసేన పార్టీ ఆధ్వర్యంలో నర్సీపట్నంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్న అప్పన ఎన్ఎస్ జి దొరబాబును ఆయన అభినందించారు. మొత్తం 24 జట్లు పాల్గొనే ఈ పోటీలలో విజేతలకు రూ. లక్ష రూపాయలు అందిస్తున్నారని, సొంత ఖర్చులతో ఆయన ఈ పోటీలను నిర్వహించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. క్రీడాకారులను ప్రోత్సహించడంలో జనసేన పార్టీ ఎప్పుడూ ముందుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అద్దేపల్లి గణేష్, నమ్మి రమణ రాజు, పోతల గణేష్, లంక సత్యనారాయణ, మారిశెట్టి రాజా, తదితరులు పాల్గొన్నారు.

## బోదువలస రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న తాసిహిల్దార్ చిన్నికృష్ణ



**సబ్బవరం, జనవరి 10, మనసులో మాట:** సబ్బవరం మండల పరిధిలోని గ్రామాల లో , గ్రామాలలో అర్హులైన రైతులకు ప్రభుత్వం ఆదేశాల మేరకు పట్టాదారు పాస్‌బుక్స్ పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తూ అర్హులైన రైతులందరికీ పట్టాదారు పాస్‌బుక్స్ అందజేయబడుతున్నాయి.ఇప్పటికీ పట్టాదారు పాస్‌బుక్ పొందని అర్హులైన రైతులు, తమ తమ గ్రామాలలో తహశీల్దార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బృందాలను సంప్రదించి, అవసరమైన ఈ కె వై సి ప్రక్రియను పూర్తి చేసుకొని వెంటనే పట్టాదారు పాస్‌బుక్ పొందవలసిందిగా వినయపూర్వకంగా తెలియజేయ డమైనది.ఈ ముఖ్యమైన సమాచారాన్ని మండల పరిధిలోని అర్హులైన రైతులందరికీ తెలియాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేరు ఎల్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ లో ఎం జెపురం విద్యార్థికి ప్రథమ బహుమతి



**ఎస్. రాయవరం, జనవరి 10,(మనసులో మాట):** సంక్రాంతి సంబరాల్లో భాగంగా పిఆర్టీయు అధ్వర్యంలో 10 విద్యార్థులుకు నిర్వహించిన ఉమ్మడి విశాఖ జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ లో ఎంజెపురం హైస్కూల్ విద్యార్థి పి తారకేష్ ప్రథమస్థానం సాధించారు. ఎస్. రాయవరం మండలం పెద్దగుమ్మాలూరు మోడల్ ప్రాథమిక పాఠశాలలో శనివారం నిర్వహించిన ఈ టాలెంట్ పరీక్ష కుపెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీపరీక్షలో ఎ ఎస్ పేట జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని ఎం షణ్ముఖప్రియ, అగనంపూడి హైస్కూల్ విద్యార్థిని సిహెచ్ మణిశ్రీ ద్వితీయ స్థానం సాధించారు.నరవ హైస్కూల్ విద్యార్థి ఎస్. పునీత్ కుమార్ తృతీయ స్థానం సాధించారు. 10 వతరగతి విద్యార్థులుకు ఆరు సబ్జెక్టు లలో ఈ పరీక్ష నిర్వహించారు. విజేతలుకు నగదు బహుమతితోపాటు మెమెంటోలను ఎమ్మెల్సీ గాదేశ్రీనివాసులు నాయుడు అందచేసారు. డిప్యూటీ డిఇఓ అప్పారావుమాట్లాడుతూ ఇటువంటి టాలెంట్ పరీక్షలు విద్యార్థులుకు మరింత ఉపకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో పిఆర్టీయు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మునగపాక లో ఘనంగా సింహాద్రి అప్పన్న అంబలం పూజ

**మునగపాక, జనవరి 10, మనసులో మాట..** మండల కేంద్రం మునగపాక శ్రీ నందీశ్వర కళా ప్రాంగణం ఆవరణలో శుక్రవారం రాత్రి సింహాద్రి అప్పన్న మాలలు ధరించినఅప్పన్నభక్తులంతా అప్పన్న అంబలం పూజ అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీ వరహాల లక్ష్మీనరసింహస్వామి సెట్ ను ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు ఏర్పాటు చేశారు. మునగపాక, అచ్యుతాపురం మండలాల్లో గల గ్రామాలు నుండి అప్పన్న మాలలు ధరించిన భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ పూజల్లో పాల్గొన్నారు. మాలలు ధరించిన భక్తులంతా శ్రీమన్నారాయణ, సింహాద్రి అప్పన్న అంటూ భక్తి గీతాలను ఆలపిస్తూ భక్తులకు రంజింపజేశారు. ఒక్కొక్క గ్రామం నుండి ఒక్కొక్కరికి ప్రత్యేకంగా రాసిన పాటలను పాడుతూ అవకాశం ఇచ్చారు. మాలలు ధరించిన భక్తులే కాకుండా మునగపాక గ్రామం నుండి ఈ పూజ కార్యక్రమాన్ని తిలకించడానికి పెద్ద ఎత్తున మహిళా భక్తులు వచ్చి ఈ కార్యక్రమాన్ని కనులారా తిలకించారు. సమీప గ్రామాల నుండి వచ్చిన భక్తులందరికీ స్థానిక స్వాములు బిక్ష ఏర్పాటు చేశారు.

### మహమ్మద్ గజిని సోమనాథ దేవాలయాన్ని

## ధ్వంసం చేసి వెయ్యి సంవత్సరాలు

### బిజెపి నాయకులు భక్త సాయిరాం, ఓరుగంటి



అనకాపల్లి రూరల్, జనవరి 10 (మనసులో మాట): ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సోమనాథ్ దేవాలయం ను మహమ్మద్ గజిని ధ్వంసం చేసి వేయి సంవత్సరాలు కావస్తుందని బిజెపి నాయకులు గొంతిన భక్త సాయిరామ్, ఓరిగంటి నాగమణి అన్నారు. శనివారం బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పిలుపుమేరకు శివాలయాలను దర్శించి ఓం నమశ్శివాయ జపం జపించే కార్యక్రమం చేపట్టారు. ఆఫ్ఘనిస్తాన్ చెందిన గజిని పలుమార్లు సోమనాథ్ దేవాలయంపై దండెత్తి ధ్వంసం చేసి, వెలకట్టలేని, విలువైన సంపదను 2026లో దోచుకున్నారని గుర్తు చేశారు. గొప్పదైన దేశ సంస్కృతి కి జరిగిన నష్టం నేటి తరానికి తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వియ్యపు నర్సింగ్ యాదవ్, భానుమతి, సౌందర్య, అప్పారావు, సంతోష్ కుమార్, సిద్దే లింగేశ్వర స్వామి ధర్మకర్త గుండా అయ్యప్ప గుప్తా, భక్తులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన పిఎసిఎస్ చైర్మన్ గొంతిన భక్త సాయిరామ్



అచ్యుతాపురం జనవరి 10 మనసులో మాట:కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధరపొందాలని పిఎసిఎస్ చైర్మన్ గొంతిన భక్త సాయిరామ్అన్నారు. శనివారం కొండకర్ల ప్రాథమిక వ్యవసాయసహకార సంఘం ఆధ్వర్యంలో చైర్ పర్సన్ భక్తసాయిరామ్ చేతుల మీదుగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్నిప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపిఎసిఎస్ పరిధిలో ఉన్న రైతులందరు ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలోపిఎసిఎస్ డైరెక్టర్లు బాబురావు, శనివాడ సత్య రావు,వ్యవసాయ అధికారి శంకర్ గోవింద్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాజాన సన్యాసినాయుడు, బీజేపీ జిల్లా కార్యదర్శికొరుప్రోలు చిన్నారావు, జనసేన మండల అధ్యక్షుడుబయలపూడి రామదాసు, బిజెపి మండల అధ్యక్షుడుకూండ్రపు నాయుడుబాబు, పిఎసిఎస్ సీఈవో గంగిరెడ్డిమహేష్ నాయుకులు పప్పల రమణ, కోట్ని శివ,పచ్చికూరి అప్పారావు, కట్టుమూరి బాబురావు, కోసూరిఈశ్వరరావు, సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## విశాఖ డైరీ పాల ఉత్పత్తి దారులకి సంక్రాంతి పండుగ నగదు బదిలీ పంపిణీ చెక్కును ప్రారంభించిన ఎమ్మెల్యే పంచకర్ల



**సబ్బవరం, జనవరి 10, మనసులో మాట:** సబ్బవరం యూనిట్ విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ ఆదేశాలు మేరకు 2024-25 ఆర్థిక సంవత్సరం లో పాలు సరఫరా చేసిన పాల ఉత్పత్తి దారులకి సంక్రాంతి పండుగ నగదు బదిలీ పంపిణీ కార్యక్రమంలో భాగంగా స్థానిక బోర్డు డైరెక్టర్ శరగడం శంకర్రావు సమక్షంలో సబ్బవరం యూనిట్ పరిధిలో ఉన్న సంఘ అధ్యక్షులు మరియు వేతన కార్యదర్శిలతో కలిసి పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు చేతులు మీదుగా రూ 2,26,63,966/- లు పండగ నగదు బదిలీ చెక్కు లాంచ్ చేయడమైనది. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే పంచకర్ల మాట్లాడుతూ విశాఖ డెయిరి పాడి రైతుల సంక్షేమం తో పాటు బోనస్ లు కూడా ఇవ్వడమనేది చాలా గొప్పవిషయం అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఫీల్డ్ టీమ్ మరియు సంస్థ అధ్యక్షులు,పాడిరైతులు, వేతన కార్యదర్శులు పాల్గొన్నారు.

# వైద్యో నారాయణో హరి

- నెలలో ఒక రోజు గ్రామాల్లో గిరిజన ప్రాంతాల్లో సేవలందించండి
- సమాజానికి అండగా నిలవండి వైద్యులకు ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ విజ్ఞప్తి
- రంగరాయ మెడికల్ కళాశాల కాకినాడకు గర్వకారణం
- పూర్వ విద్యార్థుల (రాంకోసా) ఆర్థిక సాయంతో నూతన భవనాన్ని నిర్మించడం ఆనందంగా ఉంది
- కాకినాడలోని రంగరాయ మెడికల్ కళాశాల నూతన భవనాలకు శంకుస్థాపన





**కాకినాడ (మనసులో మాట) జనవరి 10..** వైద్యో నారాయణో హరి అంటారు అంటే వైద్యులు దేవుళ్లతో సమానమని అర్థం. తల్లిదండ్రులు జన్మనిస్తే డాక్టర్లు మనకి పునర్జన్మనిస్తారని ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. వైద్యులుగా మీరు ఎంతో బిజీగా ఉన్నప్పటికీ కనీసం నెలలో ఒక రోజైనా గ్రామీణ గిరిజన ప్రాంతాలకు వెళ్లి వైద్య సేవలు అవగాహన శిబిరాలు నిర్వహించాలని సూచించారు. శనివారం కాకినాడలోని రంగరాయ మెడికల్ కాలేజ్ లో పూర్వ విద్యార్థుల సంఘం (రాంకాసా) చేపట్టిన నూతన భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ...కాలం మారుతున్నా రంగరాయ మెడికల్ కళాశాల తన మూలలను ఎప్పుడూ వదల్లేదు. వైద్య విద్యతోపాటు మానవత్వం సేవాభావం నేర్పే సంప్రదాయం కొనసాగిస్తోంది. ప్రతిరోజూ వేలాది మంది పేద రోగులుకు చికిత్స అందిస్తోంది. ఈ క్యాంపస్ నుంచి బయటకు వెళ్లే ప్రతి విద్యార్థి మంచి డాక్టర్‌గా మాత్రమే కాదు మంచి మనిషిగా సమాజంలో నిలిచేలా కృషి చేస్తోంది. ఎంతో మంది పెద్దల కృషికి నిదర్శనం ఈ వైద్య కళాశాల రంగరాయ మెడికల్ కళాశాల కాకినాడకు గర్వకారణం. 1958లో ప్రారంభమైన ఈ కళాశాల రాష్ట్రంలోనే ప్రముఖ ప్రభుత్వ వైద్య కళాశాలగా నిలిచింది. డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌కు అనుబంధంగా పని చేస్తూ ప్రతి సంవత్సరం వందలాది మంది వైద్యులను దేశానికి అందిస్తోంది. ఉభయ గోదావరి జిల్లాల ప్రజలకు కాకినాడ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ద్వారా నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇస్తోంది. ఈ కళాశాల వెనుక ఎంతోమంది పెద్దల కృషి ఉంది. డా. ఎం.వి. కృష్ణారావు కల్నల్ డా. డి.ఎస్. రాజు కలసి చేసిన ప్రయత్నాల వల్లే ఈ కళాశాల రూపు దిద్దుకుంది. అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవ రెడ్డి చేతుల మీదుగా 100 మంది విద్యార్థులతో ఈ కళాశాల ప్రారంభం అయింది. అప్పటి నుంచి నేటి వరకు ఈ కళాశాల పేద కుటుంబాల పిల్లలకు వైద్య విద్య అందిస్తూ ఎందరో జీవితాల్లో వెలుగులు నింపింది.

కళాశాల పునాదుల్లోనే సేవాగుణం ఉంది. ఎందరో మహానుభావుల దాతృత్వం ప్రభుత్వ సహకారంతో ఈ కళాశాల ఏర్పాటు అయ్యింది. భావి తరాలకు ప్రతిభావంతులైన వైద్యులను అందించాలనే సహృదయంతో దాతలు కళాశాలకు పునాదులు వేశారు. రంగరాయ మెడికల్ కాలేజ్ పునాదుల్లోనే దాతృత్వం దాగి ఉంది. అందుకే ఇక్కడ చదువుకున్న వైద్యుల్లో సేవా గుణం కనిపిస్తుంది. ఇక్కడి చదువుకున్న పూర్వ విద్యార్థులు రామ్ కోసా (రంగరాయ మెడికల్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం) పేరుతో సంఘంగా ఏర్పడి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. కాలేజ్ లో చదువుకొని వెళ్లిపోవడం కాదు. కాలేజ్ కు ఏదైనా చేయాలని దృఢ నిశ్చయంతో రూ.10.11 కోట్ల వ్యయం తో నూతన భవనాన్ని నిర్మించడానికి ముందుకు రావడం అభినందనీయం. ప్రతి కళాశాల పూర్వ విద్యార్థులు ఇలా ఆలోచిస్తే ఏ కళాశాల ప్రైవేటు పరం కాదు. కొత్తగా నిర్మించబోయే ఈ భవనంలో బయోకెమిస్ట్రీ విభాగం పరిపాలనా కార్యాలయాలు, లెక్చర్ హాళ్లు నర్సింగ్ ల్యాబ్స్ వంటి ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేస్తారు. తమకు చదువు చెప్పిన కళాశాల కోసం ఇంత పెద్ద కార్యక్రమాన్ని ముందుకు తీసుకొచ్చిన రామ్ కోసా సభ్యులందరికీ మనస్ఫూర్తిగా అభినందనలు. మీ కృషి రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది. ప్రభుత్వం కళాశాల పూర్వ విద్యార్థులు కలిసి పనిచేస్తే రంగరాయ మెడికల్ కళాశాల మరింత ముందుకు వెళ్లడం ఖాయం. యువత భవిష్యత్తు గురించి ఆలోచిస్తున్నాం ఎప్పుడూ యువత భవిష్యత్తు గురించే ఆలోచిస్తున్నాము. యువతలో విశాల దృక్పథం రావాలి. కుల మత ప్రాంత బేధాల ఆలోచనలు వద్దు. రంగరాయ వైద్య కళాశాల కావచ్చు భీమవరం డి ఎన్ ఆర్ కాలేజీ కావచ్చు అనేక విద్యా వైద్య సంస్థలకు దాతలు పెద్ద మనసుతో దానాలు చేశారు. అవి అందరికీ ఉపయోగపడాలి అనే సదుద్దేశంతో చేశారు. విశాలంగా ఆలోచించాలి. కొందరు ఇరుకు మనస్తత్వంతో వ్యవహరిస్తున్నారు. అలా ఉండవద్దు. గ్రామీణ గిరిజన ప్రాంతాల్లో సేవలందించండి మన దేశంలో సేవలందిస్తున్న వైద్యులకు నాది చిన్న విన్నపం. గ్రామీణ ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో స్పెషలిస్ట్ వైద్యుల కొరత ఉంది. వైద్యులుగా మీరు ఎంతో బిజీగా ఉన్నప్పటికీ కనీసం నెలలో ఒక రోజైనా గ్రామీణ గిరిజన ప్రాంతాలకు వెళ్లి వైద్య సేవలు అవగాహన శిబిరాలు నిర్వహించాలని కోరుతున్నాను. ఇటీవల అరకు ప్రాంతంలో పర్యటించినప్పుడు అక్కడి మహిళలు సికిల్ సెల్ అనీమియాతో బాధపడుతున్నారని నా దృష్టికి వచ్చింది. నా వంతుగా దాతల సహకారంతో అరకులో బ్లడ్ బ్యాంక్ భవనం నిర్మిస్తున్నాను. మీలో ఉన్న అంకాలజిస్టులు గైనకాలజిస్టులు పీడియాట్రిషియన్లు జనరల్ సర్జనులు కార్డియాలజిస్టులు. ఇలా ఎందరో వైద్య నిపుణులు ఉన్నారు. గ్రామీణులకు సేవలు అందించాలని కోరుతున్నాను. మీరు అందించే ఈ సేవలకు మా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భరోసాగా ఉంటారు అన్నారు. మొబైల్ డెంటల్ స్క్రీనింగ్ వాహనాలను ప్రారంభించిన పవన్ కళ్యాణ్ నూతన భవనాల శంకుస్థాపన నిమిత్తం రంగరాయ మెడికల్ కళాశాలకు చేరుకున్న పవన్ కళ్యాణ్ జీఎస్ ఎల్ మెడికల్ కళాశాల నియో సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ డెంటల్ స్క్రీనింగ్ వాహనాలను ప్రారంభించి పరిశీలించారు. వాహనంలో ఉండే అధునాతన సాంకేతికతను అడిగి తెలుసుకున్నారు. ఈ వాహనాలు కాకినాడ జిల్లా పిఠాపురం నియోకవర్గ పరిధిలోని ప్రజలకు ఉచితంగా చికిత్స అందిస్తాయి. వాహనంలో ఉండే అధునాతన డిజిటల్ స్కానర్ లు దంతాల చిత్రాలు 3డి స్కాన్ లు తీసి సమస్యలను త్వరగా గుర్తించడానికి సహాయపడతాయి. మొబైల్ డెంటల్ స్క్రీనింగ్ వాహనాల ప్రారంభం అనంతరం రోగులకు, చిన్నారులకు డెంటల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు శాసనమండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ శాసనమండలి సభ్యులు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, శాసనసభ్యులు పంతం నానాజీ, వనమాడి వెంకటేశ్వరరావు, కామినేని శ్రీనివాస్, పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ అపూర్వ భరత్ ఎస్పీ బిందు మాధవ్ డాక్టర్ గన్ని భాస్కరరావు రామ్ కోసా అధ్యక్షులు డాక్టర్ ఎంవీవీ ఆనంద్ డాక్టర్ అనూష రంగారాయ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ విష్ణువర్ధన్ కాకినాడ జీజీహెచ్ సూపరెండెంట్ డాక్టర్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.



## రాజమండ్రిని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- పుష్కరాల రేవులో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు
- ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం



రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 10:ఇతర నగరాలకు ధీటుగా నగరాన్ని అభివృద్ధి చేయడం... ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. నగర టీడీపీ ఆధ్వర్యంలో పుష్కరాల రేవు వద్ద జరిగిన సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. భోగి మంటలు, హరిదాసులు, కోడి పందాలు, పల్లెటూరు సెట్టింగులు.. సంక్రాంతి శోభ పుష్కరాల రేవు వద్ద పల్లెటూరు వాతావరణం తలపించింది. అలాగే సంక్రాంతిని పురస్కరించుకుని నగరంలోని 42 డివిజన్లలో భవానీ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) నిర్వహించిన ముగ్గుల పోటీల్లోని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పుష్కరాల రేవులో భోగి మంటలు వెలిగించారు. పల్లెటూరు వాతావరణం ఉట్టిపడేలా అక్కడ వేసిన సెట్టింగులను ఆయన తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..“ముగ్గుల పోటీలు... ఈ సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న మహిళలు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ జనసందోహాన్ని చూస్తుంటే.. కూటమి ప్రభుత్వంపై ఎంత నమ్మకం ఉందో, నాపైనా మీకు ఎంత మమకారం ఉందో ఈ ముగ్గులే సాక్ష్యం అన్నారు. మాట ఇచ్చాం.. నిలబెట్టుకుంటున్నాం.. మీ ఎమ్మెల్యేగా ఈ 18 నెలల్లో నేను చేసిన పనులు మీ కళ్లముందే ఉన్నాయి!“ అన్నారు. పట్టుబట్టి కేవలం 18 నెలల్లోనే సుమారు రూ. 290 కోట్లతో నగరాభివృద్ధి, వివిధ సంస్థల సీఎస్ఆర్ నిధులు రూ.7 కోట్లు తెచ్చి విద్యా సంస్థలు, ప్రభుత్వ వైద్యాలయాలు, పార్కుల్లో సౌకర్యాలు సమకూర్చానని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వివరించారు. రివర్ ఫ్రంట్ నిర్మాణాన్ని పూర్తి చేస్తూ, రాజమండ్రిని క్రీడా రాజధానిగా మార్చడానికి ఖేలో ఇండియా ద్వారా రూ.14 కోట్ల నిధులు తీసుకు వచ్చామన్నారు. యువతకు ఉద్యోగాల కోసం నగరానికి రూ.100 కోట్ల భారీ పెట్టుబడులు తీసుకువచ్చామని, మహిళల భద్రతకు ‘మీ భద్రత – మా బాధ్యత‘ అంటూ అండగా నిలబడి, రౌడీ షీటర్లు, గంజాయి మూకలను ఆటకట్టి నగరంలో ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. “సే నో టు డ్రగ్స్“ కార్యక్రమాన్ని తీర్చిదిద్దుతూ అనారోగ్యంతో ఉన్న పేదలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా సుమారు రూ.3.72 కోట్లు సాయం అందించామని తెలిపారు. పబ్లిసిటీ కోసం ఫ్లెక్సీలు వేయడం తనకు చేతకాదని, సాయం అంటూ వచ్చే వారికి నిరాశ పరచకుండా వారికి కావాల్సిన సాయం చేయడం తమకు ఆనవాయితీ అన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు వెంటనే ప్రయోజనాలు అందేలా చూస్తామని ఎమ్మెల్యే వాసు మాటిచ్చారు. రాజమండ్రి అభివృద్ధి, ఆదర్శ నగరంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, మీ నమ్మకాన్ని గుండెల్లో పెట్టుకుని ఈ నగరాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రాజమండ్రి అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. నగర టీడీపీ అధ్యక్షుడు మజ్జి రాంబాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టీడీపీ ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి కాశీ నవీన్ కుమార్, గౌతమీ జీవ కారుణ్య సంఘం ఛైర్మన్ వర్రే శ్రీనివాసరావు, ఛాంబర్ మాజీ అధ్యక్షుడు దొండపాటి సత్యంబాబు, తాడేపల్లిగూడెం పరిశీలకుడు నక్కా చిట్టిబాబు, ఆర్యాపురం బ్యాంక్ ఛైర్మన్ చల్లా శంకరరావు, పందిరి మహా దేవుడు సత్రం ఛైర్మన్ రెడ్డి మణేశ్వరరావు, నగర టీడీపీ అధ్యక్షుడు ఉప్పులూరి జానకి రామయ్య, కోటిలింగేశ్వర స్వామి ఆలయ ఛైర్మన్ కొయ్యల రమణ, నగర బీసీ సెల్ అధ్యక్షుడు బుడ్డిగ రవి, నగర కార్యనిర్వాహక కార్యదర్శి మొకమాటి సత్యనారాయణ, కోశాధికారి శెట్టి జగదీష్, క్లస్టర్ ఇంచార్జ్ లు కొల్లి బుజ్జి, కంటిపూడి శ్రీనివాస్, మైనారిటీ నాయకుడు అబ్దుల్లా, జిల్లా అధికార ప్రతినిధి దాస్యం ప్రసాద్, మహిళా ప్రతినిధులు మాలే విజయలక్ష్మి, ద్వారా పార్వతి సుందరి, కోసూరి చండిప్రియ, కప్పల వెలుగు కుమారి, అప్సరి, నగర ఎస్సీ సెల్ అధ్యక్షుడు చాపల చిన్న రాజు, నగర టీడీపీ కార్యదర్శి ఎం డి అస్లాం తదితరులు మాట్లాడారు. అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.






## భారతదేశాన్ని ప్రపంచ స్టార్టప్ రాజధానిగా తీర్చిదిద్దే దిశగా

# వికసిత్ భారత్

**అమలాపురం (మనసులో మాట) జనవరి 10:** భారతదేశాన్ని ప్రపంచ స్టార్టప్ రాజధానిగా తీర్చిదిద్దే దిశగా నిర్వహించిన “వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2026” కార్యక్రమంలో భాగంగా, న్యూఢిల్లీలోని భారత్ మండపం వేదికగా జరిగిన భారతదేశాన్ని ప్రపంచ స్టార్టప్ రాజధానిగా తీర్చిదిద్దడం అనే సెషన్‌కు డొమైన్ నిపుణుడిగా తనకు ఆహ్వానం అందటం సంతోషంగా భావించానని అమలాపురం ఎంపీ హరీష్ బాలయోగి తెలిపారు.వ్యవసాయశీలత, ఆవిష్కరణలపై జాతీయ స్థాయిలో సాగుతున్న చర్చలో భాగస్వామికావడం ఎంతో గర్వకారణమన్నారు. ఇది ప్రధాని నరేంద్ర మోదీ ఆత్మనిర్భర్, వికసిత్ భారత్ దృష్టికోణానికి లఅనుగుణంగా సాగిందన్నారు. ఈ సెషన్‌లో ఎంపీ తో పాటు ప్యానెలిస్టులుగా పాల్గొన్న ప్రముఖులతో వేదిక పంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. యువ వ్యాపారవేత్తగా గుర్తింపు పొందిన జెప్టో సంస్థ వ్యవస్థాపకుడు కైవల్య వోహ్రా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన మరియు క్రీడల శాఖ గౌరవ మంత్రి మండపల్లి రామప్రసాద్ రెడ్డి, అలాగే సాప్ ఛైర్మన్ రవి నాయుడు తో కలిసి ఆలోచనలు పంచుకునే అవకాశం లభించిందన్నారు.భారతదేశంలో స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను మరింత బలోపేతం చేయడం, యువతను ఆవిష్కరణల వైపు ప్రోత్సహించడం, ప్రపంచ స్థాయిలో భారత్‌ను అగ్రగామిగా నిలపడం వంటి అంశాలపై విలువైన చర్చలు జరిగాయని ఎంపీ హరీష్ బాలయోగి పేర్కొన్నారు.

# గొల్లప్రోలు లో వంతెన ప్రారంభించిన పవన్

- వంతెన నిర్మాణం పనుల నాణ్యత పరిశీలన
- పవన్ కి థ్యాంక్స్ చెబుతూ ప్లకార్డులు ప్రదర్శించిన కాలనీ వాసులు, చిన్నారులు






**పిఠాపురం, (మనసులో మాట) జనవరి 10:** పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని గొల్లప్రోలు హౌసింగ్ కాలనీ వద్ద నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సదర్శించారు. సుద్దగడ్డ కాలువపై నిర్మించిన వంతెన పనుల నాణ్యతను శనివారం పరిశీలించారు. బ్రిడ్జి మొత్తం తిరిగి అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. సుద్ధగడ్డ కాలువపై పవన్ కళ్యాణ్ ఆదేశాలతో రూ. 3.05 కోట్ల అంచనా వ్యయంతో రోడ్లు భవనాల శాఖ ఈ వంతెన నిర్మించింది. 2024 సెప్టెంబర్ లో శ్రీ పవన్ కళ్యాణ్ పిఠాపురం పర్యటనలో భాగంగా హౌసింగ్ కాలనీ సందర్శనకు వచ్చిన సందర్భంలో వరద ముంపులో ఉంది. పడవపై వెళ్లి కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలువకు వరద వచ్చిన ప్రతిసారి ముంపునకు గురవుతోందని, రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని హౌసింగ్ కాలనీ వాసులు పవన్ కళ్యాణ్ కి చెబుతూ, వరదలు వచ్చిన ప్రతిసారి జనజీవనం స్తంభించిపోతుందని వాపోయారు. ఆ సందర్భంలో కాలువపై బ్రిడ్జి నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఆ మేరకు కార్యాచరణ రూపొందించి హామీ నెరవేర్చారు. శుక్రవారం సంక్రాంతి మహోత్సవ వేదికపై లాంఛనంగా బ్రిడ్జిని ప్రారంభించి శనివారం పరిశీలనకు వచ్చారు. ఈ సందర్భంగా ముంపు కష్టాలు తొలగించిన ఉప ముఖ్యమంత్రికి కాలనీ వాసులు, స్కూలు పిల్లలు థ్యాంక్యూ డిప్యూటీ సీఎం సర్ అంటూ ప్లకార్డులతో స్వాగతం పలికారు. ఒక ముఖ్యమంత్రి చొరవతో కాలనీవాసుల సమస్యలకు పరిష్కారం లభించింది.

## మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూసే శక్తుల పట్ల

# అప్రమత్తత అవసరం

### - ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**కాకినాడ (మనసులో మాట) జనవరి 10..** శాంతి భద్రతల పరిరక్షణలో రాజీపడొద్దు కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శాంతి భద్రతల పరిరక్షణ వ్యవహారంలో కఠినంగా వ్యవహరించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించారు. లా అండ్ ఆర్డర్ నిర్వహణ పకడ్బందీగా ఉంటూ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని, ఉల్లంఘనలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని తెలిపారు. కులాల మధ్య మతాల మధ్య చిచ్చుపెట్టాలని చూసే శక్తుల పట్ల అప్రమత్తతతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. నిబంధనలకు అనుగుణంగా పని చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని చెప్పారు. శనివారం మధ్యాహ్నం కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించారు. కమాండ్ కంట్రోల్ రూం, ఆఫీసర్స్ జిమ్ తదితర విభాగాలను పరిశీలించారు. కమాండ్ కంట్రోల్ రూంలో డయల్ 100 పని తీరుపై ఆరా తీశారు. అత్యవసర పరిస్థితుల్లో బాధితులు ఫోన్ చేసినప్పుడు సాంకేతికత సాయంతో వారి లొకేషన్ ఎలా గుర్తిస్తారుడదగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ సిబ్బందికి సమాచారం ఎలా చేరవేస్తారు.తదితర అంశాలను పోలీస్ అధికారులు పవన్ కళ్యాణ్ కి వివరించారు. స్నేహపూర్వక సేవలు అందిస్తూ పోలీస్ వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ బిందు మాధవ్,జిల్లా ఇంచార్జి కలెక్టర్ అపూర్వ భరత్ పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## నగర కీర్తిని మరింత ఇనుమడింప చేయాలి

**- క్రీడాకారుడికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి రూ.25 వేలు ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు**

రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 10:క్రీడాపరంగా నగర కీర్తిని మరింత ఇనుమడింపజేయాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు అర్జి బాలకృష్ణకు సూచించారు. రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్‌లో పారిశుధ్య కార్మికుడుగా విధులు నిర్వహిస్తున్న అర్జి బాలకష్ణ ఇటీవల టర్కీలో నిర్వహించిన అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలలో బ్రాంజ్ మెడల్ సాధించారు. అయితే హర్యానాలో జరిగే జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు హాజరయ్యేందుకు బాలకృష్ణ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తమ భవానీ చారిటబుల్ ట్రస్టు తరపున ఆర్థిక సహాయం అందిస్తామని ఇచ్చిన హామీ మేరకు రూ. 25 వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ బాలకృష్ణ టర్కీలో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో సాధించిన విజయం రాజమండ్రి ప్రజలకు గర్వకారణమన్నారు. టర్కీలో జరిగిన ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్‌లో బ్రాంజ్ మెడల్ గెలిచి చరిత్ర సృష్టించారన్నారు. హర్యానాలో కూడా బాలకృష్ణ మెడల్ సాధించాలని ఆకాంక్షంచారు. రాజమహేంద్రవరం ప్రజలు ఇలాంటి క్రీడాకారులను ఆర్థికంగా, మానసికంగా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. టర్కీ విజయం చిన్న విషయం కాదని, భవిష్యత్తులో మరిన్ని మెడల్స్ సాధించాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆకాంక్షించారు. తమ ట్రస్టు తరపున ఇటువంటి క్రీడాకారులను ప్రోత్సహించడంతో పాటు పేద విద్యార్థులకు ఫీజు నిమిత్తం, పేదలకు వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం చేయడం తాము సామాజిక బాధ్యతగా పెట్టుకున్నామన్నారు.

## గుండెపోటుతో కలెక్టరేట్ ఉద్యోగిని బి. పద్మావతి మృతి



**కాకినాడ (మనసులో మాట) జనవరి 10..** కాకినాడ లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సబార్డినేట్గా పనిచేస్తున్న బొక్కా పద్మావతి (51) శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. శుక్రవారం కలెక్టరేట్లో విధులను ముగించుకుని వెళ్ళగా అర్ధరాత్రి గుండెల్లో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. కొద్దిసేపటికి ఆమె మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఏపీఎస్పీ దగ్గర్లో నివాసం ఉంటున్న పద్మావతికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు ఆమె మృతి పట్ల కలెక్టరేట్ సిబ్బంది తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు




**కోటనందూరు (మనసులో మాట) డిసెంబర్ 10..** కోటనందూరు మండలం కె.ఓ అగ్రహారం మరియు కె.ఏ మల్లవరం గ్రామాలలో ఉన్న జీడీ పండించే రైతులకు నాసా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈరోజు ప్రకృతి వ్యవసాయంలో వాడుతున్న రసాయనాలకు బదులు సేంద్రీయ వ్యవసాయం లో నూతన పోకడలను వివరించి పంటలకు మేలు చేసే జీవామృతాలను ఎలా తయారుచేసుకోవాలో రైతులకు ప్రత్యక్షంగా తయారుచేసి ఎలా ఉపయోగించుకోవాలో కూడా ఆ సంస్థ ప్రతినిధి సోనీవుడ్ గారు రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రోగ్రాం మేనేజర్ తాటిపాక శ్రీను, సిబ్బంది స్వర్ణ, అప్పారావు మరియు స్థానికంగా కాపారపు అప్పారావు, అల్లు నాగేశ్వరావు, అల్లంపల్లి కిషోర్, కాపారపు అమ్మాజీ, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కోట్లాది రూపాయలు వెచ్చించి పేదలకు సహాయం చేస్తున్న కూటమి ప్రభుత్వం

**- వైద్య ఖర్చులు భారమైనా ప్రతి కుటుంబాన్ని ఆదుకునేందుకు కృషి చేస్తున్నాం**

**- 32 మంది లబ్ధిదారులకు రూ.29,07,845 ల సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గోరంట్ల..**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 10:** కోట్లాది రూపాయలు వెచ్చించి పేదలకు సహాయం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. శనివారం ఉదయం గోరంట్ల తన కార్యాలయంలో రూరల్ నియోజకవర్గానికి చెందిన 32 మంది లబ్ధిదారులకు రూ.29,07,845లు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ వైద్య ఖర్చులు భారమైన ప్రతి కుటుంబాన్ని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ఉదారంగా వ్యవహరిస్తూ, రాష్ట్ర వ్యాప్తంగా కోట్లాది రూపాయలు పేదలకు అందిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం విద్య, వైద్య విధానాలలో అనేక నూతన మార్పులతో ముందుకు వెళుతోందని, ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరే విధంగా సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. రూరల్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 307 మంది లబ్ధిదారులకు రూ.3,28,78,104 లతో ముఖ్యమంత్రి సహాయ నిధి అందించామని, వైద్య ఖర్చులు పెనుభారమై ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న అనేక కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసా కల్పిస్తుందని, అత్యవసర వైద్య సేవలకు కూడా ఎల్ఓసీ రూపంలో తక్షణమే వారికి కావలసిన నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. పేదల పట్ల ఇంత ఉదారంగా సహాయాన్ని అందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, మంత్రి నారా లోకేష్ కి, కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మార్ని వాసుదేవ్, రూరల్ మండల టీడీపీ అధ్యక్షుడు మత్స్యేటి ప్రసాద్, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ బోడపాటి గోపి, డైరెక్టర్ కర్రి అప్పలస్వామి, గంగిన హనుమంతరావు, పిన్నమ్మరెడ్డి ఈశ్వరుడు, కురుకూరి కిషోర్, దండమూడి ప్రసాద్, అద్దాల శ్రీను, దండమూడి తేజ, ఉండవల్లి బంగారాజు, తాడేపల్లి నాగరాజు, పిల్ల తనూజ, మట్ట శ్రీను, కామినేని భాస్కర్, బొప్పన నాగేశ్వరరావు, గారపాటి అమర్నాథ్, మర్రెడ్డి రమేష్, నాగిరెడ్డి రామకృష్ణ, వాసంశెట్టి నాగబాబు, భీమరశెట్టి రమేష్, సురపరెడ్డి జానకి రామయ్య, పుక్కళ్ళ రాజు, నిచ్చెన కోళ్ల సత్తిబాబు, శీలం గోవిందు, రొంపిచర్ల అంటూని, వరగోగుల వెంకటేశ్వరరావు, సత్తి వెంకటగిరి, ఎమ్మెస్సార్ శ్రీను, లాజర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టి కేలకు ఇరుసుమండ బ్లోఔట్ మూసివేత



**అమలాపురం (మనసులో మాట) జనవరి 10:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మల్కిపురం మండలం ఇరుసుమండ వద్ద జరిగిన ఓఎన్జిసి చమురు బావి నుండి ఉవ్వెత్తున ఎగసి పడిన గ్యాస్ మంటలు ఎట్టికేలకు శనివారం ఓఎన్ జిసి నిపుణులు బృందం మూసివేసింది. అతి తక్కువ సమయంలోనే బ్లోఔట్ మూసివేతకు కృషి చేసిన అమలాపురం ఎంపీ హరీష్ బాలయోగికి పలువురు అభినందనలు తెలిపారు.గత వారం రోజుల నుండి ఇరుసుమండ పరిసర ప్రాంతాల వాసులను భయభ్రాంతులకు గురియ్యారు. మలికిపురం మండలం ఇరుసుమండ గ్రామంలోని బ్లోఔట్ మూసివేయడం జరిగిందని అమలాపురం ఎంపీ హరీష్ బాలయోగి తెలిపారు. ఈ ఘటనపై ప్రత్యేక శ్రద్ధ చూపిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, సీఎంఓ కు ధన్యవాదాలు తెలిపారు. అతి తక్కువ సమయంలోనే బ్లోఔట్ ను మూసివేసిన ఓఎన్జీసీ నిపుణుల బృందానికి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే సమన్వయంతో పాటుపడిన జిల్లా అధికార యంత్రాంగాన్ని ఎంపీ హరీష్ అభినందించారు. ఎన్డీఏ ప్రభుత్వం డబుల్ ఇంజన్ తో నడిచే బుల్లెట్ ట్రైన్ స్పీడ్ సర్కార్ అని మరోసారి రుజువయ్యిందన్నారు. జిల్లా వాసులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని మరోసారి స్పష్టం చేస్తున్నట్లు ఎంపీ హరీష్ తెలిపారు. అతి తక్కువ సమయంలోనే ఈ బ్లోఔట్ మూసివేతకు రాత్రి పగలూ కృషి చేసి గ్రామస్తులకు అండగా నిలిచిన ఎంపీ హరీష్ బాలయోగిని పలువురు అభినందించారు.


# పాత్రికేయ జేఏసీ 'రిలే'కు ఒకింత విరామం

**- సంక్రాంతి తర్వాత రెట్టించిన ఉత్సాహంతో ఆందోళన కొనసాగింపు**

**- అధికారుల సూచనల మేరకు ఒక్క అడుగు వెనక్కి.. - జాప్యం చేస్తే.. ఉద్యమం మరింత తీవ్రతరం**

**- మూడవ రోజు రిలే దీక్షా శిబిరానికి వెల్లువలా తరలివచ్చిన ప్రముఖులు**

**- పూర్తి సంఘీభావం ప్రకటించిన నగర ప్రముఖులు, రాజకీయ నాయకులు, వివిధ సామాజిక సేవా సంస్థలు**





**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 10:** రాజమండ్రి ప్రెస్ క్లబ్ కు ఎన్నికలు నిర్వహించాలని, మరికొన్ని డిమాండ్లతో మొన్న గురువారం ప్రారంభించిన రిలే దీక్షలు శనివారం ముచ్చటగా మూడవ రోజుకు చేరుకున్నాయి. నగరంలోని గణేష్ చౌక్ ఎదురుగా రాజమండ్రి ప్రెస్ క్లబ్ ప్రధాన ద్వారం పక్కనే నిరసన శిబిరాన్ని ఏర్పాటుచేసి వర్కింగ్ జర్నలిస్టుల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ మూడు రోజుల రిలే దీక్షలలో మొత్తం 20 మంది పాత్రికేయులు పాల్గొన్నారు. జేఏసీ సభ్యులు కాకున్నా..తాము కూడా మద్దతిస్తామని, మీతో పాటు రిలే దీక్షలలో కూర్చుంటామని, చావో రేవో తేల్చుకునేందుకు తాము కూడా అండగా ఉంటామని పలువురు జర్నలిస్టులు, సీనియర్ జర్నలిస్టులు సైతం పోరాట స్ఫూర్తితో ముందుకు రావటం విశేషం. కాగా శనివారం రిలే దీక్షలలో నమ్మి శ్రీనివాస్, పొన్నాడ సాయి, మోటూరి సత్యనారాయణ, షేక్ యాకోబు, విశాలాక్షి పాల్గొన్నారు. సీనియర్ పాత్రికేయుడు, జేఏసీ గౌరవ సలహాదారు పొక్కులూరి రామమూర్తి దీక్షలో కూర్చున్న పాత్రికేయులకు పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. కాగా శనివారం జర్నలిస్టుల రిలే దీక్షలకు సంఘీభావం తెలిపేందుకు ఒక్క రాజమండ్రి నగరం నుంచే కాకుండా నిడదవోలు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్, బీజేపీ నేతలు తరలివచ్చారు. నగర నాయకులు, ట్రేడ్ యూనియన్ నేత అడపా (గెడ్డం) వెంకట రమణ, బాక్స్ ప్రసాద్, సీనియర్ జర్నలిస్టు లాల్, గెడ్డం అనిల్, నిడదవోలు పట్టణ బీజేపీ కార్యదర్శి లక్కోజు సాయి సూర్య, ఆక్యుపంక్చర్ డాక్టర్ అబ్దుల్లా, నిడదవోలు కాంగ్రెస్ ఇన్చార్జి మేడవరపు భద్రం దొర, ఏపీసీసీ కార్యదర్శి చిన్నం మురళీ కృష్ణ, నిడదవోలు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దారపురెడ్డి సుజాత, బీసీ టౌన్ ప్రెసిడెంట్ పెచ్చెట్టి ధరణీపతి, ఏ భాస్కర్, పాస్టర్ పిల్లా సుభాకర్ రావు, దళిత నాయకులు జంగం సుబ్బారావు, సీటీఆర్ఐ ప్రతినిధులు బాచి, గెడ్డం రమణ తదితరులు సంఘీభావం తెలిపారు.

**ఇక ఉద్యమం తీవ్రతరం..**

అధికారుల విజ్ఞప్తి మేరకు తమ రిలే దీక్షలు కొద్ది రోజుల పాటు నిలుపుదల చేసేందుకు నిర్ణయించుకున్నామని జేఏసీ ప్రతినిధులు తెలిపారు. ఇది కేవలం అధికార యంత్రాంగంపై ఉన్న గౌరవం, నమ్మకంతోనే అన్నారు. అధికారులు ఇచ్చిన మాట మేరకు న్యాయం చేయకుంటే మరింత ఉద్యమ స్ఫూర్తితో తమ కార్యాచరణను ప్రకటించి తీవ్రతరం చేస్తామని జేఏసీ చైర్మన్ చేబోలు రాజు, కన్వీనర్ డీ అబ్రహం లింకన్, కో కన్వీనర్ వీ రవికుమార్ తెలిపారు. న్యాయపరమైన డిమాండ్లే అధికారుల ముందు ఉంచామన్నారు. వాటిలో ప్రధానంగా ప్రెస్ క్లబ్ కు ఎన్నికలు నిర్వహించాలని, ఎన్నికలు జరిపే వరకూ ప్రెస్ క్లబ్ ను అధికారులు స్వాధీనం చేసుకోవాలని, గత ఏడేళ్ళ జమా ఖర్చులపై ఆడిట్ నిర్వహించాలని, రికార్డులను అధికారులు స్వాధీనం చేసుకోవాలని, అర్హులైన పాత్రికేయులు అందరికీ ప్రెస్ క్లబ్ లో సభ్యత్వం ఇవ్వాలనేవి తమ డిమాండ్లుగా జేఏసీ ప్రతినిధులు తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించని పక్షంలో ఉద్యమం తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు. అధికారుల మాటకు విలువ ఇచ్చి ఒక్క అడుగు వెనక్కి వేస్తున్నామే తప్పించి, ఎవరి వత్తిడికి తలవంచి రిలే దీక్షలకు బ్రేక్ వేయడం లేదన్నారు. ఇది కేవలం విరామం మాత్రమే అన్నారు. సంక్రాంతి పండుగలు తరువాత ఈ ఉద్యమం కొనసాగుతుందని జేఏసీ ప్రతినిధులు మీడియాకు తెలిపారు.

**సెక్షన్ 163..ఉత్తర్వులు జారీ చేసిన మండల మేజిస్ట్రేట్..**

ఇదిలా ఉండగా శనివారం రాజమహేంద్రవరం అర్బన్ మండల కార్యనిర్వాహక మేజిస్ట్రేట్ సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ క్రింద ఉత్తర్వులు జారీ చేశారు. ప్రెస్ క్లబ్ వద్ద శాంతి భద్రతల పరిస్థితికి భంగం కలిగించే అవాంఛనీయ సంఘటనలు నివారించడానికి, శాంతియుత వాతావరణం కొరకు ఈ ఉత్తర్వులు జారీ చేసినట్టు మండల మేజిస్ట్రేట్ పీహెచ్ జీఆర్ పాపారావు పేర్కొన్నారు. ఈ నెల 9 నుంచి 16వ తేదీ వరకూ సెక్షన్ 163 అమలులో ఉంటుందని తెలిపారు. ఈ ఉత్తర్వులను జేఏసీకి, అలాగే ప్రెస్ క్లబ్ గోడకు పోలీసులు అంటించారు.







# బీజేపీ జనతా వారధి

**- ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 10:** తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కేంద్రం రాజమహేంద్రవరం బీజేపీ కార్యాలయంలో "జనతా వారధి" (మీ సమస్య – మా బాధ్యత) కార్యక్రమాన్ని ఆ పార్టీ నేతలు శనివారం ప్రారంభించారు. ప్రజల నుండి ఫిర్యాదులను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, తూర్పు గోదావరి జిల్లా బీజేపీ అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర స్వీకరించారు. ఈ సందర్భంగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ కార్యాలయాలలో "జనతా వారధి" (మీ సమస్య – మా బాధ్యత) కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. అదే విధంగా ఈ రోజు రాజమహేంద్రవరంలో తూర్పు గోదావరి జిల్లా బీజేపీ కార్యాలయంలో ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమం ప్రతి 15 రోజులకు ఒక్కసారి నిర్వహించి ప్రజల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో "జనతా వారధి" (మీ సమస్య – మా బాధ్యత) జిల్లా కమిటీ సభ్యులు, తూర్పుగోదావరి జిల్లా బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# నవ్యాంధ్ర కళాశాలలో సంక్రాంతి సంబరాలు



**కాకినాడ (మనసులో మాట) జనవరి 10..** స్థానిక సర్పవరం జంక్షన్ నవ్యాంధ్ర డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రవాస ఆంధ్రులు కంచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ సమాజంలో మన తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలను కొనసాగించే తపన నేటి యువతలో కొనసాగడం అభినందనీయమన్నారు. తరతరాలుగా ఆనందాన్ని పంచుతున్న సంక్రాంతి ఆబాల గోపాలానికి ఆనంద పర్వమని అన్నారు. ఈ సందర్భంగా భోగి మంటలు వేశారు. ముగ్గుల పోటీలు, లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్ తదితర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కళాశాల ప్రిన్సిపల్ కెవి రాఘవులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జివి రమణ, అడబాల రత్న ప్రసాద్, చింతపల్లి సుబ్బారావు, ప్రసాద్ నాయుడు, సత్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వికాస్‌లో సంక్రాంతి సంబరాలు



**రామచంద్రపురం (మనసులోమాట) జనవరి10..** పట్టణంలోని వికాస్ విద్యా సంస్థల ప్రాంగణంలో శనివారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. భోగి మంటలు వెలిగించి చుట్టు కోలాటాలతో గీతాలను అలపిస్తూ సంబరాలు చేశారు. కళాశాల ప్రాంగణలో విద్యార్థినీలకు సంక్రాంతి శోభ ప్రతిభింబించే విధంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. విద్యార్థులకు నిర్వహించిన కబడ్డి పోటీలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఆయా పోటీలలో ప్రతిభావంతులైన వారికి విద్యా సంస్థల కరస్పాండెంట్ వివి రమణ, ప్రిన్సిపాల్ జాన్సీలక్ష్మీభాయి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ సంక్రాంతి విశిష్టతను తెలిపేవిధంగా విద్యార్దులు సాంప్రదాయ వస్త్రాధరణలో రావటం ఆనందదాయకమన్నారు. వివిధ పోటీలలో విద్యార్థినీ, విద్యార్థులుపాల్గొనటం అభినందనీయమని, ఇటువంటి పోటీలలో పాల్గొనటం మూలంగా విద్యార్థుల్లో నైపుణ్యం తెలుస్తుందన్నారు. అమ్మాయిలు వేసిన రంగవల్లులు చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రతీ ఇంటా సంక్రాంతి భోగభాగ్యాలతో అత్యంత ఆనందదాయకంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షిచారు. విద్యార్థినీ విద్యార్దులు అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# లాండ్రీ స్టూడియోస్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి దంపతులు



**అనపర్తి (మనసులో మాట) జనవరి 10:** అనపర్తి మండలం అనపర్తి గ్రామంలో జీ బీ ఆర్ స్కూల్ ఎదురుగా, అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తేతలి బుల్లిరెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన లాండ్రీ స్టూడియోస్ వ్యాపార సుముదాయం ప్రారంభోత్సవంలో, ముఖ్య అతిథులుగా అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి శ్రీమతి ఆదిలక్ష్మి దంపతులు మరియు ప్రముఖ నేత్ర వైద్యులు నారాయణరెడ్డి కంటి ఆసుపత్రి అధినేత డాక్టర్ తేతలి సత్యనారాయణ రెడ్డి శ్రీమతి మస్తానమ్మ దంపతులు హాజరయ్యారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## మన సంస్కృతి సంప్ర దాయాలను భావితరాలకు అందించాలి



**అనపర్తి (మనసులో మాట) జనవరి 10:** శతాబ్ధాల కాలంగా సనాతన సంప్రదాయానికి సంబందించిన సంస్కృతి ఆచార వ్యవహారాలను, పండుగలను బావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని, తూర్పుగోదావరి రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు కర్రి వెంకట రెడ్డి అన్నారు. శనివారం ఈ అనపర్తి మండలం రామవరం గ్రామంలో నల్లమిల్లి మూలారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో, సంక్రాంతి సంబరాలు విద్యార్థులతో ఘనంగా నిర్వహించారు. పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ సబెళ్ళ హరికృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ప్రదానో పాధ్యాయులు శ్రీనివాస్ నేతృత్వంలో, జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేన వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, మకర సంక్రమణంలో వచ్చే సంక్రాంతి రైతులకు దాన్యపు సిరులు చేతికందే తరణం కావడంతో సంక్రాంతి పండగ ప్రత్యేత సంతరించుకుందిన్నారు. పాడి, పంటలకు ఆసరాగా ఉన్న పశువుల్ని, పర్యావరణాన్ని పూజిస్తూ ఈ పండగల్ని భక్తిశ్రద్దలతో జరుపుకుంటున్నామన్నారు. అంతకుముందు విద్యార్థినులు వేసిన రంగవల్లులను, విద్యార్థులు ధరించిన హరిదాసు, తదితర పురాణ పురుషుల వేషాలతో కార్యక్రమం రక్తి కట్టించారు. రంగవల్లులలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహు మతుల ను గెలుచుకున్న విజేతలకు, ముఖ్య అతిదులు బహుమతులను అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ గిరడా గంగాభవాని, కుతుకులూరు సర్పంచ్ గొల్లు హేమ తులసి, ఎంపిటిసీ గోలుగూరి గౌతమి, అభివృద్ధి కమిటీ చైర్మన్ మండ సతీశ్వరరెడ్డి, గ్రామ ప్రముఖులు గొలుగూరి వీర రాఘవరెడ్డి, నల్లమిల్లి గోపాలకృష్ణారెడ్డి, సురేందర్ రెడ్డి, గోవింద రెడ్డి నంబర్ వన్ శ్రీనివాసరెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు పాన్నారు.

## వారాహి దేవి దేవస్థానం ఈవో బాధ్యతలు స్వీకరించిన ఎస్. శ్రీనివాస్



కాకినాడ (మనసులో మాట) జనవరి 10 ప్రముఖ శక్తిపీఠంగా విరాజిల్లుతున్న రూరల్ మండలం కొవ్వూరులోని వారాహి దేవి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా సిహెచ్ ఎస్ఎన్ ఎస్ శ్రీనివాస్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఆయన ఈవోగా నియమితులై వారం రోజులు అయింది. మంచి రోజు చూసుకుని ఆలయానికి వెళ్లి పూజలు చేసి వచ్చారు శనివారం సింగిల్ ట్రస్టీ ఆర్ సౌజన్య ఆయనకు బాధ్యతలు అప్పగించారు . అమ్మవారికి చెందిన వెండి, బంగారు ఆభరణాలు, బ్యాంకు పాస్ పుస్తకాల తోపాటు అన్ని రికార్డులు స్వాధీనం చేశారు .అదేవిధంగా ఆలయానికి చెందిన అన్నదాన ట్రస్ట్ బాధ్యతలు కూడా అప్పగించేసారు ఆలయాన్ని ఆగస్టు 15న ప్రైవేట్ వ్యక్తి నుంచి దేవాదాయ శాఖ స్వాధీనం చేసుకుని సింగిల్ ట్రస్టీగా సౌజన్యను నియమించింది. బాధ్యతలు స్వీకరించిన వెంటనే న్యాయస్థానంలో పూర్తి డాక్యుమెంట్లు సమర్పించడంతోపాటు ఆలయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశారు. రోడ్లు, షెడ్లు, క్యూ లైన్లు ఏర్పాటు చేయడమే గాక 365 రోజులు ఆలయం తెరచి ఉంచడం వంటిపథకాలు ప్రవేశపెట్టారు. దేవాదాయ శాఖకు సంబంధించిన ఆలయ అన్ని రికార్డులు తయారు చేశారు. సింగిల్ ట్రస్టీనుంచి స్వాధీనం చేసుకున్న నగదులో ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా ఆలయాన్ని నిర్వహించారు. తనకు అదనపు బాధ్యతలు తప్పించాలంటూ ఆమె పెట్టుకున్న లేఖ మేరకు సౌజన్య స్థానంలో శ్రీనివాస్ యూ నియమించారు. ఆయనకు డిప్యూటీ కమిషనర్ రమేష్ బాబు అండదండలు పుష్కలంగా ఉన్నాయి. మొత్తం రికార్డులు స్వాధీనం చేసేసారు. అయితే శ్రీనివాస్ ఆలయాన్ని ఎలా నిర్వహిస్తారు అన్నది ఇప్పుడు దేవాదాయ శాఖ వర్గాలలో చర్చగా మారింది

# 11న కాంగ్రెస్ ఒకరోజు నిరసన రిలే దీక్ష

**- ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలిఎన్‌డీఏపై ధ్వజమెత్తిన కాంగ్రెస్ నాయకులు**





**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 10:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని, ఆ పథకంలో మహాత్మా గాంధీ పేరు తొలగించడానికి వీల్లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండు చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం ఉద్దేశ్య పూర్వకంగా ఈ పథకాన్ని నీరు గార్చడానికి, నిర్వీర్యం చేయడానికి కుట్రలు పన్నుతోందని ధ్వజమెత్తారు. స్థానిక మున్సిపల్ కాలనీలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్, డీసీసీ మాజీ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్, కాంగ్రెస్ ప్రచార కమిటీ చెర్మన్ డాక్టర్ వడయార్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉండగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టి పార్లమెంట్‌లో చట్టం చేయడం జరిగిందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం దాన్ని నిర్వీర్యం చేసి పేదల కడుపుకొట్టాలని ప్రయత్నించడం దారుణమని మండిపడ్డారు. దీనిపై ఏఐసీసీ, పీసీసీ ఆదేశాల మేరకు 45 రోజుల పాటు ఉద్యమ కార్యాచరణ చేయడానికి పిలుపునివ్వడం జరిగిందని, దానిలో భాగంగా ఈ నెల 11న స్థానిక గోకవరం బస్టాండు మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఒక రోజు నిరసన దీక్ష చేపట్టడానికి సిద్ధం చేస్తున్నట్టు వెల్లడించారు. ఈ పథకం పేరు మార్చడం ద్వారా కాంగ్రెస్ పార్టీ ఆనవాళ్లు లేకుండా చేయడానికి ఎన్డీఏ చేస్తున్న కుట్రలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తిప్పికొడతాయని స్పష్టం చేశారు. ఈ పథకంలో గతంలో కేంద్రం 90 శాతం రాష్ట్రం 10 శాతం నిధులు ఇచ్చేవని, ఇప్పుడు కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం ఇవ్వాలని నిబంధన పెట్టడాన్ని ఇప్పటికే చాలా రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయన్నారు. ఎన్డీఏ కూటమి చేస్తున్న కుటిల ప్రయత్నాలను ప్రజల్లోకి వెళ్లి తేల్చుకుంటామని తెలిపారు. రైతులు, రైతు కూలీలు, యూపీఏ భాగస్వామ పార్టీలు, ప్రజా సంఘాలు, రైతు సంఘాలు కూడా ఈ ఉద్యమానికి మద్ధతుగా నిలవాలని కోరారు.

**బాలేపల్లి మురళీధర్‌కు అభినందనల వెల్లువ..**

రాజమహేంద్రవరం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నాలుగోసారి నియమితులైన బాలేపల్లి మురళీధర్ కు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు. దుశ్శాలువాలు, పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో ఆయనను సత్కరించారు. బాలేపల్లి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లడానికి అహర్నిశలు శ్రమిస్తానని, పార్టీ అధినాయకత్వం, ఏఐసీసీ, పీసీసీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు బేగ్, వివిధ విభాగాల నాయకులు మోతా శారత, దేవత సుధాకర్, బత్తిన చంద్రరావు, డాక్టర్ రాజశేఖర్, కిశోర్‌కుమార్ జెఎన్, మేడవరపు భద్రం దొర, చిన్నం మురళీకృష్ణ ఐ.సత్యనారాయణ, తాడి సూరిబాబు, కాకర్ల హరిబాబు తదితరులు పాల్గొన్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కూడా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# 18 న ఖమ్మం లో ప్రజాప్రదర్శన, బహిరంగ సభలు విజయవంతం చేయాలి

**- సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు**




**తణుకు, జనవరి 10 (మనసులో మాట)..** సీపీఐ శతాబ్ధి ఉత్సవాల ముగింపు సందర్బంగా ఈనెల 18 న ఖమ్మం లో జరుగుతున్న ప్రజాప్రదర్శన, బహిరంగ సభలకు సీపీఐ, ప్రజాసంఘాల శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు పిలుపునిచ్చారు. ఈనెల 18 న ఖమ్మంలో సీపీఐ శతాబ్ధి వేడుకలు విజయవంతం కోరుతూ శనివారం సీపీఐ తణుకు పట్టణ సమితి ఆధ్వర్యంలో పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్బంగా భీమారావు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర సముపార్జనలో తెల్ల దొరలను దేశం నుంచి తరిమికొట్టడంలో అసమానతలు,దోపిడి లేని సమసమాజ నిర్మాణానికి ప్రాణ త్యాగాలు చేసిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదని భీమారావు అన్నారు. 1925 డిశంబర్ 26న కాన్పూర్ లో ఆవిర్భవించిన సీపీఐ శతాబ్ధి ఉత్సవాల ముగింపు సందర్బంగా దేశవ్యాపితంగా విచ్చేసే లక్షలాదిమంది శ్రమ జీవులు, కష్ట జీవులతో ఈనెల 18 న ఖమ్మం లో ప్రజాప్రదర్శన, బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈసభలో దేశ, విదేశాలనుంచి కమ్యూనిస్ట్, సోషలిస్టు యోధులు, సెక్యూలర్ పార్టీల నాయకులు పాల్గొంటున్నారన్నారు. శ్రమజీవులు, కార్మికులు,కర్షకుల హక్కుల సాధనకు వందేళ్ళగా సీపీఐ విరామమెరుగని పోరాటాలు సాగిస్తుందన్నారు. దున్నేవానికే భూమి నినాదంతో చేసిన సుదీర్ఘ పోరాటంతో భూ సంస్కరణల చట్టం సాధించి లక్షలాది ఎకరాల భూములకు పేదలకు పంపిణీ చేయించడం జరిగిందన్నారు. బ్యాంకుల జాతీయకరణ, రాజాభరణాల రద్దు సీపీఐ పోరాట ఫలితమేన్నారు.పశ్చిమ గోదావరి జిల్లాలో జరిగిన దున్నేవానికే భూమి, జమిందారీ వ్యతిరేక పోరాటాల్లో దేవరకొండ సుబ్బారావు, ఈదుపుగంటి పూర్ణచంద్రరావు, ప్రేరేప మృత్యుంజయుడు, కలిదిండి సూర్యనారాయణ రాజు, గంద్రేటి నరశింహారావు, బొరుసు మంగన్న లాంటి 19 మంది కమ్యూనిస్ట్ యోధులను పోలీసులు కాల్చి చంపారన్నారు. ప్రజాసమస్యలు పరిష్కారానికి ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించిన చరిత్ర దేశంలో ఒక్క సీపీఐ కు మాత్రమే వుందన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెనిజులాపై దాడి అమానుషం...వెనిజులాపై సైనిక దాడి చేసి ఆదేశ అధ్యక్షుడు మధురో దంపతులను నిర్బంధంలోకి తీసుకోవడం అమానుషమని భీమారావు అన్నారు. అమెరికన్ సామ్రాజ్య వాదానికి, ట్రంప్ అధికారదాహానికి ఈచర్య పరాకాష్ట అన్నారు. అంతర్జాతీయ న్యాయ సూత్రాలను బేఖాతరు చేస్తూ ట్రంప్ చేస్తున్న దురాగతాలను అన్ని దేశాలు ముక్త కంఠంతో ఖండించాలన్నారు. భారత్ పై అధిక సుంకాలు విధించి బెదిరింపులకు పాల్పడడం అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని,కుటిల బద్ధిని తేటతెల్లం చేస్తుందన్నారు. సీపీఐ తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు, సీపీఐ తణుకు ఏరియా కార్యదర్శి సికిలే పుష్ప కుమారి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ అధిక ధరలకు వ్యతిరేకంగా, ప్రజా సమస్యలు పరిష్కారానికి నిరంతరం పోరాడే పార్టీ సీపీఐ అన్నారు. మతసామరస్యం, లౌకిక రాజ్యాంగ పరిరక్షణ, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సీపీఐ ఉద్యమిస్తుందన్నారు. ఈనెల 18 న ఖమ్మంలో జరుగతున్న సీపీఐ శతాబ్ధి వేడుకలకు తణుకు పట్టణం, ఏరియాల నుంచి అధికసంఖ్యలో తరలివెళుతున్నామన్నారు. సీపీఐ నాయకులు నామాన వెంకటేశ్వరరావు, బొద్దాని కృష్ణ కిషోర్,గుబ్బల వెంకటేశ్వరరావు,పుట్టా అమ్మిరాజు,బండి సత్యనారాయణ బొద్దాని మురళీ,నక్కా బాలయ్య, సబ్బితి బ్రహ్మయ్య,రాజశేఖర్ పతి ఏఐటీయూసీ నాయకులు మందుల ముత్తయ్య, కొంబత్తుల రవికుమార్,దేవ పెద్దిరాజు,చిక్కాల దుర్గా ప్రసాద్, ఇసుకపల్లి రమేష్, ఎ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- గ్రామాల అభివృద్ధికి రహదారులే బలమైన పునాది**

**- రూ.83. 15 లక్షలతో రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల. రీశ్వంత్ రాయ్**



**కాజులూరు, మనసులో మాట జనవరి 10..** ప్రజల మౌలిక అవసరాలే కూటమి ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యమని, పల్లెలు బాగుంటేనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు శనివారం కాజులూరు మండల పరిధిలో రూ.83 లక్షల వ్యయంతో చేపట్టనున్న రోడ్ల నిర్మాణ పనులకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె రాంబాబు, ఎ ఏం సి చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, మండల టిడిపి అధ్యక్షుడు చవ్వాకుల నారాయణమూర్తి, కూటమి నాయకుల సమక్షంలో శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి మంచి రహదారులే బలమైన పునాది అని అన్నారు. రోడ్లు మెరుగుపడితే వ్యవసాయం, విద్య, వైద్యం, వ్యాపారం వంటి రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేలా అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. మండలంలోని మంజేరు గ్రామం నుంచి మొగలి పాలెం చెరువుల వరకు రోడ్డు నిర్మాణానికి రూ. 50 లక్షలు, కాజులూరు లోని 9 సీసీ రోడ్డు పనులకు సంబంధించి రూ. 33. 15 లక్షలు మొత్తంగా రూ. 83.15 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామ న్నారు. మంత్రి సుభాష్ కృషి, ఆదేశాల మేరకు తామంతా పనిచేస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. చేపట్టిన రోడ్ల నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. డిప్యూటీ ఎంపీడీవోలు చక్రపాణి, సత్యనారాయణమూర్తి, ఏఈ సిహెచ్ భవాని శంకర్, ఏఎంసి వైస్ చైర్మన్ దడాల నాగార్జున, అన్యం శ్రీరామ్, మాజీ ఎంపీపీ యాళ్ల కృష్ణారావు, జడ్పిటిసి వనం సుబ్బారావు, సర్పంచ్ గుంటూరు అప్పారావు, ఎంపీటీసీ మణికంఠ, గ్రామ కమిటీ అధ్యక్షుడు గోవిందరాజులు, డి సీ కృష్ణ చైతన్య, నీటి సంఘం అధ్యక్షుడు తాడి మాచారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ గండి ధనరాజ్, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్ అధికారులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కోరమండల్ ఆధ్వర్యంలో నూతన వస్త్రాలు పంపిణీ

**కాకినాడ (మనసులో మాట) జనవరి 10..** స్థానిక రమణయ్యపేట అడబాల ట్రస్ట్ కార్యాలయంలో కోరమండల్ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నూతన వస్త్రాలు, నిత్యవసర సరుకులు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షురాలు గౌరీ మాట్లాడుతూ ఆబాల గోపాలం ఆస్వాదించే పండుగ సంక్రాంతి అని అన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం మన పండుగలన్నారు. కుటుంబ సభ్యులందరూ ఆనందించడమే పండుగల పరమార్ధం అని ఆ దిశగా సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రాణాంతకం వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులతో పాటు నూతన వస్త్రాలను అందజేస్తున్నా మన్నారు. ఆధ్యాత్మికవేత్త శిరీష మాట్లాడుతూ భక్తిని పెంపొందించడం, ఆరోగ్య సూత్రాలు నేర్పడం, మత సంస్కృతులు పట్ల విధేయత, సమత, సామూహిక ఐక్యత తదితర అంశాలు సంక్రాంతి పండుగలో ఇమిడి ఉన్నాయని అన్నారు. కోరమండల్ మహిళ సంఘ సభ్యులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని శిరీష తెలిపారు. ఈ కార్యక్రమం లో సంఘ కార్యదర్శి మల్లీశ్వరి, కోశాధికారి శ్రీదేవి ,సభ్యురాలు మాధవి ,రత్నం ,మోహిని కుమారి, లక్ష్మీ సృజన , మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్, రేలంగి బాపిరాజు, రాజా తదితరులు పాల్గొన్నారు.

## రామాయణం అభ్యాసనతో ఆదర్శ జీవితం..

**విద్యా వికాస సేవా సమితి జిల్లా కన్వీనర్ రాజ మహంతి రవిశంకర్ పట్నాయక్**



**కాకినాడ (మనసులో మాట) జనవరి 10..** బాల్యం నుండి రామాయణం చదవడం వలన వ్యక్తిత్వ వికాసం ఏర్పడి నైతికత ధార్మిక భావన కలిగి ఆదర్శవంతంగా జీవిస్తారని విద్యా వికాస సేవా సమితి జిల్లా కన్వీనర్ రాజ మహంతి రవిశంకర్ పట్నాయక్ పేర్కొన్నారు. స్థానిక గిల్డ్ ఆఫ్ సర్వీస్ పాఠశాలలో 6, 7, 8 తరగతి విద్యార్థులకు విద్యా వికాస సేవా సమితి ఆధ్వర్యంలో రామాయణం పై పరీక్షలు నిర్వహించి అనంతరం బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పట్నాయక్ మాట్లాడుతూ రామాయణంలో పాత్రలు సమాజానికి ఆదర్శమన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని పద్మజ మాట్లాడుతూ రాముడి గుణాలను ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ పోటీలలో 30 మంది పాల్గొనగా జీ. రేవంత్, డి. వైష్ణవి, భాగ్యశ్రీ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందారు. విజేతలకు బహుమతులు పాల్గొన్న వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సమితి మండల కన్వీనర్ జి ఉదయభానోజి, రాజా , చల్లా కృష్ణవేణి, రవివర్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేషనల్స్ ఖోఖో ఉమెన్స్ టోర్నమెంట్ కి వెళ్తున్న మహిళల జట్టు




**(గండేపల్లి మనసులో)మాట జనవరి 10..** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ లో సీనియర్ నేషనల్ ఖోఖో ఉమెన్స్ జట్టు ఈ నెల 2 నుంచి 9 వరకు కోచింగ్ ముగించుకొనిజనవరి 11 నుంచి 15 వరకు కాజిపేట్ వరంగల్,హైదరాబాద్ లో జరిగే 58వ సీనియర్ నేషనల్ ఖోఖో ఛాంపియన్ షిప్-2026 పోటీలలో పాల్గొనేందుకు వెళ్తున్నట్టు ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సిలర్ డా ఎమ్ శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.అలాగే టోర్నమెంట్ లో బాగా ఆడి మంచి ప్రతిభ కనబరచాలని శుభాకాంక్షలు తెలియజేశారు.కోచింగ్ తీసుకున్న క్రీడాకారులు ఆదిత్య యూనివర్సిటీ మాకు మంచి వసతి,అన్ని విధాలా సౌకర్యాలు కల్పించింది అని ఆనందం వ్యక్తం చేసారు.

## పోగాకు రైతులను ఆదుకోవాలని ఎంపీ కి వినతిపత్రం సమర్పించిన రైతులు



**పల్నాడు, జనవరి 10,(మనసులో మాట):** సిగరెట్ లపై ప్రభుత్వం పెంచిన జీఎస్టీని తగ్గించి పొగాకు రైతులను ఆదుకోవాలని నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలను కలిసి పోగాకు రైతులు విన్నవించుకున్నారు.పార్లమెంట్ లో పొగాకు రైతుల వాణి వినిపించి పెంచిన జీఎస్టీ ని ప్రభుత్వం తగ్గించే విధంగా కృషి చేయాలని కోరుతూ, ఎంపీ కృష్ణదేవరాయల నివాసంలో పోగాకు సాగు రైతులు ఆయనను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రైతుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పొగాకు రైతులకు గిట్టుబాటు ధరకు నష్టం లేకుండా చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తానని రైతులకు ఎంపీ హామీ ఇచ్చారు. ఎంపి ని కలిసిన వారిలో రైతు సంఘం నాయకులు ముసికర శ్రీనివాసరెడ్డి, పలు గ్రామాల పోగాకు రైతులు పాల్గొన్నారు.



## కోనసీమలో జరిగేప్రభల తీర్థాల బందోబస్తు కోసం సమీక్షించిన జిల్లా ఎస్పీ రాహుల్ మీనా

**అమలాపురం (మనసులో మాట) జనవరి 10:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని అత్యంత ప్రతిష్టాత్మకముగా జరిగే ప్రభల తీర్థాల బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రాహుల్ మీనా శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అంబాజీపేట మండలం ముసలపల్లి జగ్గన్నతోట, కొత్తపేట గ్రామాల్లో జరగనున్న ఉత్సవ ప్రదేశాలను సందర్శించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముసలపల్లి జగ్గన్నతోటలో ఏకాదశ రుద్రులు కొలువయ్యే ప్రదేశాన్ని ఎస్పీ స్వయంగా సందర్శించారు. ఈ నెల 16న జరిగే ఈ చారిత్రాత్మక తీర్థానికి లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ నెల 15న కొత్తపేటలో జరిగే ప్రభల తీర్థం మరియు బాణసంచా కాల్పుల ప్రదేశాన్ని ఎస్పీ పరిశీలించారు. బాణసంచా ప్రదర్శన సమయంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఎస్పీ తో పాటు కొత్తపేట డిఎస్పి సుంకర మురళీకృష్ణ , పి.గన్నవరం సిఐ భీమ రాజు , ఎస్పి సిఐ పుల్లారావు , కొత్తపేట ఎస్సై, అంబాజీపేట ఎస్సై చిరంజీవి, నగరం ఎస్ఐ శ్రీ చైతన్య , పి గన్నవరం ఎస్ఐశివ కృష్ణ , కొత్తపేట ఎస్సై సురేంద్ర ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మై భారత్ ఆధ్వర్యంలో ఆటలు పోటీలు



**కాకినాడ (మనసులో మాట) జనవరి 10..** భారత ప్రభుత్వం యువజన వ్యవహారాల మరియు క్రీడ మంత్రిత్వ శాఖ మై భారత్ ఆధ్వర్యంలో స్థానిక డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ గ్రౌండ్ కాకినాడ డిస్ట్రిక్ట్ లెవెల్ ఆటల పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధికారి తిర్రి గోపి మాట్లాడుతూ విద్యార్థుల్లోనూ యువతలోనూ క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలని ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అథ్లెటిక్స్ కోచ్ నంది పాపారావు మరియు సత్య మేడమ్ మరియు గోపి అధ్యక్షత వహించి ఆటలు నిర్వహించారు. వాలీబాల్, కబడ్డీ, మరియు పరుగు పందాల్లో యువతీ యువకులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులు .డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ ఆఫీసర్ వి. సతీష్ కుమార్ ,ఫౌండర్ అండ్ చైర్మన్ మానికిరెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా కాకినాడ ఎం సత్యనారాయణ ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ అసిస్టెంట్ డైరక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డిఆర్ .బి రాంగోపాల్,జిల్లా యువజన అధికారి తిర్రి గోపి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ప్రకాష్ ,ఇతర అధ్యాపక బృందం మరియు ఎన్ఎస్ఎస్, మై భారత్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## నవ్యాంధ్ర కళాశాలలో సంక్రాంతి సంబరాలు



**కాకినాడ (మనసులో మాట) జనవరి 10..** స్థానిక సర్పవరం జంక్షన్ నవ్యాంధ్ర డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రవాస ఆంధ్రులు కంచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ సమాజంలో మన తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలను కొనసాగించే తపన నేటి యువతలో కొనసాగడం అభినందనీయమన్నారు. తరతరాలుగా ఆనందాన్ని పంచుతున్న సంక్రాంతి ఆబాల గోపాలానికి ఆనంద పర్వమని అన్నారు. ఈ సందర్భంగా భోగి మంటలు వేశారు. ముగ్గుల పోటీలు, లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్ తదితర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కళాశాల ప్రిన్సిపల్ కెవి రాఘవులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జివి రమణ, అడబాల రత్న ప్రసాద్, చింతపల్లి సుబ్బారావు, ప్రసాద్ నాయుడు, సత్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉజ్వల పథకం కింద మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు



**(గండేపల్లి మనసులో) మాట జనవరి 10..** ఉజ్వల, దీపం 2 పథకాలతో మహిళల జీవితాల్లో కూటమి ప్రభుత్వం వెలుగు నింపుతుందని జగ్గంపేట ఎమ్మెల్యే టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు . శనివారం మల్లేపల్లి గ్రామంలో ఉజ్వల పథకం కింద 20 మంది మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్స్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఒక్కొక్కరికీ రూ.5వేల విలువైన 20 కనెక్షన్స్ మహిళలకు అందజేసారు. సాధారణ సిలిండర్ కి సైతం రాష్ట్రం రూ.572లు సబ్సిడీ కేంద్రం రూ.310లు సబ్సిడీ కింద అందిస్తున్నాయన్నారు. ఉజ్వల పథకం కింద గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసిన రాజేంద్రప్రసాద్ గ్యాస్ ఏజెన్సీ కృషిని ప్రశంసించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సూపర్ సిక్స్ పథకాలతో సంక్షేమాన్ని అమలు చేస్తున్నామన్నారు. పింఛన్లను రూ.4వేలకు పెంచడం జరిగిందన్నారు. ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ రూ.15వేలను తల్లికి వందనం కింద ఇస్తున్నామన్నారు. మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేస్తున్నామన్నారు. అన్నదాత సుఖీభవ కింద రైతుల ఖాతాల్లో ఇప్పటికే రూ.14వేలు జమ చేశామన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలోనే ముఖ్యమంత్రి సహాయనిధి కింద ఇప్పటికే 450 కి పైగా ముఖ్యమంత్రి సహాయని చెక్కులను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, అడబాల భాస్కర్ రావు, జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి కోర్పు సాయి తేజ, కొత్త కొండబాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, జాస్తి వసంత్, మల్లేపల్లి సొసైటీ చైర్మన్ దిడ్డి చిన్న శ్రీను, జనసేన ఉభయగోదావరి జిల్లాల కార్యదర్శి రామకుర్తి నరసింహం, ఎర్రంశెట్టి బాబ్జి, సర్పంచి దొమ్మ శ్రీను, బొల్లం రెడ్డి రామకృష్ణ, సుంకవల్లి రాజు, చాగంటి వీర వెంకట సత్యనారాయణ మూర్తి, వెలమాటి కాశి, కంటిపూడి రామారావు, కాటేపల్లి భద్రం, తెలగారెడ్డి భద్రం, కొల్లు త్రిమూర్తులు, తెలగారెడ్డి ప్రకాష్, పంచికట్ల రామకృష్ణ, చింతపల్లి భద్రరావు, కంచర్ల సుబ్రమణ్యం, గ్రంధి నాగబాబు పాల్గొన్నారు.

## మల్లేపల్లి లో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు



**గండేపల్లి (మనసులో మాట) జనవరి 10..** పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా 30 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసినఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో శివాలయం వద్ద కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని వేద పండితులు చింతా అరుణ్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పల్లె పండుగ కార్యక్రమం, సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకలో విద్యార్థులు వివిధ రకాల వేషధారణలు హరిదాసు,సోదెమ్మ, గంగిరెద్దులవారు,రైతు,ఇలా విచిత్ర వేషధారణతోఅలరించారు. విద్యార్థులకు ముగ్గులపోటీలు భారీ ఎత్తున ఏర్పాటు చేశారు. ముందుగా 30 లక్షల రూపాయలతో మల్లేపల్లిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. విద్యార్థులతో కలిసి కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు కొద్దిసేపు డ్యాన్స్ వేసి ఆహుతులను అలరించారు. పండుగలు మన సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచానికి చాటి చెపుతాయని అన్నారు. ప్రభుత్వం పల్లెల ప్రగతికి కృషి చేస్తుంది అనడానికి నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోనూ కూడా పల్లె పండుగ ద్వారా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామని మల్లేపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, పుష్కర ప్రాజెక్టు కమిటీ చైర్మన్ అడబాల భాస్కర్ రావు, జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి కోర్పు సాయి తేజ, కొత్త కొండబాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, జాస్తి వసంత్, మల్లేపల్లి సొసైటీ చైర్మన్ దిడ్డి చిన్న శ్రీను, జనసేన ఉభయగోదావరి జిల్లాల కార్యదర్శి రామకుర్తి నరసింహం, ఎర్రంశెట్టి బాబ్జి, సర్పంచి దొమ్మ శ్రీను, బొల్లంరెడ్డి రామకృష్ణ, సుంకవల్లి రాజు, చాగంటి వీర వెంకట సత్యనారాయణ మూర్తి, యలమాటి కాశి, ఇప్పర్ల బాబి, కంటిపూడి రామారావు, కాటేపల్లి భద్రరావు, తెలగారెడ్డి భద్రం, కొల్లు త్రిమూర్తులు, తెలగారెడ్డి ప్రకాష్, పంచికట్ల రామకృష్ణ, చింతపల్లి భద్రరావు, కంచర్ల సుబ్రమణ్యం, గ్రంధి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడెడ్ పాఠశాలలను ప్రభుత్వం బలోపేతం చెయ్యాలి

### - ఎయిడెడ్ ఉన్నత పాఠశాలల కరస్పాండెంట్ల అత్యవసర సమావేశంలో వక్తలు

### - ఎయిడెడ్ పాఠశాలల పై అధికారుల ఒత్తిడి తగ్గించాలి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 10:** కొన్ని దశాబ్దాల పాటు ఎయిడెడ్ పాఠశాలలు సమాజానికి విద్యా సేవలందించాయని, బీఈఎం ఎయిడెడ్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బీ చిట్టిబాబు అన్నారు. స్థానిక జాంపేట లూథరన్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో నగరంలోని ఎయిడెడ్ పాఠశాలల కరస్పాండెంట్ల అత్యవసర సమావేశంలో ఆయన పలు అంశాలు చర్చించారు. ఎయిడెడ్ పాఠశాలలు ప్రస్తుత ప్రభుత్వం హయాంలోనే బలేపేతం అవ్వాలని, కూటమి ప్రభుత్వం మాత్రమే తమకు న్యాయం చేయగలదన్న ఆశాభావాన్ని చిట్టిబాబు వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఎయిడెడ్ పాఠశాలల ఆస్తులను కూడా తీసుకోవాలని చూశారని, ఎందరో విద్యా దాతల సత్సంకల్పంతో ఏర్పడిన ఎయిడెడ్ పాఠశాలలు, ఆ ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిర్వీర్యం అయిపోయాయి అన్నారు. ఎన్నికల సమయం లో కూటమి నాయకులు ఇదే అంశాన్ని ప్రచారం చేస్తూ.. తాము అధికారంలోకి రాగానే ఎయిడెడ్ పాఠశాలలకు పూర్వ వైభవం తెస్తామని హామీ ఇచ్చిన మాటను గుర్తు చేశారు. ఉపాధ్యాయుల నియామకాలు లేక పాఠశాలల్లో రోలు తగ్గిన మాట వాస్తవమేనని, గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల కేవలం ఎయిడెడ్ పాఠశాలలోనే కాక అన్ని ప్రభుత్వ పాఠశాలల లోనూ రోలు బాగా తగ్గిందన్నారు . ఈ మధ్య అధికారులు ఎయిడెడ్ పాఠశాలల పై ఆకస్మిక సందర్శన నిర్వహిస్తూ ఒత్తిడికి గురిచేస్తున్నారని, ఈ అంశాన్ని పాలకుల దృష్టికి తీసుకువెళ్లాలని తీర్మానించామన్నారు. ఈ సమావేశంలో జాంపేట లూథరన్ హై స్కూల్, విజ్ఞాన ప్రదాయిని ఎయిడెడ్ ప్రాథమికోన్నత పాఠశాల, షాడే ఉన్నత పాఠశాల, ధవళేశ్వరం లూథరన్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల, బీఈఎం ఎయిడెడ్ ఉన్నత పాఠశాల, కొవ్వూరు సంస్కృత ఉన్నత పాఠశాలల కరస్పాండెంట్లు హాజరయ్యారు.

## సోమనాథ్ పరిక్రమ యాత్రను జయప్రదం చేయండి - విశ్వేశ్వరరావు



**పెద్దాపురం, (మనసులో మాట) జనవరి 11;** భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు జాతీయ స్థాయిలో ప్రారంభమవుతున్న సోమనాథ్ పరిక్రమ యాత్రను జయప్రదం చేయాలని బిజెపి కాకినాడ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు కోరారు. శనివారం సామర్లకోట పంచరామ భీమేశ్వర స్వామి క్షేత్రంలో పార్టీ రాష్ట్ర నేత గోరకపూడి చిన్నయ్య దొర ఆధ్వర్యంలో శనివారం బాల త్రిపుర సుందరి సమేత భీమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శతాబ్దాల చారిత్రిక ప్రాధాన్యత కలిగిన సోమనాథ్ దేవాలయంపై ఎన్నోసార్లు దాడులు జరగటం, భారతీయులు మళ్లీ ఆ దేవాలయాన్ని పరిరక్షించడం భారతీయ సంస్కృతికి సంప్రదాయాలకు నిదర్శనం అన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ఆధ్వర్యంలో శనివారం వివిధ దేవాలయాల్లో సోమనాథ్ పరిక్రమ యాత్రపై పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. బిజెపి నేతలు వల్లూరి దొరయ్య, అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు. భీమేశ్వర స్వామి ఆలయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు, రాష్ట్ర నేత గోరకపూడి చెన్నయ్య దొర లకు ఆలయ ఈవో బల్ల నీలకంఠం, సూపర్డెంట్ ఈశ్వరరావు, అర్చకులు రాంబాబు శర్మ, వెంకన్న శర్మ, సత్యనారాయణమూర్తి ,దత్తతేశ్వర శర్మ , వేద పండితులు అల్లక్కి రాజగోపాల్ శర్మ తదితర పండితులు పూజలు చేసి, వేద ఆశీస్సులు, స్వామి వారి చిత్రపటం ప్రసాదం అందించారు.

## ఎస్సీ నాయకుల చేరికతో రాజమండ్రి బీజేపీలో నూతన ఉత్సాహం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 10:** రాజమండ్రి రాజకీయ వేదికపై శనివారం కీలక పరిణామం చోటుచేసుకుంది. వైసీపీ తూర్పు గోదావరి జిల్లా డిస్ట్రిక్ట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఉప్పాటి వెంకటేష్, వైసీపీ 13వ వార్డు బూత్ కన్వీనర్ యర్రారపు ప్రతాప్ కుమార్, అలాగే ఎంఆర్పీఎస్ రాజమండ్రి టౌన్ సెక్రటరీతో పాటు పలువురు ఎస్సీ నాయకులు రాజమండ్రి సిటీ, నిడదవోలు నియోజకవర్గాల నుంచి భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో చేరారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు వారికి పార్టీ కండువాలు కప్పి ఘనంగా ఆహ్వానించారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో బీజేపీ ప్రభుత్వ విధానాలపై విశ్వాసంతోనే ఈ నిర్ణయం తీసుకున్నామని కొత్తగా చేరిన నాయకులు తెలిపారు. ముఖ్యంగా ఎస్సీ వర్గాల అభ్యున్నతికి బీజేపీ చేపడుతున్న కార్యక్రమాలు తమను ఆకర్షించాయని తెలిపారు. బీజేపీలోకి చేరిన ఈ నాయకుల వల్ల రాజమండ్రి సిటీతో పాటు నిడదవోలు నియోజకవర్గాల్లో పార్టీ బలం మరింత పెరుగుతుందని స్థానిక నాయకులు అభిప్రాయపడ్డారు. రాబోయే ఎన్నికల దృష్ట్యా ఈ చేరికలు పార్టీకి మైలురాయిగా నిలుస్తాయని, ప్రజల్లో బీజేపీపై నమ్మకం పెరుగుతున్నదానికి ఇదే నిదర్శనమని వారు అన్నారు.



## ప్రగతి లో సంక్రాంతి సంబరాలు

### - స్పోర్ట్స్ డే వేడుకలు

**గండేపల్లి .(మనసులో మాట) 10..** గండేపల్లి మండలం సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం సంక్రాంతి సంబరాలు మరియు స్పోర్ట్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ డా పరుచూరి కృష్ణారావు మాట్లాడుతూ విద్యార్థులలో విద్యతో పాటు సాంస్కృతిక ప్రతిభను వెలికితీయడానికి ఇటువంటి కార్యక్రమాలను తమ కళాశాల నిర్వహిస్తోందని తెలియచేసారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా మన సాంప్రదాయలను గుర్తు చేస్తూ విద్యార్థినీ, విద్యార్థులందరకూ రంగోలీ మరియు గాలిపటాలను ఎగురవేసే పోటీలను నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతలు అందజేసారు. విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ వస్త్రదారణతో భారతీయ సంస్కృతికి ప్రతీకగా నిలిచారు. మరియు కళాశాల విద్యార్థినీ, విద్యార్థుల సాంస్కృతిక ప్రతిభను తెలిపే విధంగా నృత్యాలు చేస్తూ సంక్రాంతి విలువలను తెలిపేవిధంగా భోగి మంటలు, హరిదాసు నృత్యాలు మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ జి. నరేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు తమ ఆనందాన్ని తెలియజేసారు. అంతేకాక ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థి విద్యార్థులను మరియు ఫ్యాకల్టి కోఆర్డినేటర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంవి హరనాథబాబు,ఎమ్ సతీష్, జి నరేష్,కె సత్యనారాయణ,ఎం రాధికామణి,వై జయబాబు, జి సత్యమోహన్ చౌదరి,వివిధ విభాగాధిపతులు,సీనియర్ అధ్యాపకులు,మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు



**ముమ్మిడివరం (మనసులో మాట) జనవరి 10:** సంక్రాంతి పండగ సందర్భంగా ముమ్మిడివరం మండలంలో ఏ గ్రామంలో అయినా నిషేదిత కోడిపందాలు, గుండాటలు, రికార్డింగ్ డాన్స్ లు, అశ్లీల నృత్యములు, పేకాటలు వంటి ఏ విధమైన జూధములు నిర్వహించరాదని ముమ్మిడివరం తహసీల్దార్ టి. సుభాష్, ఎస్. ఐ డి.జ్వాలాసాగర్ లు హెచ్చరించారు. గత సంవత్సరం కోడిపందాలు జరిగిన ప్రాంతాలను వారు శనివారం వారు పరిశీలించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామస్తులతో మాట్లాడుతూ సంక్రాంతి పండుగను శాంతియుత వాతావరణములో జరుపుకోవాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు స్థలాలు కేటాయించిన వాటిని ప్రోత్సహించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారి వెంట వి.ఆర్.ఓలు రెడ్డి సుబ్రహ్మణ్యం, వై.రాధాకృష్ణ, దార్ల మహేష్ లతోపాటు పలువురు ఉన్నారు.

## జి.బి.ఆర్ లో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

### మన జి.బి.ఆర్. మన సంక్రాంతి అనే నినాదంతో సంక్రాంతి వేడుకలు



**అనపర్తి (మనసులో మాట) జనవరి 10:** స్థానిక జిబిఆర్ డిగ్రీ కళాశాలలో విజ్ఞానాత్మకంగా, వినోదాత్మకంగా, సంక్రాంతి ముందస్తుకార్యక్రమాలు అత్యంత వినూత్నంగా జరిగాయి. మన సంస్కృతి, సాంప్రదాయాల పట్ల విద్యార్థులలో అవగాహన పెంచడానికి నిర్వహించబడిన అనేక కార్యక్రమాలు ఆద్యంతం అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు పతంగుల పోటీలు, ముగ్గుల పోటీలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. విద్యార్థులతో పాటు వారి తల్లులకు కూడా ప్రాధాన్యతనిచ్చేలా వారికి ఫుడ్ ఫెస్ట్ పోటీలు బయటి న్యాయనిర్ణేతలచే నిర్వహించి, విజేతలకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. విద్యార్థులచే కోలాటం, పులివేషాలు, అనేక సాంస్కృతిక కార్యక్రమాలు చేయించడం జరిగింది. తిరునాళ్లను తలపింపజేసేలా గంగిరెద్దుల ఆటలు , కోడిపందాలు , పొట్టేళ్ల పందాలు, పాములాట, అనేక రకాల స్కిల్ గేమ్స్, గొబ్బిళ్ళు, భోగి మంటలు, హరిదాసులు, పూర్వకాలం నాటి గ్రామీణ వాతావరణాన్ని తలపింపజేసేలా గుడిసెలు, డప్పుల వాయిద్యాలు, రంగులరాట్నాలు, మిక్కీ మౌస్ బౌన్స్, రకరకాల తినుబండారాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్లమిల్లి వెంకటరెడ్డి (నేషనల్ వెంకటరెడ్డి), అనూష విచ్చేసి భోగి మంటలను వెలిగించి, చిన్నపిల్లలకు భోగి పళ్ళు పోసి వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం జి.బి.ఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డీన్. .జి. హరిప్రసాద్, హైస్కూల్ హెచ్.ఎం .రామారావు , ప్రైమరీ హెచ్.ఎం. భువనేశ్వరి, ప్రీ ప్రైమరీ హెచ్ఎం. కామాక్షి , ఇంఛార్జులు .వెంకట రెడ్డి, వెంకట రెడ్డి , అకడమిక్ కోఆర్డినేటర్ ప్రశాంతి రెడ్డి, ఏవో ఆచారి గార్ల ఆధ్వర్యంలో వైభవోపేతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా జి.బి.ఆర్. పీజీ కోర్సెస్ డైరెక్టర్ బి. రత్నారెడ్డి, జూనియర్ కాలేజ్ పూర్వపు ప్రిన్సిపల్ గొలుగూరి జగన్నాథ రెడ్డి, డిగ్రీ కాలేజ్ డైరెక్టర్లు హరినాథ రెడ్డి, పాపిరెడ్డి, జూనియర్ కాలేజ్ డైరెక్టర్ ఎం. ఉమా వెంకటరెడ్డి, స్పోర్ట్స్ ఇంఛార్జ మహేంద్ర రెడ్డి, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ నల్లమిల్లి పెద్ద అబ్బాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జి.బి.ఆర్ విద్యాసంస్థల సెక్రటరీ మరియు కరెస్పాండెంట్ శ్రీ తేతలి ఆదిరెడ్డి (కొండబాబు) ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితంలోనూ కొత్త ఆనందాన్ని, ఉత్సాహాన్ని కలిగించాలని ఆకాంక్షించారు.



మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# గగనపు అంచులు తాకుతూ.. పై పైకి గాలి పటం

**- రక రకాల గాలి పటాలు**

**- గాలి పటాలు ఎగరవేసినప్పుడు జాగ్రత్తలు పాటించాలి**



ముమ్మిడివరం (మనసులో మాట) జనవరి 10:చలి కాస్త తగ్గాలి. చలిమంటలు పెరగాలి. రంగవల్లులు మెరవాలి. భోగిమంటకు రంగం సిద్ధం కావాలి. అంతేనా.. హరిదాసులు రావాలి. హరినామ సంకీర్తనలు పాడాలి.సంకురాతిరికి సంకేతాలు ఇవన్నీ. వీటన్నింటి కంటే ముందు ఓ గాలిపటం గగనపు అంచును తాకాలి. వృక్షాల కొమ్మలపై కొత్త అతిథుల్లా తెగిన గాలిపటాలు వచ్చి విశ్రాంతి తీసుకోవాలి. తలెత్తి చూసినప్పుడు అక్కడక్కడా పతంగులు ప్రాణం లేని పక్షుల్లా గాలివాటానికి ఎగురుతూ కనిపించాలి. అదీ అసలు సిసలు సంక్రాంతి. రెక్కలు తెంపుకోవాలనే ఉత్సాహంతో గగనపు వీధుల్లోకి వెళ్లాలనుకునే పతంగులు ఓ వైపు, తాడు తెగాక దారీ తెన్నూ తెలీక గాలివాటంగా ఎగిరే గాలిపటాలు మరోవైపు, పిల్లాడి చేతి నుంచి ఎప్పుడెప్పుడు ఎగిరిపోదామా అని చూసే కైట్‌లు ఇంకోవైపు. ఒకప్పుడంటే కష్టపడి ఇళ్లలోనే గాలిపటాలు తయారు చేసుకునేవారు. కానీ ఇప్పుడు వేలాది డిజైన్లలో మాంజాలతో సహా గాలిపటాలు అందుబాటులో లభిస్తున్నాయి. రూ.20 నుంచి మొదలుపెట్టి రూ.500 వరకు రకరకాల గాలిపటాలు దొరుకుతున్నాయి. విభిన్న ఆకృతులతో గాలి పటాలు ఆకట్టుకుంటున్నాయి.

**పిల్లలదే హడావిడి :**
సంక్రాంతి వచ్చిందంటే ఒక్కటే హడావిడి ఉంటుంది. పిల్లల గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. స్కూళ్లకు సెలవులు ఇచ్చారో లేదో అంతే అలా పతంగులతో ఆడతారు. దాంతో ప్రమాదాలు జరుగుతుంటాయి. నగరాలు, పట్టణాల్లో ఎత్తైన బిల్డింగుల నుంచి గాలి పటం ఎగరేయడంతో ప్రమాదాలకు కారణం అవుతాయి. సంక్రాంతి సమయంలో పిల్లలు గాలిపటం ఎగరేసే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి..

**దేవతలకు ఆహ్వానం:** సూర్యుడు ధనస్సు రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశించడంతో మకర సంక్రాంతి జరుపుకుంటారు. దేవతలు ఆకాశంలో విహరిస్తూ ఉంటారు. వారిని ఆహ్వానించడానికి గాలి పటాలు ఎగరేస్తారని పురాణాల్లో రాసి ఉంది. అందుకే సంక్రాంతి సమయంలో గాలి పటాల విక్రయం జోరుగా సాగుతుంది.

**మైదానాల్లో ఎగరేయాలి:** సంక్రాంతి సమయంలో పిల్లలే కాదు పెద్దలు కూడా సంతోషంగా గడుపుతారు. గాలి పటాలను పెద్దలు కూడా ఎగరేస్తారు. పక్కనోడి గాలి పటాన్ని పడేయాలని తెగ ఇంట్రెస్ట్ చూపిస్తారు. బంగళ మీద తాము ఉండే చోటను మరచిపోతారు. అలా డాబా చివరికి వచ్చి పడిపోయిన సందర్భాలు ఉన్నాయి. ఆ ఘటనల్లో కొందరు చనిపోగా, మరికొందరు గాయపడ్డారు. భవనం పైన కాకుండా మైదాన ప్రాంతంలో గాలి పటం ఎగరేస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదు. కొందరికి గ్రౌండ్ దూరంలో ఉంటే పిల్లలు గాలి పటాలు ఎగరవేసే సమయంలో విధిగా పెద్దలు ఉండాలి. అలా అయితే అటు, ఇటు డాబాపై నడిచిన ప్రమాదం బారిన పడకుండా ఉండే అవకాశం ఉంది.

**జనం లేని చోట ఎగరేయాలి:** జనం లేని చోట గాలి పటాలు ఎగరవేయాలి. రోడ్ల మీద ఎట్టి పరిస్థితుల్లో వేయకూడదు. వేగంగా వచ్చే వాహనాల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. జనం లేని చోటకు వెళ్లి గాలి పటాలను ఎగరవేయాలి. బిల్డింగ్ పైనుంచి గాలి పటం ఎగరేసే సమయంలో ఇంటి పక్కన ఉన్న విద్యుత్ తీగల మీద పడినప్పటికీ తీసే ప్రయత్నం చేస్తారు పిల్లలు. దీంతో కరెంట్ షాక్‌నకు గురయ్యే అవకాశం ఉంది. గాలి పటం ఎగరవేసే సమయంలో చేతులకు ప్లాస్టర్ చుట్టుకుంటె బెటర్.. ఇలా చేయడం వల్ల దారం తెగిన సమయంలో చేతులకు గాయం కాకుండా ఉంటుంది.

**చైనా మాంజా వద్దు:**
మరో ముఖ్య విషయం.. గాలి పటాల కోసం చైనా మాంజాను వాడతారు. దీని బదులు సాధారణ దారం వాడాలి. చైనా మాంజాల వల్ల మనుషులకే కాదు పక్షులకు కూడా ప్రమాదం వాటిల్లుతుంది. ఒక్కోసారి పక్షుల ప్రాణాలు కోల్పోతాయి. జనం కూడా గాయపడిన ఘటలను మనం చూస్తున్నాం. వాహనాలపై వెళ్తున్న వారి మెడకి తగలడం వల్ల గాయాలు అవుతున్నాయి.

**గాలిపటాలు ఎగరేస్తా:**



నా చిన్నతనం నుంచి పండగ సమయంలో గాలి పటాలు ఎగురవేయడం అలవాటు. విభిన్న రకాల గాలిపటాలు సేకరించి పండగ సెలవుల సమయంలో రోజు స్నేహితుల కలసి ఎగరేస్తాం.

**- మట్టపర్తి శ్రీమన్నారాయణ**

**విక్రయాలు బాగున్నాయి..**



పండగను బట్టి మార్కెట్‌లో కావాల్సిన వస్తువులను అమ్ముతాం. సంక్రాంతి పండగను పురస్కరించుకొని వివిధ రకాల గాలిపటాలు, బొమ్మలు తీసుకొచ్చాం. చాలా మంది కొనుక్కొని వెళ్తున్నారు.

**- గణపరెడ్డి శ్రీ కృష్ణ ఆంజనేయులు, శ్రీ అంజి బుక్స్ & జనరల్ స్టోర్**




## ఏపీ టెట్ -2025 ఫలితాలలో స్టేట్ టాప్ ర్యాంక్ లు సాధించిన ఏవీఎం కోచింగ్ విద్యార్థులు

**కోటనందూరు (మనసులో మాట) జనవరి 10..** ఏపీ టెట్ -2025 ఫలితాలలో స్టేట్ టాప్ ర్యాంక్ లు ఏవిఎం కోచింగ్ సెంటర్ విద్యార్థులుసాధించారు.కాకినాడ జిల్లా కోటనందూరు మండలం కాకరాపల్లి గ్రామానికి చెందిన కంగిపూడి గణేష్ టెట్ లో 150 మార్కులకు గాను 124 మార్కులతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా టాపర్ గా నిలిచాడు.ఈ సంవత్సరం నిర్వహించిన టెట్ ప్రశ్న పేపర్స్ అత్యంత కఠిన స్థాయిలో ప్రశ్నలు వచ్చిన గణేష్ అత్యధిక మార్కులు స్కోర్ చేసి స్టేట్, జిల్లా టాపర్ గా నిలవడం తో వారి తల్లితండ్రులు,గ్రామ ప్రజలు, ప్రజా ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.గణేష్ స్థానిక ఏవీ కోచింగ్ సెంటర్ లో గత కొంత కాలంగా శిక్షణ తీసుకుంటూ, అద్భుతమైన ఫలితం సాధించాడు. ఏవీఎం కోచింగ్ సెంటర్ డైరెక్టర్ అల్లు విష్ణుమూర్తి మాట్లాడుతూ గణేష్ తో పాటు 150 మార్కులకు గాను 119 మార్కులతో మన్యపురట్ల గ్రామానికి చెందిన ముత్తా ఉమా ప్రతిభ చాటింది.అదే విధంగా 111,110,106,106, 105,105,100 మొదలకు అత్యుత్తమ మార్కులు సాధించి, సంస్థ నుండి టెట్ పరీక్ష కు 32మంది హాజరు కాగా 24మంది క్వాలిఫై అయి 78%ఫలితాలతో అత్యుత్తమ స్థాయిలో గ్రామీణ ప్రాంత అభ్యర్థులు ప్రతిభ చూపడం చాలా సంతోషం గా ఉందని అల్లు విష్ణుమూర్తి తెలిపారు.

## కాకినాడ నగరపాలక సంస్థలో సంక్రాంతి సంబరాల్లో చెస్ పోటీలు



**కాకినాడ (మనసులో మాట) జనవరి 10..** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కాకినాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కార్పొరేషన్ సచివాలయం ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాల్లో భాగంగా శనివారం చెస్ పోటీలు ఘనంగా నిర్వహించారు. కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలోని సమావేశ హాల్లో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ చెస్ పోటీలు ఉత్సాహంగా కొనసాగాయి. ఈ పోటీలలో మొత్తం 16 మంది నగరపాలక సంస్థ ఉద్యోగులు పాల్గొని తమ మేధస్సు వ్యూహాత్మక ఆలోచన, నైపుణ్యాలను ప్రదర్శించారు.ఈ చెస్ పోటీలను నగరపాలక సంస్థ సూపర్డెంట్ సీతారాం జయరాం లు పర్యవేక్షించారు. ఉత్కంఠభరితంగా సాగిన పోటీల్లోప్రథమ బహుమతిని విభాగానికి చెందిన కె. రవికుమార్ద్వితీయ బహుమతిని విభాగానికి చెందిన ఎ. కృష్ణకుమార్, తృతీయ బహుమతిని విభాగానికి చెందిన ఎం.వి.వి. సత్యనారాయణ కైవసం చేసుకున్నారు.ఈ చెస్ పోటీల విజేతలకు సంక్రాంతి సంబరాల ముగింపు కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ చేతులమీదుగా బహుమతులు అందజేయనున్నట్లు వారు తెలిపారు.ఉద్యోగుల్లో క్రీడాస్ఫూర్తి, స్నేహభావం, మానసిక చురుకుదనాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు ఉద్యోగుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతున్నాయని తెలిపారు.

## తెలుగు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

**జెఎన్టీయూకే డైరెక్టర్ బాలాజీ నారాయణం - పైడా కళాశాలలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు**



**తాళ్లరేవు (మనసులో మాట), జనవరి 10:** సంక్రాంతి పండుగ తెలుగు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, వాటిని భావితరాలకు అందించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని జెఎన్టీయూకే డైరెక్టర్ డా.బాలాజీ నారాయణం అన్నారు. పటవల పైడా విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో శనివారం నిర్వహించిన సంక్రాంతి సంబరాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పైడా క్రాంతి-2026 పేరిట నిర్వహించిన ఈ సంబరాలను ఆయన ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ పైడా యాజమాన్యం తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించేవిధంగా వేడుకలు నిర్వహించారన్నారు. పల్లె ప్రజల జీవన విధానాన్ని కళ్లకు కట్టేవిధంగా సంబరాలు ఉన్నాయన్నారు. పల్లె వాతావరణాన్ని తీసుకువచ్చి ఆహ్లాదాన్ని అందించిన విద్యార్థినీ, విద్యార్థులను ఆయన అభినందించారు. మరో ముఖ్య అతిథి యానాం ప్రాంతీయ పరిపాలనాధికారి ఎన్. అంకిత్ కుమార్ మాట్లాడుతూ తెలుగు సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా కళాశాలలో ఇటువంటి ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కళాశాల సెక్రటర్ సత్యశ్రీరామ్ మాట్లాడుతూ అంతరించిపోతున్న తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను నేటి యువతకు తెలియజేసే ఉద్దేశంతో గత 16 ఏళ్లుగా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. వ్యవసాయం చేసే రైతుల యొక్క జీవన విధానాన్ని తలపించేరీతిలో గ్రామాలను కృత్రిమంగా సృష్టించి విద్యార్థులు తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించారన్నారు. ఈ సందర్భంగా పలు పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేసారు. పలువురు విద్యార్థులు వేషధారణలు ఆకట్టుకున్నాయి. అదేవిధంగా విద్యార్థులు రూపొందించిన ప్రభ అందరినీ ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో కళాశాల జాయింట్ సెక్రటరీ నిత్యాశ్రీరామ్. డీన్ వీరభద్రరావు. డిప్యూటీ డైరెక్టర్ కె.రవీంద్రరెడ్డి, ప్రిన్సిపాల్స్ టికెవి కేశవరావు, రవికుమార్, సూర్యప్రకాష్, సురేష్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు



**రామచంద్రపురం (మనసులోమాట) జనవరి10..** రామచంద్రపురంలో మోడరన్ జి.ఆర్.సి. జూనియర్ కాలేజీలో శనివారం సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మోడరన్ పూర్వ విద్యార్థి , బిగ్ బాస్ నైన్త్ సీజన్ విన్నర్ కళ్యాణ్ పడాల ఆత్మీయ అతిథిగా హాజరై సందడి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన శ్రీకృష్ణ, గోదాదేవిల నాట్య ప్రదర్శన, భోగి పళ్ళు, భోగి మంటలు, హరిదాసు సందడి, కర్ర సాము తదితర కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు మాట్లాడుతూ 952 మంది విద్యార్థులతో పాటు జూనియర్ కాలేజీ స్టాఫ్ కూడా సాంప్రదాయ వస్త్రధారణలో సంక్రాంతి సంబరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. బిగ్ బాస్ విన్నర్ కళ్యాణ్ పడాల తమ హాస్టల్ నందు 5నుండి పదో తరగతి వరకు చదువుకున్నారని, అగ్నిపరీక్షకు వెళ్లే ముందు కూడా తమ సంస్థకు వచ్చిన సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశమని, అనేక పండుగల సమాహారమని జి. వి. రావు అభివర్ణించారు. అనంతరం బిగ్ బాస్ విన్నర్ కళ్యాణ్ పడాల మాట్లాడుతూ తన చిన్ననాటి బాల్యమంతా మోడ్రన్ విద్యాసంస్థల్లో హాస్టల్ లోనే గడిచిందన్నారు. తనకు ఉచితంగా విద్యను అందజేయడంతోపాటు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా హాస్టల్ వసతి కూడా మోడరన్ నందు లభించిందన్నారు. ఈ విజయంలో మోడరన్ విద్యాసంస్థలు క్రియాశీలక భూమిక పోషించాయని ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కూటమి సీనియర్ నేత వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ సాంప్రదాయ బద్ధంగా కోలాహలంగా ఒక వేడుకలా సంక్రాంతి సంబరాలు నిర్వహించిన ఘనత మోడరన్ అధినేత జి. వి.రావుకి దక్కుతుందని అభినందించారు. ఇంటర్మీడియట్ ప్రిన్సిపల్ సిహెచ్ రాజేష్ మాట్లాడుతూ విద్యార్థులకు సంస్కృతి సాంప్రదాయాలను పరిచయం చేసే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించినట్లు పేర్కొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలను డిజైన్ చేసిన లేడీ ఫ్యాకల్టీ ని ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సతీమణి సునీత, మోడరన్ విద్యాసంస్థల ట్రెజరర్ గోలిమంగాదేవి, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు, మోడరన్ ప్రైమరీ అకాడమిక్ డైరెక్టర్లు కె. సాయిరాం చౌదరి, ఎ.రమాదేవి,వైస్ ప్రిన్సిపాల్ పి.ఎస్.ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ సి. హెచ్. శ్రీనివాస్, మోడరన్ జూనియర్ స్టాఫ్, స్టూడెంట్స్, విద్యార్థుల తల్లిదండ్రులు, భారీ సంఖ్యలో పురప్రజలు పాల్గొన్నారు.



## రైతులు సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**- ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ**

**రౌతులపూడి, (మనసులో మాట) జనవరి 10 :** మండలంలోని బలరాంపురం గ్రామంలో ఏర్పాటుచేసిన పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రతిపాడు నియోజకవర్గ శాసన సభ్యురాలు వరపుల సత్య ప్రభ రాజా, ప్రతిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మేడిశెట్టి సూర్య కిరణ్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా 360 పాస్ పుస్తకాలు వరపుల సత్య ప్రభ రాజా చేతుల మీదుగా రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా సత్య ప్రభ రాజా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మీ పాసు పుస్తకాలలో తన ఫోటోలు ముద్రించుకొని కొన్ని కోట్ల రూపాయలు ప్రభుత్వం డబ్బును వృధాగా చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ రాజముద్రతో మీ పాస్ పుస్తకాలు మీకు అందిస్తున్నామని రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని సత్య ప్రభ అన్నారు. ఈ పర్యటనలోనే భాగంగా శృంగవరం గ్రామంలో విబి రాంజీ ఉపాధి హామీ పథకంలో సుమారు పది లక్షల రూపాయల సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు, అలాగే ఎస్ పైటిపాల గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ గ్రాంటు 10 లక్షల రూపాయల మంజూరైన నూతన సిసి రోడ్డు ఎమ్మెల్యే సత్య ప్రభ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రౌతులపూడి మండల అధ్యక్షురాలు గంటిమల్ల రాజలక్ష్మి, రౌతులపూడి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తమరాల సత్యనారాయణ, రౌతులపూడి మండలం మాజీ ఎంపీపీ ఇట్టంశెట్టిభాస్కర్ బాబు బలరాంపురం ఎంపీటీసీ సోమరౌతు రవి, రౌతులపూడి సొసైటీ బ్యాంక్ చైర్మన్ పైల పైడిరాజు, తుని బ్లాక్ ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ కరణం సుబ్రహ్మణ్యం, కత్తిపూడి సత్రం చైర్మన్ సోమరౌతు చంద్రమౌళి, ఏ మల్లవరం తెలుగుదేశం నాయకులు గవిరెడ్డి గుర్నాథ్, లెక్కల రాము మరియు కూటమి నాయకులు హాజరయ్యారు.

## సంస్కృతి సంప్రదాయాలకు సనాతన ధర్మమే మూలం

**కోటి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు**



**కాజులూరు మనసులో మాట జనవరి 10..** భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు సనాతన ధర్మమే మూలాధారం అని తరతరాలుగా మన జీవన విధానాన్ని, ఆచారాలను, పండుగలను సనాతన ధర్మం సుసంపన్నం చేస్తూ వస్తోందని ప్రకృతితో అనుబంధం, కృతజ్ఞత భావం, సామాజిక సమైక్యత వంటి విలువలను ప్రతిబింబించే పండుగలలో సంక్రాంతి ప్రధానమైనదనీ వ్యవసాయ ఆధారిత భారత సమాజంలో ఈ పండుగకు విశిష్టమైన ప్రాధాన్యత ఉందనీ సీనియర్ తెదేపా నాయకుడు వాసంశెట్టి సత్యం అన్నారు.శనివారం మండల కేంద్రమైన కాజులూరు కోటి ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ కాదా కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన సంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీనియర్ తెదేపా నాయకుడు వాసంశెట్టి సత్యం పాల్గొన్నారు.పాఠశాల ప్రాంగణం సంప్రదాయ అలంకరణలతో కళకళలాడింది. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని, భోగి మంటలు, ముగ్గుల పోటీలు, హరిదాసు వేషాలు, వంటి కార్యక్రమాలతో పండుగ శోభను పెంచారు. ఈ వేడుకలు విద్యార్థుల్లో భారతీయ సంస్కృతిపై అవగాహనను, గౌరవాన్ని పెంపొందించాయి. వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ, సనాతన ధర్మం భారతీయ సంస్కృతికి ప్రాణం వంటిదని అన్నారు. పాశ్చాత్య విద్యతో పాటు మన సంప్రదాయాలు, విలువలను కూడా విద్యార్థులకు పరిచయం చేయాల్సిన బాధ్యత విద్యా సంస్థలపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఇంగ్లీష్ మీడియం చదువుల మధ్య కూడా ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు.పండుగల ద్వారా విద్యార్థులు కేవలం ఆనందం మాత్రమే కాదు, మన సంస్కృతి గొప్పతనాన్ని కూడా తెలుసుకుంటారని ఆయన అన్నారు. కోటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం తీసుకున్న ఈ ప్రయత్నం భవిష్యత్ తరాలకు సనాతన ధర్మ విలువలను అందించే దిశగా ఒక మెరుగైన అడుగుగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సంక్రాంతి సంబరాలు విద్యార్థుల మనసుల్లో భారతీయత పట్ల గర్వాన్ని నింపిన ఒక స్మరణీయ ఘట్టంగా నిలిచాయి. పాఠశాలలో నిర్వహించిన రంగవల్లుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. వేదమంత్రాల మధ్య భోగిమంటను వెలిగించి అనంతరం పొంగలిని వచ్చిన అతిథులకు అందించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల రీశ్వంత్ రాయ్ ఎంపీడీవో జే రాంబాబు , డిప్యూటీ ఎంపీడీవోలు చక్రపాణిరావు, సత్యనారాయణమూర్తి, మాజీ ఎంపీపీ యాళ్ల కృష్ణారావు సహకార సంఘం అధ్యక్షుడు యాళ్ల వెంకటరమణ , నీటి సంఘం అధ్యక్షుడు యాళ్ళ సత్యనారాయణ , తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చవ్వాకుల నారాయణమూర్తి, జనసేన మండల అధ్యక్షుడు బొండా వెంకన్న, సలాది నానాజీ ,భాజపా మండల అధ్యక్షుడు పుణ్యమంతుల శివాజీ సీనియర్ జనసేన నాయకుడు అన్యం శ్రీరామ్, వనం వీరబ్రహ్మం యాళ్ల రవి , దేవస్థానం కమిటీ చైర్మన్ నాని, కూటమి నాయకులు పాల్గొన్నారు.




## ఫ్లెమింగో ఫెస్టివల్ ప్రదర్శనకు అర్హత సాధించిన వృక్ష సంపద ఆవశ్యకత కార్టూన్



**అమలాపురం (మనసులో మాట) జనవరి 10:** నేడు తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పులికాట్ సరస్సు సమీపంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఫ్లెమింగో ఫెస్టివల్ ప్రదర్శనకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ బండారు లంకకు చెందిన వ్యంగ్య కార్టూనిస్ట్ మాడా రాము గీసిన 'వృక్ష సంపద ఆవశ్యకత 'అంశంపై కార్టూన్ ప్రదర్శన అర్హత సాధించిందని శనివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ ప్రదర్శనలో భాగంగా ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి సుమారు 100 కార్టూన్లు ప్రదర్శనలో ఉంచారన్నారు .నేడు అడవులను ఇష్టానుసారంగా నరికి వేయడంతో వృక్ష సంపద క్షీణించి మొక్కలు పెరిగే అవకాశం లేని నగరాలు కాంక్రీట్ జంగిల్ గా మారి మొక్కలంటే తెలియని నేటి తరం పిల్లల పరిస్థితి వ్యంగంగా ఆలోచనత్మకంగా రాము గీసిన కార్టూన్ ఆకర్షంగా నిలిచిందన్నారు.

# అడ్డు... అదుపు లేకుండా మద్యం విక్రయాలు

### - అడుగడుగునా బెల్ట్ షాపులు - పట్టించుకోని అబ్కారీ శాఖ

**ముమ్మిడివరం (మనసులో మాట) జనవరి 10..** అడ్డు అదుపు లేకుండా ఏర్పాటవుతున్న బెల్ట్ షాపులతో, మారుమూల పల్లెల్లో ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుంది. ముఖ్యంగా యువత మద్యానికి బానిసై ఉజ్వల భవిష్యత్తు కోల్పోయే ప్రమాదం నెలకొంది.వైన్ షాప్ యాజమాన్యులు మద్యం గ్రామాలకు తరలించడంలో రూటు మార్చారని విమర్శలు వెలువెత్తుతున్నాయి. తమ వద్ద పనిచేస్తున్న వర్కర్ల ద్విచక్ర వాహనాలపై బెల్టుషాపులకు మద్యం తరలిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముమ్మిడివరం మండల కేంద్రంలో ఏర్పాటైన మద్యం దుకాణాల సమీపంలోని గ్రామాల్లో బెల్ట్ షాపులను ఏర్పాటు చేసుకుని ఎనీ టైమ్ మందు సరఫరా అన్నట్లుగా చేస్తున్నారు. పట్టణం, పల్లెలు అన్న తేడా లేకుండా నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయి.కిరాణ దుకాణం నుంచి నివాస గృహాలు, ఇతర దుకాణాలు, రహదారుల పక్కన మద్యం ఏరులై పారుతోంది. భవన నిర్మాణ కార్మికులు, కూలీలు, హోటళ్లు, ఇసుక రవాణా కార్మికులకు తెల్లవారు జామునే మద్యం అందిస్తూ బెల్ట్ దందాను మూడు పువ్వులు ఆరు కాయలుగా వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. గతంలో వైన్ షాపుల పరిసరాల్లో కొనసాగిన ఈ దందా ప్రస్తుతం గల్లీలకు చేరింది.మద్యం ప్రియులు ఉదయం టీ, కాఫీలకు బదులుగా మద్యంను తాగి ఎక్కడ పడితే అక్కడ పడుతూ గాయాలపాలవుతున్నారు. ఈ క్రమంలోనే అమలాపురం నుంచి కాకినాడ వెళ్లే ప్రధాన రహదారుల వెంట ఉన్న కొన్ని దుకాణాల్లో బెల్టు దుకాణాలు ఇబ్బడి ముబ్బడిగా కొనసాగిస్తున్నారు.ఎమ్మార్పీ ధరల కంటే అదనంగా విక్రయిస్తూ మద్యం ప్రియులను దోచుకుంటున్నారు. ఈ విషయం ఎక్సైజ్ అధికారులకు తెలిసినా అటువైపు కన్నెత్తి చూడటం లేదనే విమర్శలు వస్తున్నాయి. కొంతమంది బెల్ట్ షాప్ నిర్వాహకులు మద్యం ప్రియులకు వేలకు వేలు ఖాతాలు పెడుతూ వస్తువులు తాకట్టు పెట్టుకుని దోపిడీ చేస్తూ కాజేస్తున్నారు. అప్పు చెల్లించని పక్షంలో దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారని ఇంట్లోని వస్తువులను సైతం తనఖా పెట్టుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పచ్చని సంసారంలో మద్యం చిచ్చు రేపుతున్న పరిస్థితి ఉందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కమీషన్లతో విక్రయాలు: బెల్టు దుకాణాలు పల్లె ప్రజలకు మత్తులో ముంచెత్తుతున్నాయి. మండల కేంద్రంలో మద్యం దుకాణాల లైసెన్సు పొందిన వారు గ్రామాలలో కొందరిని కమిషన్ ఏజెంట్లుగా నియమించుకుని మద్యం విక్రయాలకు పాల్పడుతున్నారు. ముమ్మిడివరం లో ఒక నాయకుడు అండదండలతో ఈ బెల్ట్ మాఫియా నిబంధనలకు వ్యతిరేకంగా గ్రామాల్లో బెల్ట్ దుకాణాలకు ద్విచక్ర వాహనాల ద్వారా మందు సరఫరా చేస్తున్నారు. ఇంత కొనసాగుతున్నా అబ్కారీ, పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఇకనైనా పల్లెల్లో అక్రమంగా కొనసాగుతున్న బెల్టుషాపులపై ఆబ్కారీ, పోలీసు అధికారులు కొరడా ఝులిపించాలని ప్రజలు కోరుతున్నారు.

## అంగర సిద్దార్థలో కాలేజి లో
# అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

**కపిలేశ్వరపురం (మనసులో మాట) జనవరి 10..** కపిలేశ్వరపురం మండలం అంగర గ్రామంలో గల శ్రీ సిద్దార్థ కళాశాల లో ముందస్తు సంక్రాంతి సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. కాలేజీ విద్యార్థినిలు సాంప్రదాయక దుస్తులు ధరించి రంగవల్లులు పోటీలు లో పాల్గొన్నారు.రంగవల్లుల పోటీలు అయిదు విభాగాలుగా విభజించి , అయిదు విభాగాలు పాల్గొన్న విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం కళాశాల ఆవరణలో భోగి



మంట వెలిగించారు. రంగవల్లులు పోటీలు లో భాగస్వామ్యలు అయిన ప్రతీ ఒక్కరికీ మజా డ్రింక్ బాటిల్ అందచేశారు. విద్యార్థినిలు ఆట పాటలతో ఉత్సాహంగా గడిపారు.హరిదాసు రామనామ కీర్తనలు ఆలపించగా భోగి మంటలు వెలుగులో కళాశాల ఆవరణ పండగ శోభ నెలకొంది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ వాకా దివ్య శేఖర్ హరిదాసు కి నూతన వస్త్రాలు అందించి సత్కరించారు. కళాశాల డైరెక్టర్ వాకా పరమేశ్వర, చైర్మన్ డాక్టర్ వి.దివ్య శేఖర్ , కరస్పాండెంట్ వాకా రాజా, ప్రిన్సిపాల్ పి. రమణ, అధ్యాపకులు మహర్షి, పరదేశి, ఎస్ ఎస్ వీ శ్రీనివాస్, అనుసూరి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.








## డ్రైయిన్‌లపై అక్రమ కట్టడాలు
# సహించబోము

### 36 డివిజన్‌లో ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ విస్తృత పర్యటన

**కాకినాడ (మనసులో మాట) జనవరి 10..** కాకినాడ నగరంలో డ్రెయిన్‌లు కాలువలపై అక్రమంగా నిర్మించిన కట్టడాలను వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ ఆదేశించారు. శనివారం నగరంలోని 36వ డివిజన్‌లో ఆయన విస్తృతంగా పర్యటించి పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు.ఈ సందర్భంగా డివిజన్‌లోని కాలువలపై అక్రమంగా నిర్మించిన కట్టడాలను గుర్తించిన ఇంచార్జ్ కమిషనర్, వాటిని తక్షణమే తొలగించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కాలువలపై అక్రమ నిర్మాణాలు చేపడితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని ప్రజలను హెచ్చరించారు.కాలువల్లో చెత్త తొలగింపుకు అడ్డుగా ఆక్రమణలు చేయడం ఎంతవరకు సమంజసమని స్థానికులను ప్రశ్నించిన ఆయన, డ్రెయిన్‌లు శుభ్రంగా ఉండాలంటే అక్రమ నిర్మాణాలు తొలగించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అలాగే స్థానిక ప్రజలు తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూకాకినాడ నగరంలో కాలువలపై అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవు. నగరాన్ని క్లీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలి" అని ప్రజలను కోరారు. ఈ పర్యటనలో ఇంచార్జ్ కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృద్వి చరణ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కనకారావు శానిటేషన్ సూపర్వైజర్ రాంబాబు శానిటేషన్ ఇన్స్పెక్టర్ సత్తిబాబు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భావితరాలకు సంస్కృతి, సంప్రదాయాలు తెలియజేయాలి

- ఆధునిక విజ్ఞానంతో పాటు సంప్రదాయాలను పాటించాలి
- తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వెల్లడి నియోజకవర్గ స్థాయిలో తణుకులో మహిళలకు ముగ్గుల పోటీలు



**తణుకు జనవరి 10(మనసులో మాట)..** భావితరాలకు సంస్కృతి, సంప్రదాయాలు తెలియజేసేందుకు సంక్రాంతి సంబరాలు ఎంతగానో ఉపకరిస్తాయని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. తణుకు నియోజకవర్గస్థాయిలో రాబోయే సంక్రాంతి పురస్కరించుకుని తణుకు జడ్పీ హైస్కూల్ ఆవరణలో శనివారం మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడుతూ ఆధునిక పరిజ్ఞానంతో పాటు పిల్లలకు సాంప్రదాయాన్ని నేర్పించడం ద్వారా ఉత్తమ సమాజాన్ని నిర్మించుకోగలమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. ముఖ్యంగా మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించామని గుర్తు చేశారు. అనంతరం ముగ్గుల పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే రాధాకృష్ణ చేతులమీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మహిళలు హాజరయ్యారు.

# పేదల కుటుంబంలో ఆనందమే నిజమైన సంక్రాంతి

- లబ్ధిదారులకు టిడ్కో గృహాలు మంజూరు పత్రాలు పంపిణీ
- పేదలకు మరెన్నో సంక్షేమ పథకాలు అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి
- బొమ్మూరు టిడ్కో గృహాల వద్ద సంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గోరంట్ల

**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 10:** పేదల కుటుంబంలో ఆనందమే నిజమైన సంక్రాంతి అని, పేదలకు మరెన్నో సంక్షేమ పథకాలు అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. రాజమహేంద్రవరం రూరల్ మండలం బొమ్మూరు గ్రామం టిడ్కో గృహాల వద్ద ఏపీ టిడ్కో, మున్సిపల్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 'మన ఇల్లు మన సంక్రాంతి' అనే కార్యక్రమానికి ఎమ్మెల్యే గోరంట్ల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ తెలుగు వారందరికీ అతి పెద్ద పండుగ సంక్రాంతి అని, రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో ఇంకా వేగంగా ముందుకు సాగాలని కోరుకుంటున్నానని అన్నారు. గత



ప్రభుత్వం టిడ్కో గృహాల వద్ద కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా లబ్ధిదారులకు అందించకుండా రంగులు మాత్రం వేసి వదిలేశారని అన్నారు. రూరల్ మండలానికి సంబంధించి బొమ్మూరు, సింహాచల నగర్, తొర్రేడు, హుకుంపేట డీ బ్లాక్, ధవళేశ్వరం వడ్డెర కాలనీ, నామవరం నందు 6304 టిట్కో గృహాలు నిర్మించడం జరిగిందని, ఒక్కొక్కటిగా మౌలిక సదుపాయాలు కల్పిస్తూ పెండింగ్ పనులు పూర్తి చేస్తూ లబ్దిదారులకు గృహాలను అందించడం జరుగుతోందని తెలిపారు. పనులు పూర్తయిన కొన్ని గృహాలను మంజూరు పత్రాలతో లబ్దిదారులకు అందించారు. అనంతరం సంక్రాంతి సంబరాల్లో భాగంగా వివిధ పోటీల్లో పాల్గొని విజయం సాధించిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల టీడీపీ అధ్యక్షుడు మత్సేటి ప్రసాద్, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి, కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్లు పందూరి అప్పారావు, దాలిపర్తి వేమన, డైరెక్టర్ యానాపు యేసు, పుక్కళ్ల రాజు, తలారి మూర్తి, ఆళ్ల ఆనందరావు టిట్కో, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవిద్య పాఠశాలలో సంక్రాంతి సంబరాలు




**పిఠాపురం,(మనసులో మాట) జనవరి 10:** గొల్లప్రోలు మండల పరిధి తాటిపర్తి శ్రీవిద్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో శనివారం సంక్రాంతి సంబరాలను ఘనంగా సంప్రదాయబద్ధంగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణమంతా కోలాహలం నెలకొంది .విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణలో హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చిన్నారులు భోగి, సంక్రాంతి, కనుమ పండుగల ప్రాధాన్యతను తెలిపే సాంస్కృతిక కార్యక్రమాలు, జానపద నృత్యాలు, పాటలు, స్కిట్లు ప్రదర్శించి అందరినీ అలరించారు. విద్యార్థులు వేసిన రంగురంగుల ముగ్గులు, పూల అలంకరణలతో మరింత శోభాయమానంగా వేడుక జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దాసం రాంబాబు మాట్లాడుతూ...సంక్రాంతి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని,ఇలాంటి వేడుకల ద్వారా విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి పట్ల గౌరవం, ఐక్యత భావం పెరుగుతాయని. అంతేకాకుండా చదువుతో పాటు విలువలు, సంప్రదాయాలు కూడా నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.అలాగే, గ్రామీణ జీవన విధానం, రైతుల కష్టాన్ని గుర్తుచేసే కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. పండుగల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత పెరుగుతాయని తెలిపారు.ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చివరగా పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీనగర్ ఆదిత్య పాఠశాలలో సంక్రాంతి... క్రాంతి

**కాకినాడ (మనసులో మాట) జనవరి 10..** స్థానిక శ్రీనగర్ ఆదిత్య పాఠశాలలో ఉత్సవ్ 2 కే 26 పేరిట జరిగిన సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ఆదిత్య విద్యాసంస్థల వ్యవస్థాపక ఛైర్మన్ ఎన్. శేషారెడ్డి, ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎన్. శృతి రెడ్డి, ప్రిన్సిపాల్ టి. రమేష్, వైస్ ప్రిన్సిపాల్ విజయ ఉమాపతి, కో-ఆర్డినేటర్ రజనీ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రముఖ సైకాలజిస్ట్ డా. దామెర విజయలక్ష్మి, ప్రత్యేక అతిథిగా ప్రముఖ ఆర్టిస్ట్ విక్రమ్ జిత్ పాణిగ్రహి, సంక్రాంతి పోటీలకు న్యాయనిర్ణేతగా మహాలక్ష్మి విచ్చేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి దామెర విజయలక్ష్మి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాల్లో పండుగలు కూడా అంతర్భాగమని అన్నారు. విక్రమ్ జిత్ పాణిగ్రహి మాట్లాడుతూ మన పండుగలు మరువలేనివి అని అన్నారు. ప్రిన్సిపాల్.టి.రమేష్ మాట్లాడుతూ



సంస్కృతి సంప్రదాయాలను భావిపౌరులకు తెలియజేయడానికి ఆదిత్య వేదిక కావడం సంతోషంగా ఉందని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ విజయ ఉమాపతి మాట్లాడుతూ ఈ ఏడాది ఉత్సవ్ 2ఖ26 పేరిట సంక్రాంతి సంబరాలు జరిపామని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేయబడిన బొమ్మల కొలువు, గరగల నృత్యం, గంగిరెద్దుల ఆట, హరిదాసు, కొమ్మదాసరి, గొబ్బెమ్మలు, భోగిమంటలు, భోగిపళ్ళు పోయుట ప్రాంగణంలో సంక్రాంతికే సందడి తెచ్చాయి. విద్యార్థుల తల్లిదండ్రులందరూ సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఆటల పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం చివరిలో ఆటల పోటీలలో గెలుపొందిన మహిళలకు అతిథుల చేతుల మీదుగా బహుమతుల ప్రధానం జరిగింది. అనంతరం ఆదిత్య విద్యాసంస్థల వ్యవస్థాపక ఛైర్మన్ ఎన్. శేషారెడ్డి, సెక్రటరి లక్ష్మీరాజ్యం ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్లు ఎన్. శృతి రెడ్డి, ఎన్. సుగుణ రెడ్డి విద్యార్థులకు వారి కుటుంబ సభ్యులకు మరియు ఉపాధ్యాయులకు, సిబ్బందికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## ఘనంగా లక్ష తులసి పూజ

**కపిలేశ్వపురం (మనసులో మాట) జనవరి 10 ..** కపిలేశ్వరపురం మండలం అంగర గ్రామం లో స్వయభూ గా వెలసిన శ్రీ రుక్మిణీ సత్య భామా సమేత వేణుగోపాల స్వామి వారి ఆలయం లో శనివారం లక్ష తులసి పూజా కార్యక్రమం కన్నుల పండుగ గా జరిగింది. పెద్దింటి భార్గవ ఆచారి బ్రహ్మత్వం లో ఆలయ అర్చకులు ఎస్. ఆల్. ఎన్. బీ. శ్రీనివాసాచార్యులు అర్చక పర్యవేక్షణ లో విశ్వక్సెన పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్యం, మండపారాధన, హోమాదులు, జపాలు నిర్వహించి, సాయంత్రం ఘనంగా లక్ష తులసి పూజ నిర్వహించారు. అధిక సంఖ్య లో మహిళా భక్తులు పాల్గొని లక్ష్మి నామాలు, లలితా పారాయణ గావించారు. రాత్రి నీరాజన మంత్ర పుష్పము, సమర్పించి, భక్తులకు ప్రసాద వితరణ గావించారు. అధిక సంఖ్య లో అంగర, పడమర ఖండ్రిగ గ్రామ ప్రజా ప్రతినిధులు, ప్రజలు స్వామి వారిని దర్శించుకున్నారు.

## జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తాం, సమస్యలు పరిష్కరిస్తాం

- ఎమ్మెల్యే యనమల దివ్య



కోటనందూరు (మనసులో మాట) డిసెంబర్ 10 తుని నియోజకవర్గంలో జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు కృషి చేస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యనమల దివ్య హామీ ఇచ్చారు. జిల్లా అక్రిడిటేషన్ కమిటీ మెంబర్ పసగడుగుల రాంబాబు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి దేవవరపు అర్జున్ శనివారం ఎమ్మెల్యే దివ్య ను మర్యాదపూర్వకంగా కలిశారు. జర్నలిస్టుల సమస్యలను వివరించారు. జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాల మంజూరుకు చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే యనమల దివ్య జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు కృషి చేస్తానని చెప్పారు.

## వాజ్ పాయ్ క్రికెట్ టోర్నీ విజేత అనపర్తి టీమ్

- ట్రోఫీని అందజేసిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 10:** రాజమహేంద్రవరంలో తూర్పు గోదావరి జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన “వాజ్ పేయి క్రికెట్ టోర్నమెంట్” విజేతగా అనపర్తి నియోజకవర్గ బీజేపీ క్రికెట్ టీమ్ నిలిచింది. ఈ టీమ్ కు ట్రోఫీని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి అందజేశారు. స్థానిక ఓఎన్జీసీ గ్రౌండ్స్ లో తూర్పు గోదావరి జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన “వాజ్ పేయి క్రికెట్ టోర్నమెంట్” ఫైనల్ మ్యాచ్ ను గోపాలపురం – అనపర్తి టీమ్ కు టాస్ వేసి అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, తూర్పు గోదావరి జిల్లా బీజేపీ అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర ప్రారంభించారు. మొదటిగా టాస్ గెలిచి అనపర్తి టీమ్ బ్యాటింగ్ ఎంచుకుంది. అనపర్తి టీమ్ విజేతగా నిలిచింది. విజేతకు ట్రోఫీని ఎమ్మెల్యే నల్లమిల్లి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర అందజేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ – 2026

## (సోమనాథ్ ఆత్మగౌరవ ఉత్సవం)



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 10:** రాజమహేంద్రవరం క్వారీ మార్కెట్ సెంటర్ శ్రీ కళ్యాణి సమేత శ్రీ సోమలింగేశ్వర స్వామి ఆలయంలో భారతీయ జనతా పార్టీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర ఆధ్వర్యంలో సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా స్వామి వారిని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు దర్శించుకున్నారు. జనవరి 1026 లో ఘజ్ని మెహమూద్ సోమనాథ్ ఆలయం పై దాడి చేసి ధ్వంసం చేశాడు. భారతీయుల విశ్వాసం, నాగరికతకు చిహ్నంగా నిలచిన ఈ దేవాలయం పై అనాగరిక దాడి జరిగి 2026 తో 1000 సంవత్సరాలు పూర్తవుతున్నాయి. సోమనాథ్ యొక్క 1,000 సంవత్సరాల సహనశీలత, పునరుజ్జీవనం, నిరంతర ప్రయత్నాలను గుర్తు చేసుకుంటూ ఈ సంవత్సరాన్ని “సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్“గా జరుపుకుంటున్నామని వివరించారు. 1,000 సంవత్సరాల ఆటు పోట్లు భరించినప్పటికీ ఆలయం ఇప్పటికీ వైభవం, స్వాభిమానంతో నిలబడింది. సోమనాథ్ యొక్క పూర్వ వైభవాన్ని పునరుద్ధరించడానికి చేసిన నిరంతర కృషి, సమిష్టి ప్రయత్నాలకు ఈ వేడుక ప్రతీక. ఆలయ పునర్నిర్మాణం జరిగి ఈ 2026 సంవత్సరంతో 75 వసంతాలు పూర్తవుతోంది. పునరుద్ధరించబడిన సోమనాథ్ ఆలయం మే 11, 1951న అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ సమక్షంలో భక్తుల కొరకు తెరవబడింది. 1026 లో ఘజ్నీ దాడి మూడు రోజులు (జనవరి 8, 9, 10 తేదీలలో) కొనసాగింది. ఈ హృదయ విదారక విషాదగాయాన్ని గుర్తుచేసుకుంటూ, సోమనాథ్ సమగ్రతను, అఖండతను స్మరిచుకుంటూ జనవరి 10న దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని శివాలయాలలో ఓంకార మంత్రాన్ని జపించాలని నిర్ణయించారు. దేశంలోని ప్రజలంతా కలిసి ఈ కార్యక్రమంలో మూడు రోజులలో వారి స్థానిక శివాలయాలలో ఓంకార మంత్రాన్ని జపించడంలో పాల్గొనేలా చేయడం, సోమనాథ్ ఆలయం యొక్క అఖండ వైభవాన్ని కాపాడటానికి ప్రార్థన, సంకల్పం చేసే విధంగా ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. దీని తరువాత, జనవరి 11న ప్రధాన మంత్రి నాయకత్వంలో సోమనాథ్ ఆలయంలో “సహస్ర సంకల్ప యాత్ర“ నిర్వహిస్తారు. సంవత్సరం పాటు జరుపుకునే “సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్“ను అధికారికంగా ప్రకటిస్తారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొమ్ముల దత్తు, ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు రొంగల గోపి శ్రీనివాస్, రేలంగి శ్రీదేవి, యానాపు ఏసు, కురుగంటి సతీష, మద్దిపాటి రజిని, వీరవీరాంజనేయులు, తగరం సురేష్, పడాల హదీరాం, బీవీ రామారావు, మోహిని, అధికార లక్ష్మి, సూర్య ప్రభావతి, నందివాడ సత్యనారాయణ, తూర్పు గోదావరి జిల్లా బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాడి పంటల అభివృద్దే దేశాభివృద్ధి

### ఘనంగా సంక్రాంతి సంబరాలు ప్రారంభించిన మంత్రి కొలుసు పార్థసారథి

### సంక్రాంతి మెగా బహుమతులు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేసిన మంత్రివర్యులు





**నూజివీడు/ఏలూరు:జనవరి(మనసులో మాట)10..** నూజివీడు మండలం మీర్జాపురం గ్రామంలో నియోజకవర్గ స్థాయిలో జరిగే సంక్రాంతి సంబరాలు ఘనంగా ప్రారంభించిన రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి.తొలుత రిబ్బన్ కట్ చేసి వివిధ పోటీల్లో ఏర్పాటు చేసిన పశువులు గేదె దూడల, దున్నలను తిలకించి,టాస్ వేసి కబాడీ పోటీలు ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ దేశ ప్రగతిలో పాడి పంటలు ప్రముఖ పాత్ర అన్నారు. దేశ రాష్ట్ర ఆర్థికాభివృద్ధి లో పాడి పరిశ్రమది ప్రముఖ స్తానం ఉందన్నారు. సంక్రాంతి పండుగ అంటేనే రైతుల పండుగ అన్నారు. రైతు అరుగాళ్ళు కష్టపడి పండించిన పంట ఇంటికి వచ్చిన రోజు కుటుంభం మొత్తం భార్య పిల్లలతో సంతోషంగా చేసుకొనే ఏకైక పండుగ సంక్రాంతి అని అభివర్ణించారు. ఉద్యోగ ఉపాధి నిమిత్తం పిల్లలు సుదీర ప్రాంతాల్లో దేశ విదేశాల్లో ఉండే వారంతా తమ సొంత గ్రామాలకు వచ్చి కుటుంబంతో సంతోషంగా గడుపుకునే ఏకైక తెలుగు పండుగ సంక్రాంతి అన్నారు.రైతుల ప్రగతికి ఆర్థికాభివృద్ధి కి కృష్ణ మిల్క్ డైరీ వారు సుమారు. రూ.2లక్షల రుణాలు అందిస్తున్నారని రైతుల అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.గతంలో పేడ,పెంట కృత్రిమ ఎరువుగా వేసేవారని తద్వారా పంట తక్కువ వచ్చిన రోగాలు బారీన పడే వారము కాదన్నారు. ప్రస్తుత కాలంలో ఎరువుల వాడకం అధికంగా ఉన్నందున ప్రజలకు రోగాలు కూడా అధికమయ్యాయన్నారు. ఎరువుల వాడకం సాధ్యమైన మేరకు తగ్గించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో పశువుల సెల్టర్లు ఏర్పాటు చేసి పశువుల పెంపకంను ప్రోత్సహిస్తుందని రైతులు అంతా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.రైతులకు పశుపెంపకం,పాడి పంటలకు అనేక పథకాల ద్వారా ఆర్ధిక రుణాలు అందిస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నియోజకవర్గ ములోని ప్రజలంతా సంక్రాంతి సంబరాలు కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుకోవాలని అన్నారు. అనంతరం వివిధ గేదలు,దూడల, పాల పోటీలో విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు. సంక్రాంతి పోటీలకు ప్రోత్సాహ బహుమతిగా మంత్రివర్యులు రూ.10 వేలు, ఏలూరు పార్లమెంటు సభ్యులు పి, మహేష్ కుమార్ రూ.10వేలు చొప్పున కమీటీ సభ్యులకు అందజేసారు.ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్, నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పశు సంవర్ధక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. పోటీలుజనవరి సంక్రాంతికి 9,10,11.వ తేదీలలో కనీ వినీ ఎరుగని బ్రహ్మాండమైన సంక్రాంతి సంబరాలు మీర్జాపురం గ్రామంలో ఏర్పాటు చేసి ఈ సందర్భంగా వివిధ పోటీలు నిర్వహించి,పోటీలో పాల్గొన్న విజేతలకు మెగా నగదు బహుమతులు ప్రకటించారన్నారు ఈ పోటీలు నూజివీడు మండలం మీర్జాపురం గ్రామంలో 9,10,11వ తేదీల్లో ఉదయం:9 గంటల నుండి (వారధి) సంక్రాంతి సంబరాలు జరుగును. పోటీల్లో కబాడీ, ముగ్గులు, పాలు,పశువుల అందాల పోటీలు,తదితర విభాగాలు నిర్వహిస్తారన్నారు.పోటీల్లో పాల్గొన్న విజేతలకు చివరి రోజున నగదు బహుమతులు మంత్రివర్యులు అందజేస్తారు.కబాడీ పోటీ విజేతలకుప్రథమ బహుమతి రూ.30వేలుద్వితీయ బహుమతి రూ.20వేలు తృతీయ బహుమతి రూ.10వేలు ముగ్గులు, పాలు, పాడి పశువుల అందాల పోటీ విజేతలకు ప్రథమ బహుమతి, రూ.25వేలు ద్వితీయ బహుమతి రూ.15వేలుతృతీయ బహుమతి రూ.10 వేలుఅందజేస్తారన్నారు. మూడు రోజుల పాటు నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తారు.10 దేదీన పాడి పశువుల, పాల పోటీలు, ఆవు దూడ అందాల పోటీలు.11 వ, తేదీన మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తారు.మరియు పోటీల్లో పాల్గొన్న అందరికీ బహుమతి ప్రదానం చేయబడును. మరియు మూడురోజుల గంగిరెడ్డి విన్యాసాలు, గొబ్బెమ్మలు, ఆటల పోటీలు రక రకాల విన్యాసాలు జరుగును.ఈ పోటీల్లో పాల్గొన వలసిన వారు నమోదు చేసుకోవాలని వారిది కమిటీ కోరుచున్నాను.కావున నూజివీడు నియోజకవర్గం లో ఆసక్తి గల వారందరూ కూడా కబడ్డీ పోటీలు మరియు పాల పోటీలు ,ఆవు దూడ అందాల పోటీలు,మరియు ముగ్గుల పోటీల్లో తమ తమ అభిరుచిని బట్టి ఆశక్తి కలవారు కమిటీ వారిని కలిసి వారి వారి వివరాలను నమోదు చేసుకుని సంబరాల్లో పాల్గొని విజేతలుగా నిలవాలని ప్రైజులను మరియు ప్రైస్ మనీ లను అందుకోవాలని కోరుచున్నారు.

## గోకవరంలో అంబరాన్నంటిన

# కంబాల సంక్రాతి సంబరాలు



**గోకవరం (మనసులో మాట), జనవరి 10:** గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ లే అవుట్లో శనివారం ఉదయం నుండి రాత్రి వరకు సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతాపార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. సాంప్రదాయ పంచెకట్టుతో సతీసామెతంగా కంబాల శ్రీనివాసరావు సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. కుటుంబ సమేతంగా సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. భోగి మంటలు, గంగిరెద్దులకు సారేను సమర్పించడం, హరిదాసు కీర్తనలు, గొబ్బెమ్మలు, గాలిపటాలు, చిన్నారులకు భోగి పళ్ళు, ధన్యగారాలు, గడ్డివాములు, ఎడ్లబండ్లు, సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటాలు, ముగ్గులు, కబడ్డీ, పోటీలు, గాలిపటాలు, బొమ్మల కొలువులు, ఆటల పోటీలు, సంక్రాంతి నృత్యాలతో



సంబరాలు కనుల పండుగా జరిగాయి. సీఎండీ ప్రాంగణాన్ని చక్కటి పల్లెటూరు వాతావరణం ఉట్టిపడేలా ఏర్పాట్లు తీర్చిదిద్దారు. గోకవరంతో పాటు రంపచోడవరం, రాజానగరం చుట్టు పక్కల గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో సంక్రాంతి సంబరాల్లో పాల్గొనడానికి తరలివచ్చారు. పలు పాఠశాల విద్యార్థులు చిన్నారులు ప్రదర్శించిన భరతనాట్యం, నృత్య, డాన్సులు అందరిని అక్కటుకున్నాయి. భరతనాట్యం విద్యార్థులకు కంబాల శ్రీనివాసరావు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ సంక్రాంతి ప్రజలందరికీ జీవితాల్లో వెలుగు నింపాలని, ఎల్లప్పుడూ సుఖ, సంతోషాలతో జీవించాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ఏటా పాడి పంటలు బాగా పండాలని, అన్నదాతలు, వ్యాపారస్తులు, కార్మికులు, కర్షకులు, అన్ని రంగాల వారు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి సంబరాల కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి ఆదరణ లభించిందన్నారు. వచ్చే ఏడాది కూడా మరింత ఘనంగా సంక్రాంతి సంబరాలను నిర్వహిస్తామన్నారు. మనం జరుపుకునే ప్రతి పండుగకు ఒక విశిష్టమైన చరిత్ర ఉందన్నారు. మన సాంస్కృతి సంప్రదాయాలను, ప్రతి ఒక్కరు పాటిస్తూ గౌరవించాలన్నారు. తెలుగు సంప్రదాయానికి ప్రతిక సంక్రాంతి పండుగ అన్నారు. అనంతరం ముగ్గుల పోటిల్లో గెలిపొందిన విజేతలకు కంబాల శ్రీనివాసరావు బహుమతులు అందజేశారు. మొదటి విజేతక ఫుల్లీ ఆటోమేటెడ్ వాషింగ్ మెషిన్, రెండోవ విజేతకు గ్రైండర్, మూడవ విజేతకు మిక్సర్ అందజేశారు. అలాగే పది మందికి కన్సల్టేషన్ ప్రైస్ కింద ఒక్కొక్కరికి మిక్సిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, శ్రేయాభిలాషులు, అభిమానులు, ప్రజలు, మహిళలు, యువత, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు



# మంచి విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

- శ్రీ ప్రకాష్ లో శైలజాకిరణ్



**పెద్దాపురం (మనసులో మాట) జనవరి 11;** ప్రస్తుత పోటీ ప్రపంచంలో మంచి విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని మార్గదర్శి చిట్ ఫండ్స్ ఎండి శైలజాకిరణ్ అన్నారు. పెద్దాపురం శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాల 18వ వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నేటి ఆధునిక యుగములో విద్యారంగ పరిరక్షణకు శ్రీప్రకాష్ విద్యా సంస్థల కరస్పాండెంట్ విజయ ప్రకాష్ సాగిస్తున్న కృషి అభినందనీయమన్నారు. విలువలతో కూడిన విద్యను అందించినప్పుడే సార్థకత లభిస్తుందన్నారు శ్రీ ప్రకాష్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ కేశవరావు మాట్లాడుతూ శ్రీ ప్రకాష్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక వేడుకలు సంస్కృతి సంప్రదాయాలకు పరిరక్షణగా నిలుస్తున్నాయన్నారు. సమాజానికి మంచి విలువలతో కూడిన విద్యను అందించడం ఆనందదాయకమన్నారు. పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన పలు విన్యాసాలు సాంస్కృతిక ప్రదర్శనలు, ఇతర కార్యక్రమాలు ప్రజలను విశేషంగా ఆకర్షించాయి. శ్రీప్రకాష్ విద్యాసంస్థల కరస్పాండెంట్ విజయ ప్రకాష్ మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థనుండే నైతిక విలువలు, బాధ్యతలు అలవడుతాయని, ఆ దిశగా తల్లిదండ్రులు కృషి చేయాలని కోరారు. సభా కార్యక్రమంలో భాగంగా విజయ ప్రకాష్ అతిధులు విజేతలకు బహుమతులు అందించారు. శైలజాకిరణ్, కేశవరావు లను పాఠశాల కరస్పాండెంట్ విజయ ప్రకాష్.

## కొత్తపల్లిలో మాదిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన తోట శ్రీ రాంజీ



**గోకవరం (మనసులో మాట), జనవరి 10:** గోకవరం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన మాదిరెడ్డి విష్ణు మాతృమూర్తి మాదిరెడ్డి సత్యవతి ఇటీవల మృతి చెందడంతో ఉభయగోదావరి జిల్లాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శ్రీ రాంజీ , రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అగ్రికల్చరల్ విభాగం జనరల్ సెక్రెటరీ దాసరి చినబాబు , కాకినాడ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆర్టీఏ విభాగం జనరల్ సెక్రెటరీ నున్న రాంబాబు , కాకినాడ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ వరుపుల సూరిబాబు , గోకవరం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాటి రాంబాబు పరామర్శించి సత్యవతి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అలాగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాటి అప్పలరాజు( తాతీలు ) , గోకవరం టౌన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాడితబోయిన చిన్న , బొప్పన సత్తిబాబు , సింహాచలం , కడియం సంకురయ్య , కొల్లం సంపత్ కుమార్ , పాలాటి నాగేశ్వరావు , నరాల ప్రభావతి , సేవ ఆనంద్ , కడిమి రమేష్ తదితర కొత్తపల్లి గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు.

## అచ్చుతాపురంలో సిసి రోడ్డు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ శంకుస్థాపన



**గోకవరం (మనసులో మాట), జనవరి 10:** పల్లె పండుగ 2.0 వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా గోకవరం మండలం అచ్చుతాపురం గ్రామంలో సిసి రోడ్ కి జగ్గంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ శంకుస్థాపన చేశారు. ఇదే గ్రామంలో వేర్వేరు చోట్ల గోకులం షెడ్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది. అచ్చుతాపురం ఎస్సీ పేట వద్ద 20 లక్షల వ్యయంతో కూడిన సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. 4 లక్షల రూపాయల వ్యయంతో కట్టించిన రెండు గోకులం షెడ్లను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండు సమ జోడిగా ముందుకు వెళున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి, నియోజవర్గ స్థాయి, మండల స్థాయి కూటమి నాయకులు పాల్గొన్నారు





## మనీషా విద్యాలయాలో ఘనంగా సంక్రాంతి సంబరాలు..

**పిఠాపురం, (మనసులో మాట) జనవరి 10 :** గొల్లప్రోలు పట్టణంలో గల మనీషా విద్యాలయంలో శనివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి భోగిమంటలు, కోలాటం బొమ్మలకొలువు, గాలిపటాలు ముగ్గుల పోటీలు మొదలైన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. స్కూల్ విద్యార్థులకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు స్కూలు కరస్పాండెంట్ అడపా నాగేశ్వరరావు, ఉషారాణి, శ్రీనివాసరావులు కుటుంబ సమేతంగా పాల్గొని విద్యార్థులకు సంక్రాంతి పండుగ విశిష్టత తెలిపి పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు.. స్కూల్ ప్రిన్సిపల్ నూకరాజు విద్యార్థులను అభినందించారు. ఉపాధ్యాయులు విజయలక్ష్మి, సుధా, మహాలక్ష్మి,రూపా,నందిని గ్రేస్, లు పాల్గున్నారు.

## అఖిల్ స్కూల్లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



**ప్రత్తిపాడు, (మనసులోమాట) జనవరి 10..** సంస్కృతి, సంప్రదాయాల విశిష్టతలను నేటి తరానికి తెలియజేయాలని అఖిల్ విద్యాసంస్థల అధినేత ఇనకోటి గంగాధర్ అన్నారు.ప్రత్తిపాడులో అఖిల్ విద్యాసంస్థల్లో శనివారం సంస్థ అధినేత లు ఇనకోటి గంగాధర్ ఇనకోటి సునీతల సారధ్యంలో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.విద్యార్థుల సంప్రదాయ దుస్తులు,రంగవల్లులు, భోగి మంటలు,గొబ్బెమ్మలు, హరిదాసు వేషధారణలు,గాలిపటాలు ఎగురేయడం, బొమ్మరిల్లు, బొమ్మల కొలువుల ఏర్పాటుతో పాటు చిన్నారులకు భోగి పండ్లు పోయడం వంటి కార్యక్రమాలతో పాఠశాలలో సంక్రాంతి శోభ వెల్లివిరిసింది.విద్యార్థినులు సంస్కృతి,సంప్రదాయాలు ఉట్టిపడేలా వస్త్రాలంకరణతో ముగ్గుల పోటీల్లో పాల్గొనడంతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గంగాధర్,సునీత లు పండుగ విశిష్టతను వివరిస్తూ భావితరాలకు పండుగ సంప్రదాయాలను అందించడమే లక్ష్యంగా ముందస్తు సంక్రాంతి వేడుకలను ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ముగ్గుల పోటీల్లో విజేతలైన వారికి బహుమతి ప్రదానం చేశారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ఉల్లాసంగా... ఉత్సాహంగా..

## శ్రీ సత్యసాయి స్కూల్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**తాళ్లరేవు (మనసులో మాట), జనవరి 10:** స్థానిక శ్రీ సత్య సాయి హై స్కూల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. సందళ్లు, సందళ్లే, సంక్రాంతి సందళ్లే, పండగొచ్చే గొబ్బియల్లో, సంక్రాంతి వచ్చిందే తుమ్మెద కోటి సరదాలు తెచ్చిందే తుమ్మెద అంటూ విద్యార్థులు సందడి చేశారు. తాళ్లరేవు మండలం శ్రీ సత్యసాయి హైస్కూల్ లో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముందుగా హైస్కూల్ కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపల్ పట్టా ఆదినారాయణ వర్మ దంపతులు భోగిమంటను వెలిగించి సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు. అనంతరం హరిదాసు కీర్తనలు ఆలపిస్తూ, గంగిరెద్దుల ఊరేగింపు నిర్వహించారు. భోగి మంట చుట్టూ విద్యార్థులు సంక్రాంతి పాటలు పాడుతూ ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. విద్యార్థులు ఉల్లాసంగా ఉత్సాహంగా ఉపాధ్యాయులతో కలిసి పలు జానపద గీతాలకు నృత్యం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పట్టా ఆదినారాయణ వర్మ మాట్లాడుతూ కనుమరుగవుతున్న సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించడానికి ప్రతి ఏటా సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పలు పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు హెచ్ఎం సంగాడి నూకరాజు దంపతులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హైస్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సహృదయం మిత్రమండలికి పాతికేళ్లు

### - సమాజ నిర్మాణంలో తన వంతు పాత్ర పోషిస్తున్న సహృదయ మిత్రమండలి



**పిఠాపురం, ( మనసులో మాట) జనవరి 10:** వారంతా ఒకే ఊరికి చెందిన ఉన్నత ఆలోచనలు కలిగిన వారు , పౌరులను సమాజాన్ని నిత్యం అవగాహనపరిచేందుకు ఒక స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు చేశారు. సహృదయ మిత్రమండలి పేరుతో దీనికి నామకరణం చేశారు అనేక సేవా కార్యక్రమాలు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ప్రజలకు సేవలు అందించడంలో సహృదయ మిత్రమండలి పాతికేళ్లు గడిచినట్లు ఆ సంఘం ప్రధాన కార్యదర్శి సిహెచ్ సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు ఎప్పుడు కాల ప్రవాహంలో ఎన్నో సంస్థలు పుడతాయి, కొంతకాలం ఉంటాయి. తర్వాత క్రమంగా కనుమరుగైపోతాయి. మరికొన్ని సంస్థలు పడుతూ లేస్తూనే అయినా ప్రయాణం ఆపవు. గమనం వీడవు. ఏదో రూపంలో నిత్యం మంచి విషయాన్ని సమాజంలో చర్చకు పెడతాయి. మూసుకున్న అనేక మంది మది తలపుల తలుపులు తడతాయి. అలా, బాల్యంలో, విద్యార్థి దశలో, యవనంలో యాదృచ్ఛికంగా మనసును తాకిన ఓ మంచి ఆలోచన, మనిషికి జీవితకాల వివేచనను ప్రసాదిస్తుంది. మంచి చెడుల విచక్షణను వివరిస్తుంది. సాటి మనిషిని గౌరవించడం, తోటి వారిని ప్రేమించడము నేర్పిస్తుంది. హద్దులు లేని స్నేహాన్ని పెంపొందించడమే తన లక్ష్యంగా పనిచేస్తుంది. అలాంటి పనిచేసే అరుదైన సంస్థలని కాపాడుకోవడం ఏ మానవయ్య సమాజానికైనా ఓ తప్పనిసరి అవసరం, ఒక స్వప్నం సమిష్టి తత్వాన్ని పొంది అక్షరాల 25 సంవత్సరాల పాటు క్రియాశీలకంగా ఉండగలడం ఎంత గొప్ప విషయం. జీవితపు ఆదర్శం అంతకంతకు విస్తరించి స్వచ్ఛంద సామాజిక మార్గమనే మాధ్యమాన్ని ఎంపిక చేసుకోవడం ఎంతటి విశిష్టంశం. సహృదయ మిత్రమండలి ఎంతటి సుదీర్ఘ ప్రయాణం చేసింది. ఇంకా ఎంతటి గాడమైన గాయాల్ని వడదురుగుల్ని తట్టుకుని నిలిచింది. స్వచ్ఛంద సేవకు సామాజిక స్పృహకు సహృద్భావమే సదా బలం. అందుకే ఎవరి పనులు వృత్తి ప్రవృత్తులు వారు చూసుకుంటూ మిగిలిన కాస్త సమయాన్ని సద్వినియోగం చేసుకోవడానికి ఉపయోగించినదే మిత్రమండలి విధానం. సొంత లాభం కొంత మానుకు పొరుగువారికి తోడుపడబోయే అన్న మహాకవి గురజాడ అడుగుజాడల్లో నడుస్తుంది మిత్రమండలి. సహృదయ మిత్రమండలి ఈ పాతికేళ్లలో :మహనీయుల జయంతి వర్ధంతి నిర్వహిస్తూ విద్యార్థులకు గొప్ప వారి జీవితాన్ని పరిచయం చేస్తోంది. ముఖ్యంగా స్వామి వివేకానంద గురజాడ అప్పారావు భగత్ సింగ్ వంటి వారి ఆదర్శాలని పిల్లల్లో చర్చకు పెడుతోంది. విద్య వంతులతోనూ ఆలోచనపరులతోనూ విద్యార్థులకు ఉపయోగపడే వివిధ రకాల ప్రసంగాలు ఏర్పాటు చేస్తోంది. రాజ్యాంగ బద్ధమైన హక్కులు విధులు విలువల వెలుగులో పనిచేస్తుంది. పర్యావరణ పరిరక్షణ అవగాహన పెంచడానికి తన వంతు పాటు పడుతోంది. స్వచ్ఛభారత్ దిశగా పరిమితుల్లోనే అయినా సభ్యులతో చెత్తను శుభ్రం చేస్తుంది. ఆర్మీ సెలక్షన్స్ సమయంలో వచ్చిన దూరప్రాంత అభ్యర్థులకు ఆహారం అందిస్తోంది. వేసవి సెలవులలో విద్యార్థులకు పలు సబ్జెక్టుల్లో శిక్షణా తరగతులు నిర్వహిస్తోంది. సామాజిక హితం కోసం అనేక అంశాలతో కరపత్రాలు పుస్తకాలు ప్రచురిస్తోంది. విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కొరకు ప్రత్యేకంగా క్లాసులు చెప్పిస్తోంది. శారీరక మానసిక ఆరోగ్యం కోసం పండుగలు పర్వదినాల్లో పిల్లలకు ఆటలా పోటీలు ఏర్పాటు చేస్తోంది. వ్యసన వ్యతిరేక ఉద్యమంలో భాగమై ఎన్నో అవగాహన కార్యక్రమాలు చేపడుతోంది. మద్యం మాదక ద్రవ్యాలు లేని సమాజం కోసం అనేక సృజనాత్మక ప్రదర్శనలు నిర్వహిస్తోంది. ఐ క్యాంప్స్ హెల్త్ క్యాంప్స్ నిర్వహిస్తూ ఎందరో పేదవారికి చేయూతనిస్తోంది. కోవిడ్ సమయంలో పేదలకు నిత్యావసర వస్తువులు సరుకులు పంపిణీ చేసింది. ఆయా ప్రముఖ దినోత్సవాల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందిస్తోందని తెలిపారు.



# మెగా జాబ్ మేళా సక్సెస్

### - 450 మందికి నియామక పత్రాలు అందజేత

### - మాజీ ఎంపీ భరత్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 10:** స్థానిక మంజీరా కన్వెన్షన్ హాల్ లో శనివారం నిర్వహించిన 'మెగా జాబ్ మేళా' విజయవంతం అయిందని మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ తెలిపారు. సుమారు 70 కంపెనీలు పాల్గొనగా 4,850 మంది నిరుద్యోగ యువతీ యువకులు, సిటీ లోని పలు విద్యా సంస్థల నుండి యువత తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని భరత్ తెలిపారు. కూటమి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ లేదు, నిరుద్యోగ భృతి లేదు, ఎటూ దిక్కుతోచని యువత.. జగన్ పార్టీ తరపున నా వంతు కర్తవ్యంగా ఈ జాబ్ మేళా నిర్వహించినట్టు భరత్ తెలిపారు. కాగా ఈ కార్యక్రమంలో రాజ్య సభ సభ్యుడు, మాజీ మంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్, కోనసీమ డాక్టర్ అంబేద్కర్ జిల్లా వైసీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు తలారి వెంకటరావు, శ్రీనివాస నాయుడు, రౌతు సూర్య ప్రకాశరావు, రుడా మాజీ చైర్మన్ మేడపాటి షర్మిళా రెడ్డి, పార్లమెంట్ సమన్వయ కర్త డాక్టర్ గూడూరు శ్రీనివాస్, ట్రేడ్ యూనియన్ నాయకులు వాసంశెట్టి గంగాధర రావు తదితరులు పాల్గొన్నారు.సుమారు 70 కంపెనీలు, 4000 మంది యువతీ యువకులు పాల్గొనారు. వారిలో ఈ రోజు వారి ప్రతిభకు సుమారు 450 మందికి నియామక పత్రాలు అందజేశారు. తదుపరి రెండవ రౌండ్ ఇంటర్వ్యూ లు జరుగుతాయని అప్పుడు సుమారు 400 మందికి ఉపాధి వచ్చే అవకాశం ఉందని భరత్ తెలిపారు. అలాగే వచ్చిన నిరుద్యోగ యువతకు కొంత వెసులుబాటు కలుగచేసి, వారికి కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని భరత్ ఆయా కంపెనీల ప్రతినిధులను కోరారు. ఉద్యోగం రాని యువత కంగారు పడవలసిన అవసరం లేదని, ఉద్యోగ విషయంలో వాళ్లకు నేను ఎప్పుడూ సహాయ సహకారాలు ఇస్తానని హామీ ఇచ్చారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు కావస్తున్నా జాబ్ క్యాలెండర్ వాగ్దానం తుంగలోకి తొక్కి, నిరుద్యోగ భృతి కి పాతరేసి నిరుద్యోగ యువతను త్రిశంకు స్వర్గం లోకి నెట్టివేసిన ప్రభుత్వ వైఖరి ని ప్రశ్నిస్తూ.. జగనన్న పార్టీ తరపున ఈ మేళా నిర్వహించామని భరత్ తెలిపారు. సిటీ శాసన సభ్యుడు హంగూ ఆర్భాటం తప్ప ఇంకేమి లేని విధంగా ప్రవర్తిస్తున్న తీరు ప్రజలు గమనిస్తున్నారని, సమయం వచ్చినప్పుడు తగిన రీతిలో బుద్ధి చెబుతారని భరత్ మండిపడ్డారు. కోనసీమ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ పదవిలో ఉన్నా లేకపోయినా ప్రజల కోసం ఈ విధమైన కార్యక్రమాలు చేయడం మాకు ఎంతో గర్వ కారణం అన్నారు. త్వరలో కోనసీమ జిల్లాలో ఈ విధమైన కార్యక్రమం చేసే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు.మాజీ ఎమ్మెల్యేలు తలారి వెంకటరావు, శ్రీనివాస్ నాయుడు, రౌతు సూర్యప్రకాశ రావు, తూర్పు గోదావరి జిల్లా పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. తమ పార్టీ యువనేత భరత్ పిన్న వయస్సులో ఈ విధమైన కార్యక్రమం చేయడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు.










# ప్రేక్షకులను ఆకట్టుకున్న వివిధ జిల్లాల కళారూపాలు..

### - రెండో రోజు అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
### - పిఠాపురంలో ఉత్సాహంగా కొనసాగుతున్న పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలు..
### - కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు..





**పిఠాపురం, ( మనసులో మాట) జనవరి 10:** సంక్రాంతి సందర్భంగా పిఠాపురం పట్టణం ఆర్ఆర్బీహెచ్ఆర్ కళాశాల మైదానంలో డిసెంబర్ 9న ప్రారంభమైన పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలు రెండో రోజు శనివారం ఉత్సాహంగా కొనసాగాయి. రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో వివిధ జిల్లాలకు చెందిన ప్రసిద్ధ జానపద కళారూపాల ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది. శ్రీకాకుళం జిల్లా నుంచి తప్పెటగుళ్ళు, ఆదివాసీల కొమ్ము కోయ నృత్యం, కర్నూలు నుంచి డప్పు కళాకారుల బృందం, సంప్రదాయ కూచిపూడి నాట్యం, పులి వేషాలు, ఉరుముల నృత్యం, అంభిక ఆర్కెస్ట్రా, జబర్దస్త్ సినీ కళాకారులతో పీఠికాపుర సంక్రాంతి మహోత్సవ రెండవ రోజు ఉత్సాహభరితంగా సాగింది.రెండో రోజు శనివారం జరిగిన సంక్రాంతి సంబరాలకు ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి; జెడ్పీ సీఈవో, ఇన్చార్జి జిల్లా పర్యటక అధికారి వీవీఎస్.లక్ష్మణరావు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్ మల్లి బాబు, కె.శ్రీరమణి, డ్వామా పిడి ఎ.వెంకటలక్ష్మి, తదితర అధికారులు హాజరై కళా ప్రదర్శనలు తిలకించారు. అనంతరం కళాకారులకు మెమొంటోలు అందజేసి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కె .నాగబాబు మాట్లాడుతూ.. సంక్రాంతి సందర్భంగా అందరి జీవితాల్లో ఆనంద సంతోషాలు వెల్లివిరియాలని పిఠాపుర వాసులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక శాఖ ఆధ్వర్యంలో పిఠాపురంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న పీఠికా పుర సంక్రాంతి సంబరాల్లో భాగం కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చెపట్టిన ఒకటిన్నర సంవత్సర కాలంలో పిఠాపురం నియోజకవర్గంలో గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సుమారుగా రూ.500 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విశేషమన్నారు. పవన్ కళ్యాణ్ లాంటి బలమైన వ్యక్తిని నియోజకవర్గ శాసనసభ్యుడిగా గెలిపించి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా నిలిపిన మీ అభిమానం తన జీవితానికి నిజమైన ఆనందాన్నిచ్చిందని, పిఠాపురం ప్రజలందరికి జీవితాంతం రుణపడి ఉంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగబాబు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఆర్ మల్లికార్జునరావు, అసిస్టెంట్ డైరెక్టర్ సిహెచ్ శ్రీనివాసరావు, రాజమండ్రి విజయ శంకర ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ శర్మ; డీఆర్డీఏ పీడీ శ్రీనివాసరావు, సమాచార పౌర సంబంధాల శాఖ ఏఈఐఈ సీ.బాబురావు, డీసీవో బి.శ్రీనివాసరెడ్డి, సెట్రాజ్ సీఈవో కాశీవిశ్వేస్వరరావు, అసిస్టెంట్ టూరిజం అధికారి వి.త్రిమూర్తులు, ఇతర శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. పిఠాపురం ప్రజలు కొణిదెల నాగబాబు తో సెల్ఫీలు దిగేందుకు పోటీపడ్డారు. పిఠాపురంలో ఈ వేడుకలు తో సంక్రాంతి పండుగ వాతావరణం ముందుగానే ఏర్పడింది.



# రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి జనార్ధన్ రెడ్డి

**ఏలూరు, జనవరి, 10(మనసులో మాట)..** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో గత 9 నెలల కాలంలో 1021 కోట్ల రూపాయలతో 26 వేల కిలోమీటర్ల మేర రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టామని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి బి.సి. జనార్ధనరెడ్డి చెప్పారు. ఏలూరులో 2. 60 కోట్ల రూపాయలతో చేపట్టనున్న గూడ్స్ షెడ్ ఆశ్రమ ఆసుపత్రి వరకు మినీ బైపాస్ రోడ్డు నిర్మాణ పనులకు శనివారం మంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి జనార్ధనరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రంగాలకు కూటమి ప్రభుత్వం సమాన ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి సాధించాలంటే రోడ్ల అభివృద్ధి తప్పనిసరన్నారు. గత ప్రభుత్వం రోడ్లను అస్సలు పట్టించుకోకుండా నిర్వీర్యం చేసిందని, అద్వాన్న పరిస్థితిలో ఉన్న రోడ్లకు కూటమి ప్రభుత్వం పునరుజ్జీవం పోసిందన్నారు. యువనాయకుడు నారా లోకేష్ కు పాదయాత్ర సమయంలో రోడ్ల దుస్థితిపై ప్రజలు విజ్ఞప్తి చేసారని, తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే రోడ్ల పరిస్థితిని మారుస్తానని లోకేష్ ప్రజలకు హామీ ఇచ్చారన్నారు. ప్రజలు కూటమి ప్రభుత్వంపై నమ్మకం ఉంచి ఇచ్చిన భారీ గెలుపును బాధ్యతగా భావించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 3 నెలలలో గుంతలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దిందన్నారు. రహదారులు, భవనాల శాఖ ద్వారా ప్రతీ జిల్లాలోనూ రోడ్లను అభివృద్ధి చేయడంతోపాటు, బ్రిడ్జ్ లకు మరమ్మత్తులు చేయించామన్నారు. ఏలూరు నగరంలో రోడ్ల అభివృద్ధికి 22. 5 కోట్ల రూపాయలు మంజూరు చేశామన్నారు. ముందుగా ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మంత్రి జనార్ధనరెడ్డికి పూల బుకే ని అందించి స్వాగతం పలికారు. ఏలూరులో ప్రస్తుతం మంజూరు చేయవలసిన రోడ్ల వివరాలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా, వాటిని కూడా మంజూరు చేస్తానని మంత్రి ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.





# శ్రీ చెల్వరాయ స్వామి వార్షిక క్యాలెండర్ ఆవిష్కరణ

**పలమనేరు జనవరి 10 (మనసులో మాట):** రూరల్ మండలంలోని కొలమాసనపల్లి గ్రామంలో వెలసిన శ్రీ చెల్వరాయస్వామి వార్షికోత్సవ క్యాలెండర్ ను శనివారం ఉదయం ఆలయ కమిటీ విడుదల చేసింది. పంచాయతీ పెద్దలు, గ్రామస్తుల సమక్షంలో శ్రీ చల్వరాయస్వామి ఆలయ ఆవరణలో ఆవిష్కరించడం జరిగింది. ప్రతి ప్రతి సంవత్సరం లాగేనే ఈ సంవత్సరం కూడా స్వామివారి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించబోతున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఈ ఏడాది మార్చి 25 నుండి ఏప్రిల్ 7 వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణలతో సుందరీ కరణంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రామదాసు, వెంకటరత్నం, తిప్పయ్య, సెల్వరాజ్, సాంబ, రాజు, రెడ్డప్ప, తదితరులు పాల్గొన్నారు

# ధర్మవరం సంక్రాంతి సంబరాలకు

## సినీ నటుడు సాయి కుమార్, గజల్ శ్రీనివాస్ రాక

**ధర్మవరం; జనవరి 10 (మనసులో మాట)** ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్య శాఖ మంత్రిసత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ధర్మవరంలో సంక్రాంతి సంబరాలుమన సంస్కృతి మన భవిష్యత్ నినాదంతో ధర్మవరం లో ఘనంగా సంక్రాంతి సంబరాలు జరగనున్నాయని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ధర్మవరంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు జనవరి 14,15 తేదీల్లో ధర్మవరం పట్టణంలోని హైస్కూల్ గ్రౌండ్లో సాంస్కృతిక మహోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. సంక్రాంతి సంబరాలు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ సినీ నటుడు సాయి కుమార్, ప్రముఖ గజల్ గాయకులు గజల్ శ్రీనివాస్, మరికొందరు ప్రముఖులు కూడా హాజరై ప్రజలను ఉత్సాహపరచనున్నారని తెలిపారు. ఈ వేడుకలో వీరు పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలవబోతుందన్నారు. ఈ సందర్భంగా గాలిపటాల పోటీలు, గోలీలు, బొంగరాలు వంటి సంప్రదాయ ఆటలు, జిల్లా కోడి ప్రదర్శనలు, గంగిరెద్దులు, హరిదాసు వంటి ప్రజా కళారూపాలు, ముగ్గుల పోటీలు, పల్లెటూరు ప్రత్యేక పిండి వంటల ప్రదర్శనలు నిర్వహించబడతాయని వివరించారు. ఈ అన్ని కార్యక్రమాలు నేటి తరానికి మన సంప్రదాయాల గొప్పతనాన్ని పరిచయం చేయడంతో పాటు గ్రామీణ కళాకారులు, క్రీడాకారులకు ప్రోత్సాహం అందించేలా రూపొందించబడినవని తెలిపారు. సంక్రాంతి సంబరాలు కేవలం పండుగగా మాత్రమే కాకుండా, మన సంస్కృతి, పరంపరలను రాబోయే తరాలకు అందించే ఒక సామాజిక బాధ్యతగా ఈ కార్యక్రమం నిర్వహించబడుతోందని ఆయన పేర్కొన్నారు. కావున ధర్మవరం పట్టణం మరియు నియోజకవర్గ ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి ఈ సంక్రాంతి సంబరాలలో పాల్గొని ఈ మహత్తర సాంస్కృతిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారి విజ్ఞప్తి చేశారు.



# తప్పు చేస్తే ఎవరిని వదిలిపెట్టం..

## - జిల్లా ఎస్పీ సతీష్ కుమార్





**ధర్మవరం జనవరి 10 (మనసులో మాట)..** తప్పు చేస్తే ఎవరిని వదిలిపెట్టమని, నేరస్తుల ఆస్తులను కోర్టులకు అటాచ్ చేస్తామని, చట్టాన్ని ఎవరు కూడా చేతుల్లోకి తీసుకోకూడదని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మండల పరిధిలోని సమస్యత్మక గ్రామమైన రావులచెరువు గ్రామంలో 120 మంది పోలీస్ సిబ్బందితో కార్డెన్ అండ్ సెర్చ్ డిఎస్పి హేమంత్ కుమార్ తో పాటు నిర్వహించారు. ఇంటింటిని వారు క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి ఇంటిని, పరిసర ప్రాంతాలను తనిఖీ చేసి, ముఖ్యంగా రౌడీ షీటర్లు, గతంలో హత్య కేసుల్లో ఉన్న ఫ్యాక్షనిస్టులు , శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల ఇళ్లను పరిశీలించారు. గతంలో హత్య కేసుల్లో ఉన్న ఫ్యాక్షనిస్ట్ ఇళ్ల వద్దకు వెళ్లి ఇకనుండి మీరు సత్ప్రవర్తనతో నడుచుకోవాలని లేదంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం నెంబర్ ప్లేట్లు, రికార్డులు లేని మొత్తం 40 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. తదుపరిఎస్పీ గ్రామసభ నిర్వహించి ప్రజలకు నేరాలు, గొడవలపై అవగాహన కల్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ. జిల్లాలో శాంతి భద్రతలను కాపాడేందుకు పకడ్బందీ సోదాలు కొనసాగుతాయి అని,ఎవరు చట్టాన్ని ఉల్లంఘించినా, గొడవలు పడిన చూస్తూ ఊరుకోమని అటువంటి వారిపై రౌడీషీట్ ఓపెన్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రోన్ కెమెరాలు, బాడీ వోర్న్ కెమెరాలు, మొబైల్ స్కానింగ్ డివైసెస్, ఫింగర్ ప్రింట్ స్కానర్లు వినియోగించామ ని తెలిపారు. పాత నేరస్తుల వివరాలను సేకరించి రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్లు కలిగిన వ్యక్తులను గుర్తించి కౌన్సిలింగ్ ఇచ్చారు. గ్రామంలో గతంలో ఫ్యాక్షన్ హత్యలు జరిగాయని ఇందులో ఉన్న వారిని కలిసి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని భవిష్యత్తులో మళ్లీ తప్పు చేస్తే ఎలాంటి పరిణామాలు ఉంటాయో హెచ్చరించడం జరిగిందన్నారు. మీ పిల్లల భవిష్యత్తుకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని, మీ పిల్లల ఉద్యోగుల సమయంలో ఎలాంటి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు పోలీస్ శాఖ నుండి ఇవ్వడం జరుగుతుందన్నారు. జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ , సిఐలు ప్రభాకర్, శ్రీధర్ , ఆర్ ఐ. రవికుమార్ ఎస్సైలు, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

## బత్తలపల్లి మండల కేంద్రంలో ఎస్సీ జన సంఘం పోరాటాలకు ఆకర్షితులై

# ప్రజల భారీ భాగస్వామ్యం

## మహిళలు, దళితులు, భూ భారాటాలు, అన్యాయాలపై రాజీ లేని ఉద్యమాల ఫలితంగా నూతన మండల కమిటీలు



**బత్తలపల్లి జనవరి 10 (మనసులో మాట)** మండల కేంద్రంలో ఎస్సీ జన సంఘం ఆధ్వర్యంలో నూతన మండల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకునే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఎస్సీ జన సంఘం గత ఎన్నో సంవత్సరాలుగా మహిళలు, దళితులు, పేద వర్గాలు ఎదుర్కొంటున్న అన్యాయాలు, వివక్ష, భూ ఆక్రమణలు, భూ భారాటాలు, ఉపాధి మరియు విద్యా సమస్యలపై రాజీ లేని పోరాటాలు చేస్తూ ప్రజల్లో విశేష ఆదరణ పొందిందని ఎస్సీ జన సంఘం జాతీయ అధ్యక్షుడు దాసగానపల్లి కుళ్లాయప్ప అన్నారు. సంఘం చేస్తున్న నిరంతర ఉద్యమాలకు ఆకర్షితులై ప్రజలు పెద్ద సంఖ్యలో ఎస్సీ జన సంఘంలో చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దాసగానపల్లి కుళ్లాయప్ప మాట్లాడుతూ, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని, ప్రతి బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బత్తలపల్లి మండల అధ్యక్షుడిగా సాకే ఓంనాథ్ను, మండల ప్రధాన కార్యదర్శిగా కొండపాక ఓబులయ్యను, మండల స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షుడిగా గుమ్మలగుంట రామాంజిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ జన సంఘం రాష్ట్ర ఇంచార్జ్ మల్యావంతం రాంప్రసాద్, ఆంధ్ర మరియు కర్ణాటక స్టేట్ ఇంచార్జ్ సాకే కుల్లాయప్ప, రాష్ట్ర కార్యదర్శి నిడిగల్లు ధను తదితర నాయకులు పాల్గొన్నారు. ఎస్సీ కుటుంబ సభ్యులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన కమిటీకి మద్దతు తెలిపారు. నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు ఎస్సీ జన సంఘ పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ మహిళలు, దళితులు మరియు పేదల హక్కుల సాధన కోసం నిరంతరం పనిచేస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# దళితులు, మహిళలు, పేదల హక్కుల కోసం

- ఎస్సీ జన సంఘం రాజీ లేని పోరాటాలు కొనసాగుతాయి
- రాష్ట్ర ఇంచార్జ్ మల్యావంతం రాంప్రసాద్
- ధర్మవరం డివిజన్ అధ్యక్షుడిగా సంఘాల శ్రీనివాసులు నియామకం
- ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షుడు డా. దాసగానిపల్లి కుళ్లాయప్ప



**ధర్మవరం జనవరి 10 (మనసులో మాట)** దళితులు, మహిళలు, పేద వర్గాల హక్కుల సాధన కోసం ఎస్సీ జన సంఘం రాజీ లేని పోరాటాలు కొనసాగిస్తూనే ఉంటుందని ఎస్సీ జన సంఘం రాష్ట్ర ఇంచార్జ్ మల్యావంతం రాంప్రసాద్ స్పష్టం చేశారు. ధర్మవరం పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్లో ఎస్సీ జన సంఘం ఆధ్వర్యం లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం డివిజన్ అధ్యక్షులుగా సంఘాల శీను శ్రీనివాసులను ఏకగ్రీవంగా నియమించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సీ జన సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసగానిపల్లి కుళ్లాయప్ప నూతనంగా నియమితులైన డివిజన్ అధ్యక్షుడికి అధికారిక నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డా. దాసగానిపల్లి కుళ్లాయప్ప మాట్లాడుతూ, ఎస్సీ జన సంఘం మహిళలు, దళితులు, పేద వర్గాలపై జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా నిరంతర ఉద్యమాలు చేస్తోందని తెలిపారు. ప్రతి బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు సంఘం పోరాటాలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ఇంచార్జ్ మల్యావంతం రాంప్రసాద్ మాట్లాడుతూ, సంఘాల శ్రీనివాసుల నియామకం ద్వారా ధర్మవరం డివిజన్లో ఎస్సీ జన సంఘం మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. సంఘం చేపడుతున్న న్యాయ పోరాటాలకు తన సంపూర్ణ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఆంధ్రకర్ణాటక ఇంచార్జ్ / వర్కింగ్ ప్రెసిడెంట్ సాకే కుళ్లాయప్ప నూతన డివిజన్ అధ్యక్షుడికి అభినందనలు తెలియజేస్తూ, సంఘ లక్ష్యాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. యువజన అధ్యక్షులు సాకే వినయ్ కుమార్ (బీఎస్పీ ధర్మవరం ఇంచార్జ్) మాట్లాడుతూ, ఎస్సీ జన సంఘం ఉద్యమాలకు తన పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బత్తలపల్లి మండల అధ్యక్షులు సాకే ఓంనాథ్, మండల ప్రధాన కార్యదర్శి కొండపాక ఓబులయ్య, కార్యదర్శి నిడిగల్లు ధను, గుమ్మాలగుంట నరేంద్ర తదితరులు పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నూతనంగా నియమితులైన ధర్మవరం డివిజన్ అధ్యక్షుడు సంఘాల శ్రీనివాసులు మాట్లాడుతూ, ఎస్సీ జన సంఘం పోరాట స్ఫూర్తితో మహిళలు, దళితులు, పేదల హక్కుల కోసం నిరంతరం పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు.



## రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ లో శ్రీ సత్యసాయి జిల్లా మూడవ స్థానం కైవసం చేసుకున్న బిఎస్సార్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినీలు



**ధర్మవరం జనవరి 10 (మనసులో మాట)..** పట్టణంలోని సంజయ్ నగర్ కు చెందిన బిఎస్ఆర్ బాలికలు, 44వ రాష్ట్రస్థాయి షూటింగ్ పోటీలు పల్నాడు జిల్లా మార్టూరు లో ఈనెల 10 11 వ తేదీలలో నిర్వహిస్తున్నారు. శనివారం నిర్వహించిన షూటింగ్ బాల్ లో శ్రీ సత్య సాయి జిల్లా జట్టు తరఫున బిఎస్ఆర్ బాలికలు జిల్లా మూడవ స్థానమును కైవసం చేసుకోవడం జరిగిందని ఫిజికల్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ తెలిపారు. ఈనెల 11వ తేదీన ఫైనల్ ఫలితాలు వెలువడుతాయని వారు తెలిపారు. ఈ సందర్భంగా పీడీ లక్ష్మీనారాయణ తో పాటు హెడ్మాస్టర్ జ్యోతిలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, పాఠశాల కమిటీ, తల్లిదండ్రులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

తెలంగాణ

హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం



# భక్తుల సంఖ్యకు అనుగుణంగా మేడారంలో మెడికల్ క్యాంపులు

**తక్షణ సేవలు అందించేలా ప్రణాళిక**

**వైద్యాధికారులకు మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశం**



**హైదరాబాద్, జనవరి 10:** మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వచ్చే కోట్లాది మంది భక్తులకు వైద్యపరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. చిన్నపాటి అనారోగ్య సమస్య వచ్చినా తక్షణం స్పందించి వైద్యం అందించేలా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ మేరకు శనివారం ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జాతర ఏర్పాట్లపై పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రూపొందించిన ప్రణాళికను మంత్రి పరిశీలించారు. ఇప్పటికే లక్షల మంది భక్తులు ముందస్తుగానే జాతరకు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే గద్దెల వద్ద, జంపన్న వాగు సమీపంలో, ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద 3 వైద్య శిబిరాలను ప్రారంభించామని అధికారులు మంత్రికి వివరించారు. భక్తుల సంఖ్య పెరుగుతున్నందున జాతర పరిసరాలలో మరిన్ని మెడికల్ క్యాంపులను ముందస్తుగానే ప్రారంభించాలని అధికారులకు మంత్రి సూచించారు.

# మహిళా అధికారిపై తప్పుడు రాతలు హేయం

**కొడుకు పోయినప్పుడే నేను సగం చచ్చిపోయా.. మానసికంగా వేధించవద్దు**

**కుటుంబాలను ఇబ్బంది పెట్టొద్దని మంత్రి కోమటిరెడ్డి హితవు**

**హైదరాబాద్, జనవరి 10:** కొందరు మంత్రులు, మహిళా ఐఏఎస్ అధికారిని లక్ష్యంగా చేసుకుని వస్తున్న వార్తలను రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సోషల్ మీడియాలో, కొన్ని ఛానళ్లలో మహిళా అధికారులపై అసభ్యకరమైన భాషలో వార్తలు రాయడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో కష్టపడి ఐఏఎస్, ఐపీఎస్ స్థాయికి వచ్చిన వారిపై ఇలాంటి అభాండాలు వేయడం సరికాదని, ఇది వారి కుటుంబాలను తీవ్ర మనోవేదనకు గురిచేస్తుందని హితవు పలికారు. అధికారుల బదిలీలు పూర్తిగా ముఖ్యమంత్రి పరిధిలోని అంశమని, జిల్లా మంత్రులకు చెప్పి సీఎం బదిలీలు చేయరని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని అప్రదిష్ట పాలు చేయడానికే ఇదంతా ఓ కుట్రలా జరుగుతోందని, తప్పుడు వార్తలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి తన వ్యక్తిగత జీవితంలోని విషాదాన్ని గుర్తుచేసుకుంటూ ఆవేదన వ్యక్తం చేశారు. "నా కొడుకు చనిపోయినప్పుడే నేను సగం చనిపోయాను. నన్ను ఇంకా మానసికంగా ఇబ్బంది పెట్టొద్దు. దేవుడంటే నాకు నమ్మకం ఉంది, తెలిసి నేను ఏ తప్పు చేయను. ఒకవేళ తప్పు చేస్తే దేవుడే శిక్షిస్తాడు. కేవలం రాజకీయ విమర్శలు ఉంటే భరిస్తాం కానీ, కుటుంబ సభ్యులు బాధపడేలా వ్యక్తిగత దూషణలు చేస్తే ఎలా?" అని కోమటిరెడ్డి ప్రశ్నించారు. నిరాధారమైన ఆరోపణలు చేసేముందు నిజానిజాలు పరిశీలించుకోవాలని సూచించారు. సినిమా టికెట్ల రేట్ల పెంపు అంశంపై మంత్రి స్పందిస్తూ, ఆ వ్యవహారంతో తనకు సంబంధం లేదని తేల్చిచెప్పారు. పుష్ప సినిమా రిలీజ్ సమయంలో ఒక మహిళ చనిపోవడం తనను కలిచివేసిందని, అప్పటి నుంచి సినిమా ఇండస్ట్రీ విషయాలను పట్టించుకోవడం మానేశానని తెలిపారు. టికెట్ల పెంపు కోసం తన వద్దకు రావొద్దని చెప్పానని, తాజా పెంపు దస్త్రాలపై తాను సంతకం చేయలేదని స్పష్టం చేశారు. సంక్రాంతి ప్రయాణాల గురించి మంత్రి వివరిస్తూ, ఈసారి పండుగకు సుమారు 12 లక్షల వాహనాలు హైదరాబాద్ నుంచి వెళ్లే అవకాశం ఉందని అంచనా వేశారు. రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు టోల్ చార్జీలు లేకుండా గేట్లు ఎత్తేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. జాతీయ రహదారులపై ప్రతి 20 కిలోమీటర్లకు ఒక అంబులెన్స్‌ను అందుబాటులో ఉంచామని, అత్యవసరమైతే క్షతగాత్రులను తరలించడానికి హెలికాప్టర్ సేవలను కూడా వినియోగిస్తామని మంత్రి వెల్లడించారు.



# వ్యక్తుల ప్రైవేట్ జీవితాలపై చర్చించడం బాధాకరం

**నిరాధార వార్తలతో అధికారుల ఆత్మస్థైర్యం దెబ్బతీయవద్దు**

**మహిళా ఐఏఎస్‌పై తప్పుడు కథనాలు హేయం**

**పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**

**హైదరాబాద్, జనవరి 10:** వ్యక్తుల ప్రైవేట్ జీవితాలపై చర్చించడం బాధాకరమని, వాస్తవానికి దూరంగా కథనాలు అల్లడం సరికాదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకు చెందిన మహిళా ఐఏఎస్ అధికారిపై ఓ మీడియా సంస్థలో తప్పుడు కథనాలు ప్రసారం కావడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. శనివారం గాంధీభవన్‌లో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఎంతో కష్టపడితే తప్ప ఉన్నత స్థానాలకు చేరుకోలేరని, అలాంటి వారిపై మీడియా సంస్థలు నిరాధారమైన వార్తలను ప్రచురించి వారి ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీయవద్దని విజ్ఞప్తి చేశారు. భారతీయ జనతా పార్టీ తీరుపై కూడా మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శ్రీరాముడికి బీజేపీలో సభ్యత్వం ఉందా అని ప్రశ్నించారు. రాముడి పేరును వాడుకునే హక్కు ఆ పార్టీకి ఎక్కడిదని నిలదీశారు. రాజకీయాల్లోకి దేవుడిని లాగడం, ఓట్ల కోసం దేవుడి పేరు వాడుకోవడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ యువతకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో బీఆర్ఎస్ నేతలు శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తాము రెండేళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చామో శ్వేతపత్రం విడుదల చేస్తామని సవాల్ విసిరారు. కేసీఆర్ కేవలం ఫాంహౌస్‌కే పరిమితమయ్యారని విమర్శించారు. కవిత వ్యవహారంతో కేటీఆర్, హరీశ్ రావు ఆందోళన చెందుతున్నారని, కేసీఆర్ కుటుంబ అవినీతి బాగోతంపై కవిత నిజాలు చెబుతున్నారని వ్యాఖ్యానించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతం స్థానాలు కాంగ్రెస్ పార్టీయే గెలుస్తుందని, కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలనే తపన ప్రజల్లో కనిపిస్తోందని ధీమా వ్యక్తం చేశారు. జిల్లాల పేర్లు మార్చడం వల్ల ప్రజలకు ఒరిగేదేమీ లేదని, అసలు ఆయా జిల్లాలకు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజల దృష్టి మళ్లించేందుకే పేరు మార్పు అంశాన్ని తెరపైకి తెస్తున్నారని ఆరోపించారు.



# దగ్గుమందుపై నిషేధం

**ఆల్మంట్ కిడ్ సిరప్ వినియోగాన్ని వెంటనే నిలిపివేయాలని ఆదేశం**

**హైదరాబాద్,జనవరి 10:** ప్రజలకు తెలంగాణ డ్రగ్ కంట్రోల్ కీలక హెచ్చరిక జారీ చేసింది. ఆల్మంట్- కిడ్ సిరప్ వినియోగాన్ని వెంటనే నిలిపేయాలని ఆదేశించింది. పిల్లలకు అలర్జీ, జ్వరం, ఆస్తమా వంటి సమస్యలకు ఆల్మంట్ - కిడ్ సిరప్‌ను వినియోగిస్తుంటారు. అయితే ఈ సిరప్‌లో విషపూరితమైన ఇథలీన్ గ్లైకాల్ కలుషితమై ఉన్నట్లు గుర్తించారు. కోల్‌కతాలోని సెంట్రల్ డ్రగ్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నుంచి వచ్చిన రిపోర్ట్ ఆధారంగా తెలంగాణ డ్రగ్ కంట్రోల్ ఈ మేరకు హెచ్చరికలు జారీ చేసింది.

# సాంకేతికత పెరిగినా మానవీయత మరవొద్దు

**యంత్రాలనే నమ్ముకోకుండా ప్రజల నాడి పట్టుకోవాలని హితవు**

**హెచ్ఐసీసీలో జరిగిన 'ఫెలోస్ ఇండియా' సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి**




- ప్రజారోగ్య సంరక్షణకే ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని స్పష్టీకరణ
- హెల్త్ పాలసీల రూపకల్పనలో వైద్యుల సలహాలు తీసుకుంటాం
- పాఠశాల విద్యార్థులకు సీపీఆర్ నేర్పించాలని పిలుపు
- నేను సామాజిక రుగ్మతలకు చికిత్స చేసే డాక్టర్‌ను: సీఎం
- లైఫ్ సైన్సెస్, ఫార్మా హబ్‌గా హైదరాబాద్ ఎదుగుదల
- తెలంగాణ గ్లోబల్ హెల్త్ హబ్‌గా మారాలని ఆకాంక్ష

**హైదరాబాద్, జనవరి 10:** వైద్య రంగంలో సాంకేతిక పరిజ్ఞానం ఎంత పెరిగినప్పటికీ, వైద్యులు తమ సామాజిక బాధ్యతను, మానవీయ కోణాన్ని విస్మరించవద్దని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో ఇంటర్నేషనల్ కార్డియాలజీ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఫెలోస్ ఇండియా' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వైద్య వృత్తి కేవలం చికిత్సకే పరిమితం కాకూడదని, అది సమాజ సేవలో అంతర్భాగమని గుర్తుచేశారు. ప్రస్తుతం వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని, వైద్యులు ఎప్పటికప్పుడు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సీఎం సూచించారు. అయితే కేవలం యంత్రాలు, రిపోర్టుల మీదనే ఆధారపడకుండా ప్రజల నాడి పట్టుకోవడం కూడా అంతే ముఖ్యమని హితవు పలికారు. రోగిని మానసికంగా అర్థం చేసుకుని వైద్యం అందించాలని, గుండె జబ్బుల నివారణలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. రాష్ట్రంలో ప్రజారోగ్య సంరక్షణకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆరోగ్య విధానాలను మరింత బలోపేతం చేయడానికి క్షేత్రస్థాయి అనుభవం ఉన్న వైద్యులతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వైద్యులు తమ అమూల్యమైన సూచనలు అందిస్తే విధాన నిర్ణయాల్లో పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ప్రాణరక్షణ కోసం ప్రభుత్వం, వైద్యులు సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. గుండెపోటు మరణాలను నివారించేందుకు పాఠశాల స్థాయి నుంచే చర్యలు చేపట్టాలని సీఎం అభిప్రాయపడ్డారు. వైద్యులు స్వచ్ఛందంగా పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు సీపీఆర్ నేర్పిస్తే, భవిష్యత్తులో అనేక ప్రాణాలు కాపాడవచ్చని విశ్లేషించారు. ఈ సందర్భంగా సీఎం చమత్కరిస్తూ.. తాను వైద్యుడిని కాకపోయినప్పటికీ, సమాజంలోని సామాజిక రుగ్మతలకు చికిత్స చేసే డాక్టర్‌నని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ నగరం లైఫ్ సైన్సెస్, ఫార్మా రంగాల్లో ప్రపంచ స్థాయి కేంద్రంగా ఎదుగుతోందని, వైద్య రంగంలోనూ తెలంగాణ అత్యుత్తమంగా నిలవాలని ఆకాంక్షించారు.

# తెలంగాణలోని ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయండి




- ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టును సత్వరం చేపట్టేలా చూడండి
- మూసీ రివర్ ఫ్రంట్‌కు ఆర్థిక చేయూతను ఇవ్వండి
- ప్రీ బడ్జెట్ సమావేశంలో కేంద్రానికి భట్టి వినతి

**న్యూఢిల్లీ, జనవరి 10:** తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయాలని.. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు. శనివారం న్యూఢిల్లీలోని అశోకా హోటల్లో ప్రి బ్జడెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి.. ఈ మేరకు కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. బడ్జెట్ ముందస్తు సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడిన ఆయన రాష్ట్రాలతో బడ్జెట్ ముందస్తు సంప్రదింపులు జరుపుతున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఒక దేశం కేంద్ర-రాష్ట్రాల సమన్వయం ద్వారానే పురోగమిస్తుంది. కేంద్ర బ్జడెట్ తయారీలో రాష్ట్రాలను భాగస్వామ్యం చేయడం ముఖ్యమైన చొరవ. ఇది సహకార సమాఖ్య స్ఫూర్తిని బలోపేతం చేస్తుంది. అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యాన్ని సాధించడంలో సహాయపడుతుందని నమ-్మతున్నానని భట్టి అన్నారు. 2047 నాటికి దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే భారత ప్రభుత్వ లక్ష్యాన్ని అభినందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5.1 శాతం. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మేము తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ఆవిష్కరించాము. దీని ద్వారా తెలంగాణను ప్రస్తుతం ఉన్న 200 బిలియన్ డాలర్ల నుండి 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రయత్నిస్తున్నాం. తద్వారా దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. మౌలిక సదుపాయాల కల్పన కోసం తెలంగాణలో పెట్టుబడి రేటును ప్రస్తుత 37 శాతం నుంచి 50 శాతానికి పెంచాల్సి ఉంది. రాష్ట్రాల ద్రవ్య లోటు పరిమితిని ఏడాదికి కనీసం 4 శాతానికి పెంచాలి.రాష్ట్రాలకు ఇస్తున్న 50 ఏళ్ల వడ్డీ లేని రుణాలను గ్రాంట్లుగా మార్చాలని, ఆ సహాయాన్ని రెట్టింపు చేయాలని కోరుతున్నాము. విద్య, ఆరోగ్య రంగాల కోసం సేకరించే వనరులను ఎఫ్‌బీఆర్ఎం పరిమితుల నుంచి మినహాయించాలి. తెలంగాణలో ప్రస్తుతం 1000కి పైగా కులాల వారీగా రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయి. మా ప్రభుత్వం 119 నియోజకవర్గాల్లో ఆధునిక వసతులతో కూడిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తోంది. ఇక్కడ అన్ని వర్గాల పిల్లలు కలిసి చదువుకుంటారు. అనేక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలను కూడా ఏర్పాటు చేస్తున్నాము. కేంద్రం తన మొత్తం వ్యయంలో 20 శాతం కంటే ఎక్కువ రాష్ట్ర, ఉమ్మడి జాబితా అంశాలపై ఖర్చు చేస్తోంది. ఇందులో 25 శాతం తగ్గించి, ఆ రూ.2.21 లక్షల కోట్లను నేరుగా రాష్ట్రాలకు బదిలీ చేయాలని సూచిస్తున్నాము. ప్రస్తుతం సెస్‌లు, సర్‌ఛార్జీల వాటా కేంద్ర పన్ను రాబడిలో 20 శాతానికి చేరింది. దీని వల్ల 15వ ఆర్థిక సంఘం 41 శాతం పన్ను బదిలీని సిఫార్సు చేసినప్పటికీ.. రాష్ట్రాలకు కేవలం 30 శాతం మాత్రమే అందుతోంది. దాదాపు రూ1,55,000 కోట్ల సర్ ఛార్జీలను మౌలిక సదుపాయాల నిధికి మళ్లించాలి. లేదా వాటిని ప్రాథమిక పన్ను రేట్లలో కలిపి రాష్ట్రాలకు వాటా ఇవ్వాలి. తెలంగాణలో ప్రాంతీయ రింగ్ రోడ్ ప్రాజెక్టును తక్షణమే మంజూరు చేయాలని కోరుతున్నాము. హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2: దీనికి సంబంధించి త్వరగా నిర్ణయం తీసుకుని అనుమతులు ఇవ్వాలి. హైదరాబాద్‌లో ఐఐఎంఏర్పాటును ప్రకటించాలి. మిగిలిన జిల్లాల్లో కేంద్రీయ, జవహర్ నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలి. పెద్దపల్లి, వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెంలో విమానాశ్రయాలను మంజూరు చేయాలి.పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలి. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కోసం రూ14,100 కోట్లు, రేడియల్ రోడ్ల కోసం రూ45,000 కోట్లు, హైదరాబాద్ మురుగునీటి పారుదల ప్రణాళిక కోసం రూ17,212 కోట్లు కేటాయించాలన్నారు. సహకార సమాఖ్య స్ఫూర్తితో మా అభ్యర్థనలను సానుకూలంగా పరిశీలిస్తారని ఆశిస్తున్నాము.. అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# పంజాగుట్ట ఆలయంలో బండి పూజలు

## మోదీ గోత్రనామాలతో అర్చన



**హైదరాబాద్,జనవరి 10:** పంజాగుట్టలో ఉన్న శ్రీదుర్గా భవాని ఆయలంలో కొలువైన దుర్గామల్లేశ్వర స్వామిని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ గోత్రనామాలతో ఆయన అర్చన చేయించారు. ఆలయ కమిటీ కేంద్ర మంత్రిని శాలువాతో సన్మానించింది. ఆలయంలో కొలువైన దుర్గాభవాని అమ్మవారు, మేధా దక్షిణామూర్తి స్వామిని కూడా ఆయన దర్శించుకుని పూజలు చేశారు. కేంద్ర మంత్రిని పూలమాల, శాలువాతో ఆలయ కమిటీ సత్కరించింది. సుమారు 15 నిమిషాల పాటు శ్రీదుర్గాభవాని ఆలయంలో కేంద్ర మంత్రి గడిపారు. సోమనాథ్ ఆలయంపై దాడి జరిగి వెయ్యేళ్లు అయిన సందర్భంగా బీజేపీ పార్టీ సోమనాథ్ స్వాభిమాన్ పర్వం నిర్వహిస్తోంది. వెయ్యేళ్లు ఆటుపోట్లు ఎదుర్కొన్నప్పటికీ ఆ ఆలయం ఇప్పటికీ సగర్వంగా, వైభవోపేతంగా నిలబడింది. అయితే ఆలయ పునర్ నిర్మాణం చేపట్టి 75 ఏళ్లు అవుతున్నది. 1951లో ఆ ఆలయాన్ని రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ సమక్షంలో భక్తుల కోసం తెరిచారు.

# శ్రీవారిని దర్శించుకున్న తలసాని



**తిరుమల,జనవరి 10:** బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ శనివారం తన కుటుంబసభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఆలయ అర్చకులు ఆయనకు సాదర స్వాగతం పలికారు. వేదమంత్రాలతో ఆశీర్వదించారు. స్వామివారి దర్శనం అనంతరం బయటికి వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. తిరుమల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలు అంతా సుఖ సంతోషాలతో ఉండాలని తలసాని ఆకాంక్ష వెలిబుచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# హార్వర్డ్ వర్సిటీ కాన్ఫరెన్స్‌కు కెటిఆర్‌కు ఆహ్వానం

**హైదరాబాద్,జనవరి 10:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరో అంతర్జాతీయ ఆహ్వానం అందింది. అమెరికాలోని హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో జరగబోయే 23వ ఎడిషన్ ఇండియా కాన్ఫరెన్స్‌లో ప్రసంగించాలని ఆహ్వానం లభించింది. హైదరాబాద్, తెలంగాణపై అంతర్జాతీయ స్థాయిలో ఆసక్తిని పెంపొందించడంలో కేటీఆర్ కీలక కృషికి గానూ ఈ ఆహ్వానం అందినట్లుగా నిర్వాహకులు తెలిపారు. హార్వర్డ్ యూనివర్సిటీ క్యాంపస్‌లో ఫిబ్రవరి 14, 15వ తేదీల్లో ఈ కాన్ఫరెన్స్ జరగనుంది. ది ఇండియా వి ఇమాజిన్ అనే థీమ్‌తో ఈ సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సుకు భారత్, దక్షిణాసియా దేశాలకు చెందిన విద్యార్థులు, ప్రొఫెసర్లు, వ్యాపారవేత్తలు, పాలసీ మేకర్స్, సాంస్కృతిక రంగ నిపుణులు హాజరుకానున్నారు. గతంలో ఈ సదస్సుల్లో నీతా అంబానీ, నితిన్ గడ్కరీ, జైరాం రమేశ్, అజీమ్ ప్రేమ్‌జీ వంటి ప్రముఖులు హాజరై ప్రసంగించారు. తాజాగా కేటీఆర్‌కు కూడా ఈ కాన్ఫరెన్స్‌లో ప్రసంగించాలని ఆహ్వానం అందడం విశేషం. తెలంగాణను టెక్నాలజీ, ఇన్నోవేషన్ హబ్‌గా నిలబెట్టడంలో కేటీఆర్ చేసిన కృషికి గుర్తింపుగా ఈ ఆహ్వానం అందిందని నిర్వాహకులు ప్రెస్‌నోట్‌లో తెలిపారు. హార్వర్డ్ కెన్నెడీ స్కూల్‌లో తొలి రోజు జరగబోయే సదస్సులో పాలన, అభివృద్ధి, పబ్లిక్ పాలసీలపై చర్చ జరగనుంది. ఇక రెండో రోజు హార్వర్డ్ బిజినెస్ స్కూల్‌లో బిజినెస్, ఆంత్రప్రెన్యూర్‌షిప్, గ్లోబల్ ఎకానమీ అంశాలపై చర్చ జరగనుంది. రెండో రోజు జరిగే ఈ సమావేశంలోనే కేటీఆర్ ప్రసంగించనున్నారు.

# ఏకశిల వెంచర్‌లో ఉద్రిక్తత

## పోలీసుల ముందే పరస్పర దాడులు

**మేడ్చల్,జనవరి10:** మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా ఘట్ కేసర్ రెవెన్యూ పరిధిలో ఏకశిలా వెంచర్‌లో మరోసారి ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసుల సమక్షంలోనే ఇరువర్గాల పరస్పర దాడులతో ఆ ప్రాంతం రణరంగంలా మారింది. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. గత కొన్నాళ్లుగా ఏకశిలా ప్లాట్ల యజమానులు, ఏకశిల భూములను కొనుగోలు చేసిన స్థిరాస్తి వ్యాపారి వెంకటేశ్ మధ్య గొడవలు జరుగుతున్నాయి. ప్లాట్ యజమానులను అక్కడికి వెళ్లనీయకుండా.. ఏకశిలా వెంచర్ చుట్టూ వెంకటేష్ అనుచరుల పహారా ఉండేది. యాజమానులను భయభ్రాంతులకు గురిచేసి, దౌర్జన్యానికి దిగడంతో వెంకటేష్ అనుచరులపై పోచారం పోలీస్ స్టేషన్‌లో కేసులు కూడా నమోదయ్యాయి. కొంతకాలం పోచారం పోలీసులు ఏకశిలా వెంచర్ పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పికెటింగ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఏకశిలా వెంచర్‌లో సర్వే కోసం వచ్చిన అధికారులను ఎ÷–లాట్ల యజమానులు అడ్డుకుని, ఆందోళనకు దిగారు. శనివారం ఏకశిలా ప్లాట్ల యజమానులు కొందరు అక్కడికి వెళ్లగా.. స్థిరాస్తి వ్యాపారి వెంకటేశ్ అనుచరులు వారిని అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. పరిస్థితి అదుపు చేసేందుకు వచ్చిన పోచారం పోలీసుల ఎదుటే ఇనుప రాడ్లతో దాడులకు పాల్పడ్డారు. ఈ దాడిలో నలుగురు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఇరువర్గాలు పోచారం, మేడిపల్లి పీఎస్‌లలో పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నాయి.

# పట్టణాలను సంక్షోభంలోకి నెట్టిన కాంగ్రెస్

- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయం
- నిజామాబాద్, ఖమ్మం జిల్లా నేతలతో కేటీఆర్ సన్నాహక సమావేశం




**హైదరాబాద్, జనవరి 10:** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయమని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. రెండు సంవత్సరాలుగా పట్టణాలను సంక్షోభం నెట్టిన కాంగ్రెస్ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతుందన్నారు. రానున్న పురపాలక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గట్టిగా బుద్ధి చెబుతారని.. పట్టణ ప్రాంతాల ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీ పైన తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ అన్నారు. మున్సిపల్ ఎన్నికలకు పార్టీని సన్నద్ధం చేసే కార్యక్రమంలో భాగంగా శనివారం హైదరాబాద్‌లో నిజామాబాద్, ఖమ్మం జిల్లా నేతలతో కేటీఆర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. నిజామాబాద్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల నేతల సమావేశంలో పార్టీ నేతలకు పురపాలక ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాల పైన కేటీఆర్ దిశా నిర్దేశర చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రెండు సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా ఏ పట్టణానికి చెల్లించని ఏకైక ప్రభుత్వంగా చరిత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిపోతుందన్నారు. కాంగ్రెస్ రెండు సంవత్సరాల పాలనలో పట్టణాల్లో పరిపాలన పూర్తిగా పడకేసిందని పారిశుద్ధ్య నుంచి మొదలుకొని ప్రతి అంశంలో పట్టణ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత ప్రభుత్వం కేటాయించిన అభివృద్ధి కార్యక్రమాలకు మరోసారి శిలాఫలకాలు వేయడం తప్పించి? ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పని ఒకటి లేదని కేటీఆర్ అన్నారు. గత ప్రభుత్వం ప్రారంభించిన అనేక మౌలిక వసతుల ప్రాజెక్టులు, రోడ్లు, కమ్యూనిటీ హాల్, మోడల్ మార్కెట్ల వంటి ప్రతి ఒక్క కార్యక్రమానికి నిధులు ఆపివేయడంతో అన్ని కార్యక్రమాలు అర్ధాంతరంగా ఆగిపోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను వ్యవసాయనం గాని సంక్షోభంలోకి నెడుతూ.. మరోవైపు పట్టణాలను పడుకోబెట్టి ఏ ముఖం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడుగుతుందన్నారు. ఈ రెండు సంవత్సరాల్లో ఆయా పట్టణాలకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను? ఇచ్చిన నిధులను వివరించి ఓట్లు అడగాలని కాంగ్రెస్ పార్టీ నేతలకు కేటీఆర్ సవాలు చేశారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి పార్టీ తరఫున చేసుకోవాల్సిన ఏర్పాట్లను ప్రజల ముందు ఉంచాల్సిన వివిధ అంశాలను కేటీఆర్ ఈ సందర్భంగా పార్టీ నేతలకు తెలియజేశారు. రెండు జిల్లాలకు సంబంధించిన ప్రతి మున్సిపాలిటీలోని క్షేత్రస్థాయి పరిస్థితులపై క్షుణ్ణంగా సమీక్ష నిర్వహించారు. పంచాయతీరాజ్ ఎన్నికల్లో అధికార పార్టీ అరాచకాలను, అధికార దుర్వినియోగాన్ని తట్టుకొని మంచి ఫలితాలు సాధించామని.. ఇదే స్ఫూర్తితో మున్సిపల్ ఎన్నికల్లోనూ మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు హాజరైన ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నేత, శాసనసభ డిప్యూటీ ఎ÷–లోర్ లీడర్ హరీష్ రావు పలు అంశాలపైన నేతలకు దిశా నిర్దేశర చేశారు. కలిసికట్టుగా సమిష్టిగా కొట్లాడి ఎన్నికల్లో మంచి విజయం సాధించాలని హరీష్ రావు సూచించారు. ఈ సందర్భంగా పురపాలక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం పైన పలు అంశాలను హరీష్ రావు నేతలకు వివరించారు. ఈ సమావేశాల సందర్భంగా ఆయా జిల్లాల నేతలు క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను పార్టీ సీనియర్ నేతలకు వివరించారు. ప్రభుత్వం పైన క్షేత్రస్థాయిలో తీవ్రమైన వ్యతిరేకత ఉన్నదని పార్టీకి అనుకూల వాతావరణ ఉన్నదని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయా జిల్లాల ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు హాజరయ్యారు.

# తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం

## మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయనున్న జనసేన

**హైదరాబాద్, జనవరి 10:** తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్రంలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమని జనసేన పార్టీ అధికారికంగా ప్రకటించింది. శనివారం ఈ మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్ళూరి రామ్ ఒక ప్రకటన విడుదల చేశారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడాన్ని స్వాగతిస్తూ, రాష్ట్రంలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికలకు నెల రోజుల కంటే తక్కువ సమయం ఉన్నప్పటికీ, తెలంగాణలోని సాధ్యమైనన్ని మున్సిపల్ స్థానాల్లో జనసేన అభ్యర్థులను బరిలోకి దించుతామని పార్టీ స్పష్టం చేసింది. ఇందుకోసం పార్టీ ఇప్పటికే తన కార్యచరణను ప్రారంభించింది. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న జనసైనికులు, వీరమహిళలు ఈ ఎన్నికల ప్రచారంలో చురుకుగా పాల్గొని పార్టీ బలోపేతానికి తోడ్పడాలని పార్టీ పిలుపునిచ్చింది. ఈ ఎన్నికల ద్వారా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను, ఆయన భావజాలాన్ని తెలంగాణలోని ప్రతి ఇంటికీ చేరవేయడమే ప్రధాన ఉద్దేశ్యమని జనసేన వెల్లడించింది. పవన్ కళ్యాణ్‌కి తెలంగాణ ప్రాంతం పట్ల ఉన్న ప్రత్యేక అనుబంధాన్ని ప్రజలకు వివరించి, రాష్ట్రంలో ఒక సరికొత్త రాజకీయ వేదికకు బలమైన పునాది వేయడమే ఈ పోటీ వెనుక ఉన్న అసలు లక్ష్యమని పార్టీ తన ప్రకటనలో వివరించింది. మున్సిపల్ ఎన్నికల్లో జనసేన ఎంట్రీ ఇవ్వడంతో తెలంగాణ పట్టణ ప్రాంతాల్లో రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారనున్నాయి. 2019 ఎన్నికలలో నేరుగా ఆంధ్రప్రదేశ్ లో పోటీ చేసినా, కేవలం ఒక సీటు మాత్రమే గెలిచింది. 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ, బీజేపీతో కలిసి కూటమి స్థాపించి, 21 సీట్లకు గాను 21 సీట్లు గెలిచి వందశాతం స్ట్రైక్ రేటు సాధించించి. జనసేన పార్టీని కేంద్ర ఎన్నికల సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుర్తింపు పొందింది.



# అంబర్‌పేట ఎస్సై భానుప్రకాశ్ రెడ్డి అరెస్టు

## సర్వీస్ రివాల్వర్ మిస్సింగ్ కేసులోనూ దర్యాప్తు






**హైదరాబాద్,జనవరి 10:** హైదరాబాద్ అంబర్‌పేట ఎస్సై భానుప్రకాశ్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. చోరీ కేసులో రికవరీ చేసిన సొమ్మును వాడుకున్న కేసులో ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే అతను రిమాండ్‌లో ఉన్నట్లు సమాచారం. మరోవైపు సర్వీస్ రివాల్వర్ మిస్సింగ్ కేసులోనూ దర్యాప్తు కొనసాగుతోంది. అంబర్‌పేట ఎస్ఐ భానుప్రకాశ్‌కు సంబంధించిన 9 ఎంఎం సర్వీస్ రివాల్వర్ మిస్సింగ్ వ్యవహారం ఇప్పటికీ కొలిక్కి రాలేదు. విజయవాడలో ఓ లాడ్జిలో తాను చదువుకునే పుస్తకాల దగ్గర పెట్టుకున్నప్పుడు అది మిస్ అయిందంటూ ఎస్ఐ చెప్పడంతో హైదరాబాద్ పోలీసులు విజయవాడలోని లాడ్జి, అందులో పనిచేసే బాయ్స్, హోటల్ యజమానిని ప్రశ్నించారు. సీసీటీవీ ఫుటేజ్ కూడా పరిశీలించారు. తుపాకీకి సంబంధించిన ఆనవాళ్లు కనిపించలేదు.. అసలు ఆ తుపాకీ వ్యవహారమేంటో తమకు తెలియదని లాడ్జి యాజమాన్యం చెప్పినట్లు సమాచారం. బెట్టింగ్ బాబు భాను ప్రకాశ్ తన జల్సాల కోసం తుపాకీని అమ్మేశాడంటూ ఆయన బ్యాచ్‌మేట్స్ చెప్పుకుంటున్నారు. తాను ట్రైనింగ్ తీసుకునే సమయంలో కూడా విపరీతంగా బెట్టింగ్ ఆడేవాడని, ఆ తర్వాత తన ఇంట్లో బంగారం తీసుకొచ్చి కూడా బెట్టింగ్‌లో పెట్టాడని ఆయన సహచరులు చెప్పారు. ఏపీలో తనకు పీసీబీలో ఉద్యోగం వచ్చిన తరువాత అందులో జాయిన్ కావాలంటే ఇక్కడ ఎన్ఓసీ తీసుకోవాలని అందుకోసం ఇక్కడకు వచ్చి తన డ్రాలో చూసుకుని రివాల్వర్ కనిపించడం లేదని చెప్పడం, ఆ తర్వాత తన వెంటనే తీసుకెళ్లి తుపాకీని విజయవాడ లాడ్జి మరిచిపోయినట్లు చెప్పడం.. ఇలా పొంతన లేని మాటలతో కాలయాపన చేస్తున్నారు.. టాస్క్‌ఫోర్స్‌ను ఉరికిస్తున్నారు తప్ప అసలు రహస్యం ఇప్పటికీ భానుప్రకాశ్ నోటివెంట బయటకు రావడం లేదు. ఇప్పటికే ఆ తుపాకీ ఎన్ని చేతులు మారిందనేది ప్రస్తుతం పోలీస్‌శాఖలో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా తుపాకీ కుదువ పెట్టి మొదట్లో ఐదు లక్షలు తెచ్చుకున్న తర్వాత మళ్లీ పైసల కోసం వెళ్తే అది అమ్మేస్తానని చెప్పడంతో ఆ తుపాకీని రాయలసీమ గ్యాంగ్స్‌కు అమ్మేసినట్లుగా ప్రచారం జరుగుతుంది. ఇందులో ఎంత నిజముందో తెలుసుకోవడానికి పోలీసులు ప్రయత్నించినా చిన్న క్లూ కూడా దొరకడం లేదని ఓ సీనియర్ ఆఫీసర్ చెప్పారు. అసలు సర్వీస్ రివాల్వర్ విషయంలో ఇంత నిర్లక్ష్యంగా ఉంటారా అంటూ పోలీసులే మాట్లాడుకుంటున్నారు. మ–రోవైపు సస్పెన్షన్‌కు గురైన అధికారుల నుంచి సర్వీస్ గన్స్ స్వాధీనం చేసుకోవడం లేదని తెలుస్తుంది. 9ఎంఎం పిస్టల్‌కు సంబంధించి బుల్లెట్లు కూడా బయట దొరకవని పోలీసులు అనుకుంటున్నారు. ఏదేమైనా గన్ మిస్సింగ్ వ్యవహారం పోలీసులకు పెద్ద సవాల్‌గా మారింది.

# చిన్నకోడూరు మండలంలో విషాద ఘటన

## చెక్ డ్యామ్‌లో పడి ఇద్దరు బాలలు, మహిళ మృతి

**సిద్దిపేట,జనవరి10:** సిద్దిపేట జిల్లాలోని చిన్నకోడూరు మండలంలో విషాదం చోటుచేసుకుంది. కస్తూరిపల్లిలో చెక్ డ్యామ్‌లో పడి ముగ్గురు మృతి చెందారు. ఇద్దరిని రక్షించబోయి మహిళ కూడా మృతి చెందారు. ఐదు రోజుల క్రితం బతుకుదెరువు కోసం బిహార్ నుంచి వచ్చిన రెండు కుటుంబాలు కస్తూరిపల్లిలో నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం కిరణ్ కుమార్ (12), బిర్జు (6) చెక్ డ్యామ్ వద్ద స్నానం చేసేందుకు వెళ్లారు. ప్రమాదవశాత్తు ఇద్దరూ నీటిలో పడిపోయారు. ఇది గమనించిన ఉమాదేవి (32) వారిని రక్షించబోయి తానూ నీటిలో పడిపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని స్థానికుల సాయంతో ముగ్గురి మృతదేహాలను బయటకు తీయించారు. మృతుల్లో తల్లి, కుమారుడు ఉన్నారు.



# నేడు కౌటాల స్టేడియంలో ప్రెస్-పోలీస్ ఫ్రెండ్లీ మ్యాచ్

**జనవరి 11 ఉదయం 7.45 గంటలకు ప్రారంభం**

**స్నేహబంధం, సమన్వయం కోసమే ఈ పోటీ**

**అందరూ హాజరై విజయవంతం చేయాలి: కౌటాల పోలీస్ శాఖ**

**సిర్పూర్ (టి), జనవరి 10 (మనసులో మాట):**

కౌటాల మండల కేంద్రంలోని స్టేడియం వేదికగా ఆదివారం (జనవరి 11) ఒక ఆసక్తికరమైన కార్యక్రమం జరగనుంది. నిత్యం విధి నిర్వహణలో బిజీగా ఉండే పోలీసులు, పాత్రికేయుల మధ్య స్నేహపూర్వక క్రీడా పోటీ (మ్యాచ్) నిర్వహించనున్నారు. ఉదయం 7.45 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది. పోలీస్ శాఖ, మీడియా ప్రతినిధుల మధ్య స్నేహబంధం, పరస్పర సహకారం మరింత బలపడాలనే సదుద్దేశంతో ఈ మ్యాచ్ ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇది కేవలం క్రీడా పోటీ మాత్రమే కాదని, రెండు శాఖల మధ్య ఉన్న విశ్వాసం, సమన్వయాన్ని పెంపొందించే చక్కని వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. కౌటాల ప్రాంతంలోని ప్రెస్ మిత్రులందరూ ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరుకావాలని కోరారు. అందరి కలయికతో మన మధ్య ఉన్న స్నేహం మరింత బలోపేతం అవుతుందని, కార్యక్రమం ఆనందంగా, ఉత్సాహంగా సాగుతుందని ఆశిస్తున్నట్లు కౌటాల పోలీస్ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

# జూలపల్లిలో శ్రీకృష్ణ ఆధ్యాత్మిక అష్టాంగ యోగ శిక్షణ

**11 రోజుల పాటు ప్రత్యేక తరగతులు**

**58 రకాల ఆసనాలు, అమృత ఆహారంపై అవగాహన**

**బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు అమరగాని ప్రదీప్ కుమార్ వెల్లడి**



**జూలపల్లి, జనవరి 10 (మనసులో మాట):**

జూలపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో 'శ్రీకృష్ణ ఆధ్యాత్మిక అష్టాంగ యోగ' శిక్షణ తరగతులు ప్రారంభం కానున్నాయి. ఈ విషయాన్ని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు అమరగాని ప్రదీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పూజ్య శ్రీ ఆచార్య కోటి కళింగరాజు గురూజీ పర్యవేక్షణలో 11 రోజుల పాటు ఈ శిక్షణ కొనసాగుతుంది. యోగా అనేది పురాతన భారతీయ విద్య అని ప్రదీప్ కుమార్ పేర్కొన్నారు. ఇది శరీరాన్ని దృఢంగా మారుస్తుందని, ఏకాగ్రత, స్వయం నియంత్రణ, రోగనిరోధక శక్తిని పెంచుతుందని వివరించారు. నిత్యం యోగా చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం సిద్ధిస్తుందని తెలిపారు. ఈ క్యాంపులో శంఖు ప్రక్షాళన, 12 రకాల వ్యాయామాలు, 7 రకాల శ్వాస క్రియలు (ప్రాణాయామం), 58 రకాల ఆసనాలు, 2 దీర్ఘ ప్రాణాయామాలు, సూర్య నమస్కారాలు, ఆక్యుప్రెజర్ పద్ధతులు నేర్పిస్తారు. అంతేకాకుండా 20 రకాల అమృత ఆహార నియమాలు, 2 అడ్వాన్స్ మెడిటేషన్ పద్ధతులు, మనోశుద్ధి, శారీరక శుద్ధి, ఆత్మ విద్యపై అవగాహన కల్పిస్తారు. ఈ శిక్షణ కోసం 50 మందితో ఒక బ్యాచ్ ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు వెంటనే పేర్లు నమోదు చేసుకోవాలి. వివరాల కోసం అమరగాని ప్రదీప్ కుమార్‌ను 9441135425 నంబర్లో సంప్రదించవచ్చు.

మీరు పంపిన వివరాల ఆధారంగా, వార్తా కథనాన్ని పూర్తిగా పేరాల రూపంలో కింద ఇస్తున్నాను. మీ సూచనల ప్రకారం ఇంగ్లిష్ అక్షరాలు, 'గారు', 'మరియు' అనే పదాలు వాడకుండా జాగ్రత్తలు తీసుకున్నాను.

# జూపిటర్ హైస్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

**ఆకట్టుకున్న హరిదాసు వేషధారణలు, ముగ్గుల ప్రదర్శన**





**జూలపల్లి, జనవరి 10 (మనసులో మాట):**

జూలపల్లి మండల కేంద్రంలోని జూపిటర్ హైస్కూల్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అందే కుమార్ మాట్లాడుతూ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించడంతో మొదలై, ఉత్తరాయణం ప్రారంభాన్ని ఈ పండుగ సూచిస్తుందన్నారు. ఇది పంటల పండుగని, కొత్త ఆరంభాలకు ప్రతీక అని తెలిపారు. సూర్య-శని అనుబంధం, భగీరథ మహర్షి చరిత్ర, కనుమ నాడు పశువుల పూజ, గంగ స్నానాలు వంటి అనేక పౌరాణిక, సాంస్కృతిక అంశాలు ఇందులో ముడిపడి ఉన్నాయని చెప్పారు. ముఖ్యంగా చెడుపై మంచి సాధించిన విజయానికి, ధర్మానికి ఈ పండుగ నిదర్శనమని పేర్కొన్నారు. వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు, గంగిరెద్దులు, డోలు వాయిద్యాలు, ఎడ్ల బండ్ల నమూనాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. రంగురంగుల ముగ్గులు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడేలా విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణతో హాజరయ్యారు. హరిదాసు వేషధారణలు, డుడు బసవన్నల విన్యాసాలు, ఆటపాటలతో విద్యార్థులు సందడి చేశారు. భోగి మంటలు వేసి ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు సర్కార్ భరోసా

- రూ. 83 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
- విద్యుత్ శాఖ, డీఆర్‌డీఓ ద్వారా అదనపు సాయం
- కొండగట్టు, ధర్మపురిలను టెంపుల్ సిటీ కారిడార్‌గా మారుస్తాం
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్లడి



**గొల్లపెల్లి, జనవరి 10 (మనసులో మాట):**

జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట (కొండగట్టు)లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచింది. ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) ద్వారా మంజూరైన రూ. 83 లక్షల విలువైన చెక్కులను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పంపిణీ చేశారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. లక్షల రూపాయలు అప్పులు చేసి సామాగ్రి తెచ్చుకున్న దుకాణదారులు అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోవడం బాధాకరమని అన్నారు. ఈ ఘటనను తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, జిల్లా అధికారుల ద్వారా సమగ్ర నివేదిక సమర్పించామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం బాధితుల కష్టాలను గుర్తించి వెంటనే స్పందించిందని చెప్పారు. బాధితులను ఆదుకునేందుకు సీఎం సహాయ నిధి నుంచి రూ. 83,12,000, విద్యుత్ సంస్థ నుంచి రూ. 29 లక్షలు, డీఆర్‌డీఓ ద్వారా మరో రూ. 10 లక్షల ఆర్థిక సాయం అందించడం సంతోషకరమని మంత్రి పేర్కొన్నారు. బాధితులు తిరిగి యథావిధిగా వ్యాపారం చేసుకునేలా భవిష్యత్తులోనూ ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

**టెంపుల్ సిటీ కారిడార్**

ఈ ప్రాంత అభివృద్ధిపై మంత్రి కీలక ప్రకటన చేశారు. రాజరాజేశ్వర స్వామి దేవాలయం, కొండగట్టు, ధర్మపురి, కోటిలింగాల ప్రాంతాలను కలుపుతూ 'టెంపుల్ సిటీ కారిడార్'గా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. అలాగే కొండగట్టు గిరి ప్రదక్షిణ మార్గం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని తెలిపారు.

# ఘనంగా ఇందిరాగాంధీ మహిళా మండలి దశాబ్ది ఉత్సవాలు

**పది వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకలు**




**ముఖ్య అతిథిగా కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి**

**సేవా కార్యక్రమాలు, మహిళా సాధికారతపై చర్చ**

**శేరిలింగంపల్లి, జనవరి 10 (మనసులో మాట):**

ఓల్డ్ ఎంఐజి కాలనీలోని ఇందిరాగాంధీ మహిళా మండలి పది వసంతాలు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా 10వ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారతీనగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, లతా మోహన్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మహిళా మండలి సభ్యుల సమక్షంలో అతిథులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సభ్యులు ఆనందోత్సాహాల మధ్య సంబరాలు జరుపుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో భవిష్యత్ కార్యచరణపై చర్చించారు. కాలనీలో చేపట్టబోయే సేవా కార్యక్రమాలు, మహిళా సాధికారత దిశగా తీసుకోవాల్సిన చర్యలు, ప్రభుత్వ పథకాల అమలు తీరుపై కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, లతా మోహన్ గౌడ్ సభ్యులతో మాట్లాడారు. అలాగే రాబోయే సంక్రాంతి సంబరాల నిర్వహణపైనా సమావేశంలో చర్చించారు.

# మున్సిపల్ పోరుకు సై.. బీఫాంలు కేటాయించండి

**జనసేన రాష్ట్ర ఇన్‌చార్జి శంకర్ గౌడ్‌కు వినతి**

**హైదరాబాద్‌లో కలిసిన యువ నాయకుడు చింతల్ సుభాష్**

**జుక్కల్, జనవరి 10 (మనసులో మాట):** రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున పోటీ చేసేందుకు యువత సిద్ధంగా ఉందని, వారికి బీ-ఫాంలు కేటాయించి ప్రోత్సహించాలని జుక్కల్ నియోజకవర్గ యువ నాయకుడు చింతల్ సుభాష్ కోరారు. శనివారం హైదరాబాద్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి శంకర్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి రవిని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పార్టీ పటిష్టతకు యువకులు కృషి చేస్తున్నారని వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు చాలా మంది ఆసక్తిగా ఉన్నారని, అర్హులైన వారికి బీ-ఫాంలు ఇచ్చి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై రాష్ట్ర నాయకులు సానుకూలంగా స్పందించినట్లు సుభాష్ తెలిపారు.





# ప్రభుత్వ ఆసుపత్రిలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**రంగుల ముగ్గులతో ఆకట్టుకున్న వైద్య సిబ్బంది**

**ఉత్సాహంగా సాగిన పోటీలు.. విజేతలకు అభినందనలు**

**పెద్దపల్లి, జనవరి 10 (మనసులో మాట):** పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సంక్రాంతి పండుగ వాతావరణం నెలకొంది. పండుగను పురస్కరించుకుని ఆసుపత్రి ఆవరణలో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో వైద్యులు, నర్సింగ్ ఆఫీసర్లు, పారామెడికల్ సిబ్బంది, సపోర్టింగ్ స్టాఫ్ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆసుపత్రి ఆవరణను రంగురంగుల ముగ్గులతో సుందరంగా తీర్చిదిద్దారు. పోటీల్లో ప్రతిభ కనబరిచి గెలుపొందిన వారిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. అలాగే పోటీలో పాల్గొన్న సిబ్బంది అందరినీ మెచ్చుకున్నారు. నిత్యం వైద్య సేవల్లో బిజీగా ఉండే సిబ్బందికి ఇలాంటి కార్యక్రమాలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని పేర్కొన్నార కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్, ఆర్.ఎం.ఓ డాక్టర్ విజయ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ జమున, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నేడే పెద్దపల్లిలో ముగ్గుల పోటీలు

**బీసీ జేఏసీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు..**

**హాజరుకానున్న మహిళా ఎస్ఐలు**



**పెద్దపల్లి, జనవరి 10 (మనసులో మాట):**

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నేడు (ఆదివారం) ముగ్గుల పోటీలు జరగనున్నాయి. పెద్దపల్లి పట్టణంలోని శాంతినగర్‌లో ఉన్న గీతాంజలి (వికాస్) హైస్కూల్‌లో ఉదయం 10 గంటలకు ఈ పోటీలు ప్రారంభం కానున్నాయి. బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉష నేతృత్వంలో ఈ సంబరాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహిళా పోలీస్ స్టేషన్ ఇన్-చార్జి ఎస్ఐ రవళి, మహిళా ఎస్ఐ రాజమణి హాజరుకానున్నారు. పెద్దపల్లి పట్టణంలోని మహిళలందరూ ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ నల్లవెల్లి శంకర్, మహిళా కన్వీనర్ సిరవేణి స్వప్న, జిల్లా కన్వీనర్లు సతేంద్ర కొమరన్న, కన్న రమేష్, బొల్లం భూమేష్, నార్ల అంజయ్య, ఆసరి రాజయ్య, గంధం శేఖర్, సాగంటి కొండయ్య, సాగంటి లక్ష్మణ్, కోమల్ల ఓదేలు, ఆవుల లక్ష్మయ్య, ఆముదాల అరుణ, అబ్దుల్ మాలిక్ తదితరులు పాల్గొంటారు.

# అట్టహాసంగా మైనంపల్లి జన్మదిన వేడుకలు

- స్వగ్రామం కొర్విపల్లిలో దుర్గామాత సన్నిధిలో సంబరాలు
- మెదక్ నుంచి 2 వేల బైక్‌లతో భారీ ర్యాలీ
- మెడికల్ క్యాంప్, రక్తదానం, అన్నదాన కార్యక్రమాలు
- మెదక్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా: మైనంపల్లి



**చిన్నశంకరంపేట, జనవరి 10 (మనసులో మాట):**

మెదక్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు శనివారం అట్టహాసంగా జరిగాయి. చిన్నశంకరంపేట మండలంలోని తన స్వగ్రామమైన కొర్విపల్లిలో ఉన్న దుర్గామాత ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ సన్నిధిలో గ్రామ ప్రజలు, పార్టీ శ్రేణులు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

### భారీ ర్యాలీ - గజమాలతో స్వాగతం

వేడుకల సందర్భంగా మెదక్ నుంచి పార్టీ శ్రేణులు సుమారు రెండు వేల బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించారు. వేదిక వద్దకు చేరుకున్న మైనంపల్లికి కాంగ్రెస్ నేతలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. వేదికపై ప్రజా గాయకుడు నల్లగొండ గద్దర్ పాడిన పాటలు సభాప్రాంగణాన్ని హోరెత్తించాయి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల మధ్య పుట్టినరోజు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు రుణపడి ఉంటానని, నిరంతరం సేవలందిస్తానని తెలిపారు. దుర్గామాత ఆశీర్వాదం, ఎమ్మెల్యే రోహిత్ రావు సహకారంతో మెదక్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. జన్మదినం సందర్భంగా అన్నదానం నిర్వహించారు. అలాగే ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంప్, రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రోహిత్ రావు, డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకుడు రాజిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మాజీ సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, జిల్లా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా మైనంపల్లి హనుమంతరావు 60వ జన్మదిన వేడుకలు

**నార్సింగిలో కేక్ కట్ చేసి సంబరాలు**

**రాజకీయంగా మరింత ఎదగాలని ఆకాంక్ష**

**నార్సింగి, జనవరి 10 (మనసులో మాట):**

మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలోని స్థానిక ఎస్బీఐ చౌరస్తాలో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హనుమంతరావు 60వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మాజీ టెలికాం బోర్డు సభ్యుడు అంచనూరి రాజేష్, మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి మైనంపల్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మైనంపల్లి హనుమంతరావు జనహృదయ నేత అని కొనియాడారు. ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్, ఫిషర్ మెన్ మండల అధ్యక్షుడు సుధాకర్, జప్తి శివునూరు సర్పంచ్ నర్సింలు, వార్డు సభ్యుడు ఆటో జానీ, మాజీ ఉప సర్పంచ్ రుక్మొద్దీన్, నాయకులు చందు యాదవ్, జహీర్, ప్రభాకర్, మోతీలాల్, యేమీకె రాజు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా శాంతి భద్రతలపై సమన్వయానికి నాంది

**జిల్లా ఎస్పీని కలిసిన ఎమ్మెల్యే తోట, డీసీసీ అధ్యక్షులు మల్లికార్జున్**

**జుక్కల్, జనవరి 10 (మనసులో మాట):**

కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, ఇటీవల జిల్లా డీసీసీ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన ఏలే మల్లికార్జున్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీని శాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుల ఆత్మీయ సత్కారానికి ఎస్పీ రాజేష్ చంద్ర స్పందిస్తూ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు, ప్రజల రక్షణకు పోలీస్ శాఖ పూర్తి నిబద్ధతతో పనిచేస్తుందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి శాంతియుత వాతావరణంలోనే సాధ్యమని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీస్ శాఖతో సమన్వయం మరింత బలోపేతం కావాలని సూచించారు. ప్రజల భద్రతే కాంగ్రెస్ పార్టీ ప్రథమ లక్ష్యమని, ఇందుకోసం పోలీస్ శాఖకు తమ సంపూర్ణ సహకారం ఉంటుందని డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ స్పష్టం చేశారు.

# మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**ఉమ్మడి జిల్లా నేతలకు దిశానిర్దేశం..**

**సమావేశంలో పాల్గొన్న జుక్కల్ మాజీ ఎమ్మెల్యే షిండే**

**జుక్కల్, జనవరి 10 (మనసులో మాట):**

రాబోయే మున్సిపల్ ఎన్నికలకు సంసిద్ధం కావాలని, ఇందుకోసం క్షేత్రస్థాయిలో క్యాడర్‌ను సన్నద్ధం చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. శనివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నేతలతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మాజీ మంత్రి హరీష్ రావుతో కలిసి నిర్వహించిన ఈ భేటీలో మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల సన్నద్ధతపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ గడిచిన సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుదారులు అధికార పార్టీకి గట్టి పోటీ ఇచ్చారని, అనేక చోట్ల విజయం సాధించారని గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో రానున్న మున్సిపల్ ఎన్నికల్లోనూ ఐక్యంగా పోరాడి సత్తా చాటాలని పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణుల్లో ఆత్మవిశ్వాసం నింపేలా నేతలు పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండేతో పాటు కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల పార్టీ అధ్యక్షులు ముజీబొద్దీన్, జీవన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు కేఆర్ సురేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గంప గోవర్ధన్, బాజిరెడ్డి గోవర్ధన్, బిగాల గణేష్ గుప్తా, షకీల్, జాజాల సురేందర్, మాజీ ఎమ్మెల్సీ గంగాధర్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ జుబేర్ తదితరులు పాల్గొన్నారు.



# నీటిపై వివేకానందుడి రూపం..

**అబ్బురపరుస్తున్న మద్నూర్ కళాకారుడు**



**జుక్కల్, జనవరి 10 (మనసులో మాట):**

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలో ఒక యువ కళాకారుడు తన అద్భుత ప్రదర్శనతో అందరినీ ఆకర్షిస్తున్నారు. మద్నూర్ మండల కేంద్రానికి చెందిన కె.పండరి అనే యువకుడు ఈ నెల 12న జరగనున్న స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని వినూత్నంగా నివాళి అర్పించారు. నీటిపై స్వామి వివేకానందుడి చిత్రపటాన్ని పండరి అత్యంత సుందరంగా చిత్రించారు. కుంచెతో కాగితంపై కాకుండా నీటిపై ఆయన బొమ్మ వేయడం చూపరులను విశేషంగా ఆకట్టుకుంటోంది. పండరి ప్రతిభను చూసి మండల ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. పండుగలు, ప్రత్యేక దినాల్లో ఇలాంటి వైవిధ్యమైన చిత్రాలు వేయడం పండరికి అలవాటని, తన కళతో అందరినీ అలరిస్తుంటారని స్థానికులు పేర్కొన్నారు.

# అడవుల సంరక్షణతోనే మానవాళి మనుగడ

**నిప్పు పెడితే భవిష్యత్ తరాలకు ముప్పు..**

**గజ్వేల్ అటవీ అధికారి పవన్ కుమార్ హెచ్చరిక**



**గజ్వేల్, జనవరి 10 (మనసులో మాట):**

అడవుల సంరక్షణతోనే మానవాళి మనుగడ సాధ్యమని గజ్వేల్ అటవీ అధికారి పవన్ కుమార్ స్పష్టం చేశారు. అడవుల సంరక్షణ ఆవశ్యకతను వివరిస్తూ శనివారం కోమటి బండతో పాటు పలు గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై యువత, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. అడవుల రక్షణలో అటవీ శాఖకు ప్రజలు సహకరించాలని కోరారు. ముఖ్యంగా వివిధ కారణాలతో అడవులకు నిప్పు పెట్టడం వల్ల కలిగే అనర్థాలను ఆయన వివరించారు. అడవులను కాల్చడం వల్ల భవిష్యత్ తరాలకు ముప్పు వాటిల్లడమే కాకుండా, అడవుల్లో నివసించే అరుదైన జంతుజాలం, పక్షులు, క్రిమికీటకాలు మృత్యువాత పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమీప గ్రామాల ప్రజలు చెత్తాచెదారానికి నిప్పు పెట్టవద్దని, బీడీలు, సిగరెట్లు ఆర్పకుండా అడవుల్లో పడేయకూడదని హితవు పలికారు. అడవుల్లో మంటలు వ్యాపించకుండా శాఖాపరంగా ఫైర్ లైన్లు ఏర్పాటు చేస్తున్నామని, ఎక్కడైనా ప్రమాదాలు జరిగితే వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. అటవీ ప్రాంతాల్లో సంఘవిద్రోహ శక్తుల కార్యకలాపాలకు అవకాశం ఇవ్వొద్దని హెచ్చరించారు. అటవీ ప్రాంతాలపై అధికారుల నిరంతర నిఘా కొనసాగుతుందని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని మెరుగైన వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు. అలాగే సంక్రాంతి పండగ సందర్భంగా గాలిపటాలు ఎగురవేసేటప్పుడు నిషేధిత చైనా మాంజాను వినియోగించవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఎర్రజెండాలతో ఎరుపెక్కిన పెద్దపల్లి

- కేంద్రంపై నిప్పులు చెరిగిన చాడ వెంకటరెడ్డి
- ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తున్నారని ఆగ్రహం
- ఖమ్మం శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేయాలని పిలుపు



**పెద్దపల్లి, జనవరి 10 (మనసులో మాట):**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాల వేళ పెద్దపల్లి పట్టణం ఎర్రజెండాలతో ఎరుపెక్కింది. సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం నేతృత్వంలో స్థానిక జూనియర్ కళాశాల మైదానం నుంచి వందలాది మంది కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిరి ఫంక్షన్ హాల్‌లో సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఐ మాజీ ఎమ్మెల్యే, జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేన శంకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ.. భారత గడ్డపై సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ఉత్సవాలు జరిగాయని తెలిపారు. ఈ ఉత్సవాల ముగింపు బహిరంగ సభను జనవరి 18న ఖమ్మంలో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సభకు జిల్లాలోని పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాలు, ప్రజలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాటి స్వాతంత్ర్య పోరాటం నుంచి నేటి వరకు ప్రజా సమస్యలపై కమ్యూనిస్టులదే ప్రధాన పాత్ర అని గుర్తుచేశారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం.. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర పన్నుతోందని చాడ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో 90 శాతం నిధులు కేంద్రం ఇస్తుండగా, ఇప్పుడు దాన్ని 60 శాతానికి కుదించి మిగతా 40 శాతం భారాన్ని రాష్ట్రాలపై మోపుతోందని విమర్శించారు. కార్మికుల హక్కులను కాలరాస్తూ 44 చట్టాలను 4 కోడ్లుగా మార్చి కార్పొరేట్లకు ఊడిగం చేస్తోందని మండిపడ్డారు. 'ఆపరేషన్ కగారి' పేరుతో మావోయిస్టుల ఏరివేత సాకుతో ఆదివాసీలను చంపుతున్నారని, అర్బన్ నక్సల్స్ పేరుతో హక్కుల కార్యకర్తలను అణచివేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసీ వంటి వాటిని ప్రైవేటు పరం చేస్తున్నారని దుయ్యబట్టారు. సిపిఐకి పూర్వ వైభవం తెచ్చేలా ఖమ్మం సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, రాష్ట్ర సమితి సభ్యులు గౌతమ్ గోవర్ధన్, గోసిక మోహన్, జిల్లా కార్యవర్గ సభ్యులు కె. కనకరాజు, తాళ్లపల్లి మల్లయ్య, కడారి సునీల్, మడ్డి ఎల్లయ్య, మార్కపురి సూర్య, తాళ్లపల్లి లక్ష్మణ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పూసాల రమేష్, బాలసాని లెనిన్, రేణిగుంట్ల ప్రీతం, ఆరేపల్లి మానస్, కల్లేపల్లి నవీన్, కన్నం లక్ష్మీనారాయణ, మాటేటి శంకర్, శనిగరపు చంద్రశేఖర్, రాజారత్నం, ఆసాల రమ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సోమనాథ్ స్వాభిమాన పర్వం.. బెజ్జంకిలో బీజేపీ ప్రత్యేక పూజలు

**వేల ఏళ్ల చరిత్రకు, సహనానికి నిదర్శనం సోమనాథ్ ఆలయం: బీజేపీ నేతలు**



**బెజ్జంకి, జనవరి 10 (మనసులో మాట):**

సోమనాథ్ స్వాభిమాన పర్వం పురస్కరించుకుని బెజ్జంకి మండల కేంద్రంలోని శివాలయంలో శనివారం భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో ఒకటైన సోమనాథ్ ఆలయంపై 1026లో గజినీ మహ్మద్ దాడి చేసి కూల్చివేశారని, ఆ అనాగరిక దండయాత్ర జరిగి 2026 నాటికి వెయ్యి సంవత్సరాలు పూర్తవుతుందని గుర్తుచేశారు. భారతీయ నాగరికతకు చిహ్నమైన సోమనాథ్ ఆలయం, గత వెయ్యి సంవత్సరాలుగా ఎన్నో దాడులను తట్టుకొని సహనంతో పునరుజ్జీవనం పొంది నిలబడడాన్ని స్మరించుకుంటూ ఈ ఏడాదిని 'సోమనాథ్ స్వాభిమాన పర్వం'గా జరుపుకుంటున్నట్లు బీజేపీ నేతలు తెలిపారు. ఇందులో భాగంగా గ్రామంలోని పురాతన శివాలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకం, అర్చనలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు బోయినపల్లి వరుణ్ కుమార్, రావుల రాజిరెడ్డి, శంకర్, ఎంబారి రాజేందర్, రేవోజు సాయి, సందిరి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాశీపూర్‌లో పారిశుద్ధ్య పనులకు శ్రీకారం

**పనులను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ షాపురం కృష్ణ గౌడ్**

**గ్రామాభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని వెల్లడి**



**సంగారెడ్డి, జనవరి 10 (మనసులో మాట):**

సంగారెడ్డి జిల్లా కంది మండలంలోని కాశీపూర్ గ్రామంలో పారిశుద్ధ్య పనులను గ్రామ సర్పంచ్ షాపురం కృష్ణ గౌడ్ శనివారం స్వయంగా ప్రారంభించారు. గ్రామంలో పరిశుభ్రతకు పెద్దపీట వేస్తూ డ్రైనేజీలను శుభ్రం చేయడం, చెత్త తొలగింపు వంటి కార్యక్రమాలను ఆయన దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. పరిశుభ్రమైన వాతావరణంతోనే ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని, అందుకే పారిశుద్ధ్య పనులకు నిరంతర ప్రాధాన్యత ఇస్తామని వెల్లడించారు. గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అన్ని వర్గాల ప్రజల సహకారం అవసరమని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు జన్మదిన సంబరాలు

**చిన్నకోడూరులో కేక్ కట్ చేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మీసం మహేందర్**

**నాయకమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు.. కార్యకర్తల కోలాహలం**



**చిన్నకోడూరు, జనవరి 10 (మనసులో మాట):**

మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హన్మంతరావు జన్మదిన వేడుకలను చిన్నకోడూరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మీసం మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్థానిక నాయకమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మైనంపల్లి హన్మంతరావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని కార్యకర్తలు అమ్మవారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా మీసం మహేందర్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం ప్రతి క్షణం పరితపించే నాయకుడు మైనంపల్లి అని కొనియాడారు. ఆయన ప్రజలకు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, మండల ఉపాధ్యక్షులు సందబోయిన పర్శ రాములు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొమ్ము ప్రశాంత్, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాకాల భూపతి రెడ్డి, మైనారిటీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సలీం, ఎస్సీ సెల్ మండల మాజీ అధ్యక్షుడు నముండ్ల వినోద్ పాల్గొన్నారు. అలాగే యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఉడుత జయంత్, మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టిపర్తి చందు, మంద శ్రీకాంత్, నక్క రాజు, గాడిచర్ల యాదగిరి, మధు, మండల తిరుపతి రెడ్డి, భాస్కర్, రామకృష్ణ, వడ్లూరి అశోక్, ఆర్టీసీ శ్రీనివాస్, మల్లేశం, నాగరాజు, లహరి, ముత్యం, లక్ష్మి తదితరులు హాజరయ్యారు.





# కన్నుల పండువగా రంగనాథ స్వామి కళ్యాణం

- ఎర్రచీరల్లో మహిళల సందడి.. భక్తిశ్రద్ధలతో శోభాయాత్ర

**మనసులో మాట - సిద్దిపేట**

సిద్దిపేట పట్టణంలోని గణేష్ నగర్‌లో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. స్థానిక ప్రసన్న ఆంజనేయ స్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోవిందా రంగనాథ స్వామి కళ్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యంలో భాగంగా మహిళా గోష్టి సభ్యులు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సారె సమర్పించారు. కళ్యాణోత్సవాన్ని పురస్కరించుకుని పాత వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి గణేష్ నగర్ హనుమాన్ దేవాలయం వరకు భారీ శోభాయాత్రను నిర్వహించారు. ఈ ఊరేగింపులో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి సారె, ప్రసాదాలను మోసుకుంటూ భక్తిభావంతో నడిచారు. వీధులన్నీ గోవింద నామస్మరణతో మార్మోగిపోగా ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ముఖ్యంగా ఈ శోభాయాత్రలో మహిళలందరూ ఒకే రకమైన ఎర్రటి రంగు చీరలు ధరించి పాల్గొనడం చూపరులను, భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. భక్తి, సంప్రదాయం, సామూహిక ఐక్యతకు ఈ వేడుక ప్రతీకగా నిలిచిందని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు స్వామివారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు, సభ్యులతో పాటు అశేష సంఖ్యలో భక్తులు ఈ వేడుకలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని, గోవిందా రంగనాథ స్వామి కృపకు పాత్రులయ్యారు.

# అస్మిత యోగా పోటీలకు సిద్దిపేట క్రీడాకారుల పయనం



- హైదరాబాద్ తరలివెళ్లిన జట్టు.. ఘనంగా వీడ్కోలు పలికిన జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు
- పతకాలు సాధించి రావాలని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నిమ్మ శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్ష

**మనసులో మాట - సిద్దిపేట**

హైదరాబాద్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వేదికగా ఈ నెల 11 నుంచి 13వ తేదీ వరకు అస్మిత సౌత్ ఇండియా యోగా పోటీలు జరగనున్నాయి. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయ్) ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. ఇందులో పాల్గొనేందుకు సిద్దిపేట జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ క్రీడాకారులు శనివారం హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు. మహిళా క్రీడాకారులను ప్రోత్సహించడం, గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులను గుర్తించి జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా 'అస్మిత' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

సిద్దిపేట జిల్లా నుంచి ఈ పోటీల్లో పలువురు క్రీడాకారులు తమ ప్రతిభను చాటనున్నారు. అండర్-18 ట్రెడిషనల్ విభాగంలో అశ్విత, యామిని పాల్గొంటున్నారు. అండర్-18 రిథమిక్ యోగాసన విభాగంలో నారాయణరావుపేట పాఠశాలకు చెందిన విద్యార్థినులు జిల్లెల్ల లిఖిత, జిల్లెల్ల సిరి, సీనియర్ రిథమిక్ యోగాసన విభాగంలో ఆకారం మనిషా, గుంటపల్లి పూజిత పోటీపడనున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరి, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల నుంచి క్రీడాకారులు ఈ పోటీలకు హాజరవుతున్నారు. ఈ పోటీలకు కాంపిటీషన్ డైరెక్టర్‌గా తోట సతీష్, జాతీయ స్థాయి జడ్జిగా సంధ్య వ్యవహరించనున్నారు.

హైదరాబాద్ వెళ్తున్న క్రీడాకారులకు సిద్దిపేట జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు తోట అశోక్, ప్రధాన కార్యదర్శి నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, కోచ్ నరేష్ తదితరులు ఘనంగా వీడ్కోలు పలికారు. పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్రానికి పతకాలు సాధించి రావాలని వారు ఆకాంక్షించారు.

# సదాశివపేట ప్రజలకు ఇళ్ల స్థలాలే నా పదేళ్ల కల

- సిద్ధాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల స్థలాలను పరిశీలించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు జగ్గారెడ్డి
- రెండు నెలల్లో అర్హులందరికీ స్థలాలు పంపిణీ చేస్తామని హామీ



**సంగారెడ్డి, జనవరి 10 (మనసులో మాట):**

సదాశివపేట ప్రజలకు ఇళ్ల స్థలాలు అందించడం కన్నా మించిన ఆనందం తనకు లేదని, ఈ రోజు కోసం తాను పదేళ్లుగా ఎదురుచూస్తున్నానని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి స్పష్టం చేశారు. సదాశివపేట పట్టణంలో ఇంటి జాగా లేని ప్రతి పేద కుటుంబానికి ఇళ్ల స్థలాలు అందించే పూర్తి బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. సిద్ధాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల స్థలాలను పరిశీలించిన అనంతరం ఆయన ఇంటి స్థలం లేని పేదలతో ముఖాముఖి నిర్వహించారు.

ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ గతంలో జరిగిన పరిణామాలను వివరించారు. 2013లో ఉమ్మడి రాష్ట్రంలో సదాశివపేట పేదలకు 182 ఎకరాల్లో ఇళ్ల స్థలాలు కేటాయించామని, భూమి ఇచ్చిన రైతులకు కూడా ప్లాట్లు ఇచ్చామని గుర్తుచేశారు. అయితే 2014లో అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వం పోలీసులతో బెదిరింపులకు పాల్పడిందని ఆరోపించారు. 180 ఎకరాల్లో 52 ఎకరాలను డబుల్ బెడ్‌రూం ఇళ్లకు కేటాయించి కేవలం 320 మందికే లబ్ధి చేకూర్చారని, అదే స్థలంలో రెండు వేల మందికి పైగా పేదలకు 80 గజాల చొప్పున స్థలాలు ఇవ్వవచ్చని విమర్శించారు. ప్రస్తుతం మిగిలిన భూమిలో పాఠశాల, దవాఖాన, ప్రార్థనా మందిరాలకు పోను 36 ఎకరాలు అందుబాటులో ఉన్నాయని, ఇందులో 2011 మందికి ఇళ్ల స్థలాలు కేటాయించే అవకాశం ఉందని తెలిపారు. మిగిలిన వారికి అవసరమైతే మరో 100 ఎకరాల భూమిని సమీకరిస్తామని చెప్పారు.

గతంలో సర్టిఫికెట్లు ఉన్నవారికి, సొంత ఇల్లు లేనివారికే మొదటి ప్రాధాన్యం ఇస్తామని, స్థలం ఉన్నవారికి సిఫారసు చేయనని కలెక్టర్‌కు చెప్పినట్లు వెల్లడించారు. ఈ ప్రాంతంలో రోడ్లు, విద్యుత్ వంటి మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు. పట్టణంలో సొంత స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు ఈ నెల 20 తర్వాత మున్సిపల్ కమిషనర్‌కు దరఖాస్తు చేయాలని సూచించారు. పదేళ్లుగా ఎదురు చూస్తున్న ఇళ్ల స్థలాలు రెండు నెలల్లో అందుతాయని, ఇదే ప్రాంతంలో స్థలాలు ఇచ్చి అందరితో కలిసి భోజనం చేస్తానని జగ్గారెడ్డి ఉద్వేగంగా మాట్లాడారు.

# ముబారక్‌పూర్ తాగునీటి సమస్య పరిష్కరించండి

- సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్‌కు సర్పంచ్ వినతి
- మంజీరా చెంతనే ఉన్నా నీళ్లు లేవని ఆవేదన.. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే



**సంగారెడ్డి, జనవరి 10 (మనసులో మాట):**

సదాశివపేట మండలం ముబారక్‌పూర్ గ్రామంలో తీవ్రంగా ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ గ్రామ సర్పంచ్, గ్రామస్తులు సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్‌ను కలిశారు. ఈ మేరకు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంజీరా నది గ్రామానికి అత్యంత సమీపంలోనే ఉన్నప్పటికీ, తమకు మాత్రం తాగడానికి నీళ్లు అందడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. నీటి సమస్యతో పాటు గ్రామంలో అంతర్గత డ్రైనేజీ నిర్మాణం, సిసి రోడ్ల సౌకర్యం కల్పించాలని కోరారు. గ్రామస్తుల వినతిపై ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సానుకూలంగా స్పందించారు. గ్రామాల అభివృద్ధికి తన పూర్తి మద్దతు, సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

## రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా

# కవ్వంపల్లికి నీరాజనం

**బెజ్జంకి క్రాసింగ్ వద్ద ఘన స్వాగతం.. భారీ గజమాలతో సత్కారం**



**బెజ్జంకి, జనవరి 10 (మనసులో మాట):**

మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా నియమితులైన తర్వాత తొలిసారిగా జిల్లాకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనకు బెజ్జంకి క్రాసింగ్ వద్ద కాంగ్రెస్ శ్రేణులు బ్రహ్మరథం పట్టారు. బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. టపాసులు కాల్చి సంబరాలు జరుపుకుంటూ భారీ గజమాలతో కవ్వంపల్లిని సత్కరించారు.

ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలకు కృతజ్ఞతలు తెలిపారు. తనను రాజకీయంగా ఆది నుంచి ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు, మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి ఎస్సీలే వెన్నెముక అని, వారిని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతోనే అధిష్టానం తనకు ఈ పదవిని కట్టబెట్టిందని పేర్కొన్నారు. తన రాక సందర్భంగా ఇంతటి ఘన స్వాగతం పలికిన ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటానని తెలిపారు.

స్వాగత కార్యక్రమం అనంతరం బెజ్జంకి నుంచి కరీంనగర్ వరకు కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, బెజ్జంకి ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలివేరి శ్రీనివాస్ రెడ్డి, పలువురు సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీదే విజయం

**కష్టపడిన వారికి తగిన న్యాయం: ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్**



**మనసులో మాట-ఆదిలాబాద్**

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయ డంకా మోగిస్తుందని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ ధీమా వ్యక్తం చేశారు. జిల్లా పార్టీ కార్యాలయంలో ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్, బిజెపి జిల్లా అధ్యక్షులు పతంగి బ్రహ్మానందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు తగిన న్యాయం జరుగుతుందని ఎంపీ నగేష్ హామీ ఇచ్చారు. మున్సిపాలిటీ పరిధిలో బిజెపి బలంగా ఉందని, కార్యకర్తలంతా సమిష్టిగా కృషి చేసి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. మున్సిపాలిటీని కైవసం చేసుకునే దిశగా అందరూ పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటిపల్లి గంగాధర్ రావు, నాయకులు కనపర్తి చంద్రకాంత్, బొండ్ల వెంకటస్వామి, ఇతర జిల్లా పదాధికారులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**విద్య, ఉపాధి రంగాల్లో యువత రాణించాలని సూచన**



**సంగారెడ్డి, జనవరి 10 (మనసులో మాట):**

సంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ ఆవిష్కరించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పద్మశాలి సంఘం నేతలతో కలిసి ఆయన ఈ క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంఘం ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. యువతను ప్రోత్సహిస్తూ విద్య, ఉపాధి రంగాల్లో వారు మరింత పురోగతి సాధించేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లో సిద్దిపేట సత్తా

- జాతీయ స్థాయికి మూడు, సౌత్ ఇండియాకు రెండు ప్రాజెక్టులు
- ఎంపిక విజేతలను సత్కరించిన ఎమ్మెల్యే వెంకట రమణ రెడ్డి, ఎమ్మెల్సీ అంజి రెడ్డి

**మనసులో మాట- సిద్దిపేట**

రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో సిద్దిపేట జిల్లా విద్యార్థులు మరోసారి తమ మేధస్సుతో ప్రభంజనం సృష్టించారు. కామారెడ్డి జిల్లా వేదికగా జరిగిన 53వ రాజ్యస్తరీయ బాల్ వైజ్ఞానిక ప్రదర్శన (2025ఉ26), ఇన్‌స్పైర్‌ఉమనక్ 2024 పోటీల్లో జిల్లాకు చెందిన విద్యార్థులు అద్భుత విజయాలు నమోదు చేశారు. సిద్దిపేట జిల్లా నుంచి మొత్తం 19 ఇన్‌స్పైర్ ప్రదర్శనలు, 14 సైన్స్ ఫెయిర్ ప్రాజెక్టులు, ఒక టీచర్ ఎగ్జిబిట్ పాల్గొనగా, అందులో మూడు ప్రాజెక్టులు జాతీయ స్థాయికి ఎంపిక కావడం విశేషం. అలాగే మరో రెండు ప్రదర్శనలు దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికై జిల్లా కీర్తిని ఇనుమడింపజేశాయి.

జాతీయ స్థాయికి ఎంపికైన వారిలో దామరకుంట ఉన్నత పాఠశాల విద్యార్థిని సింధూజ (గైడ్ టీచర్ చిన్న బ్రహ్మయ్య), అహమ్మదిపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థి భాను ప్రసాద్ (గైడ్ టీచర్ హాఫీస్), జాలిగామా ఉన్నత పాఠశాల విద్యార్థిని సలోమి నాయక్ (గైడ్ టీచర్ నర్సింలు) రూపొందించిన ప్రదర్శనలు ఉన్నాయి. వీరు తమ ప్రతిభతో న్యాయనిర్ణేతలను మెప్పించి జాతీయ స్థాయికి అర్హత సాధించారు. అలాగే దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనకు బేగంపేట ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు ధార ప్రభాకర్ రూపొందించిన టీచర్ ఎగ్జిబిట్ ఎంపికైంది. దీంతోపాటు రాయపోల్ ఉన్నత పాఠశాల విద్యార్థి నిశాంత్ రెడ్డి (గైడ్ టీచర్ స్వాతి) రూపొందించిన ప్రాజెక్టు కూడా సౌత్ ఇండియా స్థాయికి ఎంపికైంది.

రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో సత్తా చాటిన విద్యార్థులను, వారికి సహకరించిన ఉపాధ్యాయులను స్థానిక ఎమ్మెల్యే వెంకట రమణ రెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజి రెడ్డి ఘనంగా సత్కరించారు. విజేతలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజి రెడ్డి చేతుల మీదుగా గైడ్ టీచర్ బ్రహ్మయ్య, విద్యార్థిని సింధూజ ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి కల్లేపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల కృషిని కొనియాడారు. జాతీయ స్థాయిలోనూ ఇదే స్ఫూర్తితో రాణించి జిల్లాకు మరింత పేరు తేవాలని ఆకాంక్షించారు. సిద్దిపేట జిల్లా విద్యార్థుల ఈ ఘన విజయం జిల్లాకు గర్వకారణమని పలువురు విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేశారు.

# యాదగిరిగుట్టలో 'మాస్' శిక్షణ శిబిరం



- బీసీల రాజకీయ చైతన్యమే లక్ష్యం: జాజుల శ్రీనివాస్ గౌడ్

**చిన్నకోడూరు, జనవరి 10 (మనసులో మాట):**

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవాలయం పద్మశాలి సత్రం వేదికగా 'మన ఆలోచన సాధన సమితి' (మాస్) ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు శిక్షణ శిబిరం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శులు ప్రభు రాజు గంగపుత్ర, గుడిసె ప్రభు గంగపుత్ర, వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై బీసీల రాజకీయ చైతన్యం, నాయకత్వ వికాసంపై సందేశం ఇచ్చారు. బీసీలు రాజకీయంగా ఎదిగేలా మాస్ సంస్థ ప్రత్యక్షంగా కృషి చేస్తోందని పేర్కొంటూ కటకం నర్సింగ్ రావును ఆయన ప్రశంసించారు.

కటకం నర్సింగ్ రావు ఆహ్వానం మేరకు తిలక్‌నగర్ అంబర్‌పేటకు చెందిన శ్రీ గంగగౌరీశ్వర భజన మండలి సభ్యులు ఈ కార్యక్రమానికి విచ్చేశారు. భజన గానగంధర్వ పూస నరసింహ్మ బెస్త నేతృత్వంలో బృందం ఆలపించిన భక్తి కీర్తనలతో ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. మాస్ అధ్యక్షులు కటకం సుప్రియ, నర్సింగ్ రావు స్వయంగా హరినామ, శివనామ కీర్తనలు పాడగా, రాష్ట్ర ఉపాధ్యక్షులు పతంగి విఠలయ్య గౌడ్ హార్మోనియం వాయిస్తూ భక్తి గీతాలు ఆలపించి సభ్యులను అలరించారు. అనంతరం భజన బృందం కళాకారులను, డోలక్ వాయిద్యం అందించిన కాపరవేని లింగంను నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. శిబిరంలో పాల్గొన్న ప్రతి బీసీ నాయకుడికి ఈ సందర్భంగా ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంగిలపల్లి శంకర్ గంగపుత్ర, నర్సింగ్ గంగపుత్ర, శ్రీకాంత్, గుండు వెంకటేష్, ఇతర రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సింగరేణి ఎస్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

- డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం. తిరుమల రావు
- శ్రీరాంపూర్ ఏరియాలో ఘనంగా సింగరేణి ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కేంద్ర కమిటీ సమావేశం
- నూతన సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా కేటీకే ఓసీ-2 ప్రాజెక్ట్ ఆఫీసర్ వాసం బిక్షమయ్య ఏకగ్రీవ ఎన్నిక



**జైపూర్, జనవరి 10 (మనసులో మాట):**

సింగరేణి ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కేంద్ర కమిటీ సమావేశం శ్రీరాంపూర్ ఏరియాలోని సిసి-ఎస్సి ఓఏ క్లబ్‌లో గురువారం అట్టహాసంగా జరిగింది. శ్రీరాంపూర్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరేణి డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం. తిరుమల రావు, విశిష్ట అతిథిగా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ హాజరయ్యారు. వేదిక వద్దకు చేరుకున్న డైరెక్టర్ తిరుమల రావుకు ఉద్యోగులు పూలవర్షం కురిపిస్తూ, నినాదాలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, గిరిజన హక్కుల పోరాట యోధులు సంత్ సేవలాల్, కొమరం భీం చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

అనంతరం జరిగిన కేంద్ర కమిటీ సమావేశంలో సింగరేణి వ్యాప్తంగా గిరిజన ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఆర్ఓఆర్ అంశం, సంఘం బలోపేతం వంటి కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. గిరిజన ఉద్యోగుల సమస్యలపై త్వరలోనే మేనేజ్‌మెంట్‌తో ప్రత్యేక రివ్యూ సమావేశం ఏర్పాటు చేయిస్తామని సంఘం అధ్యక్షులు ధారావత్ పంతులు వెల్లడించారు. గతంలో సంఘం సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా ఉన్న తిరుమల రావు డైరెక్టర్‌గా పదోన్నతి పొందడంతో ఆ స్థానం ఖాళీ అయ్యింది. ఈ సమావేశంలో నూతన సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా భూపాలపల్లి ఏరియా కేటీకే ఓసీ-2 ప్రాజెక్ట్ ఆఫీసర్ వాసం బిక్షమయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే సెంట్రల్ కమిటీ ట్రెజరర్‌గా కార్పొరేట్ ఆఫీస్ సోలార్ ఎనర్జీ డిపార్ట్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈ అండ్ ఎం) తేజావత్ వీరన్న, జాయింట్ ట్రెజరర్‌గా ఇల్లందు ఏరియా సర్వే మజ్దూర్ సురేష్ ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ గిరిజన ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. సింగరేణి సంస్థ గిరిజన ఉద్యోగుల సంక్షేమానికి, వారి అభివృద్ధికి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని డైరెక్టర్ తిరుమల రావు స్పష్టం చేశారు. అనంతరం డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం. తిరుమల రావును, నూతనంగా ఎన్నికైన సెంట్రల్ కమిటీ సభ్యులను గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ అధ్యక్షులు ధారావత్ పంతులు, జనరల్ సెక్రటరీ భూక్య నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోత్ దశరథ్, వైస్ ప్రెసిడెంట్ ఆంగోత్ భాస్కరరావు, ఎస్సీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అంతోటి నాగేశ్వరరావు, డిప్యూటీ జనరల్ సెక్రటరీ ధరావత్ రాజేష్, రీజనల్ జాయింట్ సెక్రటరీ వెంకటయ్య, నూతన లైజన్ ఆఫీసర్లు రాథోడ్ గుండె రావు, మోహన్, బాబు, ఇతర గిరిజన ఉద్యోగులు పాల్గొన్నారు.



## చరిత్ర సృష్టించిన హర్మన్‌ప్రీత్

ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ చరిత్ర సృష్టించింది. మహిళల ప్రీమియర్ లీగ్ చరిత్రలో అత్యధిక పరుగులు బాదిన భారత క్రికెటర్‌గా నిలిచింది. తాజాగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో 20 పరుగులు చేసిన హర్మన్ ఈ రికార్డు సాధించింది. ఈ క్రమంలోనే యంగ్ బ్యాటర్ షఫాలీ వర్మను హర్మన్ అధిగమించింది.నవీ ముంబయి వేదికగా ముంబయి- ఆర్సీబీ మ్యాచ్‌తో ఈ ఎడిషన్ డబ్ల్యూపీఎల్ షురూ అయ్యింది. ఈ మ్యాచ్‌లో ముంబయి తొలుత బ్యాటింగ్‌కు దిగింది. ఇందులో హర్మన్ దూకుడుగా ఆడే క్రమంలో 20 పరుగులకు పెవిలియన్ చేరింది. అయితే అంతకంటే ముందే 15 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద హర్మన్ ఈ ఘనత అందుకుంది. దీంతో హర్మన్ (871 పరుగులు) డబ్ల్యూపీఎల్‌లో అత్యధిక పరుగుల సాధించిన భారత క్రికెటర్‌గా నిలిచింది. ఆమె తర్వాత దిల్లీ క్యాపిటల్స్ బ్యాటర్ షఫాలీ వర్మ (865 పరుగులు) రెండో స్థానంలో కొనసాగుతోంది.కాగా, 2023లో డబ్ల్యూపీఎల్ ప్రారంభమైంది. ఇందులో హర్మన్ ఇప్పటిదాకా 28 మ్యాచ్‌ల్లో 39.59 సగటుతో 871 పరుగులు చేసింది. ఇందులో 8 హాఫ్ సెంచరీలు నమోదు చేసింది. 95 పరుగులు అత్యధిక స్కోర్‌గా ఉంది. అటు షఫాలీ వర్మ 27 మ్యాచ్‌ల్లో 36 సగటుతో 865 పరుగులు చేసింది. ఇందులో ఆరు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అయితే ఓవరాల్‌గా ఈ టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన లిస్టులో నాట్ సీవర్ టాప్‌లో ఉంది. ఆమె 30 మ్యాచ్‌ల్లో 1031 పరుగులు చేసింది. అలాగే ఈ టోర్నీలో ఇప్పటిదాకా 1000 రన్స్ మార్క్ అందుకున్న ఏకైక క్రికెటర్ కూడా నాట్ సీవరే. ఇదే మ్యాచ్‌లో ఆర్సీబీ బౌలర్ లారెన్ బెల్ కూడా అరుదైన ఘనత సాధించింది. బుల్లెట్‌లాంటి బంతులతో ప్రత్యర్థిని ఇబ్బంది పెట్టడంలో సక్సెస్ అయ్యింది. ఆమె నాలుగు ఓవర్ల స్పెల్‌లో 3.50 ఎకనామీతో 14 పరుగులే ఇచ్చి 1 వికెట్ తీసుకుంది. ఇందులో ఒక మెయిడెన్ కూడా ఉండడం విశేషం. అలాగే తన స్పెల్‌లో ఏకంగా 19 బంతులను డాట్ బాల్స్‌గా మలిచింది. ఈ క్రమంలోనే లారెల్ అద్భుత ఘతన అందుకుంది. మహిళల ప్రీమియర్ లీగ్ చరిత్రలో ఒక ఇన్నింగ్స్‌లో అత్యధిక డాట్ బాల్స్ వేసిన రెండో బౌలర్‌గా నిలిచింది. అయితే ఈ రికార్డు షబ్నిమ్ ఇస్మాయిల్ పేరిట ఉంది. ముంబయి ఇండియన్స్ తరపున ఇస్మాయిల్ సింగిల్ ఇన్నింగ్స్‌లో 20 బంతులను డాట్ బాల్స్‌గా మలిచింది. ఇక మ్యాచ్‌విషయానికొస్తే, ఆర్సీబీ ఉత్కంఠ విజయం అందుకుంది. 155 పరుగుల లక్ష్యాన్ని ఆర్సీబీ 7 వికెట్ల నష్టానికి ఓవర్లన్నీ (20) ఆడి అందుకుంది. ముఖ్యంగా ఆఖరి ఓవర్లో 18 పరుగులు చేయాల్సిన దశలో నదైన్ డి క్లెర్క్ (63లి పరుగులు) అద్భుతంగా పోరాడింది. తొలి రెండు బంతులు డాట్ ఆడినా, ఆ తర్వాత నాలుగు బంతులకు వరుసగా 6,4,6,4 బాది ఆర్సీబీకి అద్భుతమైన విజయం అందించింది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన ముంబయి 20 ఓవర్లలో 154-6 స్కోర్ చేసింది. సజీవన్ సజన (45 పరుగులు, 25 బంతుల్లో), నికొలే కేరీ (40 పరుగులు) రాణించారు.




## ఇండియాలో బంగ్లాదేశ్ ఆడాల్సిందే

వచ్చే నెలలో ప్రారంభం కానున్న టీ20 ప్రపంచకప్ 2026కు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. అయితే బంగ్లాదేశ్ మాత్రం తమ మ్యాచ్‌లను భారత్ నుంచి శ్రీలంకకు తరలించాలని పట్టుబడుతోంది. ఈ వివాదం వెనుక అసలు కథ ఐపీఎల్ వేలంతో మొదలైంది. కోల్‌కతా నైట్ రైడర్స్ రూ.9.20 కోట్లకు కొనుగోలు చేసిన బంగ్లా ఫాస్ట్ బౌలర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను వదిలేయాలని బీసీసీఐ ఆదేశించింది. పొరుగు దేశంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు, మైనారిటీలపై దాడుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా తెలిపారు.ముస్తాఫిజుర్‌ను పంపేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన బంగ్లాదేశ్, తమ ఆటగాళ్లకు భారత్‌లో రక్షణ ఉండదని ఆరోపిస్తూ ఐసీసీకి రెండు లేఖలు రాసింది. తమ మ్యాచ్‌లను శ్రీలంకలోని కొలంబోకు మార్చాలని కోరింది. అయితే బెంగళూరులో జరిగిన ఒక సమావేశం తర్వాత బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా మాట్లాడుతూ.. బంగ్లాదేశ్ అభ్యర్థనలో పస లేదని తేల్చి చెప్పారు. ఐసీసీ కూడా బంగ్లాదేశ్‌కు స్పష్టమైన హెచ్చరిక జారీ చేసింది. భారత్‌లో భద్రతా పరమైన ముప్పు ఏమీ లేదని, షెడ్యూల్ ప్రకారం కోల్‌కతా, ముంబైలలో ఆడాల్సిందేనని స్పష్టం చేసింది.బంగ్లాదేశ్ జట్టు కోల్‌కతాలో మూడు, ముంబైలో ఒక మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఒకవేళ భద్రత కారణాలు చెబుతూ భారత్‌కు రాకపోతే, ఆ మ్యాచ్ పాయింట్లను ప్రత్యర్థి జట్లకు కేటాయిస్తామని ఐసీసీ హెచ్చరించినట్లు సమాచారం. పాకిస్థాన్ కోసం అమలు చేసిన హైబ్రిడ్ మోడల్ తమకు కూడా వర్తింపజేయాలని బంగ్లాదేశ్ కోరినప్పటికీ, ఐసీసీ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. బీసీసీఐ ఇప్పటికే క్రీడాకారులకు అత్యున్నత స్థాయి భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చింది.బంగ్లాదేశ్ క్రీడా శాఖ సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ ఈ విషయంలో చాలా కఠినంగా వ్యవహరిస్తున్నారు. దేశ గౌరవాన్ని పణంగా పెట్టి భారత్‌లో ఆడబోమని ఆయన ప్రకటించారు. మరోవైపు బంగ్లాదేశ్‌లో ఐపీఎల్ ప్రసారాలను కూడా నిషేధించారు. ఈ పరిణామాలు రెండు దేశాల మధ్య క్రికెట్ సంబంధాలను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ఐసీసీ అధ్యక్షుడు జై షా నేతృత్వంలో ఈ సమస్య ఎలా పరిష్కారం అవుతుందో చూడాలి. ఫిబ్రవరి 7 నుంచి టోర్నీ మొదలుకానుండటంతో, బంగ్లాదేశ్ తన తుది నిర్ణయాన్ని ఈ వారంలోనే ప్రకటించే అవకాశం ఉంది.

# నేటినుండి భారత్ న్యూజిలాండ్
# వన్డే సిరీస్

టీ20 ప్రపంచ కప్ ప్రారంభానికి ముందు, భారత క్రికెట్ జట్టు న్యూజిలాండ్‌తో స్వదేశంలో తమ సన్నద్ధతను పరీక్షించుకోనుంది. రెండు జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్ జరగనుంది, ఆ తర్వాత మ్యాచ్‌లు ఉంటాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి సీనియర్ ఆటగాళ్లు ఉండటంతో ఈ సిరీస్ ప్రత్యేకంగా మారింది. విజయ్ హజారే ట్రోఫీలో అద్భుతమైన ఫామ్‌ను ప్రదర్శించిన తర్వాత, ఈ స్టార్ ఆటగాళ్లు అంతర్జాతీయ వేదికపై కూడా తమ సత్తా చాటుతారని



అభిమానులు ఆశిస్తున్నారు. భారత్, న్యూజిలాండ్ మధ్య తొలి వన్డే జనవరి 11, ఆదివారం నాడు జరగనుంది. ఈ మ్యాచ్ సిరీస్‌ను ప్రారంభిస్తుంది. రెండు జట్లు విజయంతో ప్రారంభించాలని చూస్తున్నాయి.భారత్, న్యూజిలాండ్ మధ్య తొలి వన్డే జనవరి 11, ఆదివారం నాడు జరగనుంది. ఈ మ్యాచ్ సిరీస్‌ను ప్రారంభిస్తుంది. రెండు జట్లు విజయంతో ప్రారంభించాలని చూస్తున్నాయి. మ్యాచ్ భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 1:30 గంటలకు ప్రారంభమవుతుంది. టాస్ అరగంట ముందు అంటే మధ్యాహ్నం 1:00 గంటలకు వేస్తారు.భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగే తొలి వన్డే మ్యాచ్‌ను స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్షంగా ప్రసారం చేస్తారు. అభిమానులు స్టార్ స్పోర్ట్స్ 1 ఛానెల్‌లో ఈ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా చూడవచ్చు. భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగిన ఇటీవలి వన్డే మ్యాచ్‌ల గురించి మాట్లాడితే, టీమ్ ఇండియాదే పైచేయిగా ఉంది. గత ఐదు వన్డే మ్యాచ్‌లలో భారత్ అన్ని మ్యాచ్‌లను గెలిచింది, కొన్ని విజయాలు కూడా పెద్ద తేడాతో నమోదయ్యాయి. ఇది భారత జట్టు ఆత్మవిశ్వాసాన్ని ఖచ్చితంగా పెంచుతుంది.

### రెండు జట్ల స్క్వాడ్‌లు

భారత్ జట్టు ఇదే - శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), శ్రేయస్ అయ్యర్ (వైస్-కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ,



నితీష్ కుమార్ రెడ్డి, రిషబ్ పంత్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, కెఎల్ రాహుల్, రోహిత్ శర్మ, వాషింగ్టన్ సుందర్.

న్యూజిలాండ్ టీం- మైఖేల్ బ్రాస్‌వెల్ (కెప్టెన్), ఆదిత్య అశోక్, జోష్ క్లార్క్సన్, డెవాన్ కాన్వే, జాక్ ఫౌల్క్స్, మిచెల్ హే, నిక్ కెల్లీ, డారిల్ మిచెల్, హెన్రీ నికోల్స్, జేడెన్ లెనోక్స్, గ్లెన్ ఫిలిప్స్, మైఖేల్ రే, విల్ యంగ్, కైల్ జేమీసన్, క్రిస్టియన్ క్లార్క్.

## కీలక రికార్డ్స్‌పై హిట్‌మ్యాన్ కన్ను



2025 ఏడాదిని ఘనంగా ముగించిన టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ కొత్త సంవత్సరంలో బరిలో దిగేందుకు రెడీ అయ్యాడు. మరో రెండు రోజుల్లో ప్రారంభం కానున్న న్యూజిలాండ్ వన్డే సిరీస్‌లో హిట్‌మ్యాన్ ఆడనున్నాడు. జనవరి 11న వడోదర వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. ఈ నేపథ్యంలో రోహిత్ శర్మ తాజాగా వడోదరకు చేరుకున్నాడు. అయితే కొత్త ఏడాదిలో హిట్?మ్యాన్ పలు రికార్డులు అందుకునే ఛాన్స్ ఉంది. అందులో ఒకట్రెండు ఘనతలు ఈ సిరీస్?లోనే సాధించే అవకాశం ఉంది. రోహిత్ శర్మ ఇప్పటిదాకా 279 వన్డే మ్యాచ్?ల్లో 49.21 సగటుతో 11516 పరుగులు చేశాడు. మరో 484 రన్స్ చేస్తే వన్డేల్లో 12వేల పరుగుల క్లబ్‌లో చేరతాడు. దీంతో ఈ మైలురాయి అందుకున్న భారత మూడో క్రికెటర్‌గా రోహిత్ అరుదైన ఘనత ఖాతాలో వేసుకుంటాడు. భారత్ నుంచి ఇప్పటిదాకా దిగ్గజం సచిన్ తెందుల్కర్, విరాట్ కోహ్లీ ఇద్దరే వన్డేల్లో ఈ మార్క్ అందుకున్నారు. ఓవరాల్‌గా ఏడో బ్యాటర్‌గా నిలుస్తాడు.అలాగే మరో 224 పరుగులు చేస్తే, పాకిస్థాన్ మాజీ క్రికెటర్ ఇంజమామ్ ఉల్ హక్ (11739 పరుగులు)ను అధిగమిస్తాడు. ఇంకో 63 పరుగులు చేస్తే సౌతాఫ్రికా దిగ్గజం జాక్ కలీస్ (11579 పరుగులు) ను దాటేస్తాడు. ఈ ఇద్దరినీ ఇదే సిరీస్?లో దాటేసే అవకాశం ఉంది.ఇంటర్నేషనల్ వన్డే కెరీర్‌లో హిట్‌మ్యాన్ ఇప్పటిదాకా 96సార్లు 50ం స్కోర్లు నమోదు చేశాడు. ఇందులో 33 సెంచరీలు, 61 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అయితే మరో ఆరు 50ం స్కోర్లు నమోదు చేస్తే, వన్డే కెరీర్‌లో 100సార్లు 50ం స్కోర్లు చేసిన బ్యాటర్‌గా అరుదైన రికార్డు సాధిస్తాడు.వన్డే కెరీర్‌లో రోహిత్ శర్మ ఇప్పటిదాకా 355 సిక్స్?లు బాదాడు. ప్రస్తుతం వన్డేల్లో అత్యధిక సిక్స్?లు బాదిన బ్యాటర్‌గా రోహిత్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అయితే మరో 45 సిక్స్?లు బాదితే వన్డేల్లో 400 సిక్స్‌ల మార్క్ అందుకున్న తొలి క్రికెటర్?గా నిలుస్తాడు. 18ఏళ్ల సుదీర్ఘ ఇంటర్నేషనల్ కెరీర్‌లో రోహిత్ ఇప్పటిదాకా మూడు ఫార్మాట్లలో కలిపి 50 శతకాలు నమోదు చేశాడు. మరో ఈ లిస్ట్‌లో పదో స్థానంలో ఉన్నాడు. క్రికెట్‌లో దిగ్గజాలు బ్రియన్ లారా (53), మహేల జయవర్ధనే (54), హాషీమ్ ఆమ్లా (55)కు మరో 5 సెంచరీల దూరంలో ఉన్నాడు. ఈ ఏడాది ఇంకో 6 శతకాలు బాదితే వీళ్లను అధిగమించి ఏడో స్థానానికి దూసుకెళ్లే ఛాన్స్ ఉంది.

## గుజరాత్ జెయింట్స్ శుభారంభం




2026 మహిళల ప్రీమియర్ లీగ్‌లో గుజరాత్ జెయింట్స్ శుభారంభం చేసింది. ఈ లీగ్?లో భాగంగా శనివారం నవీ ముంబయి వేదికగా యూపీ వారియర్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ 10 పరుగుల తేడాతో నెగ్గింది. 208 భారీ ఛేదనలో యూపీ ఓవర్లన్నీ ఆడి 8 వికెట్లకు 197 పరుగులకే పరిమితమైంది. లిచీఫీల్డ్ (78 పరుగులు) పోరాడింది. చివర్లో ఆశ శోభన (27 పరుగులు) మెరుపులు మెరిపించిన ఫలితం లేదు. గుజరాత్ బౌలర్లలో రేణుకా సింగ్ ఠాకూర్, సోఫీ డివైన్, వేర్?హమ్ తలో 2, గార్డ్?నర్, గైక్వాడ్ చెరో 1 వికెట్ పడగొట్టారు.తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 207 పరుగులు చేసింది. గుజరాత్ జెయింట్స్ బ్యాటర్లు ఆరంభం నుంచే యూపీ బౌలర్లపై విరుచుకుపడ్డారు. గుజరాత్ కెప్టెన్ ఆష్లే గార్డనర్ కేవలం 41 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సర్లతో 65 పరుగులు చేసి జట్టును ముందుండి నడిపించారు. అనుష్క శర్మ అరంగేట్రం మ్యాచ్‌లోనే 30 బంతుల్లో 7 ఫోర్లతో 44 పరుగులు చేసి ఆశ్చర్యపరిచారు. సోఫీ డివైన్ మెరుపు ఆరంభాన్నిస్తూ 20 బంతుల్లోనే 38 పరుగులు జోడించారు. చివరిలో జార్జియా వేర్‌హామ్ (27), భారతి ఫుల్‌మాలీ (14) వేగంగా ఆడటంతో గుజరాత్ 200 పరుగుల మార్కును దాటింది. యూపీ బౌలర్లలో సోఫీ ఎక్లెస్టోన్ 2.. శికా పాండే, డాటిన్ చెరో వికెట్ తీశారు.భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన యూపీ వారియర్స్‌కు ఓపెనర్ ఫోబ్ లిచ్‌ఫీల్డ్ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో ఆశలు రేకెత్తించారు. లిచ్‌ఫీల్డ్ కేవలం 40 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్సర్లతో 78 పరుగులు చేసి పెవిలియన్ చేరారు. కెప్టెన్ మెగ్ లానింగ్ (30), శ్వేతా షెరావత్, ఆశా శోభన రాణించినప్పటికీ.. గుజరాత్ బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్‌తో లక్ష్యానికి 11 పరుగుల దూరంలో నిలిచిపోయారు. గుజరాత్ బౌలర్లలో జార్జియా వేర్‌హామ్, సోఫీ డివైన్, రేణుకా సింగ్ ఠాకూర్ తలో రెండు వికెట్లు తీశారు.

## అనుష్క శర్మ విధ్వంసం..



మహిళా క్రికెట్ ప్రపంచంలో ఒక కొత్త స్టార్ ఉదయించింది. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ రెండో మ్యాచ్‌లో యూపీ వారియర్స్‌తో జరిగిన పోరులో గుజరాత్ జెయింట్స్ యువ సంచలనం అనుష్క శర్మ తన బ్యాట్‌తో గర్జించింది. తొలి మ్యాచ్‌లోనే ఏమాత్రం బెదురు లేకుండా ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడిన ఈ 22 ఏళ్ల కుట్టి, స్టేడియాన్ని హోరెత్తించింది. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న యూపీ వారియర్స్ నిర్ణయం తప్పని నిరూపిస్తూ, గుజరాత్ బ్యాటర్లు పరుగుల వరద పారించారు. ముఖ్యంగా అనుష్క శర్మ ఇన్నింగ్స్ ఈ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఈ ఆల్‌రౌండర్, మూడో నంబర్‌లో బ్యాటింగ్‌కు వచ్చి గ్రౌండ్ నలుమూలలా షాట్లు ఆడింది. కేవలం 30 బంతుల్లోనే 44 పరుగులు సాధించి డెబ్యూ మ్యాచ్‌ను చిరస్మరణీయం చేసుకుంది. ఇందులో ఏకంగా 7 ఫోర్లు ఉన్నాయి. ఆమె స్ట్రైక్ రేట్ 146.66గా ఉండటం విశేషం. స్టార్ ప్లేయర్ యాష్ గార్డనర్‌తో కలిసి మూడో వికెట్‌కు ఏకంగా 103 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి, గుజరాత్ జట్టు స్కోరును 200 దాటించడంలో కీలక పాత్ర పోషించింది. అనుష్క మెరుపు ఇన్నింగ్స్ పుణ్యమా అని గుజరాత్ జెయింట్స్ నిర్ణీత ఓవర్లలో 207 పరుగుల భారీ స్కోరు సాధించింది. మెగా వేలంలో అనుష్క శర్మ కోసం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ జెయింట్స్ మధ్య హోరాహోరీ పోరు జరిగింది. చివరికి 45 లక్షల రూపాయలకు గుజరాత్ జెయింట్స్ ఆమెను సొంతం చేసుకుంది. తన బేస్ ప్రైస్ కంటే 4.5 రెట్లు ఎక్కువ ధర పలికిన అనుష్క, తనపై యాజమాన్యం పెట్టుకున్న నమ్మకాన్ని మొదటి మ్యాచ్‌లోనే నిలబెట్టుకుంది. అండర్-19 లెవల్ నుంచే తన ఆటతీరుతో అందరి దృష్టిని ఆకర్షించిన ఈమె, ఇప్పుడు పెద్దల లీగ్‌లోనూ తన సత్తా చాటుతోంది. అనుష్క శర్మ కేవలం డబ్ల్యూపీఎల్‌లో మాత్రమే కాదు.. దేశవాళీ క్రికెట్‌లోనూ అదరగొడుతోంది. ఇటీవల జరిగిన సీనియర్ మహిళల ఇంటర్ జోనల్ ట్రోఫీలో సెంట్రల్ జోన్ తరపున ఆడి 155 పరుగులు చేయడమే కాకుండా 7 వికెట్లు కూడా పడగొట్టింది. అలాగే సీనియర్ టీ20 ట్రోఫీలో మధ్యప్రదేశ్ తరపున 207 పరుగులు చేసి సెలెక్టర్ల దృష్టిలో పడింది. బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లోనూ రాణించగల సామర్థ్యం ఉండటంతో ఆమె భారత మహిళా జట్టులోనూ త్వరలోనే చోటు దక్కించుకునే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



# ప్రజల జేబులు కొల్లగొట్టిన రాజాసాబ్

## తొలిరోజే 112 కోట్లు వసూళ్లు

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, మారుతి దర్శకత్వంలో రూపొందిన హారర్ కామెడీ చిత్రం 'ది రాజా సాబ్' బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తోంది. ఈ సినిమా మొదటి రోజు వసూళ్లపై చిత్రబృందం తాజాగా స్పందించింది. ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం మొదటి రోజే కలెక్షన్ల సునామీ సృష్టించింది. దీంతో ఈ సినిమా తొలి రోజున ప్రపంచవ్యాప్తంగా రూ. 112 కోట్ల మార్కును దాటేసి సరికొత్త రికార్డులను నెలకొల్పింది. ఈ విషయాన్ని చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించింది. బాహుబలి 2, సాహో, ఆదిపురుష్, సలార్, మరియు కల్కి చిత్రాల తర్వాత ప్రభాస్ ఖాతాలో చేరిన ఆరో రూ. 100 కోట్ల ఓపెనర్ ఇది. దీంతో ఇండియాలో ఈ ఘనత సాధించిన ఏకైక హీరోగా ప్రభాస్ చరిత్ర సృష్టించారు. తెలుగు రాష్ట్రాల్లో రూ. 58 కోట్ల వసూళ్లను సాధించగా.. కర్ణాటక / ఇతర రాష్ట్రాలలో రూ. 18 కోట్లు, ఓవర్సీస్‌లో రూ.36 కోట్లు రాబట్టినట్లు సమాచారం.






## 12 వస్తోన్న మనశంకరవరప్రసాద్ గారు

### టిక్కెట్లు ధరల పెంపునకు సర్కార్ గ్రీన్ సిగ్నల్

'మన శంకరవరప్రసాద్ గారు' థియేటర్లలో సందడి చేయడానికి సిద్ధమవుతున్నారు. చిరంజీవి కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో స్పెషల్ ప్రీమియర్‌తో పాటు, టికెట్ ధరలు పెంచుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. జనవరి 11న స్పెషల్ ప్రీమియర్‌కు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ షో టికెట్ ధరను రూ.600గా నిర్ణయించింది. రాత్రి 8 గంటల నుంచి 10 గంటల మధ్య షోను ప్రదర్శించాల్సి ఉంటుంది. జనవరి 12వ తేదీ నుంచి ఏడు రోజుల పాటు సింగిల్ స్క్రీన్‌లో రూ.50 (జీఎస్టీతో కలిపి) మల్టీప్లెక్స్‌లలో రూ.100 (జీఎస్టీతో కలిపి) టికెట్ ధర పెంచుకునే అవకాశం కల్పించింది. ఈ విషయాన్ని తెలుపుతూ జీవో జారీ చేసింది. ఈ చిత్రం టికెట్ ధరలు పెంచుకునేందుకు ఇప్పటికే ఏపీలో గ్రీన్ సిగ్నల్ వచ్చింది. అక్కడ స్పెషల్ ప్రీమియర్ షో టికెట్ ధర రూ.500 కాగా (జీఎస్టీతో కలిపి).. సింగిల్ స్క్రీన్‌లో రూ.100 (జీఎస్టీతో కలిపి) మల్టీప్లెక్స్‌లలో రూ.125 (జీఎస్టీతో కలిపి) టికెట్ ధర పెంచుకునే అవకాశాన్ని ఏపీ ప్రభుత్వం కల్పించింది. చిరంజీవి సరసన నయనతార నటించిన ఈ సినిమాలో వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించనున్నారు.

## చీరకట్టులో సమంత సోయగాలు..

సమంత.. టాలీవుడ్ స్టార్ హీరోయిన్ గా భారీ పాపులారిటీ అందుకున్న ఈ ముద్దుగుమ్మ.. ఇటీవల రెండవ వివాహం చేసుకొని కొత్త జీవితాన్ని మొదలుపెట్టింది. గత ఏడాది డిసెంబర్ 1న ప్రముఖ బాలీవుడ్ డైరెక్టర్ రాజ్ నిడిమోరుతో ఈషా యోగ ఫౌండేషన్ సమీపంలో ఉన్న లింగ భైరవి సన్నిధిలో ఏడు అడుగులు వేసింది. వివాహం అనంతరం సినిమాలపై ఫోటోస్ పెట్టింది ఈ ముద్దుగుమ్మ. అందులో భాగంగానే ఈమె తెలుగులో నటిస్తున్న చిత్రం మా ఇంటి బంగారం. ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ పై సహ నిర్మాతగా వ్యవహరిస్తూ ఉండగా.. ఈ చిత్రానికి సమంత భర్త రాజ్ నిడిమోరు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సమంతతో ఇదివరకే ఓ బేబీ సినిమా చేసిన డైరెక్టర్ నందిని రెడ్డి మరోసారి మా ఇంటి బంగారం అనే సినిమాకు దర్శకత్వం వహిస్తోంది. ఇక భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమాకు సంబంధించి జనవరి 9వ తేదీన ఈ సినిమా నుంచి టీజర్ ట్రైలర్ ను విడుదల చేశారు. ఇందులో సమంత ఒకవైపు కోడలిగా అత్తవారి మెప్పు పొందడానికి ప్రయత్నం చేస్తూనే.. మరొకవైపు యాక్షన్ పర్ఫామెన్స్ తో ఆకట్టుకుంది. ఈ టీజర్ ట్రైలర్ లాంచ్ లో భాగంగా థియేటర్లో సందడి చేసిన ఈమె తాజాగా అందుకు సంబంధించిన ఫోటోలను ఇన్స్టాగ్రామ్ వేదికగా పంచుకుంది. తెలుపు రంగు చీరకు గులాబీ వర్ణం కలిగిన బ్లౌజ్ ధరించి తన అందంతో మరింత ఆకట్టుకుంది. సింపుల్ జువెలరీతో తన మేకోవర్ ను ఫుల్ ఫిల్ చేసిన ఈమె మరింత సింపుల్గా అభిమానుల హృదయాలను దోచుకుంది. సమంతాను చాలా రోజుల తర్వాత ఇలా సంతోషంగా ఉండడం చూసి మనసుకు హాయిగా ఉంది అంటూ అభిమానులు కూడా కామెంట్లు చేస్తున్నారు. ఏది ఏమైనా సమంత మోములో స్వచ్ఛత అభిమానులనే కాదు నెటిజన్లను కూడా ఆకర్షిస్తోంది.ప్రస్తుతం సమంత షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.



## అందమైన ఆషీకా రంగనాథ్ అంత బోల్డ్ గానా?

దక్షిణాది హీరోయిన్లు అంటే బోల్డ్ పాత్రలకు అంత ఈజీగా కన్విన్స్ అవ్వరు. వీలైనంతవరకూ ఆ తరహా పాత్రలకు దూరంగా ఉండటానికే ప్రయత్నిస్తారు. దర్శకుడు తప్పదని పట్టుబడితే తప్ప అంగీకరించారు. అదీ పరిమితులకు లోబడే పని చేస్తామంటారు. అతిగా డిమాండ్ చేస్తే ప్రాజెక్ట్ ను వదులకోవడానికి వెనుకాడరు. ప్రత్యేకించి కన్నడ భామల్ని కన్విన్స్ చేయడం అంతకన్నా సులభం కాదు. కానీ ఓ నటి ఏరి కోరి మరి బోల్డ్ పాత్రను ఎంచుకుంది. పద్దతిగా చీర కట్టుకుని తెలుగు ఆడపడుచులా కనిపించే పాత్ర కావాలా? చిట్టిపొట్టి దుస్తుల్లో కుర్రాళ్లను కవ్వించే రోల్ కావాలా? అంటే చీర పాత్రలో ఏముంటుంది? రోటీనిటీ తప్ప కురచ దుస్తుల్లో అయితే వందశాతం న్యాయం చేస్తానంటూ ముందుకొచ్చిందో నటి. ఇంతకీ ఎవరా చిచ్చర పిడుగు అనుకుంటున్నారా? ఆమె ఎవరో కాదు బ్యూటీఫుల్ కన్నడ బ్యూటీ ఆషీకా రంగనాథ్. నాగార్జున హీరోగా నటించిన 'నా సామిరంగ'లో జోడీగా మెప్పించిన అమ్మడికి ఆ తర్వాత హిట్ పడని సంగతి తెలిసిందే. చేసిన సినిమాలేవి కలిసి రాలేదు. ఈ క్రమంలో మాస్ రాజా రవితేజ హీరోగా కిషోర్ తిరుమల తెరకెక్కించిన 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' లో ఛాన్స్ అందుకుంది. ఇందులో ఇద్దరు హీరోయిన్లు ఉండగా? ఓ హీరోయిన్గా ఆషీకా రంగనాథ్ ఎంపికైంది. మరో హీరోయిన్ గా డింపుల్ హయతిని తీసుకున్నారు. ఈ కథ చెప్పడానికి వెళ్లినప్పుడు దర్శకుడు హీరో ప్రియురాలి పాత్ర బోల్డ్ గా ఉంటుంది? మరో పాత్ర అదే హీరోకు భార్యగా నటించాలి. రెండిటిలో ఏ పాత్ర తీసుకుంటారు? మీ ఇష్టంపైనే ఆధారపడి ఉందని ఛాన్స్ ఆషీకా చేతుల్లోనే పెట్టాడు. అందుకు ఆషీకా రంగన్నాద్ గత సినిమాల్లో చీర కట్టుకుని పద్దతిగా భార్యామణి పాత్రలు పోషించానని చెప్పి ఆ బోల్డ్ రోల్ లో నటిస్తానని ఓపెన్ గా చెప్పేసింది. సినిమాలో మానస శెట్టి అనే పాత్రలో కనిపించనుంది. స్పెయిన్ లో ఉన్న ఓ పెద్ద స్పిరిట్ కంపెనీ ఎండీ తను. స్ట్రాంగ్ బోల్డ్ గర్ల్ గా ఉంటుందా రోల్. ఈ తరం మోడ్రన్ గాళ్ల్ గా కనిపిస్తానంది. కెరీర్ లోనే ఇంత బోల్డ్ పాత్ర ఇప్పటి వరకూ పోషించలేదని తెలిపింది. ఈ సినిమా తన తర్వాత కొత్త ఇమేజ్ ఏర్పడుతుందని ఆషీకా ధీమా వ్యక్తం చేసింది. మరో అమ్మాయికి భర్తగా ఉన్న వ్యక్తి జీవితంలోకి తానెళ్లిన తర్వాత జరిగిన పరిణామాలు ఏంటి? అన్నది ఓ పాయింట్ గా హైలైట్ అవుతుందని తెలిపింది. కిషోర్ తిరుమల క్లాసిక్ డైరెక్టర్ అయినా? సీన్ డిమాండ్ చేసిందంటే రాజీ పడే దర్శకుడు కాదు. బోల్డ్ సన్నివేశాన్ని రక్తికట్టించడంలోనూ అంతే సమర్థుడు. మరి కన్నడ బ్యూటీని ఏ రేంజ్ లో ఆవిష్కరిస్తున్నాడో చూడాలి.

CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861